

సంకల్పంతో సిద్ధి సభలో ప్రతిజ్ఞ చేయిస్తున్న స్పీకర్ కోడెల, కేంద్ర మంత్రి సుజనా చౌదరి

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



గుంటూరు

మంగళవారం 22 ఆగస్టు 2017 | 20 | ★★★★★★★

కల్తీలు, నకిలీలను

కట్టడి చేయాలి

- సంకల్పంతో సిద్ధి సభలో స్పీకర్ డాక్టర్ కోడెల

10,11



దళారుల.. దగా

- కూరగాయల మార్కెట్లలో దందా
- వారు చెప్పిందే రేటు.. ఇచ్చిందే పుచ్చుకోవాలి
- రైతు చేయి మారగానే రెట్టింపవుతున్న ధరలు
- దోపిడీకి గురవుతున్న రైతులు, వినియోగదారులు
- పురపాలక సంఘాలు, మార్కెటింగ్‌శాఖల మొద్దు నిద్ర

రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన కూరగాయలకు సరైన ధర లేక రైతు నష్టపోతున్నాడు. ఇటు వినియోగదారుడు మార్కెట్‌కు వెళ్తే కూరగాయల ధరలతో బెదిరిపోతున్నాడు. మధ్య దళారి మాత్రం దర్జాగా జేబులు నింపుకుంటున్నాడు. దళారి దగాతో అటు రైతు.. ఇటు వినియోగదారుడు దోపిడీకి గురవుతున్నాడు. పొలం నుంచి ఉత్పత్తులను ఎన్నో వ్యయప్రాసలకు ఓర్చి తీసుకువచ్చే రైతు విషయంలో దళారి చెప్పిందే ధర.. ఇచ్చిందే సొమ్ములు అన్నట్లుగా ఉంది. మున్సిపల్ పట్టణాల్లో కూరగాయల మార్కెట్‌లో జరుగుతున్న దళారుల దోపిడీని అడ్డుకోవడంలో మార్కెటింగ్, ఇటు పురపాలక అధికారులు విఫలమవుతున్నారు. దీంతో కూరగాయల ధరల విషయంలో దళారులదే రాజ్యం అన్నట్లుగా ఉంది.

19

కానరాని పట్టికలు..

మార్కెట్‌కు వచ్చే కూరగాయల ధరలను మార్కెటింగ్ శాఖ నిర్ణయించాలి. ప్రతి కూరగాయల మార్కెట్ వద్ద హోల్‌సేల్, రిటైల్ కూరగా యల పట్టికను ముద్రించాలి. ఉత్పత్తికి అనుగుణంగా రేటు నిర్ణయించాలి. అయితే ఈ బాధ్యతల నుంచి మార్కెటింగ్ శాఖ తప్పుకుంది.



నమూనా పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి రవీంద్ర

కృష్ణమ్మ ఒడిలో..

జల క్రీడ

- నమూనా కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి కొల్లు
- అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారుచేయబోతున్నట్లు ప్రకటన
- త్వరలో పూర్తి స్థాయి అకాడమీ అందుబాటులోకి

7



ఉపరాష్ట్రపతి సన్మానానికి ఏర్పాట్లు

- సచివాలయం వద్ద వేదిక
- ఐదు వేల మందితో బహిరంగ సభ

7



జిల్లాలో.. నంద్యాల

ఫీవర్

- గెలుపోటములపై భారీగా బెట్టింగ్‌లు
- ఎక్కడ చూసినా ఉప ఎన్నికపైనే చర్చలు
- ప్రచారం ముగియడంతో జిల్లాకు నేతల పయనం

10,11

నేటి నుంచి రూరల్‌లో..

ఈ-చలాన్

6



- నిబంధనలు అతిక్రమిస్తే అక్కడికక్కడే జరిమానా
- లేకుంటే వాహన యజమానికి నోటీసులు
- సెల్‌ఫోన్‌కు జరిమానా వివరాలు
- యజమాని పేరు మార్చుకోకుంటే తిప్పలే

మీసేవ కేంద్రాలకు దరఖాస్తులు ఆహ్వానం

సీఎస్‌సీ స్టేట్ కో ఆర్డినేటర్ వై.రవికుమార్



ఆఫీసర్స్ వాయిస్

ఆంధ్రజ్యోతి, గుంటూరు: నగర, పట్టణ, సెమి అర్బన్ ప్రాంతాల్లో ఉన్న అన్ని రకాల సేవలను గ్రామీ ణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. డిజిటల్ ఇండియాలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లాలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రస్తుతం 800 కామన్ సర్వీస్ సెంటర్ (మీ సేవా కేంద్రాలు)లు పని చేస్తున్నాయి. పట్టణ ప్రాంతాల్లో 430, గ్రామీణ ప్రాంతాల్లో 370 కేంద్రాలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 18 ఏళ్లు నిండి 10వ తరగతి ఉత్తీర్ణులైన యువకులకు కామన్ సర్వీస్ సెంటర్‌లు ఇస్తారు. దీనికి ఎటువంటి డిపాజిట్‌లు చెల్లించాల్సిన పనిలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన అన్ని రకాల సర్వీస్‌లను ఈ కేంద్రాల ద్వారా ప్రజలకు అందిస్తారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో కామన్ సర్వీస్ సెంటర్‌లు స్థాపించాలనుకునే యువకులు 18003003468 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలి. జిల్లాలో ఈ కేంద్రాల పర్యవేక్షణకు కేంద్ర ప్రభుత్వం డిజిటల్ ఇండియా విభాగంలో ప్రత్యేక అధికారులను నియమించింది. 73867 38503, 99895 78866, 95810 13300కు ఫోన్ చేస్తే దరఖాస్తులు, ఇతర వివరాలను తెలియజేస్తారు.





ఉద్యోగికి.. ఆరోగ్య భద్రత

వివిధ ప్రైవేటు ఆస్పత్రుల్లో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం ప్రత్యేక అవుట్ పేషెంట్ సేవల అవకాశాన్ని కల్పించింది. తద్వారా రోగాలకు సంబంధించిన చికిత్సలను, శస్త్రచికిత్సలను చేయించుకోకముందే అందుకు సంబంధించిన పరీక్షలు పూర్తి చేసుకునే అవకాశం కలుగుతుంది. ఇది ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

- వివిధ ఆస్పత్రుల్లో ఉచితంగా ఔట్ పేషెంట్ సేవలు
- దీర్ఘకాలిక రుగ్మతలకు ఉచితంగా వైద్యం పొందే వెసులుబాటు
- ఉత్వర్వులిచ్చిన ప్రభుత్వం
- ఉద్యోగులకు ఎంతో మేలు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: ప్రభుత్వ ఉద్యోగులకు ప్రధాన నగరాల్లో నిర్ణయించిన కొన్ని ఆస్పత్రుల్లో ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్‌ఎస్) అమల్లో ఉంది. మరికొన్ని ఆసుపత్రుల్లో ఉద్యోగస్తులకు ప్రభుత్వం జారీ చేసిన హెల్త్‌కార్డులను అనుమలిస్తున్నారు. ఈ అవకాశాలను చాలామంది వినియోగించుకుం టున్నారు. తాజాగా పలు ప్రైవేటు ఆస్పత్రుల్లో అవుట్ పేషెంట్లుగా చేరడానికి ప్రభుత్వం ప్రత్యేక అవకాశాన్ని కల్పించింది. తద్వారా రోగాలకు సంబంధించిన చికిత్సలను, శస్త్రచికిత్సలను చేయించుకోకముందే అందుకు సంబంధించిన టెస్టులు పూర్తి చేసుకునే అవకాశం కలుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరోగ్య కార్డులు పంపిణీ ఇంత వరకు పూర్తి స్థాయిలో జరగలేదు. ఈ క్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే గుర్తింపు పొందిన ఆస్పత్రుల్లో అవుట్ పేషెంట్లుగా చేరడానికి అవకాశం కల్పించారు. అలా చేరిన సమయంలో ఉపచితంగా మందులను అందిం చడం తో పాటు కొన్ని ప్రత్యేక సదుపాలను కల్పిస్తారు. ఈ మేరకు రాష్ట్ర ఆరోగ్య కార్యదర్శి 135 నెంబర్‌తో కూడిన ఉత్తర్వులను తాజాగా జారీ చేశారు.

ఎటువంటి రుగ్మతలకు అంటే..

వివిధ రోగాలకు సంబంధించి అవుట్ పేషెంట్లుగా చేరడానికి కొన్ని నియమ నిబంధనలు పొందపరిచారు. వాటి ప్రకారం ఉద్యోగులు తమకు సంబంధించిన వివరాలను సమర్పించాల్సి ఉంటుంది.

● ఉద్యోగులు ఎవరైనా లెప్రసీ, కేన్సర్, హైపర్ టెన్షన్, డయాబెటీస్ వటి రుగ్మతలు తమకు ఉన్నట్లు గుర్తించినప్పుడు వివిద ఆస్పత్రుల్లో అవుట్ పేషంట్ విభాగంలో చేరడానికి ఈ ఉత్తర్వుల ద్వారా అవకాశాన్ని కల్పించారు. అవుట్ పేషెంట్లుగా చేరిన వారినుంచి రూ.50 మెడికల్ బోర్డుకు మరో రూ.100 సూపర్ స్పెషా లిటీ కన్సెల్డింగ్‌గా తీసుకుంటారు.

● అలా ఫీజు చెల్లించిన వారిపేర్లు, వివరాలు, చిరునామా, ఫోన్ నంబర్ ఎంప్లాయ్ ఐడీ నంబర్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఉద్యోగులు అవుట్ పేషెంట్లుగా నమోదైనప్పుడు తాము ఏ శాఖలో పని చేస్తున్నది, సర్వీసు ఎంత పూర్తి చేశారో, ఇంకా ఎంత సర్వీసు ఉందన్న వివరా ల ను కూడా నమోదు చేస్తారు. ఆ విధంగా నమోదయ్యాక ఆ యా ఆస్పత్రులు చికిత్సలకు అయిన ఖర్చును నేరుగా ప్రభుత్వం నుంచి పొం దడానికి వీలుంటుంది.

లభించే సదుపాయాలు

● అవుట్ పేషెంట్లుగా ఆస్పత్రులలో చేరిన ఉద్యోగులు వైద్యుని పర్యవేక్షణ, రేడియాలజీ సర్వీసు, క్లినికల్ లేబొరేటరీ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు.

● అవుట్ పేషంట్లుగా ఉన్నప్పుడు అవసరమైన ఎక్సరే, సిటిస్కాన్ ఎంజియోగ్రామ్, బీపీ, షుగర్ టెస్టులు, ఇతర పరీక్షలను కూడా ఉచితంగా చేస్తారు.



● ఉద్యోగికి శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఉన్నప్పుడు అందుకు అనుగుణమైన అన్ని పరీక్షలను ఆస్పత్రిలో చేయించుకునేందుకు అవకాశం కల్పించారు. ఇందు కోసం ఎలాంటి చార్జీలు వసూలు చేయరు.

● ఒకవేళ ఉద్యోగి అవుట్ పేషెంటుగా ఆస్పత్రిలో చేరాక అతనికి వివిధ రకాల పరీక్షలను చేసిన తర్వాత శస్త్రచికిత్స అవసరం లేదని వైద్యులు నిర్ధారిస్తే ఆ టెస్టులకు ఆయిన చార్జీలను ఉద్యోగుల నుంచి వసూలు చేసే అవకాశం లేదు.



దుర్గగుడిలో ఆర్జిత సేవలు

- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 - 9గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 6- 6.30 గంటల మధ్య పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపం లోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 30 నుంచి నవంబర్ 3 వరకు ఖాళీలు ఉన్నాయి.

ఆర్జిత సేవలు : కల్యాణం, ఊంజల్ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం,సహస్ర దీపాలంకరణ, విశేషపూజ సేవలకు సంబంధించి అక్టోబరు 21,22 తేదీలకు బుధ వారం జారీ చేస్తారు.

కాటేజీలు: అక్టోబర్ 5 నుంచి డిసెంబర్ 19 వరకు ఖాళీలు ఉన్నాయి. రూ.300ల ప్రత్యేక దర్శకం టిక్కెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టిక్కెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టిక్కెట్ల కోసం వెళ్లే భక్తులు తమ ఆధార్ కార్డును, టిక్కెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి ఆధార్ కార్డులను తీసుకు వెళ్లాలి. సేవా టిక్కెట్లు 60 రోజుల ముందుగా, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు, కాటేజీలు 120 రోజుల ముందు జారీ చేస్తారు.

ఈదర్శన్ కౌంటర్‌లు పనిచేయు వేళలు : సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు, తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు, ఆదివారం సాయంత్రం 7 గంటల వరకు కేంద్రం పనిచేస్తుంది. ప్రతి మంగళవారం శెలవు

- చిలకలూరిపేట టౌన్

మినీ లోకం



కారు ఢీకొని మహిళ మృతి

మరో ఇద్దరికి గాయాలు ● సాతులూరులో ఘటన


తాహిరూన్ మృతదేహం

సాతులూరు(నాదెండ్ల): మండలంలోని సాతులూరు గ్రామ పరిధిలోగల గుంటూరు - కర్నూలు రహదారిపై ఆదివారం రాత్రి కారు ఢీకొని షేక్ తాహిరున్ (32) అనే మహిళ మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సత్తెనపల్లికి చెందిన అష్రీఫున్ బావ మస్తాన్‌వలి సాతులూరులో నివాసం ఉంటున్నాడు. ఆయన ఆరోగ్యం బాగోలేకపోవడంతో పరామర్శించేందుకు అష్రీఫున్, ఆమె బంధువు తాహిరున్‌లు సాతులూరుకు వచ్చారు. రాత్రి 9:30 గంటల సమయంలో గ్రామానికి చెందిన సైదాబీతో కలసి సత్తెనపల్లి బస్సు ఎక్కేందుకు రోడ్డు పక్క ఆగారు. నరసరావుపేట నుంచి గుంటూరు వైపు వెళుతున్న ఒక కారు వేగంగా వచ్చి ఆ ముగ్గురినీ ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ తాహిరున్, అష్రీఫున్, సైదాబీలను నరసరావుపేట తరలిస్తుండగా తాహిరున్ మార్గమధ్యంలో మృతిచెందింది. మిగిలిన ఇద్దరికీ ఆసుపత్రిలో చికిత్స నిర్వహిస్తున్నారు. నాదెండ్ల ఏఎస్ఐ శ్రీహరి కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి పోస్టుమార్టమ్ నిర్వహించి బంధువులకు అప్పగించారు.

ఆర్థిక ఇబ్బందులతో వెండి కార్మికుడి ఆత్మహత్య


షేక్ జహీర్ పాతచిత్రం

తెనాలి క్రైం: ఆర్థిక ఇబ్బందులు తాళలేక వెండి కార్మికుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఘటన సోమవారం పట్టణ చినరావూరు పరిధిలో చోటు చేసుకుంది. స్థానిక చినరావూరు సమాధుల వీధిలో గల షేక్ జహీర్ (21) వెండి కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఇటీవల ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో మనస్తాపం చెందాడు. సోమవారం మధ్యాహ్నం అన్నంలో సైనేడ్ కలుపుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పొరుగున ఉన్న వారు గమనించి కొత్తపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకురాగా అప్పటికే అతడు మృతి చెందాడు.

పాముకాటుతో యువ రైతు మృతి

బొల్లాపల్లి: మండలంలోని పేరూరుపాడు గ్రామానికి చెందిన తోక బ్రహ్మయ్య (27) పాముకాటుకు గురై మృతిచెందాడు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. తోక బ్రహ్మయ్య తన పొలం వెళ్లి పనిచేస్తుండగా పాము కాటేసింది. గమనించిన కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చనిపోయాడు. మృతుడికి భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. బ్రహ్మయ్య మృతివార్త విన్న భార్య రోదిస్తున్న తీరు పలువురిని కంటతడిపెట్టించింది.

కర్మకాండలకు వెళ్లివస్తూ కృష్ణానదిలో గల్లంతు


పుల్లారెడ్డి పాతచిత్రం

సత్రశాల(రెంటచింతల): కర్మకాండలకు వెళ్లివస్తూ సత్రశాల కృష్ణానదిలో పుణ్యస్నానం చేసి దీపం చూసి ఇంటికి వెళ్దామని భావించిన ఓ వ్యక్తి నదిలో కొట్టుకుపోయిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. రెంటచింతలోని వడ్డెర బావి వీధికి చెందిన తాతిరెడ్డి పుల్లారెడ్డి (52), మణికంఠారెడ్డి, బత్తుల గురవారెడ్డిలు కలిసి నల్గొండ జిల్లా త్రిపురారం మండలం నారమ్మగూడెంలో బంధువు అంత్యక్రియలకు హాజరయ్యారు. సాయంత్రం వేళ ఏరు దాటి సత్రశాలకు చేరుకున్నారు. అంటు బట్టలతో ఇంటికెళ్లడం ఎందుకని ముగ్గురఊ భావించారు. ఈ క్రమంలో పుష్కర ఘాట్‌లో స్నానానికి దిగారు. మిగతా ఇద్దరు క్షేమంగా తిరిగిరాగా పుల్లారెడ్డి నీటిలో దిగి కొట్టుకుపోయాడు. రాత్రి పొద్దు పోయేవరకు తహశీల్దార్ గర్నెపూడి లెవి నేతృత్వంలో అతడి కోసం గాలింపు కొనసాగుతూనే ఉంది.

వల్లభ దాణా ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం


మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

నరసరావుపేట లీగల్: బైపాస్ రోడ్డులోని వల్లభ దాణా ఫ్యాక్టరీలో సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది. సుమారు రూ. 9 లక్షల విలువైన దాణా బస్తాలు అగ్నికి ఆహుతయ్యాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఈ ప్రమాదం జరిగినట్టు నిర్ధారించారు. అగ్ని మాపక సిబ్బంది మంటలను ఆర్పి వేశారు.

సహజీవనం జంట అనుమానాస్పద మృతి


ఉరేసుకున్న జాన్, పక్కనే మంచంపై దుర్గ మృతదేహం

మంగళగిరి రూరల్: నాలుగేళ్లుగా సహజీవనం చేస్తున్న ఇద్దరు యువతీ యువకులు తాము నివాసం ఉంటున్న ఇంట్లోనే విగతజీవులై కనిపించిన ఘటన సోమవారం మంగళగిరి పరిసర ప్రాంతాల్లో తీవ్ర సంచలనాన్ని కలిగించింది. మండలంలోని పెదవడ్లపూడి రైల్వే స్టేషన్ రోడ్డులో ఈ ఘటన జరిగింది. మృతులు ఇద్దరూ వివాహితులే అయినప్పటికీ... ఒకరికొకరు పరిచయమై సహజీవనం చేస్తున్నారు. మృతులను పెదవడ్లపూడికి చెందిన దుర్గ (25), తాడేపల్లి టౌన్ డోలాస్‌నగర్‌కు చెందిన జుంజు జాన్‌బాబు (31)గా చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే...

పెదవడ్లపూడి రైల్వే స్టేషన్ రోడ్డులో ఉండే చిట్టి లక్ష్మి పెద్ద కుమార్తె దుర్గకు పదేళ్ల క్రితం లాంకు చెందిన బంధు సుధాకర్‌తో వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం. ఐదేళ్ల క్రితం భర్తతో మనస్పర్థలు రావడంతో దుర్గ ఇద్దరు పిల్లలతో పుట్టింటికి వచ్చేసింది. కుటుంబ పోషణార్ధం మంగళగిరిలోని ఓ హోటల్‌లో దుర్గ పనిచేస్తున్నట్టుగా తెలిసింది. ఈ క్రమంలో తాడేపల్లి డోలాస్ నగర్‌కు చెందిన ఆటోడ్రైవరు జంజు జాన్‌బాబుతో పరిచయం ఏర్పడి వారి మధ్య వివాహేతర సంబంధానికి దారితీసింది. జాన్‌బాబుకు భార్య చనిపోవడంతో పెదవడ్లపూడి రైల్వేస్టేషన్ రోడ్డులో అద్దె ఇల్లు తీసుకుని సహజీవనం సాగిస్తున్నాడు. దుర్గ సంతానమైన ఇద్దరు పిల్లలు ఆమె అమ్మతో ఉంటున్నారు. సహజీవనంలో ఇద్దరు అన్యోన్యంగా వుంటున్నప్పటికీ... సోమవారం ఉదయం ఇంటిలో విగతజీవులై పడివుండడం ఆశ్చర్యాన్ని కలిగించిందని దుర్గ తల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఆదివారం రాత్రి పది గంటల సమయంలో దుర్గ, జాన్‌బాబు మంగళగిరి నుంచి ఇంటికి వచ్చినట్టు ఆమె తెలిపింది. వారి మధ్య ఎలాంటి గొడవలు లేవని తెలిపింది. సోమవారం ఉదయం దుర్గ కుమార్తె విజయమణి తమ ఇంటి నుంచి పొరుగునే ఉన్న దుర్గ ఇంటికి వెళ్లగా... తలుపులు వేసి ఉన్నాయని, ఎన్నిమార్లు కేకలు వేసినప్పటికీ తలుపులు తీయలేదని పేర్కొంది. తాము కిటికీలో నుంచి చూడగా జాన్‌బాబు లోపల చీరెతో ఉరి పోసుకుని వేలాడుతూ కనిపించాడని తెలిపింది. ఆ పక్కనే మంచంపై కుమార్తె దుర్గ పడి ఉందని లక్ష్మి తెలిపింది. పోలీసులు ఘటనాస్థలికి వెళ్లి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మంగళగిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అనుమానాస్పదంగా భావించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ ఎం.మధుసూదనరావు తెలిపారు.

కల్తీ పచ్చళ్ల కేంద్రాలపై కేసులు

- మంత్రి ప్రత్తిపాటి ఆదేశాలతో కదిలిన అధికారులు
- మంగళగిరిలో కొనసాగుతున్న దాడులు

గుంటూరు, ఆంధ్రజ్యోతి/ మంగళగిరి టౌన్

కల్తీ పచ్చళ్ళపై కేసుల వ్యవహారం తమ పరిధిలో లేదని విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ అధికారులు ముందుకు సాగడం లేదు. దీనిపై ఆంధ్రజ్యోతి ప్రధాన సంచికలో సోమవారం 'కల్తీ పచ్చళ్ళపై కేసులు లేవు' అనే శీర్షికతో ప్రచురితమైన కథనంపై అధికారులు రంగంలోకి దిగారు. కాకినాడలో ఉన్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో అధికారులు కేసులు నమోదు చేయబోతున్నారు. జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ గౌస్ కలెక్టరేట్‌లోని విజిలెన్స్ కార్యాలయంలో ఆ శాఖ ఎస్పీ శోభా మంజరితో భేటీ అయ్యారు. తాము కల్తీ పచ్చళ్ళను గుర్తించి దాడులు చేశాం... శాంపిల్స్ సేకరించిన ఫుడ్ కంట్రోల్ విభాగం ఎందుకు కేసులు నమోదు చేయలేదని ఎస్పీ శోభామంజరి ప్రశ్నించారు. డ్రమ్ముల్లో ఉన్న పచ్చళ్ళు తమ పరిధిలోకి రావని, అందువల్ల కేసులు నమోదు చేయలేదని ఫుడ్ కంట్రోల్ అధికారి గౌస్ వివరణ ఇచ్చారు. ఆటోనగర్‌లో కల్తీ పచ్చళ్ళ కేంద్రంపై వెంటనే కేసులు నమోదు చేయాలని ఎస్పీ శోభా మంజరి స్పష్టం చేశారు.

మంగళగిరిలో ఐదు కేంద్రాలపై దాడులు

మంత్రి ప్రత్తిపాటి ఆదేశాల మేరకు సివిల్ సప్లయిస్ అధికారులు సోమవారం మంగళగిరిలో కల్తీ పచ్చళ్ళ కేంద్రాలపై దాడులు కొనసాగించారు. సివిల్ సప్లయిస్ శాఖకు చెందిన విలియమ్స్, మంగళగిరి అధికారి కల్యాణి ఐదు కల్తీ పచ్చళ్ళ కేంద్రాలను గుర్తించారు. ఈ తనిఖీల్లో బూజు పట్టిన పచ్చడిని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. కల్తీ పచ్చళ్ల కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కల్తీ నూనెతో పచ్చళ్ళు తయారు చేస్తున్నట్లు తమకు పిర్యాదులు అందాయని చెప్పారు.


మంగళగిరి కొత్తపేటలో కల్తీ పచ్చళ్ళ కేంద్రాల్లో అధికారుల తనిఖీలు

కల్తీలపై ఉక్కుపాదం..

జిల్లాలో కల్తీ పచ్చళ్ళు, కారం, పాలు, నూనె ఇతర ఆహార ఉత్పత్తుల్లో కల్తీలపై ఉక్కుపాదం మోపుతామని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. కాకినాడ ఎన్నికల ప్రచారంలో ఉన్న మంత్రి పుల్లారావు కల్తీ పచ్చళ్ళ వ్యవహారంలో ఎందుకు కేసులు నమోదు చేయలేదని అధికారులను ఫోన్‌లో నిలదీశారు. కాకినాడ నుంచే జిల్లా అధికారులతో ఫోన్‌లో సమీక్షించారు. జిల్లా వ్యాప్తంగా కల్తీ కారం, పచ్చళ్ళ కేంద్రాలపై దాడులు కొనసాగుతాయని సోమవారం రాత్రి ఫోన్‌లో తెలిపారు.

బుకాయించే ప్రయత్నం

మంగళగిరి కొత్తపేటలోని పలు పచ్చళ్ల తయారీ కేంద్రాలపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. పౌరసరఫరాల శాఖ జిల్లా సహాయ అధికారి ఈబీ విలియమ్స్ నేతృత్వంలో మంగళగిరి సివిల్ సప్లయిస్ అధికారులు, సిబ్బంది కొత్తపేటలోని అయిదు పచ్చళ్ల తయారీ కేంద్రాలపై మెరుపు దాడులు నిర్వహించి తనిఖీలు చేపట్టారు. కొత్తపేటలో అక్కడక్కడే సమీప ప్రాంతాల్లో నిర్వహిస్తున్న సత్య, అమరావతి, ఏవీఆర్, ఉషా, విజయ పచ్చళ్ల కంపెనీలలో ఈ తనిఖీలు నిర్వహించారు. అధికారుల తనిఖీల్లో కాలం చెల్లి బూజు పట్టిన పచ్చళ్లు, నాసిరకం ఉత్పత్తులు వెలుగు చూశాయి. పచ్చళ్ల తయారీ కోసం కల్తీ కారం, కల్తీ నూనె వినియోగిస్తున్నట్టు గుర్తించారు. పెద్ద పెద్ద డ్రమ్ముల్లో నెలల తరబడి నిల్వ ఉన్న పచ్చళ్లు దుమ్ము, ధూళి పట్టి రోతగా కనిపించాయి. అవి కాలం చెల్లినవనీ, బయట పడవేసేందుకు ఉంచామని నిర్వాహకులు అధికారులను బుకాయించే ప్రయత్నం చేశారు.

ఐదు పచ్చళ్ల తయారీ కేంద్రాల్లోనూ అధికారులు నమూనాలు సేకరించారు. వీటిని ల్యాబ్‌కు పంపి రిపోర్టుల ఆధారంగా సదరు కేంద్రాలపై చర్యలు తీసుకుంటామని ఏఎస్‌వో విలియమ్స్ తెలిపారు. ఈ తనిఖీలలో మంగళగిరి సీఎస్‌డీటీ కొణిదె కల్యాణి, తాడేపల్లి డీటీ శ్రీనివాసు, వీఆర్వోలు, సిబ్బంది వున్నారు.

కోర్టు ఉత్తర్వులు ధిక్కరించి పొలం కబ్జా

● రూరల్ ఎస్పీని ఆశ్రయించిన వృద్ధురాలు

గుంటూరు: కోర్టు ఉత్తర్వులను, పోలీసుల హెచ్చరికలను బేఖాతరు చేసి తన పొలాన్ని కబ్జా చేసే యత్నంలో భాగంగా దౌర్జన్యంగా పొలంలో నాట్లు వేశారని బ్రాహ్మణకోడూరుకు చెందిన వృద్ధురాలు కాట్రగడ్డ సామ్రాజ్యం సోమవారం మరోసారి రూరల్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తన పొలాన్ని కాజేసేందుకు పొన్నూరు మండలం మన్నవ గ్రామానికి చెందిన కాట్రగడ్డ ఓబయ్య, ఆయన కుమారులు నాగేశ్వరరావు, రమేష్ తనను 16 ఏళ్ళుగా వేధిస్తున్నారన్నారు. పొన్నూరు, బాపట్ల, గుంటూరు కోర్టులలో తానే హక్కుదారుగా గెలిచానని తెలిపారు. ఈ క్రమంలో తాను పొలం సాగు చేసుకుంటుంటే నాగేశ్వరరావు, రమేష్‌లు చంపుతామని బెదిరిస్తున్నారన్నారు. వారు తన పొలాన్ని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి కౌలుకు ఇచ్చి తనపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.

సత్రశాల ఆదాయం రూ.54,016

రెంటచింతల: సత్రశాలలోని శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి హుండీని ఆలయ అధికారులు సోమవారం లెక్కించారు. ఫిబ్రవరి 25నుంచి ఆగస్టు 21 వరకు 54,016 వచ్చినట్లు సత్తెనపల్లి ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్, ఈవో అనిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ త్రిపుర గోవర్ధనరావు, ఉపాధ్యక్షుడు నీలం మల్లయ్య, పూజారి చిట్యాల కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో సోమవారం సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగి పమ్మి లక్ష్మారెడ్డి 200 మందికి అన్నదానం చేశారు.

దుర్గిలో చోరీ

● వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆభరణాల అపహరణ

దుర్గి: స్థానిక పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో చోరీ జరిగింది. ఆలయానికి దక్షిణ ద్వారా గ్రిల్ తలుపులను కోసి దొంగలు ఆలయంలోకి ప్రవేశించారు. రెండు కిరీటాలు, ఉత్సవ విగ్రహాల గొడుగులు, మీసాలు, బొట్టుబిళ్లలు, కన్నులతోపాటు రెండు బంగారు మంగళ సూత్రాలను అపహరించుకుని వెళ్లారు. హుండీ తాళాలను పగలగొట్టి కానుకలను కూడా ఎత్తుకెళ్లారు. చోరీకి గురైన ఆభరణాల విలువ సుమారు రూ.లక్ష ఉంటుందని అంచనా. ఆలయ పూజారి మంగళగిరి సత్యనారాయణ రోజులాగే సోమవారం ఉదయం 5.30కు ఆలయానికి వచ్చి చూడగా చోరీ జరిగినట్లు గమనించి, పోలీసులకు సమాచారం అందించాడు. ఎస్ఐ సుబ్బానాయుడు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. గుంటూరు నుంచి క్లూస్‌టీంను రప్పించి ఆధారాలను సేకరించారు. ఆలయ పూజారి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

మాచర్లరూరల్: అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం గుంటూరు రోడ్డులోని పెట్రోల్ బంకు సమీపంలో జరిగింది. కూలీ పనులు చేసుకునే పట్టణానికి చెందిన నట్టు రవి(60) వేకువ జామున రోడ్డు పక్కన మృతి చెంది ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ నారాయణ సంఘటనా ప్రాంతానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. కాగా రవి కొన్నేళ్లుగా ఒంటరిగా ఉంటున్నాడు.



రవి మృతదేహం

ఆఫీసర్స్ వాయిస్

నేటి సాయంత్రంలోపు అనుమతులు తీసుకోవాలి

వెల్దుర్తి ఎస్ఐ రవికృష్ణ



వెల్దుర్తి: వినాయక చవితిని పురస్కరించుకొని ఏర్పాటు చేసే మండపాలకు మంగళవారం సాయంత్రం లోపు అనుమతులు తీసుకోవాలి. మండపాల వద్ద సౌండ్ సిస్టమ్స్, బాణాసంచా కాల్పులు నిషేధం. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కమిటి సభ్యులదే. రాజకీయ పార్టీ జెండాలను మండపాల వద్ద ఏర్పాటు చేయరాదు.

సాగుకు నజీరుద్దీన్ చెరువు నీటి వినియోగం

రెంటచింతల: స్థానిక నజీరుద్దీన్ చెరువును సాగునీటికి వినియోగిస్తున్నారు. దీంతో గ్రామస్థుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. కాలువలకు నీరు వస్తుందో రాదో అన్న సంశయం నెలకొన్న నేపథ్యంలో మాగాణి భూముల్లో ట్రాక్టర్‌తో దమ్ము చేస్తున్నారు. కొంత మందేమో వరి నాట్లు కూడా వేసుకున్నారు. 2014-15 సంవత్సరంలో తాగు నీటికి తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. ఆ క్రమంలో చెరువును సాగర్ జలాలతో నింపడానికి పోలీ



నజీరుద్దీన్ చెరువు

ఆందోళనలో గ్రామస్థులు

సులు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పంచాయతీ సిబ్బంది నీటి వినియోగాన్ని నిలువరించడానికి సోమవారం రంగంలోకి దిగారు. 545/1 సర్వే నెంబర్‌లో ఉన్న 28 ఎకరాలకుగాను ఇప్పుడు 18 ఎకరాల్లో మాత్రమే చెరువు ఉండగా, 50 ఎకరాల ఆయకట్టు ఉంది.

నీటి చౌర్యం చేస్తే కేసులు పెడతాం



నీటి చౌర్యాన్ని అరికట్టకపోతే పోలీసు కేసులు నమోదు చేస్తాం. ఎద్దడి లేని సమయంలో వాడుకుంటే ఎవరూ అభ్యంతరం చెప్ప లేదు. పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ పరిధిలో 75 బోర్లుండగా గృహాల్లో 112 దాకా ఉన్నాయి. చెరువు పూర్తిగా ఎండిపోతే నీరు రాదు. సమస్యను అర్థం చేసుకోవాలి.

\- జాన్‌పీరా, పంచాయతీ కార్యదర్శి

భారత్ పెట్రోల్ బంకుపై 6ఏ కేసు

మాచర్ల: స్థానిక రింగు సమీపంలోని భారత్ పెట్రోల్ బంకుపై 6ఏ కేసు నమోదు చేశారు. సివిల్ సప్లయి జిల్లా అధికారి ఏ జగన్మోహన్‌రావు సోమవారం రాత్రి పట్టణంలోని అన్ని పెట్రోల్ బంకుల్లో తనిఖీ నిర్వహించారు. భారత్ పెట్రోల్ బంకులో స్టాక్‌కు, రీడింగ్‌కు వ్యత్యాసం ఉండటంతో కేసు నమోదు చేశారు. పెట్రోలు తూకంలో కూడా చాలా వ్యత్యాసమున్నట్లు గుర్తించారు. దీనిపె కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు జగన్‌మోహన్‌రావు తెలిపారు. మరో బంకులో నాణ్యత లోపించిందని, దీనిపై కూడా ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. ఆయన వెంట సివిల్ సప్లయి అధికారులు శ్రీనివాసశర్మ, ఆజాద్ తదితరులు ఉన్నారు.



భారత్ పెట్రోల్ బంకులో తనిఖీలు చేస్తున్న అధికారులు

ప్రజావాణికి మూడు అర్జీలు

మాచర్లటౌన్: మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణికి మూడు అర్జీలు అందినట్లు తహసీల్దారు వెంకటేశ్వరరావు తెలిపారు. మాచర్ల పట్టణంలో సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని టీడీపీ బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు కేతవరపు నాగేశ్వరరావు, వినాయక చవితి పండుగను పురస్కరించుకొని స్టాల్స్ వద్ద మట్టితో కూడిన వినాయకుని బొమ్మలు విక్రయించాలని ఇమ్మడిశెట్టి వెంకట్రావు, పట్టణంలో వివాహ వేడుకల సమయంలో డీజే సౌండ్స్, బాణాసంచా కాల్పులు నిరోధించాలని ప్రజా సంఘాల నాయకులు అర్జీలు అందించినట్లు చెప్పారు.

గురజాలలో మూడు అర్జీలు

గురజాల: పట్టణంలో రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ప్రజల నుంచి మూడు అర్జీలు అందినట్లు ఆర్డీవో మురళి తెలిపారు. పొలం సర్వే నిమిత్తం రెండు, పొలం ఆన్‌లైన్ కోసం ఒక అర్జీ అందాయన్నారు. ఈ ప్రజావాణిలో తహసీల్దారు వెంకటేశ్వర్లు, ఎంపీడీవో మేరి కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు దుర్గికి రంగబాబు రాక

దుర్గి: నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు రాయపాటి సాంబశివరావు తనయుడు రంగబాబు మంగళవారం దుర్గికి రానున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు యేచూరి రవి తెలిపారు. జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని, విద్యార్థులకు పుస్తకాలను కూడా పంపిణీ చేస్తారని అన్నారు. అంతకు ముందు బస్టాండ్ సెంటర్లో రంగబాబు జన్మదిన వేడుకలు జరుగుతాయన్నారు. అనంతరం మాచర్లలో జరిగే కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారని రవి తెలిపారు.

నేడు దివ్యకారుణ్య మందిరం వార్షికోత్సవం

రెంటచింతల: పల్నాట క్రైస్తవ మణిహారంలో కౌస్తుభమణిగా ఖ్యాతి గాంచిన ఏసు దివ్యకారుణ్యమందిరం మూడో వార్షికోత్సవం మంగళవారం నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల ముఖ ద్వారం వద్ద ఈ మందిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఫాదర్ పీ సుందరరాజు, ప్రధానోపాధ్యాయుడు ఏపీవీ నాగారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మాచర్లకు చెందిన పిట్ల మరియదాసు ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. పూర్వ విదార్ధి తిరుమలరెడ్డి లూర్దు మర్రెడ్డి 400 మంది విద్యార్థులకు సమ దుస్తులు, నోటు పుస్తకాలు పంపిణీ చేస్తారని వివరించారు.



ఏసు దివ్యకారుణ్య మందిరం

ఎస్ఐకు ఆర్యవైశ్య నేతల సన్మానం



ఎస్ఐ సుబ్బానాయుడును సన్మానిస్తున్న ఆర్యవైశ్య నేతలు

దుర్గి: స్థానిక ఆర్యవైశ్య సంఘ నేతలు ఉత్తమ ఎస్ఐ అవార్డు స్వీకరించిన సుబ్బానాయుడును సోమవారం పోలీస్‌స్టేషన్‌లో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ రాష్ట్ర నాయకుడు కపలవాయి అప్పారావు, సంఘ రాజకీయ చైతన్య కమిటి జిల్లా నాయకుడు కాసుల ప్రసాద్ తదితరులు ఉన్నారు.

నిరుపయోగ బోర్లను మూసివేయాలని ర్యాలీ



గ్రోమోర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ర్యాలీ

దుర్గి: ప్రమాదకరమైన నిరుపయోగంగా బోర్లను వెంటనే మూసివేయాలని కోరుతూ మన గ్రోమోర్ ఆధ్వర్యాన దుర్గిలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. జనరల్ మేనేజర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో తహసీల్దారు కే శివన్నారాయణమూర్తి, ఎంపీడీవో అజ్మీరాదేవిక, ఎస్ఐ సుబ్బానాయుడు, ఏవో సంధ్యారాణి, టీడీపీ నేతలు యెల్లెబోయిన గోపాల్, మాగులూరి నారయ్య, మాజీ సర్పంచ్ కటకం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నివేశన స్థలాలు చూపాలంటూ ఆందోళన



ఆందోళన నిర్వహిస్తున్న మహిళలు

మాచర్ల రూరల్: 40 యేళ్ల క్రితం మంజూరు చేసిన పట్టాలకు ఇంత వరకు నివేశన స్థలాలు చూపలేదంటూ మాచర్ల మండలం విజయపురిసౌత్‌కు చెందిన సుమారు 50 మంది మహిళలు సోమవారం మండల రెవెన్యూ కార్యాలయ ఆవరణలో ఆందోళన నిర్వహించారు. అద్దె గృహాల్లో జీవనం కొనసాగించాల్సి వస్తోందన్నారు. పట్టాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేయలేదన్నారు. అనంతరం తహసీల్దారు వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఆందోళన నిర్వహించిన వారిలో మంగమ్మ, పద్మ, రమణ, వెంకటరమణ, చిన లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.

ఒక వ్యాక్సిన్‌తో రెండు రోగాలు మాయం

పీహెచ్‌సీ డాక్టర్ విజయరేఖ

రెంటచింతల: ఒక వ్యాక్సిన్‌తో రెండు రోగాలు మాయమని పీహెచ్‌సీ డాక్టర్ విజయరేఖ అన్నారు. సోమవారం ఆర్‌సీఎం చర్చి, ఉప్ప స్తంభాల సెంటర్, ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం, గోలి, సమాధానం పేట తదితర ప్రాంతాల్లో 340 మందికి ఎమ్మార్ వ్యాక్సిన్ చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు 10,965 మందికి వ్యాక్సిన్ వేశామన్నారు. సెప్టెంబర్ 8వరకు వ్యాక్సిన్ వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌సూపర్ వైజర్లు కందిమళ్ల నాగరాజు, విజయమ్మ పాల్గొన్నారు.

అమిత్‌షా పర్యటనకు తరలిరావాలి



బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి

రెంటచింతల: సిద్ధి నవభారత్ నిర్మాణ్ కార్యక్రమంలో పాల్గొనడానికి విజయవాడకు వస్తున్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా పర్యటనకు కార్యకర్తలు, నాయకులు భారీగా తరలి వచ్చి రెండు రోజుల సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పమిడి వెంకట్రామయ్య కోరారు. సోమవారం మండల కేంద్రమైన రెంటచింతలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలానికి ఏర్పాటు చేసిన 37 బూత్ కమిటీలకు సభ్యులను చేర్పించడంలో 81 శాతం కృతకృత్యులయ్యామన్నారు. ఒక్కో బూత్‌లో ఆరుగురు సభ్యులుంటారని చెప్పారు. మంగళవారం గుంటూరులోని హిందూ ఫార్మసీ కళాశాలలో కోర్ కమిటీపై చర్చలో కేంద్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి జేపీ నడ్డా పాల్గొంటారని తెలిపారు. నేతలంతా గుంటూరు, విజయవాడలో నిర్వహించే సభలకు రావాలన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటనపై హర్షం

మాచర్ల: రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు సుముఖంగా ఉన్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడంతో పట్టణ ఆర్యవైశ్య సంఘ నేతలు హర్షం వ్యక్తం చేశారు. వాసవీ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నంద్యాలలో ఆదివారం జరిగిన ఆర్యవైశ్యుల సమావేశంలో ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబ ఆర్యవైశ్య పెద్దలు వెంకటేష్, మంత్రి సిద్ధా రాఘవరావు సమక్షంలో ఈ ప్రకటన చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సమావేశంలో సంఘ అధ్యక్షుడు చందోలు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కపలవాయి కాశీ రామారావు, కోశాధికారి పోలిశెట్టి లక్ష్మినారాయణ, కంభంపాటి అనిల్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు, ఓరుగంటి చెన్నకేశవరావు, రంగా సత్యం, విడేల లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



హర్షం వ్యక్తం చేస్తున్న ఆర్యవైశ్య సంఘ నేతలు

జిల్లా టెన్నిస్‌వాలీబాల్ జట్ల ఎంపిక

బాపట్ల: జిల్లా టెన్నిస్‌వాలీబాల్ అండర్ -14, అండర్ -21 బాలబాలికల జట్ల ఎంపికను ఈ నెల 24వ తేదీ గురువారం మధ్యాహ్నం 2 గంటల నుంచి నిర్వహించనున్నట్లు టెన్నిస్‌వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కాగిత వరప్రసాదరావు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అండర్-14కు సంబంధించి 1-1-2004 తేదీ తర్వాత పుట్టిన వారు, అండర్ -21కు 1-1-1988 తేదీ తర్వాత పుట్టినవారు అర్హులని చెప్పారు. బాపట్ల సాల్వేషన్ ఆర్మీ విలియం బూత్ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జట్ల ఎంపిక జరుగుతుందన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు వయస్సు ధ్రువీకరణ పత్రంతోపాటు స్టడీ సర్టిఫికెట్ తీసుకు రావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9966170085 (పీడీ విజ్ఞాన్ కుమార్, బాపట్ల), 9440320562 (డాక్టర్ కాగిత వరప్రసాదరావు) 9494676206 (అనురాధ, అమరావతి)లను ఫోన్‌లో సంప్రదించాలన్నారు. జిల్లా జట్లకు ఎంపికైన వారు ఈ నెల 26, 27 తేదీలలో ప్రకాశం జిల్లా ఉప్పుగుండూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన వివరించారు.

వెయిట్ లిఫ్టింగ్, బాక్సింగ్, ఫెన్సింగ్, టేబుల్ టెన్నిస్..

జట్ల ఎంపిక రేపు

నరసరావుపేట టౌన్: జిల్లా స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వెయిట్ లిఫ్టింగ్, బాక్సింగ్, ఫెన్సింగ్, టేబుల్ టెన్నిస్ జట్ల ఎంపిక 23వ తేదీ బుధవారం జరుగుతుందని జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వైవీ చిరంజీవిరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలుర, బాలికల విభాగంలో అండర్ - 14, అండర్ - 17 జట్ల ఎంపిక గుంటూరు బ్రహ్మానంద రెడ్డి స్టేడియంలో జరుగుతాయని చెప్పారు. ఎంపికలో పాల్గొనే అండర్ - 14 విద్యార్థులు 2004 జనవరి 1 తరువాత జన్మించి 6, 7, 8 తరగతులు చదువుతున్న వారు అర్హులని చెప్పారు. అండర్ - 17 విభాగానికి హాజరయ్యే విద్యార్థులు 2001 జనవరి 1 తరువాత జన్మించి 9, 10 తరగతులు చదువుతున్న వారు అర్హులన్నారు. క్రీడాకారులు పుట్టిన తేదీ ధ్రువ పత్రం, ఆధార్ కార్డు, విద్యార్హత పత్రంతో ఉదయం 9 గంటలకు స్టేడియానికి హాజరు కావాలన్నారు. అదనపు సమాచారం కోసం 9949579893 నంబరులో సంప్రదించాలని కోరారు.

పోస్టల్ సేవలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు

గుంటూరు(విద్య): తపాలా శాఖలో పనిచేసే గ్రామీణ డాక్ సేవక్ యూనియన్‌కు చెందిన ఉద్యోగులు సమ్మె చేస్తున్నందున వినియోగదారులకు పోస్టల్ సేవల్లో లోపం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పోస్టల్ సూపరిండెంటెంట్ సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెయిల్ బ్యాగులు ఆగిపోకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సేవింగ్స్ బ్యాంకు, సుకన్య సమృద్ధి, రికరింగ్ డిపాజిట్ ఖాతాలున్న వారు, గ్రామీణ తపాల బీమా ప్రీమియం కట్టేవారు సమీపంలోని సబ్ పోస్టాఫీసు, హెడ్ పోస్టాఫీసుల్లో జమచేయాలని సూచించారు. తపాలా శాఖలోని ఆన్‌లైన్ వ్యవస్థతో ఆయా సదుపాయాలు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. రిజిస్టర్డ్ పోస్టు, స్పీడ్‌పోస్టు, మనీఆర్డర్ లాంటివి పిన్‌కోడ్ ఏరియాలోని సబ్ పోస్టాఫీసుల్లో లభ్యమవుతాయని పేర్కొన్నారు.

నేటి నుంచి రూరల్‌లో ఈ-చలాన్

- నిబంధనలు అతిక్రమిస్తే అక్కడికక్కడే జరిమానా
- లేకుంటే వాహన యజమానికి నోటీసులు
- సెల్‌ఫోన్‌కు జరిమానా వివరాలు

గుంటూరు: రూరల్ జిల్లా పరిధిలోనూ ఈ- చలాన్ విధానం నేటి నుంచి అమల్లోకి వచ్చింది. ఈ విధానంపై ఎస్సైలు, సీఐలకు సోమవారం పోలీస్ కార్యాలయంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో రూరల్ ఎస్పీ అప్పల నాయుడు అవగాహన కల్పించారు. ఇందుకు అవసరమైన ట్యాబ్, స్వైపింగ్ మిషన్, బ్లూటూత్ ప్రింటర్ వారికి అందించారు. ముందుగా 40 పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎస్‌హెచ్‌వోలకు అవగాహన కల్పించారు. ఒకటి రెండు రోజుల్లో మిగిలిన వారికి కూడా ఆయా పరికరాలు అందించి ఈ - చలాన్ విధానాన్ని పకడ్బందీగా అమలు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు.

నిబంధనలు అతిక్రమిస్తే దొరికిపోయినట్లే...

జంక్షన్లలో సిగ్నల్ పాయింట్ వద్ద నిబంధనలు అతిక్రమించినా... రాంగ్ రూట్‌లో వాహనాలకు ఎదురెళ్ళినా... మితిమీరిన వేగంతో దూసుకెళ్ళినా... సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేసినా... ఒక్కో వాహనంపై ముగ్గురు, అంతకంటే ఎక్కువ మంది ప్రయాణించినా... ఇప్పటి వరకు పోలీసులకు దొరికితేనే దొంగ... పట్టుపడినా ఏదో ఒకటి చెప్పి తప్పించుకోవడం ఇప్పటి వరకు జరుగుతూ వచ్చింది. అయితే ఇక నుంచి ఆ పప్పులు ఉడకవు. ఎవరూ చూడడం లేదనుకొని నిబంధనలు ఉల్లంఘిస్తే మీకు తెలియకుండానే మీ ఇంటికి జరిమానా రూపంలో నోటీసు వస్తుంది. అంతేకాదు వాహనం కొనుగోలు చేసిన వ్యక్తి తన పేరుతో వాహన రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. లేకుంటే ఆ వాహనం ఎవరి పేరుతో ఉందో వారికే జరిమానా నోటీసులు చేరనున్నాయి. ఈ నేపథ్యంలో వాహన చోదకులు మరింత అప్రమత్తం కావాల్సి ఉంది.



ఈ- చలాన్ యాప్‌పై అవగాహన కల్పిస్తున్న రూరల్ ఎస్పీ అప్పలనాయుడు

రూరల్ జిల్లా పరిధిలో ఈ-చలాన్ విధానాన్ని మంగళవారం నుంచి ప్రారంభించబోతున్నారు. ఈ విధానం ప్రకారం వాహన చోదకులు నిబంధనలు అతిక్రమిస్తే తమ వద్ద ఉన్న ట్యాబ్‌లో వాహనం నంబరు నమోదు చేస్తారు. అందులో వాహన యజమాని పేరు, చిరునామాతో సహ వివరాలన్నీ వస్తాయి. అతిక్రమించిన నిబంధనలను దృష్టిలో ఉంచుకుని అక్కడికక్కడే జరిమానా విధిస్తారు. వాహన చోదకులు జరిమానా చెల్లిస్తే రసీదు ఇస్తారు. లేదంటే 15 రోజుల్లోపు వాహనం యజమాని ఇంటికి నోటీసు వెళ్తుంది. ఈ విధంగా నగరంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుంటారు. తనిఖీల సందర్భంగా గతంలో ఒకటి రెండు సార్లు పట్టుపడి నోటీసులు పంపినా జరిమానా చెల్లించని వారు మరోసారి దొరికితే వాహనాన్ని సీజ్ చేసి మొత్తం జరిమానా చెల్లించిన తరువాత విడుదల చేస్తారు.

స్వైపింగ్ లేదా మీ సేవలో చెల్లించవచ్చు...

జరిమానా వసూలుకు ప్రతి పోలీస్‌స్టేషన్‌కు ట్యాబ్, స్వైపింగ్ మిషన్, బ్లూటూత్ ప్రింటర్ అందజేస్తారు. కేవలం నిబంధనలు ఉల్లంఘించిన వారే కాకుండా వాహన తనిఖీల సమయంలో వాహన రికార్డులు సక్రమంగా లేకున్నా, డ్రైవింగ్ లైసెన్సు లేకున్నా ఈ - చలాన్ ద్వారా జరిమానా విధిస్తారు. జరిమానాలను అక్కడికక్కడే నగదు రూపంలో లేదంటే ఏటీఎం కార్డు ద్వారా చెల్లించవచ్చు. లేకుంటే మీ సేవా ద్వారానైనా చెల్లించవచ్చు.

అదనంగా రూ.35 యూజర్ చార్జీ

ప్రస్తుతం ఈ - చలాన్ విధానాన్ని పర్యవేక్షిస్తున్న సంస్థకు రూ.35 యూజర్ చార్జీల రూపంలో చెల్లించనున్నారు. ప్రతి చలానా నుంచి వారికి రూ.35 చేరతాయి. ఆ మొత్తం కూడా వాహన చోదకుడే చెల్లించాల్సి ఉంటుంది. రూ.500 జరిమానా విధిస్తే వాహనచోదకుడు రూ.500తో పాటు అదనంగా రూ.35 చెల్లించాల్సి ఉంటుంది.

తప్పుడు నంబరు ప్లేటు వినియోగిస్తే..?

కొందరు తమ వాహనాలకు వేరే వారి వాహనం నెంబరు వేసుకుని యథేచ్ఛగా తిరుగుతుంటారు. నేరాలకు పాల్పడుతుంటారు. అటువంటి వారు నిబంధనలు ఉల్లంఘించినప్పుడు పోలీసులకు దొరక్కుండా కేవలం నంబరు ప్లేటు ఆధారంగా ఈ - చలాన్‌లో జరిమానా విధిస్తే సంబంధం లేని వ్యక్తికి నోటీసులు వెళ్తాయి. ఆ వ్యక్తే జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అటువంటి సందర్భాల్లో బాధితుడి పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకమే.

నా కుమారుడిది హత్యే... పోలీసులు చర్యలు తీసుకోవడం లేదు...

- అర్బన్ ఎస్పీకి తండ్రి ఫిర్యాదు

గుంటూరు: తన కుమారుడిది హత్యేనని బొల్లాపల్లి మండలం రేమిడిచర్లకు చెందిన పల్లె నారాయణరెడ్డి అర్బన్ ఎస్పీకి సోమవారం ఫిర్యాదు చేశారు. గత ఏడాది డిసెంబర్ 2న పెదకాకాని పరిధిలోని మద్దిరాల కాలనీ రైల్వే ట్రాక్‌పై తన కుమారుడి మృతదేహం గుర్తించారన్నారు. ఆ రోజు కొత్తపేటలోని హాల్‌కు సినిమాకు వచ్చి కనిపించకుండా పోవడంతో కొత్తపేట స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారని చెప్పారు. తన కుమారుడి తలపై గాయాలున్నట్లు వైద్యులు గుర్తించారన్నారు. ఇందుకు గాను నివేదిక కూడా ఇచ్చారని, అయితే పోలీసులు నేటికీ అనుమానాస్పద మృతిగా సెక్షన్ 174 గానే ఉంచారన్నారు. తమ గ్రామానికి చెందిన యువకుడిపైనే ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

నోట్లు తీసుకున్నారు.. డబ్బు ఇప్పించడం లేదు

కొల్లూరుకు చెందిన రాము తనకు రూ. లక్షా 40 వేలు ఇవ్వాల్సి ఉండగా కొల్లూరు స్టేషన్‌ను ఆశ్రయించానని, ఎస్సై తన నుంచి ప్రామిసరీ నోట్లు అతడికి ఇప్పించి అతడి నుంచి డబ్బులు ఇప్పించడం లేదని మంగళగిరికి చెందిన ఉసిరికాయల ఆదిలక్ష్మి రూరల్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తనకు రూ. లక్షా 40 వేలు రావాల్సి ఉందని చెప్పారు. కొల్లూరు ఎస్సై పోలీస్ స్టేషన్‌కు పిలిపించి రూ. లక్ష ఇచ్చే విధంగా ఒప్పందం చేశారన్నారు. తన నుంచి ప్రామిసరీ నోట్లు తీసుకోవడమే కాక డబ్బు ముట్టినట్లు స్టాంప్ పేపర్లపై సంతకాలు కూడా చేయించారని పేర్కొన్నారు. ఒకటి రెండు రోజుల్లో డబ్బులు ఇప్పిస్తానని చెప్పి నెలలు గడుస్తున్నా ఇప్పించడం లేదన్నారు.

పెళ్ళయిన విషయం దాచి మోసం చేశాడు

ముందే పెళ్లి అయిన విషయాన్ని దాచి తనను ప్రేమించి పెళ్లి చేసుకొని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినా పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని బొల్లాపల్లి మండలం నెహ్రూనగర్ తండాకు చెందిన దుర్గా బాయ్ రూరల్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. అదే ప్రాంతానికి చెందిన బుట్టా సీతారాముడు టైలర్‌గా పని చేస్తుంటాడన్నారు. గతంలో పెళ్లి అయిన విషయాన్ని దాచి తనను ప్రేమించి పది నెలల క్రితం పెళ్లి చేసుకున్నాడన్నారు. ఈ విషయం తెలియడంతో తాను ఈ నెల 2న బొల్లాపల్లి స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు ఇంత వరకు సీతారాముడుపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు.

రూ. 17 లక్షలు కట్టించుకొని రియల్ ఎస్టేట్ సంస్థ మోసం చేసింది

ఏఆర్ డెవలపర్స్ అనే కంపెనీ తన నుంచి విడతల వారీగా రూ. 17 లక్షలు కట్టించుకొని స్థలం రిజిస్ట్రేషన్ చేయకుండా మోసగించిందని చిలకలూరిపేటలోని పండరీపురంకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయురాలు ఎం వెంకుబాయమ్మ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తాడేపల్లి పరిధిలోని కేసనపల్లి వద్ద వెంచర్ వేసి తన నుంచి ఆనంద్, రాజీవ్ రెడ్డి రూ. 17 లక్షలు కట్టించుకొని రశీదులు కూడా ఇచ్చారని చెప్పారు. ఆ తరువాత నుంచి వారు తప్పించుకొని తిరుగుతున్నారని వాపోయారు.

వేధింపులు తట్టుకోలేకే ఆ ఇద్దరినీ కొట్టి చంపాను...

- ఇద్దరు యువతుల హత్య కేసులో తహసీల్దార్ ఎదుట లొంగిపోయిన నిందితుడు

అమరావతి: ఈ నెల 15వ తేదీ రాత్రి అమరావతి - గుంటూరు రోడ్డులోని నక్కల వాగు వద్ద ఇద్దరు యువతుల హత్య కేసులో నిందితుడు వైకుంఠపురం గ్రామానికి చెందిన పల్లపు సత్యనారాయణ సోమవారం ఉదయం తహశీల్దార్ భాస్కరరావు ఎదుట లొంగిపోయాడు. వాగు సమీపంలో చిన్న వాగు చప్టా కింద ఈ నెల 16వ తేదీ ఉదయం ఇద్దరు యువతుల మృతదేహాలు కన్పించడం, వారిని గ్రామానికి చెందిన మసక లక్ష్మి(22), బత్తుల ఫణి(15)గా గుర్తించడం తెలిసిందే. ఈ కేసుపై పోలీసులు విచారణ జరిపి నిందితుడి కోసం గాలింపు చేపట్టగా సత్యనారాయణ లొంగిపోయాడు. సత్యనారాయణ తహశీల్దార్‌కు ఇచ్చిన వాంగ్మూలంలో తెలిపిన వివరాలివి:



ఈ నెల 16న వాగులో కన్పించిన ఫణి, లక్ష్మి మృతదేహాలు

అమరావతికి చెందిన మసక లక్ష్మితో సత్యనారాయణకు రెండేళ్లుగా వివాహేతర సంబంధం ఉంది. ఆమె అడిగినపుడల్లా డబ్బులు ఇచ్చాడు. ఈ క్రమంలో ఇల్లు కట్టుకోవడానికి రూ.4 లక్షలు ఇవ్వాలని, లేకపోతే మీ ఇంటిలో చెపుతానని, రౌడీలతో కొట్టిస్తానని లక్ష్మి బెదిరించింది. 15వ తేదీ రాత్రి లక్ష్మికి ఫోన్ చేసి డబ్బులు ఇస్తాను నక్కలవాగు వద్దకు రమ్మని సత్యనారాయణ ఫోన్ చేశాడు. లక్ష్మి తన స్నేహితురాలు బత్తుల ఫణిని తీసుకుని తన స్కూటీపై వాగు వద్దకు వెళ్లింది. వారి కోసం ఎదురు చూస్తున్న అతడు వాగు చప్టా గోడపై కూర్చున్న లక్ష్మిని సర్వీబాదుతో తలపై కొట్టి వాగులో పడేశాడు. ఆమెతో పాటు ఫణి కూడా డబ్బుల కోసం బెదిరించడంతో ఆమెను కూడా కొట్టి వాగులో పడేశాడు. వారి వద్ద ఉన్న బ్యాగ్, స్కూటీ, కొట్టేందుకు వాడిన కట్టెను వాగులో పారేశాడు. నిందితుడి వాంగ్మూలం ప్రకారం తహశీల్దార్ పోలీసులకు పిర్యాదు చేసి నిందితుడి అరెస్టుకు ఆదేశాలు ఇచ్చారు. స్కూటీని, బ్యాగ్‌ను, సర్వీబాదు ముక్కను వాగునుంచి వెలికి తీయించారు. నిందితుడిపై హత్యకేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఏఎస్పీ విక్రాంత్ పాటిల్ పర్యవేక్షణలో సీఐ మురళీకృష్ణ, ఎస్ఐలు రహంతుల్లా, నరసింహారావు, సిబ్బంది దర్యాప్తు నిర్వహించారు.

కృష్ణమ్మ ఒడిలో.. జల క్రీడ

- నమూనా కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి కొల్లు
- అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేసేందుకు సన్నద్ధం
- త్వరలో పూర్తి స్థాయి అకాడమీ అందుబాటులోకి



జల క్రీడలను తిలకిస్తున్న విద్యార్థినులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ/లబ్బీపేట స్పోర్ట్స్): వాటర్ స్పోర్ట్స్‌కు విజయవాడలో రంగం సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వ కృషితో జిల్లా క్రీడా రంగం అభివృద్ధి దిశగా అడుగులేస్తుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుల్ని తయారుచేయడమే లక్ష్యంగా కృషి చేస్తోంది. కనీవిని ఎరుగని రీతిలో తీర్చిదిద్దుతున్న జలక్రీడా అకాడమీ నమూనా కార్యక్రమాన్ని క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సోమవారం ప్రారంభించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారుచేసేందుకు సకల సౌకర్యాలను ఏర్పాటుచేసినట్లుగా మంత్రి వివరించారు. జలక్రీడల్లో భాగంగా కెనాయింగ్, కయాకింగ్, కానో, కయాక్, రోయింగ్ వంటి క్రీడలను జిల్లాకు పరిచయం చేస్తున్నట్లుగా ప్రకటించారు. త్వరలో అమరావతి నుంచి అంతర్జాతీయ వాటర్ స్పోర్ట్స్ క్రీడాకారులు ఉద్భవించబోతున్నట్లు ఆయన ప్రకటించారు.

ఏపీలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడలను అభివృద్ధి చేయడంతోపాటు అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారుచేయడానికి పది అకాడమీలు ప్రారంభిస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జలక్రీడా నమూనా కార్యక్రమాన్ని మంత్రి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆవిష్కరించిన క్రీడా పాలసీలో భాగంగా నాలుగు జలక్రీడా అకాడమీలు ఏర్పాటుచేయడంలో భాగంగా పున్నమి ఘాట్లో ఈ అకాడమీని ప్రారంభించినట్లు చెప్పారు.విజయనగరం జిల్లాలోని తాడిపూడి, పశ్చిమ గోదావరి జిల్లాలోని ఎర్రకాలువ, నాగాయలంకలోనూ అకాడమీలను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. నిష్ణాతులైన కోచ్‌ల ఆధ్వర్యంలో 12-18 సంవత్సరాల వయసు గల క్రీడాకారులకు శిక్షణ ఇస్తామని వివరించారు. మూడు స్పోర్ట్ సిటీలను రాష్ట్రవ్యాప్తంగా విశాఖ, అమరావతి, తిరుపతిలో ప్రారంభించేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయి ప్రణాళికలను రూపొందించిందని తెలిపారు.



సాయం సంధ్యలో కృష్ణా తీరం

ఈ జలక్రీడా అకాడమీలను రూ.3కోట్లతో అన్ని వసతులు కల్పించడంతోపాటు దూరప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు హాస్టల్ వసతి కూడా కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ క్రీడా వికాస కేంద్రాలు ఏర్పాటుచేసేందుకు ముఖ్యమంత్రి ఆదేశాలను జారీచేశారని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో క్రీడా మైదానాలు, క్రీడాకారులకు పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించేందుకు బెస్ట్ పాలసీని రూపొందించిందని అన్నారు. నగరంలోని విద్యాధరపురంలో ఉన్న ఎనిమిది ఎకరాల స్థలాన్ని అభివృద్ధి చేసి క్రీడా మైదానం ఏర్పాటుచేసే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

పాల్వంచ ప్రక్రియపై స్పందన

పాల్వంచలో ఇటీవల జరిగిన కోచ్‌ల నియామకాలపై మంత్రి స్పందించారు. అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు అందిపుచ్చుకున్న సంస్థ పాల్వంచలో నియామక ఇంటర్వ్యూలు నిర్వహించిందని, అంతకు మించి మరే తప్పు జరగలేదని ఆయన స్పష్టం చేశారు. ఎంపికయిన వారి నుంచి రూ.50వేలు డిమాండ్ చేస్తున్నట్లు మంత్రి దృష్టికి పలువురు తీసుకెళ్లగా ఆయన స్పందిస్తూ ఎటువంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని, ఒకవేళ డిమాండ్ చేస్తే పూర్తి వివరాలను తన దృష్టికి తీసుకువస్తే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



పోటీపడుతున్న క్రీడాకారులు



హోరెత్తుతున్న జానపదం

- నేడు ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా భారీగా ప్రదర్శనలు
- ముస్తాబైన సంగీత కళాశాల
- అన్ని జిల్లాల నుంచి కళాకారుల రాక

విజయవాడ కల్చరల్ : రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ జానపద దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించనుంది. సత్యనారాయణపుర ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాల ఆవరణంలో సుమారు 500 మంది జానపద కళాకారులు తమ జానపదుల ప్రదర్శనలతో హోరెత్తించనున్నారు. విశాఖపట్నంకు చెందిన కళాకారులతో నెమలి నృత్యాలు, శ్రీకాకుళంకు చెందిన కళాకారులతో తప్పెటగుళ్ళ, ముదినేపల్లి ప్రాంతానికి చెందిన కళాకారులతో డప్పు నృత్యాలు, పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన కళాకారులతో గరగలు, నగరానికి చెందిన కళాకారులతో పులివేషాలు, కడప జిల్లాకు చెందిన కళాకారులతో 'చెక్కభజన', తూర్పు గోదావరి జిల్లాకు చెందిన కళాకారులతో బుట్టబొమ్మలు, కథాకళి నృత్యాలు, కర్నూలు ప్రాంతానికి చెందిన కళాకారులతో పిచ్చిగుంట్ల వారి జానపదాలతో బయలాట ప్రదర్శనలు చేయనున్నారు. వీరితో పాటు వేదికపై రాష్ట్ర సాంస్కృతిక యువజన రాయబారి జువ్వాది అంబికా నరసమ్మ ప్రత్యేక జానపద బృంద నృత్యాలు, ప్రముఖ జానపద పరిశోధకులు పిళ్లా ఉమామహేశ్వరరావు పాత్రుని బృందం వీరనాట్యం, కరగలు, నాట్యాచార్యులు యల్లా జోష్యుల అనురాధ, సప్పా శివకుమార్, ఘంటసాల పవన్‌కుమార్, లంబాడీ నృత్యాంశాలు, పద్మశ్రీ హేమంత్, గుట్టు రాజగోపాల్, మావులూరి త్రినాధచారి బృందాలతో నృత్యాలు ప్రదర్శించనున్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ ప్రదర్శనలకు ముందు కళాకారులతో బీఆర్‌టీఎస్ రోడ్డులో ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సృజనాత్మక, సాంస్కృతిక సమితి సీఈవో డాక్టర్ డి.విజయభాస్కర్ పేర్కొన్నారు.

ఉప రాష్ట్రపతి సన్మానానికి ఏర్పాట్లు

- సచివాలయం వద్ద వేదిక
- ఐదు వేల మందితో బహిరంగ సభ
- స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ శశిధర్
- మూడు హెలీప్యాడ్‌లు సిద్ధం చేయాలని ఆదేశం

తుళ్లూరు: రాజధాని అమరావతిలోని సచివాలయం వద్దనే ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు సన్మాన కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కోన శశిధర్ ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. వెలగపూడి సచివాలయం దక్షణ భాగంలోని ఎమ్మెల్యేల వాహన పార్కింగ్ ప్రదేశంలో సన్మాన కార్యక్రమం జరపాలని అధికారులు తుది నిర్ణయం తీసుకున్నారు. సభ జరిగే ప్రదేశం రోడ్డు అవతలి వైపు మూడు హెలీప్యాడ్‌లు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అత్యున్నత పదవికి తెలుగు తేజం వెంకయ్య నాయుడు ఎన్నిక కావటంతో ప్రభుత్వం పౌర సన్మానం చేయాలని నిర్ణయించింది. ఈ నెల 26న ఉదయం పది గంలకు సన్మాన కార్యక్రమం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఐదువేల మందితో ఈ సన్మాన సభ జరపాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. కలెక్టర్‌తోపటు సీఆర్‌డీయే కమిషనర్ శ్రీధర్, లాండ్సు డైరెక్టర్ చెన్నకేశవరావు, ఏడీ సర్వే శ్రీనివాసకుమార్, ఇతర విభాగాల అధికారులు ఉన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శశిధర్



ఎయిమ్స్ ముఖద్వార నిర్మాణం

'ఎయిమ్స్' రహదారికి గ్రీన్ సిగ్నల్



ప్రహరీ నిర్మాణ పనులు

- 1.60 కి.మీ పొడవున నాలుగు వరసల రహదారి
- పరిపాలన అనుమతి
- రూ.10 కోట్లు కోర్‌నెట్ ప్లాన్ కింద విడుదల
- ఎన్‌హెచ్-16తో అనుసంధానం
- సిద్ధమవుతున్న పశ్చిమ ప్రవేశ ద్వారం
- చివరి దశలో ప్రహరీ నిర్మాణం

ఆంధ్రజ్యోతి, గుంటూరు/మంగళగిరి: మంగళగిరిలో నిర్మాణం జరుగుతున్న ఎయిమ్స్‌కు అప్రోచ్ రోడ్డుని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. అటవీ భూముల్లో భూసేకరణకు ఉన్న అడ్డంకులను తొలగించడంతో నాలుగు వరసల రహదారి నిర్మాణానికి రోడ్లు, భవనాల శాఖ ముందుకొచ్చింది. 1,600 మీటర్ల పొడవున నిర్మాణం జరగనున్న ఈ రోడ్డుకు రాష్ట్ర ప్రభుత్వం కోరనెట్ ప్లాన్ కింద నిధులను మంజూరు చేసింది. అత్యవసర పనిగా ప్రభుత్వం గుర్తిస్తూ ఆర్అండ్‌బీ శాఖ పిలిచిన షార్టుటెండర్ల నిర్ణయాన్ని ఆమోదిస్తూ సోమవారం ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సుమితా దావ్రా ఉత్తర్వులు వెలువరించారు.

ఎయిమ్స్‌కు పాత జీఎన్‌టీ రోడ్డు నుంచి ఒకవైపు కనెక్టివిటీ ఉన్నది. అయితే ఎన్‌హెచ్-16 నుంచి రోడ్డు కనెక్టివిటీ కావాలని ఎయిమ్స్ యాజమాన్యం కోరడంతో రాష్ట్ర ప్రభుత్వం అందుకు సమ్మతించింది. సెంట్రల్ డివైడర్, లైటింగ్ సౌకర్యంతో నాలుగు వరసల రహదారిని జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించాలి. అలానే రోడ్డుకు ఇరువైపులా పుట్‌పాత్ తప్పనిసరి. అలానే డ్రైనేజీ నిర్మాణం చేయాలి. సుమారు 1.60 కిలోమీటర్ల పొడవునా ఈ రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేసి ఇవ్వాల్సిన బాధ్యతను ఆర్అండ్‌బీ జిల్లా శాఖకు ప్రభుత్వం అప్పగించింది. సుమారు రూ.10 కోట్లు రోడ్డు నిర్మాణానికి అవసరమౌతాయని అంచనా వేసి పరిపాలన అనుమతిని ఇచ్చింది. ఈ రోడ్డుని ఎమర్జన్సీ వర్కు కింద రోడ్లు, భవనాల శాఖ చేపడుతుంది. ఈ నేపథ్యంలో షార్టు టెండర్లు పిలిచి ఏజెన్సీని ఎంపిక చేసేందుకు ముందస్తు అనుమతిని కూడా మంజూరు చేసింది. దీని దృష్ట్యా సాధ్యమైనంత త్వరగా కాంట్రాక్టర్‌ని ఎంపిక చేసి రోడ్డు నిర్మాణం చేపడతామని ఆర్అండ్ బీడిపార్టుమెంట్ పర్యవేక్షక ఇంజనీర్ కేవీ రాఘవేంద్రరావు తెలిపారు.

తుది దశకు ప్రహరీ

ఇప్పటికే ఎయిమ్స్ నిర్మాణ ప్రాంతం చుట్టూ నాలుగైదు కిలోమీటర్ల నిడివిలో రూ.8.86 కి.మీ. వ్యయంతో ప్రహరీ నిర్మాణం చేపట్టారు. ఈ పనులు తుది దశకు చేరుకున్నాయి. ప్రస్తుతం పశ్చిమ నైరుతీ దిశలో మిగిలివున్న నిర్మాణ పనులను జరుగుతున్నాయి. మంగళగిరి ఓవర్ బ్రిడ్జి నుంచి ఎయిమ్స్‌లోకి దారితీసే ప్రస్తుత రోడ్డు మార్గంలో తొలి మలుపు సమీపంలో అంటే పాత హైవే నుంచి 500మీటర్ల దూరంలో ఎయిమ్స్ ముఖద్వారాన్ని రెండు వరుసలుగా నిర్మిస్తున్నారు. ఎయిమ్స్ ప్రహరీ పనుల్లో భాగంగా దీనిని కూడ నిర్మిస్తున్నారు. ఈ పనులు నెల రోజుల్లో పూర్తి కాగలవని అంచనా వేస్తున్నారు. మరి కొద్ది రోజుల వ్యవధిలోనే ప్రధాన భవంతుల నిర్మాణాలను చేపట్టనున్నట్టు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ చెబుతున్నారు.

ముందున్న పనులు ఇలా..

మాస్టర్‌ప్లాన్ ప్రకారం ఎయిమ్స్ పనులు జరిపించాలంటే.. అందులో వున్న పాత టీబి శానిటోరియం తాలూకు భవంతులను పూర్తిగా తొలగించాలి. వీటితో పాటు ఎన్డీఆర్‌ఎఫ్ నిర్మించుకున్న రెండు భవంతులను సైతం తొలగించాల్సి రావొచ్చు. పెద్దఎత్తున జంగిల్ క్లియరెన్స్ చేపట్టాల్సి వుంటుంది. ప్రాంగణంలోకి నిర్మాణ ముడి పదార్థాలను తరలించడానికి, భారీ మెషినరీని తీసుకురావడానికి తూర్పువైపున్న హైవే నుంచి కిలోమీటరు పొడవున వందడుగుల రహదారి నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన నిర్మించాల్సివుంది. ప్రత్యేక తాగునీటి పథకాన్ని, ప్రత్యేక విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేసుకోవల్సివుంది. ప్రధానంగా పర్యావరణ అనుమతులను సాధించడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టాల్సివుంది. నిర్మాణ పనులు మొదలయ్యేలోగా ఈ పనుల్లో కొంత పురోగతిని సాధించగలిగితేనే 2019 నాటికి ఎయిమ్స్ ప్రారంభోత్సవానికి సన్నద్ధం అవుతుంది.

అగ్రి కోర్సులతో ఉద్యోగ అవకాశాలు

వీసీ డాక్టర్ వీ దామోదరనాయుడు

తాడికొండ: వ్యవసాయ అనుబంధ కోర్సులను కష్టపడి చదివితే ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ వీ దామోదరనాయుడు అన్నారు. లాం ఆడిటోరియంలో ఐదురోజులుగా నిర్వహిస్తున్న బైపీసీ స్ట్రీమ్ డిగ్రీ కోర్సుల కౌన్సెలింగ్‌ను సోమవారం ఆయన పరిశీ ంచారు. ఈసందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. వ్యవసాయ విద్యను అభ్యసించే విద్యార్థులు రైతు సేవలకు అంకితం కావాలని అన్నారు. కూలీ చేసుకుని, బిడ్డలను చదివిస్తున్న తల్లిదండ్రుల కష్టాన్ని వృధా కానివ్వ కుండా విద్యార్థులు ఇష్టపడి, కష్టపడి చదివి, ఉన్నత స్థానా లకు ఎదగాలని సూచించారు. సమావేశంలో రిజిస్ట్రార్ డాక్టర్ టీవీ సత్యనారాయణ, డీన్ డాక్టర్ టీ రమేష్‌బాబు, లాంఫాం ఏడీఆర్ డాక్టర్ పీ రత్నప్రసాద్ పాల్గొన్నారు.

ఎవరెస్ట్ అధిరోహకులకు ప్రోత్సాహకం

తాడేపల్లి టౌన్: ఇటీవల ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ విద్యార్థులకు హైదరాబాద్ స్వర్ణభారతి ట్రస్ట్ వారు రూ.3 లక్షల ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. ఈ మొత్తాన్ని ఒక్కో విద్యార్థికి రూ.17 వేల చొప్పున నగదు చెక్కులను ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి దేవర వాసు తమ సంస్థ కార్యాలయంలో సోమవారం విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న సంస్థ కార్యదర్శి వాసు

దూర విద్య పీజీ ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ: వర్సిటీ దూర విద్యా కేంద్రం పరిధిలో ఈ ఏడాది మేలో నిర్వహించిన పీపీ పరీక్షల ఫలితాలను విడుదల చేరసినట్లు డిప్యూటీ రిజిస్ట్రార్ భవనం ఆంజనేయరెడ్డి తెలిపారు. ఎంఏ ఎకనామిక్స్, ఎమ్మెస్సీ (ఐటీ) ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలను వెల్లడించామన్నారు. సెప్టెంబరు 2వ తేదీ లోగా రీవాల్యూయేషన్ ఫీజు చెల్లించాలన్నారు.

నేడు ఎంపీఈడీ రెండో విడత కౌన్సెలింగ్

వర్సిటీ పరిధిలో ఎంపీఈడీ ప్రవేశాలలో భాగంగా మంగళవారం రెండో విడత కౌన్సెలింగ్ జరుగుతుందని పీజీ ప్రవేశాల సంచాలకులు డాక్టర్ ఎం.రామిరెడ్డి తెలిపారు. విద్యార్థి కేంద్రం, మొదటి అంతస్తులో కౌన్సెలింగ్ జరుగుతుందని పేర్కొన్నారు.

నేడు జిల్లాకు కేంద్ర మంత్రి జేపీ నడ్డా రాక

గుంటూరు (మెడికల్): కేంద్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా మంగళవారం జిల్లాలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఆయన వెంట రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ పాల్గొంటారు. మంగళవారం ఉదయం 9 గంటలకు కేంద్రమంత్రి జేపీ నడ్డా, ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడుని ఆయన నివాసగృహంలో కలుస్తారు. ఉదయం 11.15 గంటలకు గుంటూరు వైద్యకళాశాలకు అనుబంధంగా తాడికొండలో రూ.నాలుగు కోట్ల వ్యయంతో ఆధునికీకరించిన రూరల్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12.10 గంటలకు గుంటూరులోని హిందూ ఫార్మసీ కళాశాలలో బీజేపీ కార్యకర్తలతో కలిసి సంకల్ప దీక్షలో పాల్గొంటారు. సాయంత్రం 3 గంటలకు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను సందర్శిస్తారు. సాయంత్రం 4 గంటలకు గుంటూరు వైద్యకళాశాలకు చేరుకుని విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం ఐదు గంటలకు గుంటూరు రూరల్ మండలం పొత్తూరులోని కేర్ దంత వైద్య కళాశాలకు అనుబంధంగా నిర్మించే కేర్ దంత వైద్యశాల నిర్మాణానికి కేంద్ర మంత్రి జేపీ నడ్డా శంకుస్థాపన చేస్తారు. రాత్రి 7.30 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుని అక్కడ నుంచి ఢిల్లీకి బయల్దేరతారు.

బ్యాంకులలకు దీటుగా సహకార సంఘాలు

- ఆడిట్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి
- ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు

ఆంధ్రజ్యోతి, గుంటూరు : రాష్ట్ర వాప్తంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పీఏసీఎస్), జిల్లా సహకార కేంద్ర బ్యాంక్‌లు (డీసీసీబీ)లో సకాలంలో ఆడిట్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు ఆదేశించారు. గుంటూరు శ్యామలానగర్‌లోని సహకార శాఖ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం డీసీసీబీలో సీఈవోలు, డీఆర్‌లు, డిసీవోలు ఇతర అధికారులతో ఆయన సమీక్షించారు. సమావేశానికి సహకార శాఖ రాష్ట్ర కమిషనర్ మురళీ అధ్యక్షత వహించారు. పిన్నమనేని మాట్లాడుతూ జాతీయ బ్యాంకులకు ధీటుగా సహకార వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. సొసైటీలు, డీసీసీబీలపై వస్తున్న ఆరోపణలపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. సహకార శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్ మాట్లాడుతూ డీసీవోలు క్షేత్రస్థాయిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. మూడు నెలలకు ఒకసారి తనిఖీలు చేయాలన్నారు. బోగస్ ధ్రువీకరణ పత్రాలు, పట్టాదారు పాసుపుస్తకాలతో సహకార సంఘాల్లో రుణాలు తీసుకునే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. బోగస్ ఆస్తులు తాకట్టుపెట్టుకుని రుణాలు ఇచ్చేవారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కమిషనర్ మురళీ మాట్లాడుతూ కొత్త ఆడిట్ విధానంపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. సమావేశంలో 13 జిల్లాల అధికారులు, జీడీసీసీబీ చైర్మన్ ముమ్మనేని వెంకటతిసుబ్బయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహకార శాఖ హైలెవల్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.

హైవేపై ద్విచక్రవాహనాలు, ఆటోలు నిషేధం

మంగళగిరి రూరల్: ఇక నుంచి హైవే మీదుగా ద్విచక్రవాహనాలు, ఆటోలు వెళితే పోలీసుల చర్యలు తప్పవు. ప్రమాదాల నివారణకు అర్బన్ ఎస్పీ విజయరావు, రోడ్డు సేఫ్టీ అధికారి కమలాకర్‌రావుల ఆదేశాల మేరకు పోలీసులు ఈ దిశగా చర్యలు ప్రారంభించారు. సోమవారం నాగార్జున యూనివర్సిటీ సమీపంలో పోలీసు సిబ్బంది హైవే వద్ద నిలబడి ద్విచక్రవాహనాలను, ఆటోలను హైవేపైకి వెళ్లకుండా పక్కన వున్న సర్వీసు రోడ్డు మీదుగా మళ్లించారు. హైవే రూల్స్ ప్రకారం కూడా ద్విచక్ర వాహనాలు, ఆటోలు హైవేపై వెళ్లరాదని, ఎక్కడ వున్నా సర్వీసు రోడ్డు నుండే వెళ్లాలని పెదకాకాని ఎస్‌ఐ రంగారావు చెప్పారు. ఈ సందర్భంగా మంగళగిరి రూరల్ పోలీసు సిబ్బంది హైవేపై వెళుతున్న ఆటోలు, వాహనదారులకు విషయాన్ని వివరిస్తూ సర్వీసు రోడ్డులోకి మళ్లించారు. కనకదుర్గమ్మ వారధి నుంచి సర్వీసు రోడ్డు మీదుగానే ఆటోలు, ద్విచక్రవాహనాలు రావాలని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం నుండి హైవేల ప్రాంతంలో బోర్డులు కూడా ఏర్పాటు చేయనున్నట్టు రంగారావు తెలిపారు.



బైపాస్ రోడ్డులో ద్విచక్ర వాహనదారులకు సూచనలు ఇస్తున్న మంగళగిరి రూరల్ పోలీసులు

ప్రజావాణికి ఫిర్యాదులు

● బాధితుల నుంచి అర్జీలు స్వీకరించిన జేసీ



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జేసీ కృతికాశుక్లా

గుంటూరు(పాతగుంటూరు): గత సోమవారం కృష్ణాష్టమి కారణంగా గ్రీవెన్స్ కు సెలవు కావడంతో ఈ సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి బాధితులు బారులు తీరారు. బాధితుల నుంచి జేసీ కృతికా శుక్లా, జేసీ-2 ముంగా వెంకటేశ్వరరావు, డీఆర్వో నాగబాబు, జడ్పీ సీఈవో వెంకటసుబ్బయ్యలు అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

గ్రూప్-2 మెయిన్స్ రద్దు చేయాలని ధర్నా

జూలై 15, 16 తేదీల్లో ఏపీపీఎస్సీ ఆన్‌లైన్‌లో నిర్వహించిన గ్రూప్-2 మెయిన్స్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆ పరీక్షను రద్దు చేసి తిరిగి ఆఫ్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించాలని నిరుద్యోగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం గ్రీవెన్స్‌లో జేసీకి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఫిర్యాదు చేసిన వారిలో సుబ్రహ్మణ్యం, అరవకుమార్, సుబ్బారావు, సతీష్ తదితరులు ఉన్నారు. వీరికి మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, న్యాయవాది వైకె మద్దతు తెలిపారు.

పేరు మార్చాలంటే రూ.50 వేలు ఇవ్వాలంట

ఆన్‌లైన్‌లో వేరే వారి పేర్లతో నమోదై ఉన్న తన పొలాన్ని తనపేరుతో మార్చాలంటే వీఆర్వో ఇబ్రహీం రూ.50 వేలు అడుగుతున్నాడని పెదకూరపాడు మండలం 75 తాళ్లూరుకు చెందిన కిర్రా పుల్లారెడ్డి ఫిర్యాదు చేశారు.

15 సంవత్సరాలుగా కౌలు చెల్లించి సాగు చేసుకుంటున్నా మాకు తెలియకుండా దేవాదాయ శాఖ ఈవో సూర్యనారాయణ పాటలు నిర్వహించి పెత్తందారులకు ఆ భూములు అప్పగించారని నకరేకల్లు మండలంలోని గుండ్లపల్లికి చెందిన వారు జేసీకి ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం తమను పొలంలోకి అడుగు పెట్టనీయడంలేదని తెలిపారు. విచారణ జరిపించి ఆ భూములపై ఆధారపడి బతుకుతున్న మాకు ఇప్పించాలని వై వెంకటేశ్వరరావు, కృష్ణ, వెంకటేశ్వర్లు, కొండారెడ్డి తదితరులు కోరారు.

సీఏ విద్యార్థిని నవీన మృతదేహానికి పోస్టుమార్టం

● తహసీల్దార్ సమక్షంలో ప్రభుత్వ కళాశాల హెచ్‌వోడీ టీటీకే రెడ్డి బృందం ఆధ్వర్యాన ఈ తంతు

తుళ్లూరు: మండలంలోని వడ్డమానులో సీఏ విద్యార్థిని పి.నవీన మృతదేహానికి పోస్టుమార్టం సోమవారం స్థానిక తహసీల్దార్ సుధీర్‌బాబు, అరండల్‌పేట ఎస్ఐ కిషోర్, ఆర్ఐ సమక్షంలో గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల హెచ్‌వోడీ టీటీకే రెడ్డి నేతృత్వంలోని వైద్య బృందం నిర్వహించింది. ఐదు రోజులలో పోస్టుమార్టం రిపోర్టు వస్తుందని హెచ్‌వోడీ డాక్టర్ రెడ్డి తెలిపారు. మరింత సమాచారం కోసం సేకరించిన మెటీరియల్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపుతున్నామని తెలిపారు. వాతావరణం అనుకూలించక పోస్టుమార్టం రెండుమార్లు వాయిదా పడిన విషయం విదితమే.

అసలు ఏం జరిగిందంటే.. తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామానికి చెందిన నవీన వెన్ను నొప్పితో గుంటూరు-అమరావతి రోడ్డులోని ప్రశాంతి వైద్యశాలకు గత నెల 18న తీసుకెళ్ళారు. మందులు ఇచ్చి, ఇంజక్షన్‌ను చేశారు. ఇంజెక్షన్ ఏమిటో మందుల చీటిలో పేర్కొనలేదు. దీంతో ఎడమ చేయి నల్లగా మారి, జ్వరం వచ్చింది. మరలా ఆ వైద్యశాలకే వెళ్లగా మందులు రాసి తగ్గిపోతుందని వైద్యుడు దేవినేని సుధీర్ చెప్పాడు. విద్యార్థిని ఆరోగ్యం క్షీణిస్తున్నట్లు గమనించి గుంటూరులోనే వేరే హాస్పిటల్‌కు కుటుంబీకులు తీసుకెళ్ళారు. వారూ విద్యార్థిని పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో టౌన్‌లోని ఓ ప్రయివేటు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తీసుకెళ్ళారు. అప్పటికే ఇన్‌ఫెక్షన్‌కు గురై అపస్మారక స్థితికి చేరిందని వైద్యులు తెలిపారు. వెంటిలేటర్ మీదున్న నవీన గత నెల 27న మృతిచెందింది. కాంపౌండర్ చేత ఇంజెక్షన్ చేయించి తన కూతురి ప్రాణాలు పోవడానికి ప్రశాంతి హాస్పిటల్ వైద్యులు కారణమని మృతురాలి తండ్రి శ్రీనివాసరావు అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. రూరల్ ఎస్పీ ఈ విషయంపై దృష్టిని సారించి, పూడ్చిన విద్యార్థిని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించాలని ఆదేశించారు.



వడ్డమానులో నవీన మృతదేహం వెలికి తీస్తున్న వైద్య బృందం

న్యాయం కోసం ఎంత దూరమైన వెళతా...

శ్రీనివాసరావు, మృతురాలి తండ్రి

తన కూతురికి జరిగిన అన్యాయం మరెవరికీ జరగకూడదనే ఉద్దేశంతోనే ఎంత దూరమైనా వెళ్లడానికి నేను సిద్ధపడ్డాను. చిన్న ఆరోగ్య సమస్య వచ్చిందని ఆస్పత్రికి వెళితే విగతజీవిని చేశారయ్యా.



- స్వాతంత్రోద్యమ సమయంలో చవితి ఉత్సవాలు
- అప్పట్లో ప్రజలంతా ఒక్కతాటిపైకి...!
- నేడు ఒకే వీధిలో ఒకటికి మించి...!
- గ్రామాల్లో, పట్టణాల్లో ఇదే పరిస్థితి...
- పెరుగుతున్న పోటీతత్వం.. కనుమరుగవుతున్న ఐక్యత

ఏకదంత.. ఉపాస్మహే

చవితి అనగానే గుర్తుకు వచ్చేది.. వినాయక నవరాత్రి ఉత్సవాలు.. అంగరంగ వైభవంగా నిర్వహించే ఈ ఉత్సవాల వెనుక పెద్ద చరిత్ర దాగి ఉంది. నిద్రాణంలో ఉన్న జనాన్ని తట్టి లేపి.. స్వతంత్ర సంగ్రామంలో పాలు పంచుకునేలా ప్రోత్సహించేందుకు గణపతి ఉత్సవాలకు అప్పట్లో బాల గంగాధర్ తిలక్ శ్రీకారం చుట్టారు. చవితి మండపాలను వేదికలుగా మలుచుకుని అనేకమంది స్వతంత్ర సంగ్రామ వీరులను తీర్చిదిద్దారు. అయితే నేడు పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తోంది.. ఐక్యత, స్ఫూర్తి స్థానంలో పోటీతత్వం పెరుగుతోంది. మనం అనేవారు నేడు 'మా' అంటూ పలుకుతున్నారు. ఒకరికి మించి ఒకరు పోటా పోటీగా హంగు ఆర్భాటాలతో చవితి ఉత్సవాలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో చవితి వేడుకల విశేషాలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం...!

గుంటూరు (నల్లచెరువు) : అది 1894వ సంవత్సరం. స్వరాజ్య సాధన దిశగా అనేక మంది పోరాటాలకు నాంది పలుకుతున్న కాలమది. బ్రిటీష్ పాలకుల నుంచి విముక్తి పొందాలని, ఎలాగైనా స్వాతంత్రం సాధించాలని ఎక్కువ మంది భావిస్తున్నా ఎక్కువమంది నిద్రాణస్థితిలో ఉన్న పరిస్థితి. అలాంటి వారిలో చైతన్యం రగిల్చేందుకు, హిందువులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు బాల గంగాధర్ తిలక్ నడుం బిగించారు. వినాయక ఉత్సవాలను నిర్వహించి జనాన్ని ఏకం చేయాలని తద్వారా వారిలో స్వాతంత్ర కాంక్ష రగల్చాలని భావించి తొలిసారి ముంబాయిలో అదే ఏడాది ఆయన చవితి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఆ ఏడాది అది కొంత సత్ఫలితాలు ఇవ్వడంతో పాటు దేశ నలుమూలల ఆ విషయం తెలిసింది. ఆ మరుసటి ఏడాది పూణే, బెంగుళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లో తొలిసారి చవితి వేడుకలు పదిరోజుల పాటు ఘనంగా నిర్వహించారు.

స్వాతంత్ర స్ఫూర్తే ప్రధాన అజెండా

1895లో స్వాతంత్ర స్ఫూర్తి, దేశ ప్రజల ఐక్యత, సమైక్యత అనే అంశాలు ప్రధాన అజెండాగా చవితి వేడుకలకు బాల గంగాధర్ శ్రీకారం చుట్టారు. అప్పట్లో చవితి మండపాల్లో వినాయక పూజలే కాకుండా సాయంత్ర సమయాల్లో సభలు, సమావేశాలు నిర్వహించేవారు. బ్రిటీష్ పాలకుల పాలనను ఎండగట్టే వారు. స్వరాజ్య సాధన కోసం ఏం చేయాలనే దానిపై చర్చించేవారు. అందరూ కలసికట్టుగా ఒక నిర్ణయం తీసుకుని దాన్ని అమలు చేసేవారు. ఇదే స్ఫూర్తి అప్పట్లో అన్ని ప్రాంతాల్లోనూ కనిపించింది.

మరి నేడు...!

అప్పట్లో గ్రామానికో విగ్రహం ఏర్పాటు చేసి పెద్దలు ముందుంటే.. యువకులు కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించే వారు. అప్పట్లో అంతా ఒక చోటకు చేరి సందడిగా పండగ చేసుకునే వారు. ఈ పండుగ వెనుక ఉన్న స్వరాజ్య సాధనతో పాటు ప్రకృతితో మమేకమై ఆరోగ్యాలు కాపాడుకునే వారు. అయితే నేడు పరిస్థితి ఇందుకు భిన్నంగా మారుతోంది. ఐక్యత, సమైఖ్యత స్థానంలో పోటీ తత్వం పెరుగుతోంది. ఒక ఊరిలో ఒక విగ్రహం స్థానంలో వీధి వీధినా విగ్రహాలు ఏర్పాటు చేసే స్థాయికి ఉత్సవాలు చేరాయి. ఒకరికి మించి ఒకరు పోటా పోటీగా హంగు ఆర్భాటాలతో చవితి ఉత్స వాలు జరుపుతున్నారు. పోటీ తత్వం మంచిదే అయినా ఇప్పుడు ఉత్సవాలు పర్యావరణ హితంగా కాకుండా పర్యావరణానికి హాని చేసేలా జరుగుతున్నాయి. బంక మట్టి స్థానంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో విగ్రహాలు చేస్తున్నారు. ఆకులు, అలములు స్థానంలో రసాయనాలు వినియోగిస్తున్నారు. భాజా భజంత్రీలు, మంగళహారతుల స్థానం లో బాణా సంచా మోతలు, తీన్‌మార్ వాయిద్యాలు నేడు ఉత్స వాల్లోకి వచ్చి చేరాయి.

పర్యావరణమే కాదు..


ఒక్క పర్యావరణానికే హాని కలిగించడమే కాకుండా పలు విధాల నష్టం చేకూర్చే రీతిలో నేడు చవితి ఉత్సవాలను కొందరు నిర్వహిస్తున్నారు. అప్పట్లో చవితి ఉత్సవాల సమయంలో వచ్చిన ధనాన్ని స్వరాజ్య సాధన కోసం వినియోగించారు. ఆ తరువాత క్రమం లో గ్రామాల్లోనో లేదా పట్టణాల్లోనో ఏదైనా మంచి పని కోసం వినియోగించారు. నేడు ప్రజల నుంచి వచ్చిన విరాళాలను హంగు ఆర్భాటాల కోసం వినియోగిస్తున్నారు. డీజేలు, ఫ్లడ్ లైట్స్, తీన్‌మార్ వాద్యాలు, బాణసంచా మోతలు అంటూ ధనాన్ని వృథా చేస్తున్నారు. ఇప్పటికైనా చవితి వేడుకల ప్రాముఖ్యతను గుర్తెరిగి ఈ వేడుకలు మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టేలా పెద్దలు ఆలోచనలు చేసి ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





జిల్లాలో
నంద్యాల ఫీవర్

- గెలుపోటములపై భారీగా బెట్టింగ్‌లు
- ఎక్కడ చూసినా ఉప ఎన్నికపైనే చర్చలు
- ప్రచారం ముగియడంతో జిల్లాకు నేతల పయనం



ఆంధ్రజ్యోతి, గుంటూరు : నంద్యాలలో ప్రచారం ముగిసింది. ఇక్కడ సామాన్యుల నుంచి రాజకీయ నాయకుల వరకు టెన్షన్ మొదలైంది. ఉదయం 5 గంటలకే మొదలయ్యే టీ దుకాణాల నుంచి... రాత్రి 11 గంటలకు మూసే బార్ల వరకు ఎక్కడ చూసినా ఒకటే చర్చ. అదే నంద్యాలలో జరుగుతున్న ఉప ఎన్నికపైనే. గెలుపు ఓటమిలపై ఉద్యోగుల నుంచి వ్యాపారి వరకు.. సామాన్యుడి నుంచి రాజకీయ నాయకుల వరకు ఇదే ప్రధాన టాపిక్. సోమవారం సాయంత్రంతో నంద్యాలలో ప్రచారం ముగిసింది. అయితే జిల్లాలో మాత్రం నంద్యాల పరిస్థితి ఎలా ఉంది? ఏ పార్టీ గెలుస్తుంది? ఏ పార్టీ పై పందెం వేయొచ్చు? ఎంత మెజారీటికి పందెం కాయాలి.. అనే అంశాలపై ఉత్కంఠ పెరిగింది. 2014 ఎన్నికలలో వైసీపీ గెలుచుకున్న సీటును టీడీపీ వశం చేసుకోగలుగుతుందా? అన్నదే ఇప్పుడు అందరిలో ఉత్పన్నమవుత్తున్న ప్రశ్న. ప్రతిపక్షనేతగా జగన్ సమర్థతకు, చంద్రబాబు పరిపాలనా దక్షతకు నంద్యాల ఫలితం అద్దం పడుతుందని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో జిల్లాలోని రాజకీయ వర్గాలలో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

రెండు పార్టీల అభిమానులు బెట్టింగులతో బిజీ...

టీడీపీ, వైసీపీల అభిమానులు వారం రోజుల నుంచే బెట్టింగులతో బిజీగా ఉన్నారు. జిల్లాలో కోట్ల రూపాయలు చేతులు మరాయంటే ఆతిశయోక్తి కాదు. ప్రచారానికి వెళ్లిన నాయకులతో పందెం రాయుళ్లు టచ్‌లో ఉంటూ బెట్టింగ్ భరిలోకి దిగుతున్నారు. ఒకటికి - ఒకటి, ఒకటికి - మూడు, ఒకటికి - ఐదు ఇలా బెట్టింగ్‌రాయుళ్లు పందేలు కాస్తున్నారని సమాచారం. తొలుత రూపాయికి రూపాయిగా ఉన్న బెట్టింగ్ ప్రస్తుతం పందెం రూపాయికి రెండు రూపాయలకు చేరిందని సమాచారం. నరసరావుపేటలో రసవత్తర చర్చలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో గెలుపు, ఓటముల పై జోరుగా పందాలు సాగుతున్నాయి. ఇప్పటికే రూకోటికి పైగా చేతులు మారినట్టు విశ్వసనీయ సమాచారం. పిడుగురాళ్ల ప్రాంతంలో నంద్యాల ఉప ఎన్నికలపై బెట్టింగ్‌లు జోరందుకుంది. 50 వేలకు లక్ష రూపాయలు చొప్పున రెట్టింపు ఇచ్చేవిధంగా సెల్‌ఫోన్‌లోనే బెట్టింగ్‌లు జరుగుతున్నాయి. వైసిపి గెలుస్తుందని ఓ వ్యక్తి రూ.2 లక్షలు బెట్టింగ్ పెట్టాడు. తెదేపా అభ్యర్థి ఖచ్చితంగా గెలుస్తాడని మరో వ్యక్తి 2 లక్షలకు 4 లక్షలు ఇచ్చేలా ఒప్పందం కుదిరినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా గ్రామస్థాయిలోనూ రూ. 50 వేలకు లోపు బెట్టింగ్‌లు జరుగుతున్నాయి.

జిల్లాకు చేరుకున్న నాయకులు

జిల్లాకు చెందిన టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ నాయకులు నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో కీలక పాత్ర పోషించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు చోట మోట నాయకులు నిన్నటి వరకు నంద్యాలలోనే ఉండి ప్రచారం చేశారు. టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు తమ అనుచరులతో కలిసి నంద్యాలలో పెద్దఎత్తున ప్రచారం చేశారు. సోమవారం సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగియడంతో వారందరూ తిరిగి జిల్లాకు చేరుకున్నారు.



లబ్ధిదారులకు ట్రాక్టర్లు పంపిణీ చేస్తున్న కేంద్రమంత్రి సుజనా చౌదరి, నన్నపనేని, ఎమ్మెల్యేలు ధూళిపాళ్ళ, ఆంజనేయులు, వేణుగోపాలరెడ్డి తదితరులు

- కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకురావాలి
- సంకల్పంతో సిద్ధి సభలో శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల

కల్తీలు, నకిలీలను
కట్టడి చేయాలి



చిలకలూరిపేట ప్రాంతానికి చెందిన 35 మంది లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న కేంద్ర మంత్రి సుజనా చౌదరి, స్పీకర్ డాక్టర్ కోడెల, ఎమ్మెల్యేలు రావెల, ధూళిపాళ్ళ తదితరులు

ఆంధ్రజ్యోతి - గుంటూరు: రైతులు ఉపయోగించే ఎరువులు, పురుగు మందులు, విత్తనాలలో నకిలీలు, కల్తీలను పూర్తిస్థాయిలో అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం పటిష్ఠమైన చట్టం ప్రవేశపెట్టాలని శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాద్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం నవభారత్ సంకల్పం పేరుతో సోమవారం వెంకటేశ్వర విజ్ఞాన మందిరం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్పీకర్ ప్రసంగించారు. విచ్చలవిడిగా మార్కెట్‌లోకి వస్తున్న నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులు, పురుగు మందులు, బయోలను అరికట్టాలంటే కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో రైతులు నష్టపోతున్నారని, పంటల బీమా పథకంపై అవగాహన పెంచాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ క్షేత్రస్థాయికి చేరాలన్నారు.

రైతు కొడుకు రైతు కావాలనుకోవడం లేదు..

వ్యాపారి కుమారుడు వ్యాపారిగా, రాజకీయ నేత కుమారుడు రాజకీయ నాయకుడిగా, ఉద్యోగి కుమారుడు అధికారిగా కావాలని కోరుకుంటున్నారని కానీ రైతు మాత్రం తన కుమారుడు తిరిగి రైతుగా ఉండాలని కోరుకోవడం లేదని కేంద్ర మంత్రి సుజనా చౌదరి అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలని అనేక కార్యక్రమాలను చేపట్టిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ అనుబంధ విభాగాలపై దృష్టి పెట్టాలని సంగం డెయిరీ ఛైర్మన్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సూచించారు. రైతులు ప్రత్యామ్నాయంగా పశు పెంపకంపై దృష్టి పెట్టినట్లు చెప్పారు.

జిల్లాలో వ్యవసాయ ఆదాయం రూ.20 వేల కోట్లు

ప్రతి ఏటా జిల్లా స్థూల ఆదాయం రూ.60 వేల కోట్లు.. దీనిలో వ్యవసాయ ఆదాయం రూ.20 వేల కోట్లుగా ఉందని కలెక్టర్ కోన శశిధర్ తెలిపారు. రైతుల ఆదా యాన్ని రెట్టింపు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలకు రైతులు, ప్రజా ప్రతినిధులు అండగా ఉండాలన్నారు. రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకం తగ్గించడం, తక్కువ నీటితో పంట పండించడం వంటి కార్యక్రమాలను వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు.



విజ్ఞాన మందిరంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ అనుబంధ విభాగాల స్టాల్స్

ఆధునిక వ్యవసాయ పరికరాల ప్రదర్శన

విజ్ఞాన మందిరం ఆవరణలో వ్యవసాయ, ఉద్యాన వన, పశు వైద్య, రైతునేస్తం, ఆధునిక వ్యవసాయ పరికరాల ఎగ్జిబిషన్‌ను మంత్రి సుజనా చౌదరి ప్రారంభించారు. మొదట కేంద్ర మంత్రి సభలో పాల్గొన్న రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులతో సంకల్ప దీక్ష చేయించారు. సభలో చిలకలూరిపేట ప్రాంతానికి చెందిన 35 మంది గొర్రెల పెంపకందారులకు రూ.10 లక్షల 50వేల చెక్కును కేంద్రమంత్రి సుజనా చౌదరి అందజేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మేకిన్ ఇండియా, స్వచ్ఛభారత్, స్మార్ట్ సిటీ వంటి కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సభలో ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ జానీ మూన్, ఎమ్మెల్యేలు ఆంజనేయులు, మోదుగుల వేణుగోపాలరెడ్డి, రావెల కిషోర్‌బాబు, ఎమ్మెల్సీ డాక్టర్ రామకృష్ణ, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, ఏజేసీ ముంగా వెంకటేశ్వరరావు, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ వల్లభనేని దామోదర్ నాయుడు, లాం వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఏడీఆర్ డాక్టర్ పావులూరి రత్నప్రసాద్, కృషి విజ్ఞాన కేంద్రానికి చెందిన డాక్టర్ యుగంధర్‌కుమార్, స్వాతంత్ర్య సమరయోధుడు పావులూరి శివరామకృష్ణయ్య, పశువైద్య విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ గంగాధర్, వ్యవసాయశాఖ జేడీ కృపాదాస్, ఆత్మ పీడీ సత్యానారాయణ, రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పాలకవర్గ సభ్యుడు మేకా లక్ష్మీనారాయణ, ఉద్యానవశాఖ డీడీ జయచంద్రారెడ్డి, జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత బండారు శ్రీనివాసరావు, పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ ఎం.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో సాయిరేవతికి పసిడి పతకం



సాధించిన పతకాలతో సాయిరేవతి

తెనాలి కల్చరల్: పట్టణానికి చెందిన ఘట్టమనేని సాయిరేవతి కేరళ ఆలప్పీలో ఈ నెల 15 నుంచి 19 వరకు జరిగిన సీనియర్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ 2017లో పాల్గొని డెడ్ లిఫ్ట్‌లో బంగారు పతకం, ఓవరాల్ చాంపియన్‌షిప్‌లో వెండి పతకం సాధించింది. ఆమె 63 కేజీల కేటగిరిలో పవర్ లిఫ్టింగ్ చేసి జాతీయ స్థాయిలో రెండు పతకాలను దక్కించుకుంది. సెప్టెంబర్ 10 నుంచి సౌత్ ఆఫ్రికాలో జరగనున్న పవర్ లిఫ్టింగ్ పోటీల్లో భారత దేశం తరపున పాల్గొని గోల్డ్ మెడల్ సాధిస్తానని సాయిరేవతి ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో కామన్ వెల్త్ క్రీడల్లో పవర్ లిఫ్టింగ్‌లో ఆస్ట్రేలియాకు చెందిన క్రీడాకారిణి 420 కేజీలు లిఫ్ట్ చేసి రికార్డు సృష్టించారని ఆ రికార్డును అధిగమించే దిశగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. పసిడి పతకం సాధించిన సాయిరేవతిని తెనాలి ఆదాయ పన్ను శాఖ అధికారులు చంద్రశేఖరరెడ్డి, కుబేర్‌సింగ్‌లు సోమవారం అభినందించారు. ఇండియన్ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చాంపియన్‌షిప్‌లో దేశంలోని పలు రాష్ట్రాల నుంచి 4 వేల మంది క్రీడాకారులు పాల్గొన్నారని, ఆంధ్రప్రదేశ్ నుంచి 53 మంది హాజరయ్యారని కోచ్ నల్లక శేషగిరి చెప్పారు.

పిల్లలకు న్యూమోకోకల్ వ్యాక్సిన్

- న్యూమోనియా, మెనింజిస్ వ్యాధుల నుంచి రక్షణ
- సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాలో చేరిన వ్యాక్సిన్
- ఐదేళ్లలోపు పిల్లలకు సూదిమందు రూపంలో టీకా



గుంటూరు(మెడికల్): జిల్లాలో ఐదేళ్లలోపు చిన్నారులకు న్యూమోకోకల్ కాంజుగేటివ్ వ్యాక్సిన్(పీసీవీ)ను ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించే సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో(యూఐపీ) ఈ వ్యాక్సిన్‌ను చేర్చారు. ఐదేళ్లలోపు చిన్నారులకు మూడు మోతాదులుగా ఈ టీకాను ఇస్తారు. ఫలితంగా ప్రమాదకరమైన న్యూమోనియా, మెనింజిస్ వ్యాధుల నుంచి పిల్లలకు సంపూర్ణ రక్షణ లభిస్తుంది. మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ మాదిరిగా న్యూమోకోకల్ కాంజుగేటివ్ వ్యాక్సిన్ కూడా పిల్లలకు సూది మందు రూపంలో ఇస్తారు. పసి పిల్లల పాలిట ప్రమాదకరంగా పరిణమించే 13 రకాల న్యూమోకోకల్ బ్యాక్టీరియాలను నుంచి ఇది రక్షణ కల్పిస్తుంది. దీని ఫలితంగా ఛాతి ఇన్‌ఫెక్షన్ సంబంధిత న్యూమోనియా వ్యాధి, మెదడు సంబంధిత ఇన్‌ఫెక్షన్ అయిన మెనింజిటిస్ నుంచి పిల్లలకు సంపూర్ణ రక్షణ లభిస్తుంది. ఇప్పటికే ఈ న్యూమోకోకల్ టీకాను మొదటి దశగా హిమాచల్‌ప్రదేశ్, బీహార్‌లోని 17 జిల్లాలు, ఉత్తరప్రదేశ్‌లో ఏడు జిల్లాల్లో ప్రవేశపెట్టారు. రెండో దశగా త్వరలో మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో ఈ వ్యాక్సిన్‌ను ప్రవేశపెడుతున్నారు. మూడో దశలో ఆంధ్రప్రదేశ్ సహా ఇతర రాష్ట్రాల్లో న్యూమోకోకల్ కాంజుగేటివ్ వ్యాక్సిన్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది.

12 వ్యాధుల నుంచి పిల్లలకు రక్షణ...

ఐదేళ్లలోపు పిల్లల మరణాలకు న్యూమోనియాకే అతి పెద్ద ప్రాణాంతక వ్యాధిగా పరిణమిస్తోంది. దేశంలో 20 శాతం మరణాలు, సుమారుగా 12 లక్షల మంది పిల్లలు మృతి చెందుతున్నారు. 2010లో దేశంలో నమోదైన మొత్తం శిశు మరణాల్లో ఏకంగా 30 శాతం న్యూమోనియా కారణంగా సంభవించడం గమనార్హం. ప్రస్తుతం దేశమంతటా దశల వారీగా న్యూమోకోకల్ టీకా మందు ప్రవేశపెట్టడంతో భవిష్యత్తులో శిశు మరణాల రేటు(ఐఎంఆర్) బాగా తగ్గుతుందని వైద్య వర్గాలు భావిస్తున్నాయి.

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fablous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.

లింగం : ఏమన్నాడేంటి?

సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.

లింగం : !!!!!!!!

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికి ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ ప్లాంట్స్

పాయిజన్ గార్డెన్‌లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుంటుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకోకూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్‌లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్లు, గులాబీ, టొపీరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ కాస్కేడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలపడానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్తకాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానుభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





పువ్వుల్లో దాగున్న...

అక్విల్జియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.

అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టుకుంటుంది.

బ్రుగ్స్‌మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వొమిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.

పదాలు కనుక్కోండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్


1. సఅక్తి ▸ ....
2. డిరాబ ▸ ....
3. వియంష ▸ ....
4. క్కువఎ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్


1. HNTU ▸ ....
2. MBOB ▸ ....
3. WODO ▸ ....
4. DETI ▸ ....



దారి కనుక్కోండి



ఔనా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.

చెప్పగలరా?

వరిలో ఉన్నా
కానీ పురిలో లేను
లుప్తంలో ఉన్నా
కానీ గుప్తంలో లేను
వరిలో ఉన్నా
కానీ గిరిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలువ
జంతర్‌మంతర్
1. ఆసక్తి 2. రాబడి
3. విషయం 4. ఎక్కువ
జంబ్లింగ్ వర్డ్స్ :
1.HUNT 2.BOMB
3.WOOD 4.TIDE

మీకు తెలుసా?




తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ



విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
   ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
   సి) ఎ, బి డి) ఎ, బి లు కావు
2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
   ఎ) $1\ \Omega = 10^{10}$ ab Ω బి) $1\ \Omega = 10^{8}$ ab Ω
   సి) $1\ \Omega = 10^{9}$ ab Ω డి) $1\ \Omega = 10^{7}$ ab Ω
3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
   ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3
4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
   ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω
5. ఓం నియమం అనువర్తించకూడనిది?
   ఎ) ఎసి వలయం
   బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
   సి) వాహకాలు డి) అర్ధ వాహకాలు
6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
   ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
   సి) నాలుగోవంతవుతుంది డి) మారదు
7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
   ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్
8. 1 KWH విలువ =
   ఎ) 36×10^{5} J బి) 36×10^{5} ev
   సి) 36×10^{6} J డి) 36×10^{3} J
9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω . అయితే ఆ నిరోధాలు Ω లలో
   ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8
10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
    ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C
11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
    ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్
12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
    ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
    బి) మాక్స్‌వెల్ నిబంధన
    సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
    డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన
13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
    ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
    సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ
14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
    ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
    సి) g కి సమానం డి) పైవేవీ కావు
15. పాస్ఫర్ - బ్రాంజ్ ధర్మం?
    ఎ) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం తక్కువ
    బి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
    సి) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
    డి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం తక్కువ
16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
    ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
    బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
    సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
    డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం
17. 'గాస్' కు సమానమైన విలువ?
    ఎ) 10^{4} T బి) 10^{3} T సి) 10^{2} T డి) 10T
18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
    ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
    సి) వాటి వేగాలు తగ్గుతాయి
    డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు
19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
    ఎ) తగ్గుతుంది బి) స్థిరం
    సి) శూన్యం డి) పెరుగుతుంది
20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
    ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
    సి) మల్టిమీటరు డి) ఓం మీటరు
21. B, H, I ల సంబంధం?
    ఎ) $B = u_0 H$
    బి) $B = u_0 (H + I)$
    సి) $B = u_0 I + H$ డి) $B = uH$
22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
    ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
    సి) మారదు డి) మారుతుంది.
23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
    ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2
24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
    ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
    సి) పేలిపోతుంది
    డి) ఎటువంటి మార్పునకు లోను కాదు
25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
    ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
    బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
    సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
    డి) అధికంగా వేడిచేయాలి.
26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
    ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
    సి) ప్రేరకత్వం డి) నిరోధం
27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
    ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
    సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు
28. 100 w, 200V బల్బు నిరోధం ------
    ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω
29. మానవుని నిరోధం సుమారు -------
    ఎ) 10^{2} Ω బి) 10^{4} Ω సి) 10^{5} Ω డి) 10^{6} Ω
30. ఒక అర్ధ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
    ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
    సి) మారదు డి) పైవేవీ కాదు
31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
    ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω
32. శక్మాంతరాన్ని ------తో కొలుస్తారు?
    ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
    సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్
33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
    ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
    సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్
34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
    ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
    సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం
35. టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?
    ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి
36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
    ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
    సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్
37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
    ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
    సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు
38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
    ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
    సి) తగ్గుతుంది డి) చెప్పలేం
39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
    ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
    సి) ఓం మీటర్ డి) మీటర్ / మో
40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
    ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
    సి) మాంగనీస్ డి) క్రోమియం
41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
    ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
    సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ
42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
    ఎ) $w = iRt$ బి) $w = i^2 R/t$
    సి) $w = i^2 Rt$ డి) $w = i^2 t/R$
43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
    ఎ) $p = vi$ బి) $p = v^2/R$
    సి) $p = i^2 R$ డి) పైవన్నీ
44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
    ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v
45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
    ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
    సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను
46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
    ఎ) Q = mst బి) Q = ms/t
    సి) Q = m/st డి) Q = ms
47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
    ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
    సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్
48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
    ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
    డి) పెరిగి తగ్గుతుంది
49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.
    ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
    సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు
50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
    ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
    బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
    సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
    డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) బి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) సి	41) డి	50) బి
			33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 198

విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్

అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి

వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు

ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.1000

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.

ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4

చిరునామా: Director of Medical Education, AP, Vijayawada

వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.

కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు

కోర్సు ఫీజు: రూ.18,000

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25

వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఏ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది

కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్‌ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్

అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.

ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా

ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.

క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు

క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26

యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31

వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**'నకు దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యూమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్

అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జిఆర్ఇ/ సిఎస్ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11

వెబ్‌సైట్: www.iitbmonash.org

India's largest trade partner?

Current Affairs & GK

A. Ravi Prakash Reddy
Senior Faculty



1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on.....
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ......
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the ....
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh
5) None of these

12. Match the following?

Author	Book
A. Y.V.Reddy	(i) A Life in Science
B. C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C. Arundhati Roy	(iii) Matoshree
D. Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. The 75th anniversary of the Quit India Movement was observed across the country on ......
1) 7th August 2017 2) 8th August 2017
3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

14. The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. Find the Arundhati Roy's first novel?
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. Usain Bolt, greatest sprinter, belongs to .....
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. World's largest Crude Oil importer?
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. World's largest Crude Oil exporter?
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. India's largest trade partner?
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. Who is the author of book "The Adivasi Will Not Dance"?
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. Who is the Union Minister for Environment, Forests and Climate Change?
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

25. What is the nation wide campaign to protect elephants, launched by Union Ministry of Environment and Forests on the occasion of World Elephant Day observed on 12th August 2017?
1) Project Elephant
2) Project Heritage Animal
3) Project Gaja Raja 4) Gaj Yatra
5) None of these

26. Which of the following is the India's largest Regional Rural Bank (RRB)?
1) Andhra Pragathi Grameena Bank
2) Prathama Bank
3) Allahabad UP Gramin Bank
4) Maharashtra Gramin Bank
5) Kerala Gramin Bank

27. Mercosur is a sub-regional bloc between countries of which of the following continents?
1) North America
2) South America
3) Africa 4) Asia 5) None of these

28. McMohan Line represents boundary between which following two countries?
1) India and Afghanistan
2) India and Pakistan 3) India and China
4) India and Bangladesh 5) None of these

29. Which company occupies No.1 position in Fortune Global 500 list 2017, which ranks companies by their revenues in 2016?
1) Walmart 2) State Grid
3) Sinopec Group
4) China National Petroleum
5) Toyota Motors

30. How many Indian companies listed in Fortune Global 500 companies list?
1) 6 2) 7 3) 8 4) 9 5) None of these

31. SBI's rank in the Fortune Global 500 companies list?
1) 117 2) 217 3) 317 4) 417
5) None of these

32. Match the following?

Company	Country
A. Toyota Motors	(i) USA
B. Berkshire Hathaway	(ii) Germany
C. Volkswagen	(iii) South Korea
D. Samsung Electronics	(iv) France
E. AXA	(v) Japan

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(iii)	(iv)	(ii)	(i)	(v)
3)	(iv)	(iii)	(i)	(ii)	(v)
4)	(i)	(ii)	(iii)	(iv)	(v)
5)	(v)	(i)	(ii)	(iii)	(iv)

33. First bank to introduce ATM in India was HSBC in...
1) 1957 2) 1967 3) 1977 4) 1987
5) None of these

Answers

1) 2	6) 1	11) 1	16) 5	22) 1	28) 3
2) 1	7) 3	12) 4	17) 1	23) 3	29) 1
3) 5	8) 5	13) 3	18) 1	24) 1	30) 2
4) 3	9) 2	14) 1	19) 1	25) 4	31) 2
5) 1	10) 1	15) 1	20) 2	26) 5	32) 5
			21) 2	27) 2	33) 4

Jobs ఉద్యోగాలు

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బిఇసిఐఎల్) - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42

- **కంటెంట్ ఆడిటర్**

ఖాళీలు: 1
అర్హత: పీజీ డిప్లొమా(జర్నలిజం/ మాస్ కమ్యూనికేషన్) + విజువల్ మీడియా లేదా న్యూస్ ఏజెన్సీ(ఎఎన్ఐ/ పిటిఐ/ యుఎన్ఐ)ల్లో మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ డిప్యూటీ డైరెక్టర్ (న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **సీనియర్ మానిటర్**

ఖాళీలు: 3
అర్హత: పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం ఉత్తీర్ణత + మీడియా / న్యూస్ ఏజెన్సీల్లో రెండేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ అసిస్టెంట్ డైరెక్టర్(న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **మానిటర్**

ఖాళీలు: 38
అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి. పీజీ డిప్లొమా(జర్నలిజం)/డిగ్రీ(జర్నలిజం / మాస్ కమ్యూనికేషన్) పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.becil.com

సిఎస్ఐఆర్ నెట్

కౌన్సెల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్)- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)కు ప్రకటన విడుదల చేసింది.
విభాగాలు: కెమికల్ సైన్సెస్/ ఎర్త్, అట్మాస్ఫియరిక్/ ఓషన్/ ప్లానెటరీ సైన్సెస్/ లైఫ్ సైన్సెస్/ మేథమెటికల్ సైన్సెస్/ ఫిజికల్ సైన్సెస్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఎమ్మెస్సీ / తత్సమాన పరీక్ష/ ఇంటిగ్రేటెడ్ బిఎస్- ఎంఎస్/ నాలుగేళ్ల బిఇ/ బిటెక్/ బిఫార్మసీ/ ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జెఆర్ఎఫ్‌లకు జూలై 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. లెక్చరర్‌షిప్‌నకు వయోపరిమితి నిబంధన లేదు.
సిఎస్ఐఆర్ - యుజిసి టెస్ట్ జరిగే తేదీ: డిసెంబరు 17
పరీక్ష కేంద్రాలు: గుంటూరు, హైదరాబాద్
పరీక్ష ఫీజు: రూ.1000(ఒబిసిలకు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఫీజు డిపాజిట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ఆన్‌లైన్ దరఖాస్తునకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16
ఆన్‌లైన్ దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 23
వెబ్‌సైట్: www.csirhrdg.res.in

పీజెటిఎస్ఎయు

హైదరాబాద్, రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజెటిఎస్ఎయు)- **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 224
విభాగాలు: అగ్రికల్చర్ 186(6 పోస్టులను లైబ్రరీ సైన్స్‌కు కేటాయించారు), అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ 22, హోం సైన్స్ 16
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 29
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

7,6,5,2 స్టార్లకు మాత్రమే

నిశ్చింతగా ఊరెళ్లండి..

● రూరల్ ఎస్పీ అప్పలనాయుడు
● ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌పై పోలీసులకు అవగాహన
● తెనాలి, వినుకొండలలో 700 పేర్లు నమోదు

గుంటూరు: ఏ భయం లేకుండా ఇక మీరు నిశ్చింతంగా ఊరు వెళ్లవచ్చు... దొంగల భయమే ఉండదు.. ఎవరైనా చోరీకి ప్రయత్నిస్తే లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్‌హెచ్‌ఎంఎస్) ద్వారా ఇట్టే పసికట్టి కటకటాలా వెనక్కు నెట్టివేస్తామని రూరల్ ఎస్పీ అప్పలనాయుడు హెచ్చరించారు. ఇటీవల రూరల్ పరిధిలో ఆవిష్కరించిన ఎల్‌హెచ్‌ఎంఎస్‌ను త్వరలో తెనాలి, వినుకొండలలో ప్రయోగాత్మకంగా ప్రారంభించబోతున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని 700 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. దీనికి సంబంధించిన పరికరాలు ఒకటి రెండు రోజుల్లో అందుబాటులోకి వస్తాయని, అవి రాగానే తెనాలి, వినుకొండలలో ప్రారంభిస్తామన్నారు. ఆ విధంగా పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు తమ సెల్ ద్వారా పోలీస్ సహాయం కోరితే తాము వెళ్లి ఆయా ఇళ్లకు అత్యంత రహస్యంగా నిఘా కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా తాళం వేసి ఉన్న ఇళ్లల్లో పెద్ద ఎత్తున దొంగతనాలు జరుగుతున్న విషయం విదితమే. చోరీ జరిగాక దొంగలను పట్టుకోవడం తలకు మించిన భారంగా మారిపోయింది. ఈ పరిస్థితిని నివారించేందుకు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్‌హెచ్‌ఎంఎస్)ను పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి తెచ్చారు. దీనిలో భాగంగా సోమవారం ఈ యాప్‌ను రూరల్ ఎస్పీ సీహెచ్ వెంకట అప్పలనాయుడు, ఐటీ కోర్ సీఐ రాజశేఖర్‌రెడ్డి పోలీస్ కార్యాలయంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐలు, ఎస్సైలకు అవగాహన కల్పించారు. ఈ యాప్‌ను ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, అది ఏ విధంగా పని చేస్తుందో రూరల్ ఎస్పీ అప్పలనాయుడు, సీఐ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.


కెమెరా చూపుతున్న రూరల్ ఎస్పీ అప్పలనాయుడు

పోలీస్, యజమానికి సమాచారం..

తాళం వేసి ఉన్న ఇంటికి పోలీసులు ఎల్‌హెచ్‌ఎంఎస్ విధానం ద్వారా నిఘా కెమెరా అమర్చిన తరువాత ఎవరైనా దొంగలు కానీ అపరిచిత వ్యక్తులు కానీ లోనికి ప్రవేశిస్తే వెంటనే ఇంటి యజమాని సెల్‌ఫోన్‌కు సమాచారం వెళ్తుంది. అదే సమయంలో పోలీసు కంట్రోల్ రూమ్‌కి కూడా సమాచారం వస్తుంది. ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించినట్లు అలారం మోగుతుంది. ఆ ఫుటేజ్ కంట్రోల్ రూమ్‌కు చేరుతుంది. అక్కడి నుంచే ఎంత మంది వచ్చారు. ఎవరు వచ్చారు, ఏ విధంగా లోనికి ప్రవేశించారనేది కూడా ప్రత్యక్షంగా చూడవచ్చు. వెంటనే కంట్రోల్ రూమ్ సిబ్బంది రక్షక్ లేదా స్థానిక పోలీసులను, బీటు సిబ్బందిని అప్రమత్తం చేస్తారు. క్షణాల్లో వారంతా ఆ ఇంటిని చేరుకుంటారు. మరో వైపు ఇంటి యజమాని కూడా అప్రమత్తమై పక్కింటి వారికి లేదా బంధువులకు సమాచారం ఇచ్చి అప్రమత్తం చేసుకునే అవకాశం ఉంటుంది.

గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్..

గూగుల్ ప్లే స్టోర్‌లో ఎల్‌హెచ్‌ఎంఎస్ ఏపీపోలీస్ అనే యాప్‌ను డౌన్‌లోడ్ (ఇన్‌స్టాల్) చేసుకోవాలి. ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ ఓపెన్ చేసి యజమాని పేరు, ఫోన్ నెంబర్, జిల్లా, ఇంటి నెంబరు, అడ్రస్ తదితర వివరాలు నమోదు చేయాలి. రిజిస్ట్రేషన్ కన్ఫార్మ్ చేసుకునేందుకు ఓటీపీ వస్తుంది. ఓటీపీని ఎంటర్ చేస్తే యూజర్ ఐడీ వస్తుంది. ఐడీ మర్చిపోకుండా గుర్తుంచుకోవాలి.

క్రీడాకారిణులను మరింత ప్రోత్సహించాలి

● ఏఎంజీ సీఈవో విజయకుమార్ ● ప్రారంభమైన సాఫ్ట్‌బాల్ బాలికల జిల్లా జట్టు శిక్షణ


సాఫ్ట్‌బాల్ జిల్లా బాలికల జట్టుతో ఏఎంజీ సీఈవో విజయకుమార్, పీడీ తదితరులు

చిలకలూరిపేట అర్బన్ : క్రీడలలో ప్రతిభ చూపుతున్న బాలికలను ప్రోత్సహించి వారు మరింతగా రాణించేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఏఎంజీ సీఈవో విజయకుమార్ పేర్కొన్నారు. ఏఎంజీ క్రీడా మైదానంలో గుంటూరు సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ బాలికల జట్టు శిక్షణ శిబిరాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ శిక్షణ కాలంలో మెలకువలు నేర్చుకుని రాష్ట్రస్థాయిలో సత్తాచాటాలన్నారు. ఈ నెల 17న గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డలో నిర్వహించిన పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరచిన విద్యార్థినులను సాఫ్ట్‌బాల్ జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. సోమవారం నుంచి ఈ నెల 31వ తేదీ వరకు ఏఎంజీ ప్రాంగణంలో శిక్షణ ఇవ్వనున్నారు. సెప్టెంబర్ 1 నుంచి 3వ తేదీ వరకు ఒంగోలులో జరిగే రాష్ట్రస్థాయి బాలికల సబ్ జూనియర్స్ పోటీలలో వీరు తలపడనున్నారు. కార్యక్రమంలో సీపీవో కృపారావు, చిలకలూరిపేట వ్యాయామ సం ఘం అధ్యక్ష కార్యదర్శులు వీరయ్య, ఖాదర్ మస్తాన్, ఇవాంజెలికల్ డైరెక్టర్ బ్రదర్ జాన్‌రాజ్, ఏఎంజీ హెచ్‌ఎంలు మేరి, కృపాదానం, సాతులూరు, రొంపిచర్ల పీడీలు అంజమ్మ, తిరుమలబాయి, వ్యాయామ ఉపాధ్యాయులు శేఖర్, కృపారావు, రాజు, రాజేష్, జీవన్, వీరశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఫేజ్-3 గూగుల్ కోడ్ ట్రైనింగ్ ప్రారంభం

రామకృష్ణాపురం(సత్తెనపల్లిరూరల్): మండలంలోని రామకృష్ణాపురం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం గూగుల్ కోడ్ ట్రైనింగ్ (ఫేజ్-3)పై శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఫేజ్-2లో రాష్ట్రంలోని బాలికల గురుకులాల్లో ఒక్కో సెంటర్ నుంచి 48 మందికి శిక్షణ ఇచ్చారని, వీరిలో అత్యుత్తమ ప్రతిభ చూపిన వారిని ఒక్కో గురుకులం నుంచి 9 మంది చొప్పున ఎంపిక చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కేవీస్వీ స్వర్ణకుమారి తెలిపారు. వీరికి ఫేజ్-3లో కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థినులకు శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలోని 7 సెంటర్ల నుంచి బాలికలు వచ్చారని, రామకృష్ణాపురంతోపాటు అద్దంకి, హిందూపురం, నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెం, కృష్ణాజిల్లా, చిత్తూరు, పలమనేరులోని గురుకులాల నుంచి విద్యార్థినులు శిక్షణకు వచ్చారన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు.

డాక్టర్ ఆచార్యులకు ఔట్ స్టాండింగ్ రీసెర్చర్ పురస్కారం

బాపట్ల : బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల గణితశాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ కేవీఎల్ఎన్ ఆచార్యులకు ఔట్ స్టాండింగ్ రీసెర్చర్ 2017 పురస్కారం లభించింది. ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్గనైజ్డ్ రీసెర్చ్ (ఆస్ట్రేలియా, ఇండియా సంయుక్త పరిశోధనా సంస్థ) పరిశోధనా రంగంలో విశేషమైన ప్రతిభ కనబరచిన ప్రతిభావంతులకు ఈ పురస్కారాన్ని అందిస్తుంది. 2017 సంవత్సరానికి గణితంలో పరిశోధనలకు డాక్టర్ ఆచార్యులకు ఈ పురస్కారం లభించింది. ఆయన సంపాదకీ యంలో 70 కిపైగా అంత ర్జాతీయస్థాయి పరిశోధనా పుస్తకాలు వెలువడ్డాయి. గణితశాస్త్ర పరిశోధనలో 3 ప్రపంచ రికార్డులు నెలకొల్పారు. ఈ పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా డాక్టర్ ఆచార్యులను పట్టణ ప్రముఖులు అభినందించారు.


డాక్టర్ ఆచార్యులు

ఫైనాన్సర్ వేధింపులతో యువకుడి ఆత్మహత్యాయత్నం

నరసరావుపేట లీగల్ : ఫైనాన్సర్ వేధింపులు భరించలేక పట్టణానికి చెందిన బత్తుల కిరణ్ సాయి అనే యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. బాధితుడి కథనం మేరకు.. కిరణ్ సాయి సెకండ్ హ్యాండ్ మోటారు సైకిల్ కోసం పట్టణంలోని పద్మపూజిత ఫైనాన్స్ సంస్థలో రుణం తీసుకున్నాడు. రూ.12 వేలు బకాయి ఉందని మోటారు సైకిల్‌ను ఫైనాన్స్ సంస్థ వారు స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించగా కిరణ్ తల్లి రూ.12 వేలు ఒకేసారి కట్టలేమని, రూ.5 వేలు చెల్లించబోగా నిరాకరించి అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి గలాటా సృష్టించారు. ఈ నెల 18న చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించి తాను ఫైనాన్సర్ రమేష్ చౌదరిని ప్రశ్నించగా ఎక్కడ ఉన్నావురా అని వివరాలు తెలుసుకొని సతీష్ రోడ్డులో ఉన్న తన వద్దకు వచ్చి కర్రతో కొందరు యువకులతో కలిసి దాడి చేశారన్నారు. ఈ మేరకు ఆ ప్రాంతంలో ఉన్న కొందరు వ్యక్తులు ఈ సంఘటనను సెల్ ఫోన్‌లో రికార్డు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. అతని వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు బాధితుడు తెలిపారు. బాధితుని తల్లి శైలజేశ్వరి మాట్లాడుతూ తమ కుమారుడు ఫైనాన్స్‌లో రూ.17 వేలు తీసుకున్నాడని, దీనికి గాను ఇప్పటి వరకు రూ.32 వేలు చెల్లించామన్నారు. వాహనాన్ని స్వాధీనం చేసుకుని కూడా ఇంకా రూ.12 వేలు చెల్లించాలని తమను వేధిస్తున్నారని, రెండు విడతలుగా చెల్లిస్తామని చెప్పినా దౌర్జన్యంగా తన కుమారుడిపై అసభ్యపదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పడ్డారని, దీంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు పేర్కొన్నారు. ఈ మేరకు ఒకటవ పట్టణ పోలీసులు బాధితుని వద్ద నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసుకొని కేసు నమోదు చేశారు. ఒకటవ పట్టణ ఎస్ఐ నారాయణ మాట్లాడుతూ నిందితులపై కేసు నమోదు చేశామని, త్వరలో వారిని అరెస్టు చేస్తామని, ఇటువంటి చర్యలకు పాల్పడే వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షలకు గురయ్యేలా కేసులు నమోదు చేయనున్నట్టు తెలిపారు.

చలానాలతో చితికిపోతున్న ఆటో కార్మికులు

● ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజి

బాపట్ల టౌన్ : ఆర్టీవో, పోలీసు అధికారులు నిరంతరం ఏదో ఒక సాకు చూపుతూ భారీ మొత్తంలో చలానాలు రాసి కేసులు నమోదు చేసి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని, దీంతో ఆటోకార్మికులు జీవనోపాధి కోల్పోతున్నారని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నన్నపునేని శివాజి పేర్కొన్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ఆటోవర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆటోకార్మికులపై భారీమొత్తంలో రాస్తున్న చలానాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రవాణ వాహనాలపై పెంచిన పీజులు, పెనాల్టీలను తగ్గిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీ ఇచ్చాయ ని, ఆ హామీ నేటికి అమలు కు నోచుకోలేదన్నారు. ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలో ఈ నెల 23వ తేదిన నిరసన ప్రదర్శన జరుగుతుందని, ఆటోకార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీ యూ బాపట్ల డివిజన్ నాయకులు ఉయ్యూరి శ్రీనివాసరావు, డివిజన్ ఆటోయూనియన్ గౌరవాధ్యక్షుడు గొలపల పూర్ణచంద్రరావు, యూనియన్ నాయకులు నన్నం కోటేశ్వరరావు, నక్కల శ్రీనివాసరావు, రత్నబాబు, బుజ్జి, షేక్.మస్తాన్‌వలి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

'రైల్వే డబ్లింగ్' స్థల పరిశీలన

ఫిరంగిపురం : రైల్వే డబ్లింగ్ పనులకు అవసరమైన స్థలా న్ని స్థానిక రెవెన్యూ అధికారుల తో కలసి రైల్వే అధికారులు సోమవారం పరిశీలించారు. మండలంలోని వేమవరం, మేరికపూడి గ్రామాలను సందర్శిం చారు. మొదటి విడతగా వేమ వరంలో రెండు కిలో మీటర్లు, మేరికపూడిలో అర కిలో మీటరు పొడవున భూమిని పరిశీలించారు. కార్యక్ర మంలో రైల్వే సెక్షన్ అధికారి విద్యాసాగర రావు, తహసీల్దార్ పార్థసారధి, ఈవోపీఆర్డీ లక్ష్మీదేవి, ఏఈపీఆర్ వెంకటేశ్వరరావు, ఫారెస్టు రేంజర్ వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రేఖ, సర్వేయర్ కిషోర్ కుమార్, జిల్లా సర్వేయర్లు, రైల్వే, ఆర్‌అండ్‌బీ అధికారులు పాల్గొన్నారు.


స్థల పరిశీలన చేస్తున్న అధికారులు

అంతర్ జిల్లా క్రికెట్ పోటీల విజేత అనంతపురం

నరసరావుపేట టౌన్ : స్థానిక ఆంధ్రా పబ్లిక్ స్కూల్ ఆవరణలోని ఎస్‌కెఆర్‌బీఆర్ క్రికెట్ మైదానంలో జరుగుతున్న అండర్ - 16 అంతర్ జిల్లాల బాలుర క్రికెట్ పోటీలలో అనంతపురం జిల్లా విజేతగా నిలిచింది. ఇన్నింగ్స్ 170 పరుగుల తేడాతో విజయాన్ని నమోదు చేసుకుంది. రెండో ఇన్నింగ్స్ సోమవారం ప్రారంభించిన శ్రీకాకుళం జట్టు 102 పరుగులకే ఆలౌట్ అవడంతో అనంతపురం జట్టు భారీ విజయం సాధించింది. అనంతపురం జట్టు బోనస్ పాయింట్లతో ఏడు పాయింట్లు సాధించింది. అండర్ - 16 స్టేట్ సెలెక్టర్ కృష్ణమోహన్, జిల్లా సెలెక్టర్ అమరనాథ్, సీతాపతిరావు, ఏసీఏ కోచ్ కృష్ణ, కో-ఆర్డినేటర్ పురుషోత్తమరావు పోటీలను పర్యవేక్షించారు.

చోరీ కేసులో నాలుగు నెలల జైలు

నరసరావుపేట లీగల్ : చోరీ సొత్తు కలిగి ఉన్నట్లు నేరం రుజువవడంతో నిందితులు మండలంలోని ఇస్సపాలెంకు చెందిన మేకల ప్రసాదు, తమ్మిశెట్టి గోపీ, పమిడిపాడుకు చెందిన గుడికందుల గోపీ, మల్లెల కోటయ్యలకు ఒక్కొక్కరికి నాలుగు నెలల జైలు శిక్ష విధిస్తూ స్థానిక మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌పీడీ వెన్నెల సోమవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం వివరాలు.. 2015 ఏప్రిల్ 17న పట్టణంలోని పనసతోటకు చెందిన షేక్ జానీ, అతని మిత్రుడు, మిత్రుని చెల్లెలు ఇస్సపాలెం గ్రామంలో మిత్రుడిని కలుసుకొని భోజనం నిమిత్తం గుంటూరు రోడ్డులోని ఆర్‌కే రెస్టారెంట్‌కు వెళ్తుండగా ఇస్సపాలెం, గుంటూరు బైపాస్ రోడ్డులో నిందితులు వీరిని అటకాయించి బంగారు, వెండి ఆభరణాలు, సెల్ ఫోన్లను దోచుకున్నట్టు పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణలో నేరం రుజువవ్వటంతోపై విధంగా కోర్టు తీర్పు వెలువడింది. ఏపీపీ కె.చారుమతి ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

శ్రీనివాసపురంలో సిమెంట్ రోడ్లు నిర్మించాలి

● అఖిల భారత కన్నెగంటి హనుమంతు సేవా సంఘం

దాచేపల్లి: పొందుగుల గ్రామ శివారు శ్రీనివాసపురంలో మౌలిక వసతులు కల్పించాలని అఖిల భారత కన్నెగంటి హనుమంతు సేవా సంఘం ప్రభుత్వాన్ని కోరింది. సోమవారం గ్రామంలో పర్యటించిన సంఘ సభ్యులు కనకం వెంకటేశ్వర్లు, తోట నాగేశ్వరరావు, బొజ్జా వెంకట కృష్ణ మాట్లాడుతూ, సిమెంటు రోడ్లు నిర్మించాలని, మంచి నీటి సమస్యలు పరిష్కరించాలని, శ్రీనివాసపురం నుంచి శ్రీనగర్ గ్రామం వరకు ఉన్న రోడ్డును ఆర్అండ్‌బీ రోడ్డువరకు తారు రోడ్డుగా మార్చాలని కోరారు. ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు కన్నెగంటి హనుమంతు పేరుతో పల్నాడు ప్రాంతాన్ని జిల్లాగా ప్రకటించాలని పొలికం వెంకటేశ్వర్లు, వెన్నాం హనుమంతరావు తదితరులు కోరారు.

చవితికి సిద్ధమవుతున్న గణపతి విగ్రహాలు



పిడుగురాళ్లలో విగ్రహాలకు రంగులద్దుతున్న రాజస్థానీ యువకుడు

• తయారీలో రాజస్థాన్ కుటుంబాలు • పెరిగిన రేట్లు.. తగ్గిన కొనుగోళ్లు

పిడుగురాళ్ల టౌన్, కారంపూడి, దాచేపల్లి: గణపతి నవరాత్రులు ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్న సందర్భంగా వివిధ ప్రాంతాల్లో వినాయక ప్రతిమల తయారీలో రాజస్థాన్‌కు చెందిన కొన్ని కుటుంబాలు నిమగ్నమై ఉన్నాయి. పిడుగురాళ్ల పరిసరాల్లోని నాలుగైదు ప్రాంతాల్లో, కారంపూడిలోని బ్యాంకు సెంటర్ వద్ద, దాచేపల్లి మండలం నడికూడిలోని నాయుడు బిల్డింగ్ సమీపంలో ఉన్న పత్తిమిల్లులో వీరు నివాసాలు ఏర్పాటు చేసుకుని, విగ్రహాలను తయారు చేస్తున్నారు. పల్నాడు ప్రాంతంలోని వివిధ గ్రామాలకు ఈ ప్రతిమలను వారందజేస్తున్నారు. ప్రతిమలు తయారుచేయడంలోనూ, వాటికి రంగులు వేయడంలోనూ ఆయా కుటుంబాల సభ్యులే భాగస్వాములు అవుతారు. ప్రతి ఏటా ఎలుక, నెమలి సింహాసనం, పులివాహనంపై విఘ్నేశ్వరుడు, శివపార్వతులతో కూడిన గణపతి ఇలా పలు రకాల ఆకృతుల్లో విగ్రహాలు తయారువుతున్నాయి. ప్రతి గ్రామంలో ఐదారు పందిళ్లు వేస్తూ వినాయక ఉత్సవాలు నిర్వహించడం ప్రతి ఏడాది ఆనవాయితీ. గత ఏడాది కంటే ఈ ఏడాది విగ్రహాల రేట్లు పెరిగాయని తయారీదారులు చెబుతున్నారు. అదేమని అడిగితే ముడి సరుకు ధరలు పెరిగాయని అంటున్నారు. ఒక్క పిడుగురాళ్ల పట్టణంలో సుమారు 70కి పైగా భారీ విగ్రహాలు, 200ల వరకు చిన్న విగ్రహాల ఏర్పాటుకు ముందుగానే కొనుగోలు ప్రక్రియ చేపట్టారు. కారంపూడిలో సుమారు 500ల విగ్రహాల వరకు అమ్మే అవకాశం ఉందని, దాచేపల్లిలో ప్రతి ఏటా నాలుగు, ఐదు వందల విగ్రహాలు చిన్నవి, పెద్దవి అమ్మేవారమని, ఈ ఏడాది 225 విగ్రహాలే తయారు చేసినట్టు తయారీదారులు తెలిపారు. ధరలు పెరగడంతో, కొనుగోళ్లు తగ్గాయని, చేసిన పనికి కూలి కూడా గిట్టుబాటు కావడం లేదని వారు పేర్కొన్నారు.



వినాయక ప్రతిమలతో తయారీదారులు



కొనుగోలు చేసేందుకు వచ్చిన నిర్వాహకులు (పిడుగురాళ్ల రూరల్)

పర్యావరణానికి ముప్పు

ప్లాస్టర్‌ఆఫ్ పారిస్‌తో తయారుచేసి, రసయనాలతో కూడిన రంగులద్దిన విగ్రహాల వల్ల పెనుముప్పు కలుగుతుందని పర్యావరణ వేత్తలు ఆందోళన చెందుతున్నారు. సహజంగా నవరాత్రుల్లో విగ్రహాలను పూజించిన తరువాత సముద్రంలో, సమీప వాగులు, కాల్వల్లో నిమజ్జనం చేస్తారు. ప్లాస్టర్‌ఆఫ్ పారిస్‌లో ఉండే హానికరమైన పదార్థాలు భూమిలో, నీటిలో కలసి పర్యావరణాన్ని దెబ్బతీయడమే కాకుండా మానవుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని వైద్యులు అంటున్నారు. సాధ్యమైనంతవరకు పర్యావరణంతో ముప్పు లేని మట్టి వినాయక విగ్రహాలను వాడాలని సూచిస్తున్నారు.



దాచేపల్లిలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న వినాయక ప్రతిమలు

పొలంలో నుంచి దారి ఇమ్మంటున్నారు

సారంగపల్లి అగ్రహారం రైతుల ఆవేదన

సారంగపల్లి అగ్రహారం (దాచేపల్లి) : పంట పొలాల్లో నుంచి దారి ఇమ్మంటున్నారని మండలంలోని సారంగపల్లి అగ్రహారానికి చెందిన రైతులు సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో తహసీల్దార్ కూచిపూడి నెహ్రూబాబుకు ఫిర్యాదు చేశారు. కందుల రత్తయ్య, వెల్లిబోయిన రామకోటయ్య, కోడి రెక్కల సాంబయ్య, పాతకోటి సైదులు, దాచేపల్లి నరసింహారావు తదితర రైతులు మాట్లాడుతూ, గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు తమ భూముల్లో నుంచి పశువులు, ఎద్దులు, జీవాల రాకపోకలకు దారి ఇవ్వాలని ఎస్సీ,ఎస్టీ, బీసీ వర్గాలకు చెందివారు తమను బలవంతం చేస్తూ, జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అక్షరం ముక్కరాని తమకు ఎవరిని కలవాలో తెలియక తికమక పడుతున్నామని, న్యాయం చేయా లని తహసీల్దారును కోరారు. తప్పక న్యాయం చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు.



తహసీల్దార్ నెహ్రూబాబుకు వినతిపత్రం అందజేస్తున్న సారంగపల్లి అగ్రహారం రైతులు

నేటి కార్యక్రమాలు

● నర్సరావుపేట పార్లమెంట్ సభ్యుడు రాయపాటి సాంబశివరావు కుమారుడు రంగారావు జన్మదినాన్ని పురస్కరించుకొని కారంపూడిలోని టీడీపీ కార్యాలయం, ఒప్పిచర్ల కల్యాణ మండపంలో జరిగే వేడుకలకు రంగబాబు హాజరవుతున్నారని మాజీ ఉప ఎంపీపీ పంగులూరి పుల్లయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు చప్పిడి రాములు సోమవారం తెలిపారు.

● కారంపూడి మండలంలోని మిర్యాలలో రెవెన్యూ గ్రామసభ జరుగుతుందని తహసీల్దారు లక్ష్మీప్రసూన తెలిపారు. భూ సమస్యలపై జరిగే ఈ సభను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పిడుగురాళ్ల — కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా: 40, వంగ: 35, బెండ: 30, దొండ: 20, క్యారెట్: 60, క్యాబేజి: 20, దోస: 20, పచ్చిమిర్చి: 35, బంగాళదుంప: 20, చిక్కుళ్లు : 60, గోరుచిక్కుళ్లు: 30, బీట్‌రూట్: 40, బీర: 25, మునగ (1): 6.

సినిమా గైడ్

అశ్వని డీలక్స్ : జయజానకినాయక
జయలక్ష్మీ : నేనే రాజు నేనే మంత్రి
గంగామహల్ : లై

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9908622915

'మధ్యాహ్న భోజన వంటలు గ్యాస్‌పై చేయాలి'

కారంపూడి: మధ్యాహ్న భోజన పథకం వంటలు కట్టెలపొయ్యిమీద కాకుండా గ్యాస్‌స్టవ్‌ల మీదనే చేయాలని తహసీల్దారు లక్ష్మీప్రసూన తెలిపారు. సోమవారం బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్ వంట ఏజెన్సీలకు ఆమె పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గ్యాసబుక్‌లను హైస్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఎంఈవో కె. వీరయ్యచౌదరి మాట్లాడుతూ మండలంలోని 39 ప్రాథమిక, అప్పర్‌ప్రైమరీ జిల్లాపరిషత్ హైస్కూల్స్‌లోని మధ్యాహ్నభోజన పథక ఏజెన్సీలకు వంటగ్యాస్ మంజూరైందని, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గ్యాస్ బుక్‌లు అందజేస్తున్నామని తెలిపారు. ఇకపై కట్టెల పొయ్యికి స్వస్తి పలకాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు మస్తాన్‌రావు, ఆర్ఐలు కొండారెడ్డి, రవీంద్ర, హైస్కూల్ ఉపాధ్యాయులు, వంట ఏజెన్సీలు పాల్గొన్నారు.



హెచ్ఎం వెంకటేశ్వర్లుకు గ్యాస్ బుక్ అందజేస్తున్న తహసీల్దారు లక్ష్మీప్రసూన

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి ఉండాలి

ఆఫీసర్స్ వాయిస్



రమేష్. ఎస్ఐ

ఈ నెల 25వ తేదీ వినాయకచవితి పండుగను పురస్కరించుకొని మండలంలోని 16 పంచాయతీల్లో విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తీసుకోవాలి. అలా చేయనివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అలాగే, నిమజ్జన కార్యక్రమ సమయాన్ని ముందుగా పోలీసులకు తెలపాలి. నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా జరుపుకోవాలి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కమిటీలే బాధ్యత వహించాలి.

(రాజుపాలెం)

'చలో విజయవాడ మహాధర్నాను జయప్రదం చేయండి'

దాచేపల్లి: ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన చలో విజయవాడ మహాధర్నాను జయప్రదం చేయాలని మండలంలోని ఉపాధ్యాయులు కోరారు. ఆ మేరకు సోమవారం మండల విద్యావనరుల కేంద్రంలో గోడ ప్రతులను విడుదల చేశారు. 2004 తరువాతి ఉద్యోగులు ఐక్యంగా కలసిరావాలని, న్యాయమైన కోరికలను సాధించుకోవాలని కోరారు. సెప్టెంబర్ 1వ తేదీన విజయవాడలో జరపతలపెట్టిన మిలీనియం మార్చ్ మహాధర్నాకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా రావాలని వారు పిలుపునిచ్చారు.

గృహాల సర్వే వేగవంతం చేయాలి



డివిజనల్ పంచాయతీ అధికారి సుబ్రహ్మణ్యం

బెల్లంకొండ: ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన గృహాల సర్వేని వేగవంతం చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీల కార్యదర్శులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బెల్లంకొండ మండలంలో 12 పంచాయతీలున్నాయని, కార్యదర్శులు గృహాల సర్వేను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తిచేయాలని ఆయన సూచించారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.





పిడుగురాళ్ల, మాచవరం, రాజుపాలెంలలో లబ్ధిదారులను ఇంటర్వ్యూ చేస్తున్న అధికారులు, హాజరైన అభ్యర్థులు

రుణమేళాకి అనూహ్య స్పందన

మాచవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన రుణమేళాకి విశేష స్పందన లభించింది. పట్టణ పరిధిలోని 15 గ్రామ పంచాయతీల నుంచి 723మంది హాజరైనట్లు ఎంపీడీవో రాంబాబు తెలిపారు. మాచవరం ఇండియన్ బ్యాంకు, మోర్జంపాడు, పిడుగురాళ్ల చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంకు పరిధిలోని గ్రామాలకు సంబంధించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సీలు 110, ఎస్టీలు 130మంది, బీసీలు 135మంది, మైనార్టీలు 235మంది, కాపులు 113మంది హాజరైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, ఇండియన్ బ్యాంకు మేనేజర్ పార్థసారథి, మోర్జంపాడు చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ మురళీకృష్ణ, ఈవోపీఆర్డీ శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

పిడుగురాళ్లటౌన్: పురపాలక సంఘం ఆధ్వర్యంలో సోమవారం మీసేవా కార్యాలయంలో క్రెడిట్ క్యాంపు నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారుల ఎంపికకు మున్సిపల్ కమిషనర్ శివరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పట్టణ పరిధిలో దరఖాస్తు చేసుకున్న వారంతా హాజరయ్యారు. ఎస్సీలు 21మంది, ఎస్టీలు 61, బీసీలు 76, బీసీ ఫెడరేషన్ 2, కాపు 2, మైనార్టీలు 43 కలిపి మొత్తం 205మంది హాజరయ్యారు. భవనాశి యల్లారావు, వైస్ చైర్మన్ అద్దంకి రత్నాకరరావు, కౌన్సిలర్లు సాంబయ్య, శ్యాము, కొండలు, హనుమంతరావు, చిలకా చిన్నా, పాండురంగ శ్రీను, బత్తుల శ్రీను, పణితి రవి, కాంతారావు, చైతన్యగ్రామీణ, ఎస్‌బిఐ, ఆంధ్రా, యూనియన్ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలోనూ సోమవారం క్రెడిట్ క్యాంపు జరిగింది. మండల పరిధిలోని 14 గ్రామాల్లో దరఖాస్తు చేసుకున్న సుమారు 262 మంది ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఇన్‌చార్జ్ ఎంపీడీవో బసవకుమారి, ఎంపీపీ చింతలపూడి చంద్రమ్మ, రామ్మూర్తి అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజుపాలెం: రుణమేళాకి అనూహ్య స్పందన లభించింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో హాజరయ్యారు. మండలంలోని రాజుపాలెం ఆంధ్రా బ్యాంకు, అనుపాలెం, గణపవరం గ్రామాల్లోని చైతన్యగోదావరి గ్రామీణ, యూనియన్ బ్యాంకుల పరిధిలోని అభ్యర్థులు 920 మంది హాజరైనట్లు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది వెంకట్రామయ్య తెలిపారు. వీరిలో బీసీలు 184మంది, ఎస్సీలు190 మంది, ఎస్టీలు 130మంది, మైనార్టీలు 96మంది, కాపులు 320మంది ఉన్నారన్నారు. అర్హత కలిగినవారిని ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు.

మాచవరం గ్రీవెన్స్‌లో అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దారు ఫణీంద్రబాబు



ఇళ్ల స్థలాలు ఇప్పించండి

- గ్రీవెన్స్‌లో తహసీల్దారును కోరిన కారంపూడివాసులు

కారంపూడి: రెండు దశాబ్దాల కాలంగా ఇళ్లస్థలాలు పంపిణీ కాలేదని, 3సెంట్ల ఇళ్లస్థలాన్ని ఇచ్చేందుకు రెవెన్యూ మిగులు భూములు, పోరంబోకు భూముల్లో అవకాశం కల్పించాలని స్థానికులు గ్రీవెన్స్‌లో తహసీల్దారు లక్ష్మీప్రసూనను సోమవారం కోరారు. అనంతరం పట్టాదారు పాసు పుస్తకాలు కావాలని రెండు, భూ సర్వే చేయించాలని మరో రెండు, ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయాలని మరో రెండు అర్జీలను గ్రీవెన్స్‌లో అందజేశారు. ఎంపీడీవో కె.హీరాలాల్, హౌసింగ్ ఏఈ జె. కోటయ్య, డిప్యూటీ తహసీల్దారు మస్తాన్‌రావు, ఎంఈవో కె.వీరయ్యచౌదరి, ఏవో బి.శ్రీనివాసనాయక్, ఎస్ఎస్ పీ డీఈ కె. లింగమూర్తి, పీహెచ్‌సీ వైద్యాధికారి ఆంజనేయులు నాయక్, విద్యుత్ ఏఈ మస్తాన్‌వలీ, తదితర అధికారులు పాల్గొన్నారు.

మాచవరంలో నాలుగు అర్జీలు

మాచవరం: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి నాలుగు అర్జీలు వచ్చినట్లు తహసీల్దారు ఫణీంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరై, తమ సమస్యలమీద రాతపూర్వకంగా అర్జీలు సమర్పించుకోవచ్చన్నారు. ఎవరూ కూడా రెవెన్యూ డివిజనల్ కార్యాలయానికి, కలెక్టర్ కార్యాలయానికి వెళ్లనవసరం లేదని, ఇక్కడ పరిష్కారం కానీ సమస్యలపై మాత్రమే అక్కడికి వెళ్లాలని ఆయన సూచించారు. భూసమస్యలకు సంబంధించి నాలుగు అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాంబాబు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన అధికారులు

ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించాలి : జేసీ శుక్లా

పిడుగురాళ్లటౌన్: మండల పరిధిలో పరిష్కరించాల్సిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా ప్రతి శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కృతికాశుక్లా తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దళారులను ఆశ్రయించకుండా మీసేవా కార్యాలయం ద్వారా దరఖాస్తు చేసుకున్నవాటిని రెవెన్యూ అధికారులు పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శంకర్‌బాబు, డీటీ కేశవనారాయణ, ఇన్‌చార్జి ఎంపీడీవో బసవకుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హనుమాన్ అకాడమీ డైరెక్టర్ హనుమంతరావుకు సన్మానం



హనుమంతరావును సన్మానిస్తున్న దివ్యసాయి స్కూల్ కరస్పాండెంట్ కొర్రపాటి ప్రసాద్, తదితరులు

కారంపూడి: హైదరాబాద్‌కు చెందిన హనుమాన్ అకాడమీ ఆఫ్ ఇంగ్లీష్ డైరెక్టర్ గంగవరపు హనుమంతరావును సోమవారం ప్రభుత్వ గుర్తింపు పొందిన స్థానిక దివ్యసాయి పబ్లిక్ హైస్కూల్లో కరస్పాండెంట్ కొర్రపాటి ప్రసాద్ దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ ఇంగ్లీష్ భాషపై రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 8జిల్లాల హైస్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే అన్ని మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలల్లో ఇంగ్లీష్ భాషపై శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. కరస్పాండెంట్ కొర్రపాటి మాట్లాడుతూ ఈ అకాడమీ ద్వారా ఇంగ్లీషు భాషపై చేసిన పరిశోధనలపై 4వరల్డ్ రికార్డులు గంగవరపు నెలకొల్పారని కొనియాడారు. కార్యక్రమంలో ఇంగ్లీషు ఉపాధ్యాయులు ఎస్.శ్రీనివాసరావు, జాన్సన్, శివ, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా సొమ్ము అందజేత

కారంపూడి మండలంలోని పేటసన్నెగండ్లకి చెందిన మామిడి లాబా సోమవారం మృతిచెందగా, మట్టి ఖర్చుల నిమిత్తం చంద్రన్న బీమా సొమ్మును అందజేశారు. సర్పంచ్ సామ్రాజ్యం, టీడీపీ గ్రామ అధ్యక్షుడు నర్సింగ నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు చప్పిడి రాము, ఉప ఎంపీపీ చావా వీరాంజనేయులు, మృతుడి భార్య మామిడి కోటమ్మకు రూ.5వేలను అందజేశారు.

శివాలయాల్లో అభిషేకాలు



పిడుగురాళ్లలో..

పిడుగురాళ్లటౌన్, దాచేపల్లి: సోమవారం అమావాస్య, సూర్యగ్రహణం కావడంతో శివాలయాల్లో సోమవారం మహాపాసుపత్ర హోమం, మహా లింగార్చన, రుద్రాభిషేకం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. పిడుగురాళ్లలో డాక్టర్లు కాసర్ల వెంకటరెడ్డి, ధూళిపాళ్ల భరత్‌కుమార్‌లు, దేవాలయ కమిటీ అధ్యక్షుడు జూలకంటి శ్రీనివాసరావు, సుబ్రమణ్యం, కొత్త వెంకటరామయ్య, లఘువరపు పేరయ్యతోపాటు పట్టణానికి చెందిన వందమందికిపైగా దంపతులు పై కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 30సంవత్సరాల కొకసారి వచ్చే సోమవారంతో కూడిన అమావాస్య విశిష్టతను పూజారులు ప్రసాద్‌శర్మ, విజయ్‌కుమార్ శర్మలు వివరించారు. అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



దాచేపల్లిలో..

దాచేపల్లిలోని నాగేంద్ర సహిత గంగా పార్వతి సమేత భవానీ శంకర్ ఆలయంలో ఆలయ అర్చకుడు గౌరవరపు కాశీవిశ్వనాథశర్మ ఆధ్వర్యంలో భక్తులు అభిషేకాలు, జపాలు, హోమాలు నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి పూజలు చేశారు. కేసానుపల్లి చంద్రశేఖరాలయంలో స్వామికి అభిషేకాలు నిర్వహించారు.

దినఫలాలు


అదృష్టసంఖ్యలు : 4, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అను కూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అను కూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధి స్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబ డులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబం ధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజ కీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుం టారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్న నలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహ రించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబా టవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుం టారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్త వులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగ స్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధి స్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసం బంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్: 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7:55 (బుధవారం మినహా)

నేటి బ్యాంకుల సమ్మె జయప్రదం చేయాలి

● ఉమ్మడి బ్యాంకు ఉద్యోగ సమాఖ్య పిలుపు



మాట్లాడుతున్న బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు కిషోర్‌కుమార్, ప్రసాద్ తదితరులు

గుంటూరు(విద్య): బ్యాంకు ప్రైవేటీకరణను నిరసనగా ఉద్యోగుల సమైక్య పిలుపు మేరకు నేడు నిర్వహించే బ్యాంకుల సమ్మెను విజయవం తం చేయాలని గుంటూరు మధ్యుల్ ఆఫీసర్స్ డిప్యూటీ కార్యదర్శి కిషోర్ కుమార్, సాఫ్ట్ యూనియన్ డిప్యూటీ కార్యదర్శి వగడాల ప్రసాద్ పిలుపు నిచ్చారు. ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ వద్ద సోమవారం జరిగిన సమావేశం లో వారు మాట్లాడారు. బ్యాంకుల్ని క్రమంగా ప్రైవేటీకరణవైపు మళ్లించే వి ధంగా చర్యలు తీసుకుంటున్నారని ఆరోపించారు. తక్కువ వేతనాలతో ప్రైవేటు బ్యాంకుల ద్వారా శ్రమదోపిడి చేస్తున్నారని తెలిపారు. సామాజిక బ్యాంకింగ్, కార్మిక వ్యతిరేక విధానాల కారణంగా బ్యాంకులు అనేక సమ స్యలు ఎదుర్కొంటున్నాయన్నారు. ఎగవేతదారులకు ఇచ్చే రాయితీలను ఖాతాదారులపై సర్వీస్ ట్యాక్స్ రూపంగా వసూలు చేస్తున్నారన్నారు. ప్రాంతీయ కార్యదర్శి సత్యనారాయణరావు మాట్లాడుతూ కోట్లు రుణాలు తీసుకుని చెల్లింపులు చేయడం లేదన్నారు. ఆఫీసర్స్ అసోసియేషన్ డీజీఎస్ కిషోర్‌కుమార్ ప్రసంగిస్తూ గతంలో రుణాలు రద్దుచేయాలంటే బ్యాంకు కమిటీలు సమావేశమై నిర్ణయం తీసుకునేవని ప్రస్తుతం ప్రభు త్వమే ఏక పక్షంగా రుణాలు రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య పిలుపు మేరకు నేడు సమ్మెచేస్తు న్నట్లు వెల్లడించారు. బంద్ అనంతరం సెప్టెంబరు 15న ఢిల్లీలో ర్యాలీ తల పెట్టినట్లువెల్లడించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వీవీ రావు, శ్రీనివాసాచార్యులు, ఎ సలామ్, పీఎస్‌బీ వెంకటేశ్వరబాబు పాల్గొన్నారు.

అర్ధ జీతపు సెలవుకు నగదు సౌకర్యం : పీఆర్‌టీయూ

గుంటూరు(విద్య): పదవీ విరమణ అనంతరం గరిష్ఠంగా 300 రోజుల అర్ధ జీతపు సెలవును నగదుగా మార్చుకునే సౌకర్యాన్ని ప్రభుత్వ ఉద్యోగు లతో సమానంగా పంచాయితీరాజ్, మున్సిపల్, ఎయిడెడ్ టీచర్లకు వర్తింప చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని పీఆర్‌టీయూ అధ్యక్షకార్యద ర్శులు సీవీఎస్ మణి, డీ శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్థిక శాఖ ఈ మేరకు జీవో నం.148 విడుదల చేసిందని తెలిపారు. ఈ ఉత్తర్వు ల ఆర్థిక లాభం ప్రభుత్వ ఉద్యోగులకు 4.5.2010 నుంచి వర్తిస్తుందని తెలి పారు. ఈ తేదీ తరువాత పదవీ విరమణచేసిన పంచాయితీరాజ్, మున్సి పల్, ఎయిడెడ్ టీచర్లకు వర్తిస్తుందని తెలిపారు.

హేతుబద్ధీకరణ వివరాలు ట్రెజరీలకు బట్వాడా

ఈ ఏడాది జులైలో నిర్వహించిన బదిలీలు, హేతుబద్ధీకరణ(రేషనలైజే షన్) జరిగిన పోస్టులు, పాఠశాలల వివరాలను జిల్లా విద్యాశాఖ ట్రెజరీ కార్యాలయాలకు బదిలీ చేసినట్లు పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు మణి, శ్రీనివాసరెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వివరాలతో బదిలీ అయిన టీచర్లకు ఆగస్టు నెల జీతాలు చెల్లించడానికి మార్గం సుగమం అయినట్లు తెలిపారు.

31న క్రైస్తవ పాటల పోటీలు

చిలకలూరిపేట అర్బన్: చిలకలూరిపేట క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీన పురుషోత్తమపట్నం బైపాస్ రోడ్డులోని దివ్యశాంతి నిలయం లో జిల్లాస్థాయి క్రైస్తవపాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డీసీ హెచ్ కటయ్య, వై రామారావులు సోమవారం తెలిపారు. పోటీలో 18 సంవ త్సరాల పైబడినవారే పాల్గొనాలని, ఈ నెల 25లోగా పేర్లను నమోదు చేసు కోవాలని కోరారు. ఆధార్ లేదా రేషన్‌కార్డు జిరాక్స్‌తో పోటీలకు హాజరవ్వాలని, సినీ ట్యూన్స్ పాటలను పాడరాదన్నారు. ప్రథమ బహుమతి రూ.5వేలు, ద్వితీ య బహుమతి రూ.3వేలు, తృతీయ బహుమతి రూ.2వేలు ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 99898 70725 నంబరులో సంప్రదించాలని కోరారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి

బ్రాయిలర్ బర్డ్	94.00,102.00,113.00
చికెన్ విత్ స్కిన్	182.00
చికెన్ స్కిన్‌లెస్	192.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	88.00
రిటైల్ లైవ్	103.00
విత్‌స్కిన్	144.00
స్కిన్‌లెస్	170.00

జిల్లాలో నేటి వాతావరణం



గుంటూరు : జిల్లాలో మంగళవారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 34 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 26 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగ మహేశ్వరపురం 31-24, తెనాలి 34-27, మాచర్ల 31-24, బాపట్ల 33-27, నరసరావుపేట 33-26 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు : స్థానిక ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి మంగళవారం రాత్రి బయలుదేరు దూర ప్రాంత సర్వీసుల సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం 9959061597కు సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00 - గుంటూరు - కేపీహెచ్‌బీ - గరుడ (ఏసీ) - 44, రాత్రి 10.50 - గుంటూరు - కేపీహెచ్‌బీ - అమరావతి (ఏసీ)- 35, రాత్రి 10.15 - గుంటూరు - కేపీహెచ్‌బీ - ఇంద్ర (ఏసీ) - 42, రాత్రి 9.45 - గుంటూరు - కేపీహెచ్‌బీ - ఇంద్ర (ఏసీ) - 42, రాత్రి 8.30 - గుంటూరు - చెన్నై- సూపర్‌లగ్జరీ - 33 అని ఆర్ఎం తెలిపారు.

సాగర్‌లో 500.20 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ నీటి మట్టం సోమవారం నాటికి 500.20 అడుగు లుంది. ఇది 115.62 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 410 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 528 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నీటిమట్టం 781.50 అడుగులుంది. ఇది 20.93 టీఎంసీలకు సమానం.

సత్రశాల టెయిల్ పాండ్ సమాచారం

రెంటచింతల: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో 4.76 టీఎంసీల నీరు నిల్వ వున్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ శేషారెడ్డి తెలిపా రు. దిగువకు నీటి విడుదలను నిలిపివేశామన్నారు.

పులిచింతలలో 3.70 టీఎంసీల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో సోమవారం 3.70 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు పులి చింతల ప్రాజెక్టు ఏఈ పీవీవీ ప్రసాద్ తెలిపారు. ఎగువ నుంచి పులిచింతల ప్రాజెక్టుకు నీటి ప్రవాహం నిలిచిపోయిందని పులిచింతల వద్ద స్లూయిజ్‌లను మూసివేసి దిగువకృష్ణకు నీటిని నిలిపివేశామన్నారు.

పశ్చిమ డెల్టాకు 6,752 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల: కృష్ణాపశ్చిమడెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజీ నుంచి 6752 క్యూసెక్కు లనీరు సోమవారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజీ వద్ద ప్రస్తుతం 11.7 అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ చానల్‌కు 300 క్యూసెక్కులనీరు, తూర్పుకాల్వకు 564 క్యూసెక్కులనీరు, పశ్చిమకాల్వకు 249 క్యూసెక్కులనీరు, నిజాంపట్నం కాల్వకు 383 క్యూసెక్కులనీరు, రేపల్లెకాల్వకు 1500 క్యూసెక్కులనీరు, కొమ్మమూరుకాల్వకు 2800 క్యూసెక్కులనీరు విడుదల చేశారు.

317 బస్తాల పసుపు విక్రయం

దుగ్గిరాల: దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డులో ఈనాం ద్వారా సోమవారం 317 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ.4150, గరిష్ఠ ధర రూ.6850, మోడల్ ధర రూ.6684 పలికింది. ఆయా క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ.3311, గరిష్ఠ ధర రూ.6850, మోడల్ ధర రూ.5889 పలికింది.

70,442 టిక్కీల మిర్చి అమ్మకం

గుంటూరు, ఆంధ్రజ్యోతి: గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి సోమవారం 74,167 మిర్చి టిక్కీలను రైతులు విక్రయానికి తీసుకొచ్చినట్లు యార్డు ఉన్నతశ్రేణి ఎం దివాకర్ తెలి పారు. యార్డులో నిల్వవున్న వాటితో కలుపుకొని 70,442 టిక్కీలు విక్రయం జరగగా, ఇంకా 25,637 టిక్కీలు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. యార్డులో సోమవారం నాన్ ఏసీ కామన్ వెరైటీ రకం క్వింటాల్ ధర కనిష్ఠంగా రూ. 1,000, గరిష్ఠంగా రూ. 7,900, నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ రకం రూ. 3,000, రూ. 14,200, తెల్లకాయలు రూ. 1,000, రూ. 5,600, ఏసీ కామన్ వెరైటీ రూ. 1,500, రూ. 8,200, ఏసీ స్పెషల్ వెరైటీ రూ. 3,000, రూ. 11,800, ఏసీ తెల్లకాయలు రూ. 1,700, రూ. 6,500 ధర లభించినట్లు తెలిపారు.

రాయపూడి మార్కెట్‌లో నిమ్మ ధరలు

తుళ్ళూరు: రాయపూడి నిమ్మకాయల మార్కెట్‌లో సోమవారం జరిగిన లావాదేవీలు ఈ విధంగా ఉన్నాయి. పచ్చికాయ లావురకం టిక్కీ రూ.1500 నుంచి రూ.1800, పండు కాయ, సన్న రకం రూ.1000 నుంచి రూ.1400 ధరలు పలికాయి.

దళారులు.. దగా



కూరగాయలు

● కూరగాయల మార్కెట్లలో దందా ●వారు చెప్పిందే రేటు.. ఇచ్చిందే పుచ్చుకోవాలి

● రైతు చేయి మారగానే రెట్టింపవుతున్న ధరలు ● దోపిడీకి గురవుతున్న రైతులు, వినియోగదారులు ● పురపాలక సంఘాలు, మార్కెటింగ్‌శాఖల మొద్దు నిద్ర

నరసరావుపేట: పట్టణాలలోని కూరగాయల మార్కెట్‌లలో రైతు దగాకు గురవుతున్నారు. రైతు చేయి మారగానే కూరగాయల ధరలు రెట్టింపవుతున్నాయి. ఆరుగాలం శ్రమించి పండించిన కూరగాయలు మార్కెట్‌కు తీసుకు వస్తే మంచి ధర లభించని దుస్థితి జిల్లా మార్కెట్‌లలో నెలకుంది. ఈ దోపిడీ యథేచ్ఛగా జరుగుతున్నా ప్రభుత్వం స్పందిస్తున్న దాఖలాలు లేవు. మార్కెట్‌ల లీజులను పురపాలక సంఘం వసూలు చేసుకుంటున్నది. మునిసిపాలిటీలు, మార్కెటింగ్ శాఖల పర్యవేక్షణ నామమాత్రంగా కూడా లేదు.

● గంటల వ్యవధిలోనే ధరలకు రెక్కలు

నరసరావుపేట మార్కెట్‌లో సోమవారం కూరగాయల విక్రయాలను పరిశీలిస్తే ఇక్కడ జరుగుతున్న ధర దోపిడీ స్పష్టంగా కన్పించింది. ఈ మార్కెట్‌కు చుట్టు పక్కల ఉన్న సుమారు 25 గ్రామాల నుంచి ప్రతి రోజు రైతులు కూరగాయలను తీసుకువస్తారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు రైతులు కూరగాయలు విక్రయించేందుకు వేళలుగా నిర్ణయించారు. బీర, దొండ, దోస, గోరు చిక్కుళ్ళు, టమోటా, మిర్చి, కాకర కాయలు రైతులు విక్రయించేందుకు ఇక్కడికి తీసుకు వచ్చారు. బీర కాయలు కిలో రూ.13కు రైతుల నుంచి కొనుగోలు చేశారు. దోస కాయల రేటు గంట గంటకు మారింది. తొలుత 40 నుంచి 50 కిలోల టిక్కీ దోసకాయలు రూ.200 ధర పలికింది. గంటన్నర వ్యవధిలోనే దోస ధర రూ.200 నుంచి రూ.100కు పడిపోయింది. రూ.12 నుంచి రూ.10 వరకు కిలో కాకర కాయలు కొనుగోలు చేశారు. గోరు చిక్కుళ్ళ ధర కిలో రూ.10 పలికింది. మిర్చి అధిక రేటు రూ.20 మాత్రమే రైతుకు లభించింది. రైతుల వద్ద ఇలా కొనుగోలు చేసిన దళారీలు రెట్టింపు ధరకు మార్కెట్‌లో విక్రయించటం గమనార్హం. నరసరావుపేట రిటైల్ మార్కెట్‌లో బీర కిలో రూ.30, మిర్చి 40, దొండ రూ.30, కాకర రూ.40, దోస కాయలు కిలో రూ.20కి విక్రయించటం గమనార్హం. గంటల వ్యవధిలోనే కూరగాయల ధరలకు ఇలా రెక్కలు వస్తున్నాయి. కష్టపడి పండించిన రైతుకు ధర లభించక పోగా వినియోగ దారుడు అధిక ధరలకు కూరగాయలు కొనుక్కోవాల్సిన దుస్థితి నెలకుంది. ఉదాహరణకు నరసరావుపేట మార్కెట్‌లో ఇలా వుంటే జిల్లా అంతటా ఇలాంటి దోపిడీని మార్కెట్లలో కొనసాగుతున్నది. ధర పతనం ఇలా ఉంటే టిక్కీకి రెండు నుంచి మూడు కిలోల కూరగాయలను తారం కింద తీసుకుంటున్నారు. ఇలా కూడా రైతు నష్ట పోతున్నాడు. నూటికి రూ.10 కమీషన్ కింద రైతుల నుంచి వ్యాపారులు వసూలు చేస్తున్నారు.

● దోపిడీపై కన్నెత్తి చూడని అధికారులు

ఇలా అన్ని విధాలా జిల్లాలోని కూరగాయల మార్కెట్లలో ఇటు రైతులు, అటు వినియోగదారుడు దోపిడీకి గురవుతున్నా అటు వైపు మార్కెట్ లీజు వసూలు చేసుకుంటున్న పురపాలక సంఘాలు కన్నెత్తి చూడటం లేదు. కూరగాయల రేటు దళారీలు నిర్ణయించటం రైతులను తీవ్రంగా నష్ట పరుస్తున్నది. ఏ మార్కెట్‌లో కూడా మార్కెటింగ్ శాఖ కూరగాయల ధర నిర్ణయించడంలేదు. దీంతో మార్కెట్‌లలో దోపిడీని నియంత్రించే నాథుడే కరువయ్యాడు. మార్కెట్‌లు మునిసిపాలిటీల పరిధిలో ఉన్నాయని, ధర నిర్ణయించే బాధ్యత తమది కాదంటూ మార్కెటింగ్ శాఖ అధికారులు చెపుతుండటం వారి బాధ్యతా రాహిత్యాన్ని తెలియజేస్తున్నది. ఇప్పటికైనా కూరగాయల మార్కెట్‌లలో జరుగుతున్న దళారీల దందాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం స్పందించాలి.

ట్రాఫిక్‌ను పరిశీలించిన ఓరియంటల్ కన్సల్టెంట్ గ్లోబల్ సంస్థ ప్రతినిధి



పట్టణంలో ట్రాఫిక్‌ను పరిశీలిస్తున్న జపాన్‌కు చెందిన టేక్‌చీ, మున్సిపల్ అధికారులు

సత్తెనపల్లి: పట్టణంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యను జైకా జపాన్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ ఏజెన్సీ తరపున ఓరియంటల్ కన్సల్టెంట్ గ్లోబల్ సంస్థ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ టెక్‌చీ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, అధికారులు సోమవారం పరిశీలించారు. 2050 నాటికీ పట్టణంలో పూర్తిగా ట్రాఫిక్ సమస్య పరిష్కారంలో తీసుకోవాల్సిన అంశాలపై సంస్థ ప్రతినిధులకు పురపాలక సంఘ కార్యాలయంలో అధికారులు వివరాలు అందించారు. ప్రస్తుతం తాత్కాలికంగా ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. 2050 నాటికీ పట్టణ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య లేకుండా ఉండేందుకు సమగ్ర ప్రణాళికకు ప్రభుత్వం ఈ సంస్థకు బాధ్యతలు అప్పజెప్పిందని కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. వారితో పాటు టీపీవో వెంకటేశ్వర్లు, డీఈ చంద్రశేఖర్, ఆర్‌వీ అసోసియేషన్ సంస్థ ప్రతినిధులు మోజెస్, జగదీష్, ఎంఈ శర్మ ఉన్నారు. తొలుత డీఎస్పీ మధుసూదనరావుతో మాట్లాడారు. బ్లాక్ స్పాట్‌ల వద్ద ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు.

మోకాళ్లపై నిలబడి రిలేనిరాహార దీక్ష

● 13వ రోజు వ్యవసాయ కళాశాల విద్యార్థుల వినూత్న నిరసన

● జీవో 64 రద్దు చేసి, జీవో 16ను అమలు చేయాలని డిమాండ్



మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

బాపట్ల టౌన్ : జీవో 64ను రద్దు చేయాలని, జీవో 16ను అమలు చేయాలని మోకాళ్లపై నిలబడి వ్యవసాయ కళాశాల విద్యార్థులు 13వ రోజైన సోమవారం వినూత్నంగా రిలేనిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడారు. ఐసీఏఆర్ అక్రిడేషన్ అవసరం లేకుండా ప్రైవేటు కళాశాలలకు విచ్చలవిడిగా అనుమతుల్విడంతో కళాశాలలకు వెళ్లకుండా విద్యార్థులు సర్టిఫికెట్లు పొందుతూ, వ్యవసాయశాఖలో దొడ్డిదారిన ఏవోలుగా, ఏడీఏలుగా ఉద్యోగాలు పొందుతున్నారని ఆరోపించారు. ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలో ఐసీఆర్ అక్రిడేషన్ ఉన్న కళాశాలలో కష్టపడి చదివిన విద్యార్థులకు ఉద్యోగాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ సర్టిఫికెట్లపై వ్యవసాయ శాఖలో ఉద్యోగాలు పొందుతూ, రైతులకు సరైన సూచనలు, సలహాలు ఇవ్వలేక పోవడంతో పంటలు దెబ్బతిని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జీవో 64ను రద్దు చేసి, జీవో 16ను వెంటనే అమలు పర్చాలని కోరారు. తమ డిమాండ్‌లు నెరవేరేంతవరకు కళాశాలలో క్లాసులకు వెళ్ళకుండా వినూత్న రీతిలో రోజు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



యాజలి హెచ్‌ఎం రమాదేవికి దూర విద్యమెటీరియల్‌ను అందజేస్తున్న జిల్లా సమన్వయకర్త శ్రీధర్

జిల్లాలో 70 దూర విద్యాకేంద్రాలు

● జిల్లాసమన్వయకర్త రాయుడు శ్రీధర్

కర్లపాలెం : దూరవిద్య ద్వారా 10వ తరగతి, ఇంటర్ రాసేందుకు జిల్లాలో 70 కేంద్రాలు ఉన్నాయని దూరవిద్య జిల్లా సమన్వయకర్త రాయుడు శ్రీధర్ అన్నారు. 2017-18 సంవత్సరానికి 10, ఇంటర్ తరగతులకు జిల్లాలోని 70 దూర విద్యాకేంద్రాలలో అడ్మినిషన్‌లు జరుగుతున్నాయన్నారు. మండలంలోని హైవెండ్ హైస్కూల్, యాజలి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, శ్రీభార్గవి దూరవిద్యా కేంద్రాలలో నిర్వాహకులకు జిల్లాసమన్వయకర్త శ్రీధర్ కరపత్రాలను, మెటీరియల్‌ను అందించారు. బాపట్ల నియోజకవర్గంలో ఎస్‌ఎమ్ హైస్కూల్, ఎమ్‌సీ కాలేజీ, భారతీ జూనియర్ కాలేజీలలో దూర విద్యాకేంద్రాలు ఉన్నాయన్నారు. ఈనెలాఖరు వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా అడ్మిషన్స్ పొందవచ్చు అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల నుంచి 34 కేంద్రాలు, ప్రైవేటు పాఠశాలల నుంచి 36 కేంద్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో యాజలి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గేరా రమాదేవి, ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ స్టేట్ కోఆర్డినేటర్ కాసు శ్రీనివాసరెడ్డి, కిషోర్ తదితరులు ఉన్నారు.

జగన్ దూకుడుకు
నంద్యాల ఓటర్లే కళ్లెం వేస్తారు

● ఎమ్మెల్సీ అన్నం సతీష్



ఎమ్మెల్సీ అన్నం సతీష్

బాపట్ల : జగన్ దూకుడు వైఖరికి నంద్యాల ఓటర్లే కళ్లెం వేస్తారని ఎమ్మెల్సీ అన్నంసతీష్‌ప్రభాకర్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్, అనుచరుల దూకు డు ప్రవర్తన మితిమీరుతోందని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు తూట్లు పొడుస్తున్న వైసీపీకి తగిన గుణపాఠం చెప్పేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రిపై అనైతికమైన వ్యాఖ్యలను, అప్రజాస్వామికమైన పదజాలంతో దూషణ చేస్తున్న జగన్ అక్కడ ఓట్లు అడిగే అర్హతను కోల్పోయారని చెప్పారు. రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రజాస్వామ్య విలువలను ధిక్కరిస్తూ వైసీపీ నేతలు ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. అవినీతి సొమ్మును ఓటర్లకు పంచుతూ వైసీపీ నాయకులు ప్రలోభపెడు తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడాలన్నా, అవినీతి రహితంగా ప్రభుత్వం పాలన అందించాలన్నా ఒక్క తెలుగుదేశంపార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. జగన్‌లాంటి అహంకారం నిండిన భూస్వాములు అధికారంలోకి వస్తే అంతా అంధకారమేనని అన్నారు. కాపు జాతి భవిష్యత్తు ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. త్వరలో రిజర్వేషన్ అంశం ఒక కొలిక్కి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు కుమారుడు, కోడలు హరీష్, మౌనికలను సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలో కేంద్ర మంత్రి సుజనాచౌదరి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆంజనేయులు, ఆయన భార్య లీలావతి, సూర్యదేవర రమేష్ పాల్గొన్నారు.
-గుంటూరు


జన్మదిన శుభాకాంక్షలు
రాయపాటి వారసత్వము,
మంచితనం... మానవత్వం..
సేవా నిరతి... క్షమాగుణం...
ఆభరణాలుగా ప్రకాశించే ఉత్తుంగ తరంగం...
మా ప్రియతమ నాయకులు తండ్రి బాటలో పయనిస్తూ
ప్రజాసేవే పరమార్ధముగా పనిచేస్తున్న
శ్రీ రాయపాటి రంగబాబు గారు
సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ...
వారికి మా హృదయపూర్వక జన్మదిన
శుభాకాంక్షలు
శ్రీ రాయపాటి రంగ బాబు గారు
తెలుగుదేశంపార్టీ యువనేత
రాయపాటి యూత్

మెరుగైన బోధనపై ఉపాధ్యాయులకు శిక్షణ

చిలకలూరిపేట అర్బన్ : చిలకలూరిపేటలోని భారత రత్న ఇందిరాగాంధీ మున్సిపల్ హైస్కూల్లో సోమవారం స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించారు. మనటీవీ ద్వారా అభ్యసనా సామర్థ్యాల సాధనపై, 1 నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులు సులభ పద్ధతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఎలా బోధించాలి అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ శిబిరాన్ని ఎంఈవో కె.లక్ష్మి పర్యవేక్షించారు. బీఆర్‌ఐజీ స్కూలు హెచ్‌ఎం, భారతరత్న ఇందిరాగాంధీ, శారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమాలకు అండా..

చిన్న సైజులో గుడ్డు సరఫరా
కాంట్రాక్టర్ల కక్కుర్తి..
వెనక్కి పంపిన వైనం

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన గర్భిణులు, బాలింతలు, చిన్నారులను పౌష్టికాహార లోపం వెంటాడుతోంది. ఈ లోపాన్ని సరిదిద్ది.. వారిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు కోడిగుడ్లను సరఫరా చేస్తోంది. అయితే ఏజెన్సీలు తక్కువ పరిమాణంలో ఉన్న కోడిగుడ్ల సరఫరా చేసి అక్రమాలకు తెరతీస్తున్నారు.

చిలకలూరిపేట అర్బన్ : సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసీడీఎస్) ద్వారా చిలకలూరిపేట నియోజకవర్గంలో అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న కోడిగుడ్ల పంపిణీ కాంట్రాక్టర్లకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఇష్టారాజ్యంగా తక్కువ పరిమాణంలో ఉన్న గుడ్లను సరఫరాచేసి కాంట్రాక్టర్ జేబులు నింపుకుంటున్నారు. ఒక్కొక్క క్రేట్‌లో ఐదారు గుడ్లు మినహాయిస్తే మిగిలిన గుడ్లన్నీ నాసిరకమే. పలు అంగన్‌వాడీ కేంద్రాలకు గోలీకాయ సైజులో సరఫరా అవుతున్న కోడిగుడ్లను చూసి గర్భిణులు, బాలింతలతోపాటు అంగన్‌వాడీ సిబ్బంది సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలు, గర్భిణులు, బాలింతలు, శిశువులకు పౌష్టికాహారం అందించేందుకు కోడిగుడ్లను సరఫరా చేసేందుకు టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు తక్కువ పరిణామంతో కూడుకున్న కోడిగుడ్లను సరఫరా చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి గుడ్లను తింటే చిన్నారు లు, గర్భిణులు, బాలింతలకు ఏ మాత్రం పౌష్టికాహారం అందుతుందో అధికారులకే తెలియాలి.



267 అంగన్‌వాడీ కేంద్రాలు..

నియోజకవర్గంలో 267 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో ఆరు నెలల వయస్సు నుంచి ఆరేళ్ల లోపు ఉన్న చిన్నారులు 6వేల వరకు ఉన్నారు. అలాగే 3వేల మందికి పైగా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నారు. కాగా ఆగస్టు నెలలో ఈ కేంద్రాలకు అందించాల్సిన కోడిగుడ్లు ఇంతవరకు సరఫరా కాలేదు. కారణం తక్కువ పరిణామంలో ఉన్న కోడిగుడ్లను సరఫరా చేయగా వాటిని తీసుకునేందుకు అంగన్‌వాడీ సిబ్బంది నిరాకరించినట్లు చెబుతున్నారు. దీంతో చేసేది ఏమిలేక అధికారు లు ఈ గుడ్లను వెనక్కి పంపినట్లు తెలుస్తోంది. అయితే నెలలో 22 రోజులు ముగిసినా కోడిగుడ్లను ఇంకా అందించకపోవడంతో చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు ప్రతిరోజు ఏ విధంగా వాటిని అందించాలో తెలియక కేంద్రాల నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. కొంత మంది తమకు జూలై నెలలో సరఫరా చేసిన వాటిలో మిగిలిన గుడ్లను అందిస్తుండగా, సమస్యను అధిగమించేందుకు కేంద్రాల పరిధిలో ఆరునెలల నుంచి మూడేళ్లలోపు ఉన్న చిన్నారులకు అందించే గుడ్లను ప్రస్తుతం నిలిపివేశారు.

పరిమాణం.. పరిహాసం

అంగన్‌వాడీలకు ఏజెన్సీలు సరఫరా చేసే కోడిగుడ్ల పరిమాణం.. పరిహాసంగా మారుతోంది. అంగన్‌వాడీలకు 60 గ్రాముల బరువు ఉన్న గుడ్డుకు రూ.4.50 చెల్లిస్తోంది. అయితే కాంట్రాక్టర్ చిన్న సైజు కోడిగుడ్లను సరఫరా చేస్తున్నారు. సాధారణంగా బయట మార్కెట్‌లో కోడిగుడ్లు కొనుగోలు చేస్తే 70 నుంచి 100 గ్రాముల బరువు ఉంటుంది. అంగన్‌వాడీలకు పంపిణీ చేస్తున్న గుడ్లు కేవలం 40 గ్రాముల బరువు మాత్రమే ఉంటున్నాయి. ఇలా చిన్నసైజు కోడిగుడ్లను సరఫరా చేసి కాంట్రాక్టర్ అక్రమాలకు పాల్పడుతున్నారు. ఫలితంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందడం లేదు.

ఆర్టీసీ డిపోలో ప్రత్యేక బృందాల తనిఖీ

చిలకలూరిపేట అర్బన్ : స్థానిక ఆర్టీసీ డిపోలో సోమవారం ఆ సంస్థకు సంబంధించిన ప్రత్యేక బృందాలు తనిఖీలు నిర్వహించాయి. డిపో మేనేజర్ జి.వెంకటేశ్వర్లు ఆధ్వ ర్యంలో బృందం సభ్యులు ఎస్‌ఎం రఫి, దినేష్‌రాజు డ్రైవర్ల లైసెన్సులు, బస్సుల ఎస్టీ యూ వ్యాలిడిటి, పర్మిట్‌లను తనిఖీ చేశారు. డిపోలో ఉన్న బస్సుల కండిషన్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు యూనియన్ నాయకులు ఉన్నారు.

చిలకలూరిపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా - రూ.52, వంకాయ- రూ.32, బెండకాయలు- రూ.24, పచ్చిమిర్చి- రూ.26, కాకరకాయలు - రూ.40, బీరకాయలు - రూ.18, దొండకాయలు - రూ.28, గోరుచిక్కుళ్లు -రూ.28, పెద్దచిక్కుళ్లు -రూ.50, దోసకాయలు -రూ.20, పొట్లకాయ- 1రూ.10, సొరకాయ -1రూ. 10, మునగకాయ- 1రూ.5, అరటి- 1రూ.10, బంగాళదుంప- రూ.18, క్యారెట్- రూ.56, క్యాబేజి- రూ.24, క్యాలీఫ్లవర్- రూ.34, బీట్‌రూట్- రూ.40, చేమదుంప -రూ.40, ఉల్లిపాయలు - రూ.22

అగ్రిగోల్డ్ బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా

31న చిలకలూరిపేటలో అగ్రిగోల్డ్ బాధితుల చైతన్యయాత్ర



అగ్రిగోల్డ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ సభ్యులు

చిలకలూరిపేట అర్బన్ : ఆత్మహత్యలు, మరణాలకు గురైన అగ్రిగోల్డ్ ఏజెంట్లకు ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియాను తక్షణం అందించాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు సీఆర్ మోహన్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్ర పోస్టర్‌ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. సీఆర్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్‌కు సంబంధించిన యాజమాన్యం కుటుంబ సభ్యుల, బినామీల ఆస్తులను జప్తు చేయడంతోపాటు అగ్రిగోల్డ్ రియల్ ఎస్టేట్‌లో ప్లాట్లు కొన్నవారందరికీ వెంటనే రిజిస్ట్రేషన్లు చేసి ఇవ్వాలని కోరారు. హైకోర్టు అగ్రిగోల్డ్ ఆస్తుల విక్రయాన్ని వేగవంతం చేసి కంపెనీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని బాధితులకు డబ్బులు చెల్లించాలని ఆదేశించినప్పటికీ ఇంతవరకు ప్రక్రియను వేగవంతం చేయకపోవడంపై అనుమానాలు వస్తున్నట్లు చెప్పారు. అసోసియేషన్ అధ్యక్షుడు మంత్రూనాయక్ మాట్లాడుతూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి బాధితులకు డిపాజిట్లను తిరిగి ఇప్పించాలన్నదే తమ ధ్యేయమని అందులో భాగంగానే ఈ నెల 31న చైతన్య యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాలు నాగభైరు రామసుబ్బాయమ్మ, అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసరావు, బాపారావు, సుబ్రమణ్యం, అనసూయమ్మ, చంద్రశేఖర్, జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ అందజేత

ఈపూరు: మండలంలోని సంగం డెయిరీ పాల ఉత్పత్తిదారులకు సోమవారం రూ.15లక్షల బోనస్ పంపిణీ చేశారు. కొండ్రముట్ల సంగం డెయిరీలో 144 మందికి రూ.7.26 లక్షలు, కొచ్చర్ల సంగండెయిరీ 122 మందికి రూ.6,02,059, కొత్తనెల్లూరు రూ.1,98,685ను 24మంది పాల ఉత్పత్తిదారులకు పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి రూ.3.50 బోనస్‌ను అందజేసినట్లు మేనేజర్ యోగేశ్వరరావు తెలిపారు.

104 సమాచారం

చంద్రన్న సంచార వైద్యబృందం మంగళవారం ఉదయం కావూరు పీహెచ్‌సి పరిధిలోని అప్పాపురం, మధ్యాహ్నం లింగంగుంట్లలో సేవలు అందిస్తుంది.

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

యడ్లపాడు మండలం

తహసీల్దార్	: 9849904026
ఎంపీడీవో	: 9849903371
మండల వ్యవసాయాధికారి	: 8886614172
మండల విద్యాధికారి	: 9440240602
యడ్లపాడు ఎస్‌ఐ	: 9440796256
పోలీస్‌స్టేషన్	: 08647-276633
ఎలక్ట్రికల్ ఏఈ	: 9440817542
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	: 9966510314
పీహెచ్‌సీ డాక్టర్ -1	: 9440465388
పీహెచ్‌సీ డాక్టర్-2	: 9441479789

సినిమా గైడ్

కృష్ణమహల్	నిన్నుకోరి
విజయభాస్కర్	నేనేరాజు నేనే మంత్రి
కేఆర్ మినీ	గౌతమ్‌నంద
భాస్కర్	లై
మంగాడీలక్స్	జయ జానకీ నాయక
శ్రీనివాసా	కాటమరాయుడు
విజయలక్ష్మి	రెడ్‌లైట్
విశ్వనాథ్	ఇదేం దెయ్యం
రామకృష్ణ	జయ జానకీ నాయక
కళామందిర్	బాహుబలి 2
వెంకటేశ్వర	దువ్వాడజగన్నాథం
సిటి సెంటర్‌స్క్రీన్-1	ఫిదా
సిటి సెంటర్‌స్క్రీన్-2	ఆనందోబ్రహ్మ

యడ్లపాడులో..

జయలక్ష్మి మూవీల్యాండ్ నేనేరాజు నేనేమంత్రి/ జయజానకీనాయక

బలహీన వర్గాల వారికి
చేయూతనిచ్చేందుకు ప్రభుత్వ కృషి

చైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి
రుణమేళాకు అనూహ్య స్పందన
1800 మంది లబ్ధిదారులు హాజరు

చిలకలూరిపేట టౌన్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీ తదితర వర్గాల అభ్యున్నతతికి చేయూతనందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి పేర్కొన్నారు. పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న అంబేద్కర్ భవన్‌లో సోమవారం పలు కార్పొరేషన్‌ల స్వయం ఉపాధి రాయితీ రుణమేళా జరిగింది. మేళాను ప్రారంభించిన చైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలు స్వయం ఉపాధితో జీవితంలో నిలదొక్కుకోవాలనే ఉద్దేశంతో స్వయం ఉపాధి రుణాలను అందిస్తున్నామన్నారు. రుణాలు అందుకున్న వారు తాము ఎంచుకున్న రంగాల్లో ఉపాధి పొంది సద్వినియోగించుకోవాలన్నారు. రాయితీ పోను మిగిలిన రుణాన్ని సక్రమంగా తిరిగి చెల్లిస్తే బ్యాంకులు వారికి తిరిగి వ్యక్తిగత రుణాలు కూడా అందించే అవకాశం ఉందన్నారు. మున్సిపల్ కమిషనర్ నామా కనకారావు మాట్లాడుతూ ఎక్కువశాతం మంది లబ్ధిదారులు స్వయం ఉపాధికి కాకుండా రాయితీ వస్తుందనే ఆశతోనే రుణాలు తీసుకుంటున్నారని బ్యాంకర్లు చెబుతున్నారన్నారు. స్వయం ఉపాధి కింద యూనిట్ ఏర్పాటుచేసుకునే వారికి తప్పనిసరిగా రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు వెనుకాడరన్నారు. లబ్ధిదారులకు సుమారు రూ.2 లక్షలు రుణం మంజూరయితే లక్ష రూపాయల నగదు బ్యాంకర్లు అందిస్తారని, రుణానికి సంబంధించి చెల్లింపులు సక్రమంగా నెలనెలా చెల్లిస్తే రాయితీ కింద మంజూరైన లక్ష రూపాయలు తిరిగి చెల్లిస్తారని అన్నారు. ఈ సందర్భంగా వివిధ కార్పొరేషన్‌లకు సంబంధించి మొత్తం 1800 మంది లబ్ధిదారుల నుంచి బ్యాంకు అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో షేక్ అబ్దుల్ రహమాన్, తోట సునీత, జరపల లక్ష్మిబాయి, మద్దుమాల రవి, అన్నపురెడ్డి విజయమ్మ, రామిశెట్టి భాగ్యలక్ష్మి, షేక్ రసూల్, నూతలపాటి రాంబాబు, షేక్ అబ్దుల్ రవూఫ్, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి

బ్యాడ్మింటన్ పోటీలకు చార్లెస్ విద్యార్థిని

చిలకలూరిపేట : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబరులో ఒంగోలులో జరగనున్న రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు జిల్లా జట్టులో 14 ఏళ్ల విభాగంలో పట్టణంలోని చార్లెస్ కాన్వెంట్ విద్యార్థిని అందెల ప్రవళిక చోటు సంపాదించింది. ఈ సందర్భంగా హెచ్ఎం జనిత, కరస్పాండెంట్ సుభిత, పీఈటీ టి.శేఖర్, ఉపాధ్యాయులు ప్రవళికను అభినందించారు.



విద్యార్థిని ప్రవళికతో హెచ్ఎం జనిత

బ్యాడ్మింటన్, సాఫ్ట్‌బాల్ పోటీలకు నారాయణ విద్యార్థులు



పోటీలకు ఎంపికయిన నారాయణ హైస్కూలు విద్యార్థులతో ఉపాధ్యాయులు

చిలకలూరిపేట : ఒంగోలులో 1, 2, 3 తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్, సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా జట్టు తరపున ఆడేందుకు పట్టణంలోని నారాయణ హైస్కూలు విద్యార్థులు ఎంపికయ్యారు. సాఫ్ట్‌బాల్ జట్టులో ఎస్ సింధూజ, వీ గీతా గాయత్రిలు, బ్యాడ్మింటన్ జట్టులో అండర్ 17 విభాగంలో ఎన్ సింధూజ ఎంపికయ్యింది. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జీఎం తిలక్, డీన్ పవన్, ప్రిన్సిపాల్ శేఖర్, పీఈటీలు విద్యార్థులను అభినందించారు.

ఆటో డ్రైవర్లపై కేసులు నమోదు



ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న ఎస్ఐ పి కోటేశ్వరరావు

యడ్లపాడు : సామర్థ్యానికి మించి ప్రయాణికులను తరలిస్తున్న ఆరుగురు ఆటో డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్టు ఎస్ఐ పి.కోటేశ్వరరావు తెలిపారు. సాధారణ తనిఖీలలో భాగంగా జాతీయ రహదారిపై మండలంలోని తిమ్మాపురం, యడ్లపాడు వద్ద సోమవారం తనిఖీలు నిర్వహించామన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడమే కాకుండా ఎక్కడపడితే అక్కడ ఆటోలను నిలిపి ఉంచుతున్న వారిపై కేసులు నమోదు చేశామన్నారు. వారందరినీ మంగళవారం చిలకలూరిపేటలోని కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్ఐ చెప్పారు.

తూబాడులో సిమెంటు రోడ్డు నిర్మాణం పూర్తి



తూబాడులో నిర్మాణం పూర్తయిన సిమెంటు రోడ్డు

తూబాడు(నాదెండ్ల) : మండలంలోని తూబాడులో గల బొడ్డురాయి రహదారికి సంబంధించి సిమెంటు రోడ్డు నిర్మాణం పూర్తయింది. దీనితో గ్రామస్థుల కష్టాలు తీరాయి. సుమారు నాలుగు దశాబ్దాల కాలంగా రహదారి నిర్మాణానికి నోచుకోలేదు. వర్షాకాలం వస్తే గ్రామస్థులు కాలు తీసి కాలు వేయలేని పరిస్థితి ఉండేది. కాగా ప్రభుత్వం తూబాడు చెట్టు సెంటర్ నుంచి బొడ్డురాయి మీదుగా రాజుగారిపాలెం గ్రామానికి కోటి 80 లక్షల రూపాయలు మంజూరు చేసింది. దీనితో గ్రామంలో సిమెంటు రహదారితోపాటు మురుగు కాల్వల నిర్మాణాన్ని పూర్తి చేశారు.

కోలాహలంగా గ్రామదేవతల కొలుపులు

యడ్లపాడు : మండలకేంద్రమైన యడ్లపాడులో కొలువై ఉన్న గ్రామ దేవతలైన అద్దంకమ్మ, పోలేరమ్మ, పోతురాజుల కొలుపులు సోమవారం కోలాహలంగా జరిగాయి. నాలుగేళ్లకు ఒకసారి గ్రామదేవతలకు చేసే కొలుపులు కావడంతో సుదూర ప్రాంతాల్లో ఉన్న గ్రామస్థులు, బంధువులు రావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామస్థులంతా సమష్టిగా ఎంతో భక్తి, శ్రద్ధలతో తొమ్మిదిరోజులపాటు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సోమవారం ఉదయం 10 గంటల నుంచి మేళతాళాలతో గ్రామస్థులంతా ఊరేగింపుగా గ్రామదేవతల ఆలయాలకు చేరుకుని నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీసుకున్నారు. సాయంత్రం సిరిపెళ్లికొడుకు వేషధారణ ఎంతో కోలాహలంగా నిర్వహించారు. విచిత్రమైన వేషధారణతో సిరిపెళ్లికొడుకు బయలుదేరగా, బలికత్తులను చేతబూని ప్రదర్శనగా గ్రామంలోని ప్రధాన వీధులగుండా అమ్మవారి ఆలయానికి చేరుకుని పూజలు నిర్వహించారు. ఊరేగింపు, జాతరను తిలకించేందుకు ప్రజలు తరలి రావడంతో వీధుల్లో రద్దీ నెలకొంది. మేళతాళాలతో, డప్పువాయిద్యాలతో చిందులు, నృత్యాలతో 5 గంటలపాటు జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు.



గ్రామదేవతలకు నైవేద్యం చెల్లించేందుకు తరలి వెళుతున్న మహిళలు



అద్దంకమ్మ ఆలయం వద్దకు పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులు

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్‌డే

చిలకలూరిపేట : యువతను సామాజిక బాధ్యతవైపు మళ్లించాల్సిన బాధ్యత పెద్దలదే నని చిలకలూరిపేట రోటరీక్లబ్ అధ్యక్షులు తోటకూర వెంకటనారాయణ అన్నారు. స్థానిక రోటరీక్లబ్ కార్యాలయంలో సోమవారం సీనియర్ సిటిజన్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వయసు పైబడుతుందని భయపడకుండా మలి వయసులో మనసున్న మనిషిలా సేవాతత్పరతతో మెలగాలన్నారు. ఎప్పుడయితే వృద్ధాశ్రమాలు లేకుండా పోతాయో అప్పుడు అందరూ పెద్దలను గౌరవిస్తున్నట్లుగా భావించాలన్నారు. అనంతరం ఏడున్నర దశాబ్దాల జీవితాన్ని చూసిన లింగినేని సాంబశివరావును క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గళ్లా సాంబశివరావు, కారుమంచి శివరావు, ఉమ, టి.కోటిరెడ్డి, టీవీఆర్ కుమార్, పొట్టి శ్రీరాములు, పోపూరి సుబ్బారావు, పోట్రు పూర్ణచంద్రరావు, గట్టా హేమ, డాక్టర్ గిరికుమార్ తదితరులు పాల్గొన్నారు.



వృద్ధుడిని సత్కరిస్తున్న చిలకలూరిపేట రోటరీ క్లబ్ సభ్యులు

ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు

యడ్లపాడు : నిర్లక్ష్యంగా ట్రాక్టర్‌ను నడిపి ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ పి కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 17వ తేదీన మండలంలోని బోయపాలెం సమీపంలోని జాతీయ రహదారిపై స్థానిక క్వారీ నుంచి మెటల్‌లోడ్‌తో వెళుతున్న ఏపీ07పై 3869 నంబరుగల ట్రాక్టర్ పక్కగా వెళుతున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. దీనితో ద్విచక్రవాహనంపై వెనుక కూర్చుని వెళుతున్న కొండవీడు గ్రామానికి చెందిన కంచర్ల సీమోను తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన సీమోనును చికిత్స నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. సీమోను ఫిర్యాదుమేరకు సోమవారం కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

బాధితులకు న్యాయం చేయండి

వినుకొండరూరల్: ప్రజావాణిలో దరఖాస్తులను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులకు ప్రజావాణిలో అధికారుల పనితీరుపై వీడియోకాన్ఫరెన్స్‌ను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని, పెండింగ్‌లో ఫిర్యాదులను ఉంచరాదని సూచించారు. కోర్టు కేసుల్లో వివాదంలో ఉన్న భూముల్లో రెవెన్యూ అధికారులు వివాద జాబితాలో పొందుపరచాలన్నారు. ఆ భూములకు రెవెన్యూ రికార్డులు అందజేయరాదన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలను పేదలకు అందజేయాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. మండలంలో వనం-మనం కార్యక్రమంలో భాగంగా ఎక్కువ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివనారెడ్డి, ఎంపీడీవో ఎ.రాధాకృష్ణ, ఎంఈవో సయ్యద్ జఫ్రుల్లా, ఏవో జి.వరలక్ష్మి, అంగన్‌వాడీలు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో మోడరన్ స్టెల్లార్ విద్యార్థుల ప్రతిభ

చిలకలూరిపేట : మంగళగిరి గంజి వెంకయ్య, సామ్రాజ్యం కల్యాణ మండపంలో జరిగిన ఏపీ స్టేట్ ఇన్విటేషనల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో చిలకలూరిపేట మోడరన్ స్టెల్లార్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఏడో తరగతి చదువుతున్న గంజి కీర్తి ప్రమీల టీమ్ కటా విభాగంలో ప్రథమస్థానాన్ని, ఐదో తరగతి చదువుతున్న గంజి తేజ సాయిసూర్య టీం కటా విభాగంలో ద్వితీయ స్థానాన్ని, ఆరో తరగతి చదువుతున్న కొల్లా నాగరిషిత్ టీం కటా విభాగంలో ద్వితీయ స్థానాన్ని సాధించారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో డైరెక్టర్ చేబ్రోలు మస్తాన్‌రావు, ప్రిన్సిపాల్ ఫణికుమార్, ఉపాధ్యాయులు రాజు బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించారు.



కరాటేలో ప్రతిభ సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న చిత్రం

జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక

నాదెండ్ల : మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాల విద్యార్థులకు రన్నింగ్, షూటింగ్, మారథన్ కలిపి నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొంది జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. 9వ తరగతి విద్యార్థి వల్లా గోపి మొదటి స్థానం, యర్రగుంట్ల అనిల్ ద్వితీయస్థానం సాధించారు. 20వ తేదిన తిరుపతిలో జరిగి రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొంది పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చి జాతీయ స్థాయిలో ఆడటం అభినందనీయమని హెచ్ఎం ఎస్. అన్నపూర్ణమ్మ తెలిపారు.

రుణమేళాకు అనూహ్య స్పందన

ఈపూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన రుణమేళాకు అనూహ్య స్పందన లభించింది. మండలంలోని మూడు బ్యాంకుల పరిధిలో 419 మంది రుణమేళాకు హాజరయ్యారు. ఎస్సీలకు 70 యూనిట్లకు గాను 110మంది, ఎస్టీలకు 10 యూనిట్లకు గాను 60మంది, బీసీలకు 53 యూనిట్లకు గాను 125, కాపులకు 73 యూనిట్లకు గాను 109మంది, ముస్లిం మైనార్టీ 15మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్టు ఎంపీడీవో బూసిరెడ్డి తెలిపారు. క్యాంప్‌కు హాజరైన వారిని ఎంపీపీ, బ్యాంక్ మేనేజర్లు, జన్మభూమి కమిటీ సభ్యులు ఇంటర్వ్యూలు జరిపారు.

పంచాయతీ కార్యదర్శులకు సమావేశం

అచ్చంపేట : మండల కేంద్రమైన అచ్చంపేట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం డివిజనల్ పంచా యతీ అధికారి సుబ్రహ్మణ్యం కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గృహాల సర్వే పూర్తిచేయాలని, పారిశుధ్య చర్యల్లో భాగంగా ఈ నెల 25లోపు సర్వే పూర్తికావాలని తెలిపారు. తాడువాయి కార్యదర్శి రాజు, చెరుకుంపాలెం కార్యదర్శి ఉమామహేశ్వరరావుపై సమయపాలన పాటించటంలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ఈవోపీఆర్‌డీ ప్రసాద్ బాబు, అచ్చంపేట ఈవో ఏవీ సుబ్బారావు పాల్గొన్నారు.

క్షీణిస్తున్న పారిశుధ్యం.. ప్రబలుతున్న జ్వరాలు

● గ్రామాల్లో ప్రబలుతున్న విషజ్వరాలు ● సీజనల్ వ్యాధులతో ప్రజల బెంబేలు



గృహాల మధ్య నిలిచిన వర్షపునీరు



75 తాళ్ళూరు రోడ్డుప్రక్కనే పేరుకుపోయిన చెత్త

పెదకూరపాడు : ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వానంగా తయారయింది. ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. పలు గ్రామాల్లో రోడ్డువెంట చెత్తకుప్పలు, పేడ దిబ్బలు, వర్షపునీరు నిల్వ ఉంటున్నాయి. దీనితో వర్షాకాలం రోగాలకు నిలయంగా మారుతుంది. జ్వరాలు ఎక్కువవడంతో ప్రజలు హడలిపోతున్నారు. ప్రధానంగా అంతర్గత రోడ్లు కొన్నిచోట్ల ఉన్న ప్పటికి సైడు కాల్వల్లో వాడుక నీరు వెళ్లేందుకు కాల్వలు సక్రమంగా లేకపోవటంతో పరిసరాల్లో నిల్వ ఉంచే మురుగునీటితో పాటు పారిశుధ్య లోపంతో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ఉత్పన్నమవుతున్నాయి. ఎక్కు వగా పాఠశాలలు తాగునీరు లభ్యమయ్యే చేతిపంపులు, బోర్ల వద్ద నీరు నిల్వ ఉండటంతో పాటు పరిసర ప్రాంతాల్లో చెత్త కుప్పలు, పేడదిబ్బలు ఉండటమే విష జ్వరాల రాకకు కారణమవుతున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత కూడా ఎక్కువగా ఉంది. గ్రామాల్లో చెత్త నిల్వ లేకుండా చేయటానికి ప్రభుత్వం నాడెప్ తొట్టెలు చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు వంటి పథకాలు ప్రవేశపెట్టి నిధులు మంజూరు చేస్తున్నప్పటికి ప్రజాప్రతినిధులు, అధికారులు వాటి నిర్మాణాలు, నిర్వహణపై శ్రద్ధ చూపకపోవటంతో ఆ పథకాలు అరకొరగా ముందుకు సాగుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పారిశుధ్యాన్ని మెరుగుపరిచి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాల్సి ఉంది.

సీజనల్ వ్యాధులపై అవగాహన



పెదకూరపాడు : వర్షాకాలంలో గ్రామాల్లో ప్రబలే సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ముందస్తుగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసినట్లైతే సీజనల్ వ్యాధులు దరిచేరవు. ఆరోగ్య శాఖ సిబ్బంది కొరత లేకుండా చూడాలి. ప్రజల్లో అవగాహన కల్పించాలి.

- గుత్తికొండ శ్రీనివాసరెడ్డి

మురుగుకాల్వలు ఏర్పాటుచేయాలి



గ్రామాల్లో అంతర్గత రోడ్లకు ఇరువైపులా వాడుక, మురుగునీరు పారేందుకు కాల్వలు సక్రమంగా ఉండేలా చూడాలి. కాల్వల్లో మురుగునీరు నిల్వ ఉండటం వల్ల దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలి.

- షేక్ కరిముల్లా

చంద్రన్నబీమా.. పేద కుటుంబాలకు ధీమా

పెదకూరపాడు : చంద్రన్నబీమా పేద కుటుంబాలకు కొంత ఊరట అని టీడీపీ మండల నేత కంభంపాడు మాజీ ఉపసర్పంచి అర్తిమళ్ళ కృష్ణా అన్నారు. మండలంలోని కంభంపాడులో సోమవారం గ్రామానికి చెందిన రాళ్ళపల్లి పద్మ మృతిచెందటంతో ఆమె కుటుంబానికి 5 వేల రూపాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుటుంబ యజమాని చనిపోయిన ఆ కుటుంబానికి చేయూతనిచ్చేందుకు చంద్రన్నబీమా పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. బీమామిత్ర వేమవరపు సుమలత మాట్లాడుతూ ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయల ప్రమాద బీమాను, సాధారణంగా మృతి చెందితే ఆ కుటుంబానికి 30 వేల రూపాయలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి కుటుంబానికి చేయూతనివ్వటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

రైతు సేవలో రెవెన్యూ సదస్సులు



చిగురుపాడులో రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న ఆర్ఐ ప్రణతి

అచ్చంపేట : మండలంలోని చిగురుపాడు, కేవీ పాలెం గ్రామాల్లో సోమవారం రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభలు జరిగాయి. చిగురుపాడులో జరిగిన సభకు గ్రామసర్పంచి దుద్దుల ఎలిజబెత్‌రాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్వే కొలతల కోసం ఒక్క దరఖాస్తు వచ్చింది. కేవీ పాలెంలో అగ్రహార భూములు సర్వే చేయాలని అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్ఐ ప్రణతి మాట్లాడుతూ గ్రామంలోని రెవెన్యూపరంగా ఉన్న సమస్యలను గ్రామసభలో దరఖాస్తులు అందించాలని కోరారు. కార్యక్రమంలో సర్వేయర్ మాధవి, దుద్దుల విజయ్, ఎస్‌కే జిలాని, కేవీ పాలెంలో బోదెల సాంబిరెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

క్రెడిట్ క్యాంపునకు అనూహ్య స్పందన

● *1386 దరఖాస్తులు - 266 యూనిట్లు*

అచ్చంపేట : 2017-18 ఆర్థిక సంవత్సరానికిగాను పలు కార్పొరేషన్లకు చెందిన లబ్ధిదారులకు రుణాలు ఇచ్చేందుకుగాను సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో క్రెడిట్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో 1386 దరఖాస్తులు వచ్చాయి. 266 యూనిట్లు ఒక్కో యూనిట్‌పై లక్ష రూపాయలు రుణం అందించనున్నారు. ఎంపీడీవో డీజీ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం ఎస్సీలకు 116 యూనిట్లు, బీసీలకు 53 యూనిట్లు, ఎస్టీలకు 12 యూనిట్లు, మైనార్టీలకు 11 యూనిట్లు, కాపులకు 73 యూనిట్లు, క్రిస్టియన్ మైనార్టీలకు ఒక యూనిట్ కేటాయించినట్లు ఎంపీడీవో డీజీ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఇన్‌చార్జి అధ్యక్షుడు పొన్నెకంటి రామారావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్‌తో పాటు సీజీబీ, ఆంధ్రా బ్యాంక్ తదితర మేనేజర్లు క్రెడిట్ క్యాంప్‌లో పాల్గొన్నారు.

చెరువు మట్టినింపిన పొలాల్లో ఏపుగా పత్తి

క్రోసూరు : మండలంలోని పలు గ్రామాల్లో చెరువు మట్టితో నింపిన పొలాల్లో పంటలు సమృద్ధిగా పండుతున్నాయి. వేసవి కాలంలో క్రోసూరు, దొడ్లేరు చెరువులను నీరు-మట్టి పథకం కింద రైతులు తవ్వుకొని తమ పొలాల్లో నింపుకున్నారు. దశాబ్దాలుగా బీళ్లుగా ఉన్న పొలాల్లో ట్రక్కుల కొద్ది మట్టితో సారవంతమయ్యే విధంగా మట్టిని నింపి వేశారు. కొంతమంది రైతులు సౌడు భూముల్లో సైతం చెరువు మట్టిని తోలుకున్నారు. ఈ క్రమంలో చెరువు మట్టి నింపిన పొలాల్లో ప్రత్తి, మిరప, కూరగాయలు వంటి పంటలను రైతులు వేశారు. చెరువు మట్టి నింపిన పొలాల్లో ప్రత్తి పంట ఏపుగా పెరుగుతోందని, రెండు నెలల్లోనే మొక్కల్లో విపరీతమైన ఎదుగుదలతో పాటు పూతకూడా కనిపిస్తోందని రైతులు చెబుతున్నారు. క్రోసూరు, దొడ్లేరు, అందుకూరు, విప్పర్ల గ్రామాల పరిధిలో వందలాది భూములు చెరువు మట్టితో నింపటం వల్ల సారవంతమయ్యాయి. ఈ పొలాలకు ఈ సంవత్సరం పెట్టుబడులు కూడా తక్కువగానే అవుతున్నాయని, ఎటువంటి పొలం మందులు వాడకుండానే పంటలు కళకళలాడుతున్నాయని రైతులు చెబుతున్నారు. చెరువు మట్టిలో భూసారంతో పాటు మొక్కలకు మేలుచేసే ఖనిజాలు కూడా ఉంటాయని వ్యవసాయ అధికారులు మొదటి నుంచి చెబుతూనే ఉన్నారు.



చెరువు మట్టితో నింపిన పొలం (పాతచిత్రం



ఏపుగా పెరిగిన ప్రత్తిపంట

నేడు మండల సర్వసభ్య సమావేశం

అచ్చంపేట: మండల కేంద్రమైన అచ్చంపేటలో మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి డీజీ నాయక్ తెలిపారు. ఇన్‌చార్జి ఎంపీపీ పొన్నెకంటి రామారావు అధ్యక్షతన జరిగే సమావేశానికి ఎంపీటీసీలు, జడ్పీటీసీ, గ్రామసర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

పెదకూరపాడు మండలం	
తహసీల్దార్	: 9949098618
ఎస్ఐ	: 9440796269
ఎంపీడీవో	: 7032983509
ఎంఈవో	: 9110331798
వ్యవసాయాధికారి	: 8886614096
వైద్యాధికారి	: 8121943623
క్రోసూరు మండలం	
ఎంపీడీవో	: 7032983498
ఎంఈవో	: 9502423782
ఎస్ఐ	: 9440796235
ఏడీఏ	: 8886614114
ఏఈ (ఎలక్ట్రికల్)	: 9440812336
అచ్చంపేట మండలం	
తహసీల్దార్	: 9949098611
ఎస్ఐ	: 9440796234
ఎంపీడీవో	: 7032983482

డిజిటల్ సర్వేని పరిశీలించిన ఎంపీడీవో



పెదకూరపాడులో ఇంటింటా సర్వేని పరిశీలిస్తున్న ఎంపీడీవో గీతారాణి

పెదకూరపాడు : పెదకూరపాడులో జరుగుతున్న గృహ నిర్మాణ డిజిటల్ సర్వేని ఎంపీడీవో కావూరి గీతారాణి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాల్వల సర్వే 11 వార్డుల్లో గాను 8 పూర్తయ్యాయని, 240 గృహాల డిజిటల్ సర్వే పూర్తయిందని, కరెంట్ పోల్స్ సర్వే 380 పూర్తయ్యాయని మిగిలిన సర్వేను కూడా వేగంగా చేస్తున్నారని ఆమె తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో డిజిటల్ సర్వే జరుగుతుందని ఆమె వివరించారు. ఆయా గ్రామాల్లో సర్వేను కూడా వేగవంతం చేయాలని ఆమె అన్నారు.

జిల్లా చెస్ టోర్నమెంట్ విజేతగా శ్రీనివాసరెడ్డి

క్రోసూరు : జిల్లా స్థాయిలో జరిగిన ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో క్రోసూరుకు చెందిన క్రీడాకారుడు ముత్యం శ్రీనివాసరెడ్డి ప్రథమ బహుమతి సాధించారు. ఈ పోటీలు ఆదివారం సాయంత్రం గుంటూరులోని నారాయణ, ఐఐటీ కళాశాలల్లో జరిగాయి. మొత్తం 160 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ టోర్నమెంట్‌లో తనకు ప్రథమస్థానం లభించినట్లు ముత్యం శ్రీనివాసరెడ్డి సోమవారం తెలియజేశారు. జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి చల్లా రవీంద్రరాజు నుంచి బహుమతి అందుకున్నట్లు ఆయన చెప్పారు. క్రోసూరుకు చెందిన శ్రీనివాసరెడ్డికి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి లభించటంపై స్థానిక బీఆర్ స్టేడియం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందించారు.

హసానాబాద్‌లో ఎర్ర చందనం కలకలం

నల్లతుమ్మ మొద్దులుగా తేల్చిన అటవీ అధికారులు


అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్న నల్లతుమ్మ మొద్దులు

క్రోసూరు : మండలంలోని హసానాబాద్ గ్రామంలో సోమవారం ఎర్ర చందనం కలకలంరేగింది. గ్రామ సమీపంలోని రెండు కొండల మధ్య కంపచెట్లలో ఉన్న కొన్ని మొద్దులను గ్రామస్థులు గుర్తించారు. అవి ఎర్ర చందనం మొద్దులేమోనని అనుమానంతో పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రంగంలోకి దిగిన క్రోసూరు పోలీసులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించటంతో వారు హుటాహుటిన రంగంలోకి దిగారు. రెండు కార్లలో హసానాబాద్ గ్రామానికి వచ్చిన అటవీశాఖ అధికారులు గ్రామస్థులు చూపిన మొద్దుల ను అన్ని కోణాల నుంచి నిశితంగా పరిశీలించారు. సుమారు గంటసేపు పరిశీలన జరిపిన మీదట అవి నల్లతుమ్మ మొద్దులుగా తేల్చారు. అయితే నిర్జన ప్రదేశంలో అవి ఎందుకు ఉన్నాయి, అవి ఎవరివి, అన్న ప్రశ్నలకు సమాధానాలు లభించటంలేదు. లభించిన మొద్దులను స్వాధీనం చేసుకున్నామని, వాటిని మరొకసారి పరిశీలన కోసం పంపుతామని పిడుగురాళ్ళ అటవీ రేంజ్ ఆఫీసర్ సూరిబాబు తెలియజేశారు. హసానాబాద్‌లో ఎర్ర చందనం మొద్దులు లభించాయని మండల వ్యాప్తంగా సమాచారం పుట్టడంతో సంచలనం రేగింది. అటవీశాఖ అధికారుల పరిశీలన అనంతరం గ్రామస్థులు ఊపిరిపీల్చుకున్నారు.

నిరుపయోగంగా బస్‌షెల్టర్లు

పెదకూరపాడు : దాతలు సహృదయంతో ప్రయాణికుల సౌకర్యార్థం రోడ్డు పక్కనే నిర్మించిన బస్‌షల్టర్‌లు నిరుపయోగంగా, అధ్వానంగా, పిచ్చిచెట్ల మధ్య ఉన్నాయి. వేల నుంచి లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఆయా గ్రామాలకు చెందిన పలువురు వారి కుటుంబసభ్యుల జ్ఞాపకార్థం ప్రయాణికులకు బస్ వచ్చేంత వరకు నివాసం ఉండడానికి బస్‌షల్టర్‌లను నిర్మించారు. బస్‌షల్టర్ లేని సమయంలో ఆర్టీసీ బస్‌ల కోసం నిలిచిఉండే ప్రయాణికులు చెట్లనీడన గానీ, ఎండైనా, వర్షం పడినా తప్పనిస్థితిలో బస్సుల కోసం ప్రయాణికులు వేచి ఉండేవారు. బస్‌షల్టర్ నిర్మించిన తరువాత కొంతకాలం ఆ బస్‌షల్టర్‌ను సజావుగానే ఉపయోగించుకున్నప్పటికీ కాలక్రమేణా ఆకతాయిలకు అడ్డాగా మారడంతో యధావిధిగా రోడ్లపైనే బస్సుల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ బస్‌షల్టర్‌లో దుమ్ముదూళితో పిచ్చిచెట్లు పెరిగి కొన్ని చోట్ల బిక్షాటకులకు నిలయాలుగా మారాయి. మంచి ఉద్దేశంతో దాతలు నిర్మించిన ఈ బస్‌షల్టర్‌లను శుభ్రపరుచుకొని ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ఆయా గ్రామాల ప్రజలపై ఉంది.


బలుసుపాడులో ఉండి ఉపయోగపడని బస్‌షల్టర్


75తాళ్ళూరులో నిరుపయోగంగా ఉన్న బస్‌షల్టర్

మండలంలోని 75 తాళ్ళూరు, కాశిపాడు గ్రామాలలో ప్రభుత్వ నిధులతో బస్‌షల్టర్‌లను నిర్మించినా అవికూడా నిరుపయోగంగా మారాయి.


కాశిపాడులో పిచ్చిచెట్ల మధ్య బస్‌షల్టర్

కాశిపాడు, బలుసుపాడు, పెదకూరపాడుల్లో దాతలు నిర్మించిన బస్‌షల్టర్‌లు నిరుపయోగంగా మారాయి. బస్‌షల్టర్‌లు మనవి అనే ఉద్దేశంతో ప్రజలు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వీరబ్రహ్మేంద్రస్వామికి పూజలు


గారపాడులో వీరబ్రహ్మేంద్రస్వామి వారికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

పెదకూరపాడు : హిందువులకు, ఇతర బ్రహ్మణులకు ఆరాధ్య దైవమైన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆమె మనుమరాలు జనన్మాత ఈశ్వరిదేవిపై మీడియాలో తప్పుగా ప్రచారం చేయటం తగదని పెదకూరపాడు నియోజకవర్గ విశ్వ బ్రహ్మణ సంఘం ప్రతినిధులు సోమవారం తెలిపారు. మండలంలోని గారపాడులో వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించి వారు మాట్లాడుతూ లోకంలో భగవత్ స్వరూపలుగా భావించి కుల, మత వర్ణాలకు అతీతంగా పూజలు చేస్తుంటారని వారు అన్నారు. స్వామివారిని కించపరుస్తూ ఏకవచనంతో సంబోధిస్తూ అమ్మవారి చరిత్రను వక్రీకరిస్తూ ఒక ప్రముఖ టీవీ ఛానల్లో రావటంతో భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా చిత్రీకరించి ప్రచారం చేయటం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా అలాంటి ప్రసారాలను తొలగించాలని వారు అన్నారు. కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు నూతక్కి సత్యనారాయణచార్యులు, ఉపాధ్యక్షులు బొల్లవరపు వెంకటసుబ్బారావు, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల ఆంజనేయులు, చెన్నమల్లు శివకోటేశ్వరరావు, హిందూ ధర్మ ప్రచార కార్యదర్శి సిద్ధు కామేశ్వరచార్యులు, వెంకట శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

మహాలక్ష్మమ్మ సెంటర్ వద్ద దేవతామూర్తుల ప్రతిమలు

పెదకూరపాడు : పెదకూరపాడులోని మహాలక్ష్మమ్మ చెట్టువద్ద వినాయకచవితి పురస్కరించుకొని పలు దేవతా ప్రతిమలను ఏర్పాటు చేశారు. వినాయకచవితిని పురస్కరించుకొని వినాయకుని భారీ ప్రతిమతో పాటు శివపార్వతులు, లక్ష్మీదేవి, సాయిబాబా, శ్రీ కృష్ణుడు దేవతామూర్తుల ప్రతిమలతో రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. కచేరి సెంటర్ నుంచి మహాలక్ష్మమ్మ చెట్టువరకు రోడ్డుకిరువైపులా రంగురంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. పెదకూరపాడులో వినాయకచవితి ఉత్సవాల జోరు ప్రారంభమైంది.


విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేసిన లక్ష్మీదేవి ప్రతిమ

క్రెడిట్ క్యాంపునకు 408 మంది హాజరు


క్రెడిట్ క్యాంపులో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

క్రోసూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన క్రెడిట్ క్యాంపునకు వివిధ వర్గాలకు చెందిన 408 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరుకు గాను ఈ క్రెడిట్ క్యాంప్ నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు 128 మంది, ఎస్టీ కార్పొరేషన్ రుణాలకు 26 మంది, బీసీ కార్పొరేషన్‌కు 93 మంది, కాపు కార్పోరేషన్‌కు 98 మంది, మైనార్టీ కార్పోరేషన్‌కు 62 మంది, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్‌కు ఒక్కరు చొప్పున అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఇంటర్వ్యూలను క్రోసూరు ఎంపీడీవో అనురాధ, ఎంపీపీ వల్లాల సుభాషిణి, ఎస్‌బీఐ మేనేజర్ కిరణ్‌కుమార్ మహాపాత్రోతో పాటు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రా బ్యాంక్, చైతన్య గ్రామీణ బ్యాంకు అధికారులు పాల్గొన్నారు. ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాను ఆయా కార్పొరేషన్ల ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఎంపీడీవో తెలియజేశారు. అభ్యర్థులతో మండల పరిషత్ కార్యాలయం కిటకిటలాడిపోయింది.

ఇసుక తవ్వకాలు నిలిపివేయాలని దరఖాస్తు

అచ్చంపేట : మండల కేంద్రమైన అచ్చంపేట పంచాయతీ పరిధిలోని చామర్రు గ్రామ ఎస్సీలు కృష్ణానదిలో లంక భూముల్లో 100 ఎకరాలకు పైగా వ్యవసాయం చేస్తున్నామని, లంక భూముల చుట్టూ ఇసుక తవ్వకాలను తక్షణమే నిలిపివేయాలని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్‌లో దరఖాస్తు అందజేశారు. లంక భూముల చుట్టూ ఇసుక తవ్వకాల వల్ల బోర్లు ఎండిపోతున్నాయని, భూగర్భజలాలు కూడా అడుగంటుతున్నాయన్నారు. 150 మంది రైతులకు చెందిన 100 ఎకరాల లంక భూములు ఉన్నాయి. ఈ లంకల్లో 20 బోర్లుకు పైగా ఉన్నాయి. ఇసుక తవ్వకం వల్ల బోర్లలో నీరు కూడా తగ్గిపోతుందని వీరు కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు లంక భూముల చుట్టూ ఇసుక తవ్వకాలను నిలిపివేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అచ్చంపేట పోలీసుస్టేషన్ లోను, మండల తహసీల్దార్ కార్యాలయంలోను ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో చిలుకా వెంకట్రావు ఉన్నారు.

వినాయక ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి

అమరావతి : ఈనెల 25వ తేదీ వినాయక చవితి పురస్కరించుకుని సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో నిర్వహించే వినాయక ఉత్సవాలను నిర్వాహకులు పోలీస్ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించుకోవాలని సీఐ మురళీకృష్ణ తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ ఉత్సవాలు నిర్వహించే నిర్వాహణ కమిటీలు ముందుగా పూర్తి సమాచారంతో పోలీసు స్టేషన్‌లో తెలియజేసి అనుమతి పొందాలని తెలిపారు. ఉత్సవాలు వద్ద ఎలాంటీ అవాంఛనీయ ఘటనలు జరుగకుండా నిర్వాహణ కమిటీలు బాద్యత వహించాలన్నారు. పర్వదినం రోజున, విగ్రహాల నిమజ్జనం రోజున అశ్లీల నృత్యాలు నిషేదించామన్నారు.



సమావేశంలో పాల్గొన్న టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, తదితరులు

రైతు ప్రయోజనాలు కాపాడడమే లక్ష్యం : కావూరి

బాపట్ల : రైతు ప్రయోజనాలు కాపాడడమే లక్ష్యంగా ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ పని చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కావూరి శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అన్ని కాల్వలను మరమ్మతులు చేయించి, నీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చేసినట్టు చెప్పారు. ముఖ్యంగా బాపట్ల మండలం ఈతేరు గ్రామంలోని 200మంది రైతులకు, 400 ఎకరాలకు మేలు చేకూరేలా 2కోట్ల73లక్షల రూపాయలు వెచ్చించి తుంగభద్రపై ఈతేరు ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పథకాన్ని ఈ నెల 24వ తేదీన ఎమ్మెల్సీ సతీష్ ప్రభాకర్ రైతులకు అంకితం చేయనున్నట్లు చెప్పారు. ఎత్తిపోతల పథకం పైపులైన్‌కు సేకరించిన కొంత భూమిని రైతులు రూ. 5లక్షలు ఖర్చుపెట్టి ఎత్తిపోతల పథకానికి రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు. అయితే, ఆ భారం రైతులపై పడకుండా ఉండాలని ఆ సొమ్మును ఎమ్మెల్సీ ఇస్తానని ప్రకటించినట్లు తెలిపారు. అదేవిధంగా ఏడాదిపాటు ఎత్తిపోతల పథకం ఆపరేటర్‌కు ఇచ్చే జీతాన్నీ తానే చెల్లిస్తానని చెప్పారన్నారు. ఎత్తిపోతల పథకం వద్ద రూ. 50వేలతో ఒక షెడ్‌ను ఎమ్మెల్సీ నిర్మిస్తారని చెప్పారు. ఈ విధంగా రైతు ప్రయోజనాలు కాపాడడం కోసం ఎన్ని వ్యయప్రయాసలకైనా సిద్ధపడి ఆయన పనిచేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి బడుగు నాగేశ్వరరావు, ఈతేరు గ్రామ అధ్యక్షుడు మార్పు నాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అమ్మేశ్వరరావు, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

ఉపవిద్యాశాఖాధికారి రాజనరసింహారావు

బాపట్ల టౌన్ : విద్యార్థులకు అర్థమయ్యేలా అధ్యాపకులు పాఠ్యాంశాలను బోధించాలని ఉపవిద్యాశాఖాధికారి రాజనరసింహారావు అన్నారు. సోమవారం ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, మెరుగైన ఫలితాలు సాధించాలని అన్నారు. ఇంగ్లీష్ మీడియం వైపు విద్యార్థులు ఎక్కువగా ఆసక్తిచూపుతున్నారని, అధ్యాపకులు కూడా ఇంగ్లీష్‌లో విద్యార్థులకు బోధించాలని కోరారు. ఎంఈవో నిరంజన్ మాట్లాడుతూ, మధ్యాహ్నభోజనం మెను ప్రకారం ఇవ్వాలని, ఉపాధ్యాయులు పాఠశాలలో సమయపాలన పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడే బుజ్జి, పివి.సాంబశివరావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




సమావేశాల్లో మాట్లాడుతున్న రాజనరసింహారావు, ఎంఈవో వెంకటేశ్వరరావు

సామర్థ్యం పెంచాలి : ఎంఈవో

పిట్టలవానిపాలెం: ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యం, విద్యాఫలితాలు పెంచాలని ఎంఈవో ఉయ్యూరి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో ఉపాధ్యాయులకు విద్యార్థుల సామర్థ్యం పెంపొందించేందుకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వశిక్షాభియాన్ అసిస్టెంట్ ఏఎంవో మోజెస్ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఒక సినిమా చూస్తున్న చందనంగా, ఒక మంచి కథ వింటున్న భావనకు విద్యార్థులు లోనయ్యేలా ఉపాధ్యాయుల బోధన ఉండాలన్నారు. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపిస్తున్నారన్నారు. వారికి ప్రైవేటు విద్యాసంస్థల కంటే మెరుగైన విద్యాబోధన అందించగలమన్న నమ్మకం కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీఎంఎల్‌పీ అనీల్, వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బిస్మిల్లా ఖాన్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షుడు పఠాన్ రాజేష్ తదితరులు

భారతరత్న బిస్మిల్లా ఖాన్‌కు ఘన నివాళి

బాపట్లటౌన్ : పట్టణంలో భారతరత్న బిస్మిల్లాఖాన్ 11వ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్ పఠాన్ రాజేష్ మాట్లాడుతూ, కడు పేదరికాన్ని బిస్మిల్లాఖాన్ అనుభవించారన్నారు. అగ్రరాజ్యమైన అమెరికా ఆ దేశ పౌరసత్వాన్ని ఇచ్చి, విలాసవంతమైన భవనం, కుటుంబం సుఖంగా ఉండేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెబితే, మీరు నాకు అన్నీ ఇవ్వగలరుగాని నా గంగానదిని, కాశీవిశ్వేశ్వరుడిని ఇక్కడికి తేగలరా అని బిస్మిల్లాఖాన్ ప్రశ్నించారని అన్నారు. అంతేగాక, అమెరికా ఆహ్వాన్ని సున్నితంగా తిరస్కరించారని, అంతటి అపర దేశభక్తుడు మన బిస్మిల్లాఖాన్ అని కొనియాడారు. ఆయన మన దేశంలో పుట్టడం నిజంగా మన అదృష్టమని అన్నారు. కార్యక్రమంలో షేక్ పీరాసాహేబ్, అల్లాభక్షు, సంసుద్దీన్, మొహిద్దీన్, షేక్ అబ్బుల్, గాలిబ్, భాస్కర్‌గౌడ్, దాసరి లక్ష్మీ, సత్తార్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

వంకాయలు: 35, బీర: 20, బెండ: 30, టమోట: 45, దొండ: 30, దోస: 20, కాకర: 30, క్యారెట్: 50, క్యాబేజి: 30, పచ్చిమిర్చి: 25, బీట్‌రూట్: 40, చేమ: 30, బంగాళదుంప: 17, ములక్కాయ: 05, సొరకాయ: 15, కీరదోస: 20, గోరుచిక్కుడు: 30.

సినిమా గైడ్

విజయకృష్ణ - నేనే రాజు నేనే మంత్రి
అన్నపూర్ణ - లై
శ్రీనివాస - జయ జానకి నాయక
అలంకార్ - ఫిదా
తిరుమల పిక్చర్ ప్యాలెస్ (కర్లపాలెం) - నేనే రాజు నేనే మంత్రి
విజయలక్ష్మి(ఖాజీపాలెం) (పిట్టలవానిపాలెం)- జయ జానకి నాయక
వెంకటరమణ పిక్చర్ ప్యాలెస్ (పిట్టలవానిపాలెం)- జయ జానకి నాయక

దేశభక్తి పాటల పుస్తకాల ఆవిష్కరణ



పాటల పుస్తకాలను ఆవిష్కరిస్తున్న రచయిత నాగవర్ధనరావు, ఉపాధ్యాయులు

బాపట్ల : పట్టణంలోని అంజనేయ అగ్రహారం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల కాంప్లెక్స్‌లో సోమవారం ఉపాధ్యాయుడు వై.నాగవర్ధనరావు రచించిన దేశభక్తి-సృజనాత్మకత గీతాల పుస్తకాలను ఆవిష్కరించారు. ప్రతి పాఠశాల గ్రంథాలయానికి ఈ పుస్తకాలను ఉచితంగా అందజేస్తున్నట్లు రచయత నాగవర్ధనరావు తెలిపారు. పిల్లల కోసం దేశభక్తిగీతాలను రచించి, పుస్తకాలుగా ముద్రించి ఉచితంగా ఇవ్వడం అభినందనీయమని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పురం వెంకటసాంబశివరావు, ఎన్.కళాధర్, శ్యామల, గద్దెప్రసాద్, పాగోలు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పోస్టల్ స్టాంప్‌ల ప్రదర్శన

బాపట్ల : పట్టణంలోని సాల్వేషన్ ఆర్మీ ఉన్నత పాఠశాలలో సోమవారం మెజీషియన్ దత్తు పోస్టల్ స్టాంప్‌ల ప్రదర్శన ఏర్పాటు చేశారు. బ్రిటీష్‌కాలం నుంచి వెలువడిన స్టాంప్‌లను ఈ ప్రదర్శనలో ఉంచారు. ప్రత్యేక స్టాంప్‌లను, దేశ నాయకులు, ఎన్నోపండుగల, ఆరోగ్యానికి, క్రీడలకు, వాతావరణ కాలుష్యానికి, చలనచిత్రాలకు సంబంధించిన, చేతి కళలు, బాలల దినోత్సవం ఇలా ఎన్నో ప్రత్యేకతలు సంతరించుకున్న అరుదైన స్టాంప్‌లను ప్రదర్శనలో ఉంచి, విద్యార్థులకు వాటిపై అవగాహన కల్పించారు. తద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత శక్తి పెంపొందించాలన్న ఉద్దేశంతో ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు దత్తు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని జె.ఎలిజబెత్, ఉపాధ్యాయులు కె.రత్నశ్రీ, బి.సుగుణామణి, జె.జూలియాదేవి, ఎండీఎస్.సత్యవతి, డి.స్వర్ణకుమారి, బి.నాన్సీభారతి, ఎస్.అన్నపూర్ణ, ఎండీఎస్ భూషణబాబు, కాగిత సుందర్‌దాసు, ఎం.నిర్మలకుమారి, పి.కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



సాల్వేషన్ ఆర్మీఉన్నత పాఠశాలలో పోస్టల్ స్టాంప్‌ల ప్రదర్శన నిర్వహించి, విద్యార్థులకు వివరిస్తున్న మెజీషియన్ దత్తు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411240

శివాలయంలో గ్రహణ పూజలు



స్థానిక శివాలయంలో సూర్యగ్రహణం సందర్భంగా మండలంలోని పలు గ్రామాల భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. పురోహితులు స్వామికి అభికాలు చేసి, భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. భక్తులు సోమవారం ఉదయం పుణ్యస్నానాలు ఆచరించి, నారికేళ ఫలాలు, పలురకాల పండ్లు, పూలతో శివాలయానికి తరలివెళ్లారు. **(కర్లపాలెం)**

ప్రజాసమస్యలకు ప్రాధాన్యం

కర్లపాలెం : కర్లపాలెం మండలంలోని ప్రజా సమస్యల పరిష్కానికి ప్రాధాన్యం ఇస్తానని ఎంపీడీవో జొన్నకూటి ప్రశాంతి అన్నారు. జిల్లాలోని తాడికొండలో ఈవోపీ ఆర్డీగా పనిచేస్తూ ఎంపీడీవోగా పదోన్నతిపై కర్లపాలెం వచ్చారు. సోమవారం ఉదయం ఇన్‌చార్జి ఎంపీడీవో పులి శరత్‌బాబు నుంచి బాధ్యతలు స్వీకరించారు. రోజుకొకటి చొప్పున మండలంలోని అన్ని పంచాయతీల్లో పర్యటిస్తానన్నారు. ఏ గ్రామంలో సమస్య ఉన్నా నేరుగా నా దృష్టికి తీసుకురావచ్చునని ప్రశాంతి తెలిపారు. ప్రశాంతికి ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు ఇచ్చి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ పులి శరత్‌బాబు, సూపరింటెండెంట్ రజనీ, సీనియర్ అసిస్టెంట్ లవ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ సురేష్, పంచాయతీ కార్యదర్శులు ,మహాత్మాగాంధీ ఎన్‌ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

23న క్రెడిట్ క్యాంప్ : మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 22న జరగాల్సిన క్రెడిట్ క్యాంప్ ఈ నెల 23వ తేదీకి వాయిదా పడిందని ఎంపీడీవో జొన్నకూటి ప్రశాంతి తెలిపారు. మండలంలోని పలు గ్రామాల నుంచి పలు కార్పొరేషన్‌ల ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 23వ తేదీ ఉదయం 10గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు.

బాపట్లలో 24న..

బాపట్ల : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో 2017-18 సంవత్సరానికి సంబంధించిన క్రెడిట్ క్యాంప్ ఈ నెల 24వ తేదీ ఉదయం 11గంటలకు జరుగుతుందని ఎంపీడీవో డి.సుబ్బారావు తెలిపారు. దరఖాస్తుదారులు ఆన్‌లైన్ దరఖాస్తుతోపాటు ఒరిజినల్ సర్టిఫికెట్లు మూడు సెట్ల నకళ్లతో హాజరుకావాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ, క్రిస్టియన్ కార్పొరేషన్‌లకు సంబంధించి మండల టార్గెట్ ప్రకారం లబ్ధిదారుల ఎంపిక చేసేందుకు స్క్రీనింగ్ కమ్ సెలక్షన్ కమిటీని నియమించినట్టు చెప్పారు. ఈ కమిటీ ఎంపిక చేసినవారికి ఆయా బ్యాంక్‌ల ద్వారా రుణ సదుపాయం కల్పించబడుతుందన్నారు.



ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ప్రశాంతి

మరుగుదొడ్డి నిర్మాణాన్ని ఆపించండి

- గడ్డంవారిపాలెంవాసి వినతి
- మీ కోసం కార్యక్రమానికి అర్జీ

పిట్టలవానిపాలెం : మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమానికి ఒక అర్జీ అందినట్లు తహసీల్దార్ సుధారాణి తెలిపారు. ఖాజీపాలెం పంచాయతీ గడ్డంవారిపాలెం గ్రామానికి చెందిన కాగితం పున్నారావు గ్రామంలోని సిమెంట్ రోడ్డుకు అనుకొని జెట్టి జీవబాబు వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణాన్ని చేపడుతున్నారని, వెంటనే నిలుపుదల చేయాలని అర్జీ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాళీవరప్రసాద్, ఈవోపీఆర్డీ సుజాత, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఏఈ పెరుగు శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాషా, వ్యవసాయాధికారి లోకేశ్వరి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు అన్నపూర్ణ, సబ్బమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



తహసీల్దార్ సుధారాణికి అర్జీ అందిస్తున్న పున్నారావు

భర్త కోసం ఆ(పో)రాటం

అత్తవారి ఇంటి ముందు 3వ రోజూ దీక్ష చేస్తున్న దేవూరి అనూష

బాపట్ల : తన భర్తను తనకు కాకుండా చేస్తున్న అత్తమామలపై చర్యలు తీసుకోవాలని, భర్తతో తన కాపురం నిలబెట్టాలని కోరుతూ దేవూరి అనూష చేపట్టిన దీక్ష 3వ రోజుకు చేరుకుంది. ఆదివారం ఆమె బాపట్ల పట్టణంలోని వివేకానందకాలనీలో భర్త దేవూరి వికాస్ ఇంటిముందు ఆమె బైఠాయించింది. తన మామ పిచ్చయ్య పోస్టాఫీసులో పనిచేస్తారని, అత్త వేలాంగిణి గృహిణి అని, వారు తనను భర్త నుంచి వేరే చేసే ప్రయత్నం చేస్తున్నారని అనూష ఆరోపించింది. మూడు రోజులుగా దీక్ష చేస్తున్నా ఏ ఒక్కరూ పట్టించుకోవడంలేదని మంగళవారం తన మామ పనిచేసే హెడ్‌పోస్టాఫీసు ఎదుట దీక్ష చేస్తానని ఆమె తెలియజేసింది. భర్త ఆచూకీ తెలియదని, అతను వచ్చి తీసుకెళ్ళేవరకు దీక్ష కొనసాగిస్తానని తెలిపింది. తనను వదిలించుకొని తమ కుమారుడికి మరొక వివాహం చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. తనకు న్యాయం చేయాలని కోరుకుంటోంది.



సాంస్కృతిక పోటీల్లో రెయిన్‌బో స్కూల్ విద్యార్థుల ప్రతిభ

బాపట్ల : శ్రీరామకృష్ణ సేవా సమితి నిర్వహించిన 32వ వివేకానంద సాంస్కృతిక పోటీల్లో బాపట్ల రెయిన్‌బో స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి, బహుమతులు అందుకున్నారు. వక్తృత్వం, వ్యాసరచన, కథారచన, ధారణాశక్తి, శ్లోకాలు, తెలుగుపదావళి, క్విజ్, డిక్టేషన్, గ్రూపు డిస్కషన్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచినట్టు ప్రిన్సిపాల్ షేక్.జాన్‌బాషా తెలిపారు. అన్ని విభాగాల్లో సిహెచ్.క్రాంతికుమార్, సిహెచ్.జితేంద్ర, పి.స్వర్ణ, ఎం.రామాంజని, ఐ.స్వాతి, ఎస్‌కె.అస్ఫర్, పి.లక్ష్మీదుర్గా, ఎస్‌కె.మొబీనాభాను, పి.మహిత, సిహెచ్. చంద్రమాధురి, పి.దీప్తి, ఎం.సంధ్యన, కె.ఆషాలు బహుమతులు సాధించారని అన్నారు. వీరిని సెక్రటరి అండ్ కరస్పాండెంట్ కె.హేమమాలిని సోమవారం జరిగిన సమావేశంలో అభినందించినట్టు చెప్పారు.

లిటిల్ ఏంజెల్స్ విద్యార్థుల..

పట్టణంలోని లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్ విద్యార్థులు అంతర్ పాఠశాలల సాంస్కృతిక, విద్యావిషయ పోటీల్లో 145 బహుమతులు సాధించినట్లు డైరెక్టర్లు యు.పద్మజ, జి.ప్రభావతి, పి.సునీత, జి.వాణిశ్రీ తెలిపారు. సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. బోధన, బోధనేతర సిబ్బంది వారిని అభినందించారు.



బహుమతులు సాధించిన విద్యార్థులతో కరస్పాండెంట్ హేమమాలిని

క్విజ్ పోటీలో లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు ప్రథమం

బాపట్ల : పట్టణంలోని విజయలక్ష్మీపురం శ్రీరామకృష్ణ సేవాసమితి 32వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించాన సాంస్కృతిక పోటీల్లో భాగంగా జరిగిన క్విజ్ పోటీలో బాపట్ల లిటిల్‌ఫ్లవర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచారు. విద్యార్థులు పి.ప్రసన్న కుమార్, ఎస్‌కె. షోయబ్‌మాలిక, సిహెచ్. వంశీనాథ్ టీమ్ ప్రథమంగా నిలిచింది. అలాగే, పెన్సిల్ డ్రయింగ్‌లో ఎ.పవన్‌సిద్ధాన్థ ప్రథమ స్థానం సాధించాడు. మొత్తం 22 మంది విద్యార్థులు వివిధ అంశాలలో పోటీ చేసి ద్వితీయ, తృతీయ స్థానాలు పొందినట్లు ప్రిన్సిపాల్ ఎస్‌కె.అబ్దుల్ కరీం తెలిపారు. సోమవారం విద్యార్థులను అభినందించిన వారిలో డైరెక్టర్లు అంబటి గిరిధర్ కుమార్, తూనుగుంట్ల సుబ్బారావు, ఎం.సుబ్బారావు, కె.కిరణ్, కె.సాయిరాంలు ఉన్నారు.



విజేతలైనవిద్యార్థులతో డైరెక్టర్లు అంబటి గిరిధర్‌కుమార్, ఎస్‌కె.అబ్దుల్‌కరీం

ఏపీఎంగా సుజాత బాధ్యతల స్వీకారం



పిట్టలవానిపాలెం : మండలంలోని వెలుగు కార్యాలయం ఏపీఎంగా సుజాత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె విజయవాడ రూరల్ ఏపీఎంగా విధులు నిర్వర్తిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇంతకు ముందు పనిచేసిన ఏపీఎం సత్యం విజయవాడ రూరల్‌కి బదిలీపై వెళ్ళారు. సుజాతకు వెలుగు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

గణేష్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతి పొందాలి : సీఐ

బాపట్ల టౌన్ : పట్టణంలో గణేష్ విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా పొందాలని పట్టణ సీఐ ఆనోది వెంకటేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం సీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసు నిబంధనలకు విరుద్ధంగా విగ్రహాలను ఏర్పాటు చేస్తే ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని, ఉత్సవాలు ఎన్ని రోజులు నిర్వహిస్తున్నది పోలీసులకు కమిటీ సభ్యులు తెలియజేయాలన్నారు. మైక్ సౌండ్‌కు, నిమజ్జనానికి ముందుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే, విద్యుత్‌కు సంబంధిత శాఖ నుంచి అనుమతి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ కపడ శ్రీనివాస రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలి : ఎస్ఐ వెంకట్రావు

కర్లపాలెం : చవితి పర్వదినం సందర్భంగా మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు విధిగా అనుమతులు తీసుకోవాలని కర్లపాలెం ఎస్ఐ ఎస్.వెంకట్రావు తెలిపారు. మండలంలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేవారు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసి, జలకాలుష్య నివారణకు సహకరించాలని ఆయన కోరారు. బాణాసంచా కాల్పులు, మైకులతో రణగోణ ధ్వనులు చేయవద్దని విగ్రహ కమిటీల సభ్యులకు సూచించారు. మండలంలో సోమవారం మైకు ద్వారా పై విషయాలను ఎస్ఐ ప్రచారం చేయించారు.

జాతీయ సమగ్ర సర్వేపై హెచ్‌ఎంలకు సదస్సు

వేమూరు : కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక, ఉన్నతస్థాయి పాఠశాలల్లో ప్రణాళికాబద్ధంగా, నూతన విద్యావిధానాన్ని ప్రారంభించేందుకు నవంబర్ 13న దేశవ్యాప్తంగా ఒకరోజు సమగ్ర సర్వే నిర్వహించనున్నది. ఇందుకు సోమవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని రూపొందించింది. వేమూరు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల హెచ్‌ఎంలకు రెండు రోజులపాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన తరగతులు ప్రారంభించింది. బుధవారం ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలకు సదస్సు జరుపనుంది. కార్యక్రమంలో సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ జి.శ్రీనివాస్ ఉపాధ్యాయులకు సర్వే నిర్వహణపై పలు సూచనలిచ్చారు. జాతీయ స్థాయిలో విద్యార్థుల సాధనపై సమగ్ర సర్వే జరపడంపై ప్రధాన ఉద్దేశాలను వివరించారు. ఎస్‌సీఆర్టీ డైరెక్టర్ ఎంవీ రాజ్యలక్ష్మి, సబ్జెక్టుల నిపుణులు ప్రొఫెసర్ కె.పాండురంగస్వామి, డాక్టర్ టీవీఎస్ రమేష్, డాక్టర్ ఏఎం జయశ్రీ, శ్రీనివాసరావు ప్రసంగించారు.

నిశ్చింతగా ఊరెళ్లండి..

● రూరల్ ఎస్పీ అప్పలనాయుడు
● ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌పై పోలీసులకు అవగాహన
● తెనాలి, వినుకొండలలో 700 పేర్లు నమోదు

గుంటూరు: ఏ భయం లేకుండా ఇక మీరు నిశ్చింతంగా ఊరు వెళ్లవచ్చు... దొంగల భయమే ఉండదు.. ఎవరైనా చోరీకి ప్రయత్నిస్తే లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్‌హెచ్‌ఎంఎస్) ద్వారా ఇట్టే పసికట్టి కటకటలా వెనక్కు నెట్టివేస్తామని రూరల్ ఎస్పీ అప్పలనాయుడు హెచ్చరించారు. ఇటీవల రూరల్ పరిధిలో ఆవిష్కరించిన ఎల్‌హెచ్‌ఎంఎస్‌ను త్వరలో తెనాలి, వినుకొండలలో ప్రయోగాత్మకంగా ప్రారంభించబోతున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని 700 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. దీనికి సంబంధించిన పరికరాలు ఒకటి రెండు రోజుల్లో అందుబాటులోకి వస్తాయని, అవి రాగానే తెనాలి, వినుకొండలలో ప్రారంభిస్తామన్నారు. ఆ విధంగా పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు తమ సెల్ ద్వారా పోలీస్ సహాయం కోరితే తాము వెళ్లి ఆయా ఇళ్లకు అత్యంత రహస్యంగా నిఘా కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా తాళం వేసి ఉన్న ఇళ్లల్లో పెద్ద ఎత్తున దొంగతనాలు జరుగుతున్న విషయం విదితమే. చోరీ జరిగాక దొంగలను పట్టుకోవడం తలకు మించిన భారంగా మారిపోయింది. ఈ పరిస్థితిని నివారించేందుకు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్‌హెచ్‌ఎంఎస్)ను పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి తెచ్చారు. దీనిలో భాగంగా సోమవారం ఈ యాప్‌ను రూరల్ ఎస్పీ సీహెచ్ వెంకట అప్పలనాయుడు, ఐటీ కోర్ సీఐ రాజశేఖర్‌రెడ్డి పోలీస్ కార్యాలయంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐలు, ఎస్సైలకు అవగాహన కల్పించారు. ఈ యాప్‌ను ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, అది ఏ విధంగా పని చేస్తుందో రూరల్ ఎస్పీ అప్పలనాయుడు, సీఐ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.


కెమెరా చూపుతున్న రూరల్ ఎస్పీ అప్పలనాయుడు

పోలీస్, యజమానికి సమాచారం..

తాళం వేసి ఉన్న ఇంటికి పోలీసులు ఎల్‌హెచ్‌ఎంఎస్ విధానం ద్వారా నిఘా కెమెరా అమర్చిన తరువాత ఎవరైనా దొంగలు కానీ అపరిచిత వ్యక్తులు కానీ లోనికి ప్రవేశిస్తే వెంటనే ఇంటి యజమాని సెల్‌ఫోన్‌కు సమాచారం వెళ్తుంది. అదే సమయంలో పోలీసు కంట్రోల్ రూమ్‌కి కూడా సమాచారం వస్తుంది. ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించినట్లు అలారం మోగుతుంది. ఆ ఫుటేజ్ కంట్రోల్ రూమ్‌కు చేరుతుంది. అక్కడి నుంచే ఎంత మంది వచ్చారు. ఎవరు వచ్చారు, ఏ విధంగా లోనికి ప్రవేశించారనేది కూడా ప్రత్యక్షంగా చూడవచ్చు. వెంటనే కంట్రోల్ రూమ్ సిబ్బంది రక్షక్ లేదా స్థానిక పోలీసులను, బీటు సిబ్బందిని అప్రమత్తం చేస్తారు. క్షణాల్లో వారంతా ఆ ఇంటిని చేరుకుంటారు. మరో వైపు ఇంటి యజమాని కూడా అప్రమత్తమై పక్కింటి వారికి లేదా బంధువులకు సమాచారం ఇచ్చి అప్రమత్తం చేసుకునే అవకాశం ఉంటుంది.

గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్..

గూగుల్ ప్లే స్టోర్‌లో ఎల్‌హెచ్‌ఎంఎస్ ఏపీపోలీస్ అనే యాప్‌ను డౌన్‌లోడ్ (ఇన్‌స్టాల్) చేసుకోవాలి. ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ ఓపెన్ చేసి యజమాని పేరు, ఫోన్ నెంబర్, జిల్లా, ఇంటి నెంబరు, అడ్రస్ తదితర వివరాలు నమోదు చేయాలి. రిజిస్ట్రేషన్ కన్ఫార్మ్ చేసుకునేందుకు ఓటీపీ మెసేజ్ వస్తుంది. ఓటీపీని ఎంటర్ చేస్తే యూజర్ ఐడీ వస్తుంది. ఐడీ మర్చిపోకుండా గుర్తుంచుకోవాలి.

డాక్టర్ ఆచార్యులకు ఔట్ స్టాండింగ్ రీసెర్చర్ పురస్కారం


డాక్టర్ ఆచార్యులు

బాపట్ల : బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల గణితశాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ కేవీఎల్ఎన్ ఆచార్యులకు ఔట్ స్టాండింగ్ రీసెర్చర్ 2017 పురస్కారం లభించింది. ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్గనైజ్‌డ్ రీసెర్చ్ (ఆస్ట్రేలియా, ఇండియా సంయుక్త పరిశోధనా సంస్థ) పరిశోధనా రంగంలో విశేషమైన ప్రతిభ కనబరచిన ప్రతిభావంతులకు ఈ పురస్కారాన్ని అందిస్తుంది. 2017 సంవత్సరానికి గణితంలో పరిశోధనలకు డాక్టర్ ఆచార్యులకు ఈ పురస్కారం లభించింది. ఆయన సంపాదకీయంలో 70 కిపైగా అంత ర్జాతీయస్థాయి పరిశోధనా పుస్తకాలు వెలువడ్డాయి. గణితశాస్త్ర పరిశోధనలో 3 ప్రపంచ రికార్డులు నెలకొల్పారు. ఈ పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా డాక్టర్ ఆచార్యులను పట్టణ ప్రముఖులు అభినందించారు.

ఫేజ్-3 గూగుల్ కోడ్ ట్రైనింగ్ ప్రారంభం

రామకృష్ణాపురం(సత్తెనపల్లిరూరల్): మండలంలోని రామకృష్ణాపురం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం గూగుల్ కోడ్ ట్రైనింగ్ (ఫేజ్-3)పై శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఫేజ్-2లో రాష్ట్రంలోని బాలికల గురుకులాల్లో ఒక్కో సెంటర్ నుంచి 48 మందికి శిక్షణ ఇచ్చారని, వీరిలో అత్యుత్తమ ప్రతిభ చూపిన వారిని ఒక్కో గురుకులం నుంచి 9 మంది చొప్పున ఎంపిక చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కేవీస్వీ స్వర్ణకుమారి తెలిపారు. వీరికి ఫేజ్-3లో కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థినులకు శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలోని 7 సెంటర్ల నుంచి బాలికలు వచ్చారని, రామకృష్ణాపురంతోపాటు అద్దంకి, హిందూపురం, నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెం, కృష్ణాజిల్లా, చిత్తూరు, పలమనేరులోని గురుకులాల నుంచి విద్యార్థినులు శిక్షణకు వచ్చారన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు.

అంతర్ జిల్లా క్రికెట్ విజేత అనంతపురం

నరసరావుపేట టౌన్ : స్థానిక ఆంధ్రా పబ్లిక్ స్కూల్ ఆవరణలోని ఎస్‌కేఆర్‌బీఆర్ క్రికెట్ మైదానంలో జరుగుతున్న అండర్ - 16 అంతర్ జిల్లాల బాలుర క్రికెట్ పోటీలలో అనంతపురం జిల్లా విజేతగా నిలిచింది. ఇన్నింగ్స్ 170 పరుగుల తేడాతో విజయాన్ని నమోదు చేసుకుంది. రెండో ఇన్నింగ్స్ సోమవారం ప్రారంభించిన శ్రీకాకుళం జట్టు 102 పరుగులకే ఆలౌట్ అవడంతో అనంతపురం జట్టు భారీ విజయం సాధించింది. అనంతపురం జట్టు బోనస్‌తో ఏడు పాయింట్లు సాధించింది. స్టేట్ సెలెక్టర్ కృష్ణమోహన్, జిల్లా సెలెక్టర్ అమరనాథ్, సీతాపతిరావు, ఏసీఏ కోచ్ కృష్ణ, కో-ఆర్డినేటర్ పురుషోత్తమరావు పోటీలను పర్యవేక్షించారు.

ఫైనాన్సర్ వేధింపులతో యువకుడి ఆత్మహత్యాయత్నం

నరసరావుపేట లీగల్ : ఫైనాన్సర్ వేధింపులు భరించలేక పట్టణానికి చెందిన బత్తుల కిరణ్ సాయి అనే యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. బాధితుడి కథనం మేరకు.. కిరణ్ సాయి సెకండ్ హ్యాండ్ మోటారు సైకిల్ కోసం పట్టణంలోని పద్మపూజిత ఫైనాన్స్ సంస్థలో రుణం తీసుకున్నాడు. రూ.12 వేలు బకాయి ఉందని మోటారు సైకిల్‌ను ఫైనాన్స్ సంస్థ వారు స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిం చగా కిరణ్ తల్లి రూ.12 వేలు ఒకేసారి కట్టలేమని, రూ.5 వేలు చెల్లించబోగా నిరాకరించి అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి గలాటా సృష్టించారు. ఈ నెల 18న చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించి తాను ఫైనాన్సర్ రమేష్ చౌదరిని ప్రశ్నించగా ఎక్కడ ఉన్నావురా అని వివరాలు తెలుసుకొని సతీష్ రోడ్డులో ఉన్న తన వద్దకు వచ్చి కర్రతో కొందరు యువకులతో కలసి దాడి చేశారన్నారు. అతని వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు బాధితుడు తెలిపారు. బాధితుని తల్లి శైలజేశ్వరి మాట్లాడుతూ తమ కుమారుడు ఫైనాన్స్‌లో రూ.17 వేలు తీసుకున్నాడని, దీనికి గానూ ఇప్పటి వరకు రూ.32 వేలు చెల్లించామన్నారు. వాహనాన్ని స్వాధీనం చేసుకుని కూడా ఇంకా రూ.12 వేలు చెల్లించాలని తమను వేధిస్తున్నారని, అసభ్యపదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పడడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు పేర్కొన్నారు. ఈ మేరకు ఒకటవ పట్టణ పోలీసులు బాధితుని వద్ద నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసుకొని కేసు నమోదు చేశారు. ఎస్ఐ నారాయణ మాట్లాడుతూ నిందితులపై కేసు నమోదు చేశామని, త్వరలో వారిని అరెస్టు చేస్తామన్నారు.

చలానాలతో చితికిపోతున్న ఆటో కార్మికులు

● ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నన్నపనేని శివాజి

బాపట్ల టౌన్ : ఆర్టీవో, పోలీసు అధికారులు నిరంతరం ఏదో ఒక సాకు చూపుతూ భారీ మొత్తంలో చలానాలు రాసి కేసులు నమోదు చేసి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని, దీంతో ఆటోకార్మికులు జీవనోపాధి కోల్పోతున్నారని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నన్నపునేని శివాజి పేర్కొన్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ఆటోవర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆటోకార్మికులపై భారీమొత్తంలో రాస్తున్న చలానాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రవాణ వాహనాలపై పెంచిన ఫీజులు, పెనాల్టీలను తగ్గిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీ ఇచ్చాయ ని, ఆ హామీ నేటికీ అమలు కు నోచుకోలేదన్నారు. ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలో ఈ నెల 23వ తేదిన నిరసన ప్రదర్శన జరుగుతుందని, ఆటోకార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీ యూ బాపట్ల డివిజన్ నాయకులు ఉయ్యూరి శ్రీనివాసరావు, డివిజన్ ఆటోయూనియన్ గౌరవాధ్యక్షుడు గొలపల పూర్ణచంద్రరావు, యూనియన్ నాయకులు నన్నం కోటేశ్వరరావు, నక్కల శ్రీనివాసరావు, రత్నబాబు, బుజ్జి, షేక్.మస్తాన్‌వలి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నన్నపనేని శివాజి

చోరీ కేసులో నాలుగు నెలల జైలు

నరసరావుపేట లీగల్ : చోరీ సొత్తు కలిగి ఉన్నట్లు నేరం రుజువవడంతో నిందితులు మండలంలోని ఇస్సపాలెంకు చెందిన మేకల ప్రసాదు, తమ్మిశెట్టి గోపీ, పమిడిపాడుకు చెందిన గుడికందుల గోపీ, మల్లెల కోటయ్యలకు ఒక్కొక్కరికి నాలుగు నెలల జైలు శిక్ష విధిస్తూ స్థానిక మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌పీడీ వెన్నెల సోమవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం వివరాలు.. 2015 ఏప్రిల్ 17న పట్టణంలోని పనసతోటకు చెందిన షేక్ జానీ, అతని మిత్రుడు, మిత్రుని చెల్లెలు ఇస్సపాలెం గ్రామంలో మిత్రుడిని కలుసుకొని భోజనం నిమిత్తం గుంటూరు రోడ్డులోని ఆర్‌కే రెస్టారెంట్‌కు వెళ్తుండగా ఇస్సపాలెం, గుంటూరు బైపాస్ రోడ్డులో నిందితులు వీరిని అటకాయించి బంగారు, వెండి ఆభరణాలు, సెల్ ఫోన్లను దోచుకున్నట్టు పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణలో నేరం రుజువవ్వటంతోపై విధంగా కోర్టు తీర్పు వెలువడింది.

ప్రాథమిక విచారణ అనంతరం నిందితులను అరెస్టు చేసి కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువవ్వటంతో పై విధంగా కోర్టు తీర్పు వెలువడింది. ఏపీపీ కె.చారుమతి ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

'ముస్లిం సంక్షేమానికి ప్రభుత్వ ప్రాధాన్యం'

పెదనందిపాడు: టీడీపీ ప్రభుత్వం ముస్లిం సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ లాల్ వజీర్ అన్నారు. స్థానిక జిమ్మా మసీదులో జిల్లా ముస్లిం నూర్‌బాషా సంఘ జీవో పుస్తకాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాల్లో విద్యనభ్యసించేందుకు విద్యార్థులకు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం రూ.10 లక్షల ఆర్థిక సాయం అందజేస్తోందన్నారు. నిరుద్యోగులను ఆదుకునేందుకు రూ.3.50 లక్షలతో ఆటోలను కొనుగోలు చేసి 300 మందికి సబ్సిడీపై ఇస్తున్నారన్నారు. సివిల్ సర్వీసెస్, లా విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల చైర్మన్ వట్టికూటి హర్షవర్ధన్, మలినేని విద్యాసంస్థల చైర్మన్ పెరుమాళ్లు, కోఆప్షన్‌మెంబర్ మాబుఅలీ, నూర్‌బాషా సంఘ నియోజకవర్గ ఇన్‌చార్జి షేక్ నాగూర్, కె.వెంకటేశ్వర్లు, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


జీవో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న లాల్‌వజీర్

క్రికెట్ జిల్లా జట్టు ప్రాబబుల్స్‌లో వేమూరు విద్యార్థికి చోటు

వేమూరు : ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ గుంటూరు జిల్లా విభాగం నిర్వహించిన అండర్-14 బాలుర జట్టు ప్రాబబుల్స్‌కు వేమూరుకు చెందిన విద్యార్థి దాసరి జాన్ రవిచందన్ ఎంపికయ్యాడు. రవిచందన్ గుంటూరులోని భారతీయ విద్యాభవన్‌లో 7వ తరగతి చదువుతున్నాడు. ప్రాబబుల్స్‌కు ఎంపికైన 30 మందిలో వేమూరుకి చెందిన చందన్ చోటు దక్కించుకోవడంపై స్థానిక క్రికెట్ అభిమానులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపితే రాష్ట్ర స్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికవుతారు.


దాసరి జాన్ రవిచందన్

9న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

నరసరావుపేట లీగల్: స్థానిక మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబరు 9న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలని న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, 13వ అదనపు జిల్లా జడ్జి కే జయ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు ఈ నెల 26న వివిధ శాఖల అధికారులతో సమీక్ష జరపనున్నట్టు ఆయన తెలిపారు.

లోక్ అదాలత్‌లో సివిల్, బ్యాంక్, మునిసిపల్, విద్యుత్ శాఖ, టెలిఫోన్, పెట్టి కేసులు, మోటారు వాహన కేసులు, వైవాహిక, కుటుంబ వివాదాలు తదితర కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కరించటానికి అవకాశం ఉందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రుణాలను సద్వినియోగం చేసుకోండి

మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా



అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న చైర్మన్ సుబ్బరాయ గుప్తా

నరసరావుపేట టౌన్: రుణాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా అన్నారు. సోమవారం స్థానిక భువనచంద్ర టౌన్‌హాల్‌లో వివిధ కార్పొరేషన్ల లబ్ధిదారుల ఎంపిక కోసం జాయింట్ క్రెడిట్ క్యాంపు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నాగసరపు సుబ్బరాయ గుప్తా మాట్లాడుతూ అందరికీ రుణ మేళాల ద్వారా లబ్ధి చేకూర్చి ఆర్థికాభివృద్ధి చెందటానికి సీఎం సబ్సిడీలు అందజేస్తున్నారన్నారు. లబ్ధిదారులు రుణాలు తిరిగి చెల్లిస్తే రెట్టింపు ఇవ్వటానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. కాపులకు 82, బీసీలకు 65, ఎస్సీలకు 135, ఎస్టీలకు 132, క్రిష్టియన్ మైనార్టీలకు 32, ముస్లిం మైనార్టీలకు 72 యూనిట్లు మొత్తం 518 మందికి రుణాలు మంజూరు చేస్తారన్నారు. 518 మందికి గాను ప్రభుత్వం రూ.5.97 కోట్లు సబ్సిడీ అందజేస్తుందన్నారు.

మునిసిపల్ వైస్ చైర్మన్ షేక్ మీరావలి మాట్లాడుతూ రుణాలు తిరిగి చెల్లించకపోతే బ్యాంకులు రుణాలు ఇవ్వలేవని చెప్పారు. బ్యాంక్ అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ రెండు సంవత్సరాలు సక్రమంగా రుణాలు చెల్లించిన తరువాతనే సబ్సిడీ ఖాతాలలో వేస్తారన్నారు. మునిసిపల్ కమిషనర్ ఏ భాను ప్రతాప్ మాట్లాడుతూ రుణాలు చెల్లించని వారిపై రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం కేసులు పెడతామన్నారు. కార్యక్రమంలో ఆంధ్రా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



కోడెలను సత్కరిస్తున్న ఆర్యవైశ్య సంఘాల నాయకులు

స్పీకర్ కోడెలకు ఆర్యవైశ్య సంఘాల సత్కారం

నరసరావుపేట: ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావును ఆర్యవైశ్య సంఘాల నాయకులు సోమవారం ఘనంగా సత్కరించారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడెల మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ కోడెల శివరామకృష్ణ, కపలవాయి విజయ కుమార్, మాజేటి వెంకటేష్, గూండా సాంబశివరావు, కొత్తూరి హనుమంతరావు, చలువాది బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలి

డీఎస్పీ నాగేశ్వరరావు



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్పీ నాగేశ్వరరావు

నరసరావుపేట టౌన్: విద్యార్థులు బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని డీఎస్పీ కే నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మునిసిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న గురజాడ నాట్య కళా వేదికపై సెంటర్ ఫర్ మదర్ థెరిస్సా సోషల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రెండు వేలు నోట్ పుస్తకాల పంపిణీ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కే నాగేశ్వరరావు మాట్లాడుతూ ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు కావాలంటే క్రమశిక్షణతో చదవాలన్నారు. తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలను గౌరవించాలని చెప్పారు. అనుకున్న లక్ష్యం చేరుకోవటానికి కష్టపడి చదవాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు అందజేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో సోషల్ సర్వీసెస్ ప్రతినిధి జేకే భూషణం, పాఠశాల హెచ్ఎంలు టీ రవికాంత్, ఎం సులేఖ, కమిషనర్ ఏ భానుప్రతాప్, వ్యాయామ ఉపాధ్యాయినులు ఎం భాగ్యలక్ష్మి, ఎం సలోమి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌కు రెండు అర్జీలు

ఫిరంగిపురం: ఫిరంగిపురంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో రెండు అర్జీలు వచ్చాయని తహసీల్దార్ జే పార్థసారథి తెలిపారు. ఫిరంగిపురంలోని ఎస్టీ కాలనీ వాసులకు రుణం మంజూరు చేయాలన్న అర్జీ, వేమవరంలో మురుగు తొలగించాలన్న అర్జీలు వచ్చాయన్నారు. ఐతే మండల అధికారులందరూ ప్రతి సోమవారం గ్రీవెన్స్‌లో పాల్గొంటున్నందున అర్జీ దారులు తమ సమస్యల పరిష్కారం కోసం వినియోగించుకోవాలని ఆయన కోరారు.

గణేష్ విగ్రహాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

ఫిరంగిపురం: మండంలోని గ్రామాల్లో గణేష్ విగ్రహాల ప్రతిష్ఠకు పోలీసు శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ ఎం ఆనంద్ సోమవారం తెలిపారు. ఆ తరువాత ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా మైకుల పర్మిషన్ లాంటివి తీసుకోవాల్సి ఉందని, పోలీసు సూచనలు, సలహాల మేరకు విగ్రహాలను ప్రతిష్ఠించుకోవచ్చని ఆయన తెలిపారు.



ఆలయంలో రుద్రహోమం చేస్తున్న పండితులు

భీమలింగేశ్వర స్వామి ఆలయంలో రుద్రహోమాలు

నరసరావుపేట: పాతూరులోని శ్రీగంగా పార్వతి సమేత భీమలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం సోమవారం, అమావాస్య శివునికి అత్యంత ప్రీతికరమైన రోజు కావటంతో రుద్ర హోమాలు వైభవంగా జరిగాయి. స్వామికి రుద్రాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో గణపతి, రుద్రహోమాలను భక్తులు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని బరంపేట శివాలయంలో కూడా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

బీసీ సమస్యలపై మంత్రులు, ఎమ్మెల్యేల గృహాల ముట్టడిస్తాం

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి శ్రీను

నరసరావుపేట టౌన్: బీసీ రిజర్వేషన్ సమస్యలపై స్పందించకపోతే టీడీపీ బీసీ మంత్రులు, ఎమ్మెల్యేల గృహాలను ముట్టడిస్తామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. వైఎస్ జగన్మోహనరెడ్డి కాపు, బీసీల అంశంపై తీరు మార్చుకోకపోతే 2019 ఎన్నికల్లో బీసీల ఓటుతో చెంపదెబ్బ తప్పదన్నారు.

అన్నవరంలో రెవెన్యూ గ్రామ సభ

రొంపిచర్ల: మండలంలోని అన్నవరం గ్రామంలో రైతు సేవలో రెవెన్యూ శాఖపై గ్రామ సభ జరిగింది. ఆర్ఐ దీక్షితులు, వీఆర్‌వో పవన్, సర్వేయర్ రాంబాబు పాల్గొన్నారు. అడంగల్ కాపీల కోసం రెండు, పట్టా దారు పాసు పుస్తకాల కోసం నాలుగు దరకాస్తులు అందాయి. 17 రుణ అర్హత కార్డులను పంపిణీ చేశారు.

కాగా నేడు ముత్తనపల్లి, అన్నవరప్పాడు గ్రామాలలో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించనున్నట్టు ఆర్ఐ దీక్షితులు తెలిపారు.



అన్నవరం గ్రామ సభలో పాల్గొన్న ఆర్ఐ దీక్షితులు, వీఆర్వో పవన్

రుణాలు త్వరితగతిన మంజూరు చేయాలి

రొంపిచర్ల: మండలంలోని సొసైటీల పరిధిలో ఎల్ఈసీ, సీవోసీ కార్డులు ఇచ్చిన రైతులకు త్వరిత గతిన సొసైటీల పరిధిలో రుణాలు ఇవ్వాలని కో-ఆపరేటివ్ అధికారి ఎంవీ నరసయ్య సోమవారం తెలిపారు. మండలంలోని సంతగుడిపాడు జీడీసీసీ బ్యాంకులో కార్యదర్శులకు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎల్‌జీ గ్రూపులు ఏర్పాటు చేసి రుణాలు కూడా ఇవ్వాలన్నారు.

ఈ కార్యక్రమంలో మేనేజర్ గూడూరి నాగేశ్వరరావు, సూపర్ వైజర్ మిరియాల కోటేశ్వరరావు, సొసైటీ కార్యదర్శులు వెంకటరెడ్డి, శివారెడ్డి, ప్రసాదు, వీరారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసన సభ్యుడు	: 9440993399
మునిసిపల్ చైర్మన్	: 9848157403
ఆర్డీవో	: 9849150077
ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్	: 9885334747
బ్లడ్ బ్యాంక్	: 08647- 224455
మునిసిపల్ కమిషనర్	: 9849905831
డీఎస్పీ	: 9440796209
నరసరావుపేట తహసీల్దార్	: 9849904024
నరసరావుపేట ఎంపీడీవో	:9849903369
ఆర్టీసీ డీఎం	: 9959225428
వ్యవసాయ అధికారి	: 8886614117
నీటి పారుదల శాఖ ఎస్ఈ	: 9490757900
పబ్లిక్ హెల్త్ ఈఈ	: 9849906229
పౌర సరఫరాల అధికారి	: 9701027286

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం: ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య **సెల్ నెంబర్:** 9985411239

సినిమా గైడ్

ఈశ్వరమహల్	గౌతమ్‌నంద
విజేత	ఆనందో బ్రహ్మ
చిత్రాలయ	నక్షత్రం
శారదాంబ	జయ జానకి నాయక
రవికళామందిర్	ఫిదా
లక్ష్మీనరసింహ	నేనే రాజు...నేనే మంత్రి

నరసరావుపేట

కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా:45, బెండ:25, గోరుచిక్కుళ్లు:40, వంకాయలు:40, బీర:30, పచ్చిమిర్చి:40, క్యారెట్:80, బంగాళదుంప:25, దోస:20, దొండ:30, క్యాబేజి:30, కాకర:40, బీట్‌రూట్:40, పెద్ద చిక్కుళ్లు:60, క్యాలీఫ్లవర్:50, కీరదోస:40, సొరకాయ(1):15, ములక్కాయ(1):రూ.10

9న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

నరసరావుపేట లీగల్: స్థానిక మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబరు 9న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలని న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, 13వ అదనపు జిల్లా జడ్జి కే జయ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు ఈ నెల 26న వివిధ శాఖల అధికారులతో సమీక్ష జరపనున్నట్టు ఆయన తెలిపారు.

లోక్ అదాలత్‌లో సివిల్, బ్యాంక్, మునిసిపల్, విద్యుత్ శాఖ, టెలిఫోన్, పెట్టి కేసులు, మోటారు వాహన కేసులు, వైవాహిక, కుటుంబ వివాదాలు తదితర కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కరించటానికి అవకాశం ఉందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రుణాలను సద్వినియోగం చేసుకోండి

మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా



అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న చైర్మన్ సుబ్బరాయ గుప్తా

నరసరావుపేట టౌన్: రుణాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా అన్నారు. సోమవారం స్థానిక భువనచంద్ర టౌన్‌హాల్‌లో వివిధ కార్పొరేషన్ల లబ్ధిదారుల ఎంపిక కోసం జాయింట్ క్రెడిట్ క్యాంపు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నాగసరపు సుబ్బరాయ గుప్తా మాట్లాడుతూ అందరికీ రుణ మేళాల ద్వారా లబ్ధి చేకూర్చి ఆర్థికాభివృద్ధి చెందటానికి సీఎం సబ్సిడీలు అందజేస్తున్నారన్నారు. లబ్ధిదారులు రుణాలు తిరిగి చెల్లిస్తే రెట్టింపు ఇవ్వటానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. కాపులకు 82, బీసీలకు 65, ఎస్సీలకు 135, ఎస్టీలకు 132, క్రిష్టియన్ మైనార్టీలకు 32, ముస్లిం మైనార్టీలకు 72 యూనిట్లు మొత్తం 518 మందికి రుణాలు మంజూరు చేస్తారన్నారు. 518 మందికి గాను ప్రభుత్వం రూ.5.97 కోట్లు సబ్సిడీ అందజేస్తుందన్నారు.

మునిసిపల్ వైస్ చైర్మన్ షేక్ మీరావలి మాట్లాడుతూ రుణాలు తిరిగి చెల్లించకపోతే బ్యాంకులు రుణాలు ఇవ్వలేవని చెప్పారు. బ్యాంక్ అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ రెండు సంవత్సరాలు సక్రమంగా రుణాలు చెల్లించిన తరువాతనే సబ్సిడీ ఖాతాలలో వేస్తారన్నారు. మునిసిపల్ కమిషనర్ ఏ భాను ప్రతాప్ మాట్లాడుతూ రుణాలు చెల్లించని వారిపై రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం కేసులు పెడతామన్నారు. కార్యక్రమంలో ఆంధ్రా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



కోడెలను సత్కరిస్తున్న ఆర్యవైశ్య సంఘాల నాయకులు

స్పీకర్ కోడెలకు ఆర్యవైశ్య సంఘాల సత్కారం

నరసరావుపేట: ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావును ఆర్యవైశ్య సంఘాల నాయకులు సోమవారం ఘనంగా సత్కరించారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడెల మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ కోడెల శివరామకృష్ణ, కపలవాయి విజయ కుమార్, మాజేటి వెంకటేష్, గూండా సాంబశివ రావు, కొత్తూరి హనుమంతరావు, చలువాది బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.





ఆలయంలో రుద్రహోమం చేస్తున్న పండితులు

భీమలింగేశ్వర స్వామి ఆలయంలో రుద్రహోమాలు

నరసరావుపేట: పాతూరులోని శ్రీగంగా పార్వతి సమేత భీమలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం సోమవారం, అమావాస్య శివునికి అత్యంత ప్రీతికరమైన రోజు కావటంతో రుద్ర హోమాలు వైభవంగా జరిగాయి. స్వామికి రుద్రాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో గణపతి, రుద్రహోమాలను భక్తులు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని బరంపేట శివాలయంలో కూడా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

విద్యార్థులు బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలి

డీఎస్పీ నాగేశ్వరరావు



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్పీ నాగేశ్వరరావు

నరసరావుపేట టౌన్: విద్యార్థులు బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని డీఎస్పీ కే నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మునిసిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న గురజాడ నాట్య కళా వేదికపై సెంటర్ ఫర్ మదర్ థెరిస్సా సోషల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రెండు వేలు నోట్ పుస్తకాల పంపిణీ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కే నాగేశ్వరరావు మాట్లాడుతూ ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు కావాలంటే క్రమశిక్షణతో చదవాలన్నారు. తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలను గౌరవించాలని చెప్పారు. అనుకున్న లక్ష్యం చేరుకోవటానికి కష్టపడి చదవాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు అందజేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో సోషల్ సర్వీసెస్ ప్రతినిధి జేకే భూషణం, పాఠశాల హెచ్ఎంలు టీ రవికాంత్, ఎం సులేఖ, కమిషనర్ ఏ భానుప్రతాప్, వ్యాయామ ఉపాధ్యాయినులు ఎం భాగ్యలక్ష్మి, ఎం సలోమి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విభేదాలు వీడి అభివృద్ధికి కలసి రావాలి

స్పీకర్ డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు

చీమలమర్రి (నకరికల్లు): విభేదాలు వీడి గ్రామాభివృద్ధికి అందరూ కలసి రావాలని సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు పిలుపు నిచ్చారు. సోమవారం రాత్రి మండలంలోని చీమలమర్రి గ్రామంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు, సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ 70 సంవత్సరాలలో జరగని అభివృద్ధి మూడేళ్ళ కాలంలో జరిగిన రూ 8.22 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. సాతులూరు నుంచి చీమలమర్రి మీదుగా అద్దంకి - నార్కెట్‌పల్లి ప్రధాన రహదారి కలిసే విధంగా రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. 127 మంది ఎస్సీలకు ఇంటి నివేశన స్థలాలు ఇవ్వటమే కాకుండా వారికి గృహాలను నిర్మించి ఇస్తామని, అంతర్గత రహదారులను నిర్మిస్తామని తెలిపారు. మల్లవరపు వెంకటేశ్వర్లు, కోళ్ళపూడి అనురాధలకు చెరో రూ.25వేలు చంద్రన్న బీమా చెక్కులను అందజేశారు. సభాపతి డాక్టర్ కోడెలకు టీడీపీ శ్రేణులు, మహిళలు ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవకుమారి, ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు, ఎంపీపీ కే లక్ష్మీబాయి, నల్లగట్ల శ్రీనివాసరావు, పెమ్మసాని వీరయ్య, కాళేశ్వరరావు, మాజీ ఎంపీపీ సాగి కోటేశ్వరరావు, సంగుల కొండలు, వివిధ శాఖల అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


రొంపిచర్లలో చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో స్పీకర్ డాక్టర్ కోడెల

రొంపిచర్లలో చెక్కుల పంపిణీ

రొంపిచర్ల: రాష్ట్ర ప్రభుత్వం, బ్యాంకులు రాయితీపై ఇస్తున్న రుణాలను వినియోగించు కోవాలని శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 180 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీలకు 2016 - 17 సంవత్సరానికి రూ 2.33 కోట్ల చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. చంద్రన్న బీమా మంజూరు పత్రాలను ముగ్గురికి స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అందచేశారు. దుల్హాన్ పథకం కింద సంతగుడిపాడుకు చెందిన నసీమా సుల్తానాకు రూ.50 వేల చెక్కును పంపిణీ చేశారు.

అభివృద్ధి పనులు జరగకపోవటంపై స్పీకర్ ఆగ్రహం

మండలంలో అభివృద్ధి పనులను చేపట్టక పోవటంపై స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో రూ.22 కోట్లతో సిమెంట్ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టాల్సి ఉండగా రూ.11 కోట్లు నిధులకు నిర్మాణాలు ప్రారంభించలేదన్నారు. సత్తెనపల్లి నియోజక వర్గంలో ఇంకా 500 కట్టాల్సి ఉందన్నారు. శ్మశాన వాటికలు 69 పూర్తి చేయాల్సి ఉండగా ఒక్కటి కూడా పూర్తి కాలేదన్నారు.

మండలంలో రహదారుల నిర్మాణం ప్రారంభించకపోవటంపై గ్రామాల వారీగా అధికారులు, ప్రజా ప్రతినిధులతో స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు సమీక్ష నిర్వహించారు. మరో వారం పది రోజుల్లో నిర్మాణాలు ప్రారంభించకపోతే కాంట్రాక్టర్లతో పనులు చేయిస్తామన్నారు.

రొంపిచర్లకు చెందిన పల్లెల వెంకట రత్నారెడ్డి ఇటీవల ప్రమాదంలో గాయాల పాలయ్యాడు. కాగా సోమవారం స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆయనను పరామర్శించారు. సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మాతృ భాషా దినోత్సవం సందర్భంగా క్విజ్ పోటీ

నరసరావుపేట కల్చరల్: మాతృ భాషా దినోత్సవం సందర్భంగా కళాశాల స్థాయి విద్యార్థులకు క్విజ్ పోటీలను పాఠశాల స్థాయి విద్యార్థినీ విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించనున్నట్లు శ్రీనరసరావుపేట కళా వేదిక నిర్వహకులు తెలిపారు. సోమవారం ఆ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ చదలవాడ కృష్ణ మోహన్ పోటీ వివరాలను తెలిపారు. క్విజ్ పోటీలో తెలుగు బాషా సాహిత్యం, పత్రికలు, ఆంధ్రుల చరిత్రపై ప్రశ్నలు ఉంటాయని, జట్టుకు ఇద్దరు మాత్రమే పాల్గొనాలని తెలిపారు. ఈ పోటీలను అరండల్‌పేటలోని ఎస్ బ్యాంక్ పైన నరసరావుపేట కళా వేదిక కార్యాలయంలో ఈ నెల 27న ఉదయం 10 గంటలకు క్విజ్ పోటీలు, సాయంత్రం 4 గంటలకు వక్తృత్వ పోటీలు జరుగుతాయని తెలిపారు. పోటీలలో పాల్గొన దలచిన వారు ఈ నెల 26న సాయంత్రం 4 గంటల లోపు తమ పేర్లను కళావేదిక కార్యాలయం వద్ద నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు పొన్నపాటి ఈశ్వర రెడ్డి, సెల్: 9676433399, పీవీఎస్ఆర్ ప్రసాదరావు, సెల్: 9441215917లను సంప్రదించాలన్నారు.

గ్యాస్ గోడౌన్‌ను తొలగించాలని వినతి

నరసరావుపేట టౌన్: మండలంలోని లింగంగుంట్లలో ఎస్సీలకు ఇచ్చిన స్థలాన్ని ఆక్రమించి గ్యాస్ గోడౌన్ నిర్మిస్తున్నారని లింగంగుంట్ల షెడ్యూల్ కులాలు, అభివృద్ధి సంక్షేమ సంఘం సభ్యులు అన్నారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఎలాంటి అనుమతులు లేవని గతంలో తెలియజేశామన్నారు. రెండుసార్లు విచారణకు ఆర్ఐ, వీఆర్వోలను పంపారని, ఆ నివేదిక ఏమైందో తెలియదని చెప్పారు. అక్రమంగా నిర్మిస్తున్న హెచ్‌పీ గోడౌన్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. గోడౌన్‌ను తొలగించి పట్టాలను దళితులకు పంపిణీ చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండాల రవి కుమార్, బండి రమేష్ బాబు, బొంతా జయకర్ బెంజిమెన్, గుండాల విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరవ రోజుకు చేరిన పోస్టల్ ఉద్యోగుల సమ్మె

నరసరావుపేట లీగల్: ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టును త్వరగా అమలు చేయాలని సోమవారం యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఆరవ రోజు కార్యక్రమంలో ప్రధాన తపాలా శాఖ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గ్రామీణ డాక్ సేవకులకు ఎనిమిది గంటలు పని కల్పించి క్రమబద్ధీకరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు వై పాపిరెడ్డి, కార్యదర్శి పీవీ నారాయణ, కోశాధికారి సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎస్‌కేఎం సుభానీ, బీ మల్లేశ్వరరావు, ఏ పూర్ణచంద్రరరావు, వెంకటేశ్వర్లు, జీ నాగయ్య, రామ సుబ్బయ్య, భార్గవ శివ, కిరణ్, నాయక్, ఎంసీహెచ్ కోటేశ్వరరావు, మస్తాన్‌రెడ్డి, కేవీ రమణయ్య, మరియదాసు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

కారుమంచి కొండభూమి పరిశీలన

కారుమంచి(శావల్యాపురం): మండలంలోని కారుమంచి గ్రామం లోని సర్వే నెం.148లోని 12 ఎకరాల 35 సెంట్ల కొండభూమిని గుంటూరుకు చెందిన గాయత్రి ఎంటర్‌ప్రైజెస్ వారు గ్రానైట్ కోసం భూమి లీజుకు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. దీనిలో భాగంగా భూమిని సోమవారం తహసీల్దార్ కోటేశ్వరరావు, డీటీ పుల్లారావు, భూగర్భశాఖ సర్వేయర్ దయాన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శంకరరావు, వీఆర్వో వాసు దేవరెడ్డి ఉన్నారు.

నేడు దివ్యకారుణ్య మందిరం వార్షికోత్సవం

రెంటచింతల: ఏసు దివ్యకారుణ్యమందిరం మూడో వార్షికోత్సవం మంగళవారం నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల ముఖ ద్వారం వద్ద ఈ మందిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఫాదర్ పీ సుందర రాజు, ప్రధానోపాధ్యాయుడు ఏపీవీ నాగారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మాచర్లకు చెందిన పిట్ల మరియదాసు ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు.



పోలీస్‌స్టేషన్ ఎదుట రాస్తారోకో నిర్వహిస్తున్న ఆందోళనకారులతో మాట్లాడుతున్న డీఎస్పీ నాగేశ్వరరావు

ఉద్యోగాల కోసం నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాలి

కమ్యూనికేషన్ ట్రైనర్ అరూక్ కుమార్ ముఖర్జీ

నరసరావుపేట టౌన్: మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు సాధిచాలంటే తగిన నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాలని కమ్యూనికేషన్ ట్రైనర్ అరూక్ కుమార్ ముఖర్జీ అన్నారు. సోమవారం కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో కమ్యూనికేషన్ స్కిల్స్ అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కుమార్ ముఖర్జీ మాట్లాడుతూ ఇంటర్వ్యూ స్కిల్స్, గ్రూపు డిస్కషన్, హెచ్‌ఆర్ రౌండ్ ఏ విధంగా అధిగమించాలి, ఆంగ్లం ప్రాధాన్యం గురించి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కే నాసరయ్య, టీపీవో ఎం బాలకోటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాసవి డిగ్రీ కళాశాలలో స్కిల్ డెవలప్‌మెంట్‌పై శిక్షణ తరగతులు

నరసరావుపేట టౌన్: వాసవి డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. రిసోర్స్ పర్సన్ కుశాల వర్మ విద్యార్థులకు అవసరమైన సాఫ్ట్‌స్కిల్, భావవ్యక్తీరణ నైపుణ్యాలు, బృంద చర్చలు, ఇంటర్వ్యూ నైపుణ్యాలు తదితర అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మైనీడి శ్రీనివాసరావు, ఏపీపీఎస్ఎస్‌డీసీ జిల్లా కో-ఆర్డినేటర్ రమేష్, సతీష్, కళాశాల ఉపాధి కల్పనా అధికారి హరికృష్ణ, పాలకవర్గ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇరువర్గాల మధ్య ఘర్షణ

- పోలీసుల అదుపులో ఇద్దరు యువకులు
- విడుదల చేయాలంటూ ఓ వర్గం స్టేషన్ ఎదుట బైఠాయింపు
- తప్పు చేసినవారిని ఉపేక్షించం : డీఎస్పీ నాగేశ్వరరావు

వినుకొండ: ఇరువర్గాల మధ్య చెలరేగిన ఘర్షణ చినికి చినికి గాలివానలా మారిన సంఘటన స్థానిక ఇందిరానగర్‌లో సోమవారం సాయంత్రం జరిగింది. కాలనీకి చెందిన ఒక వర్గం వారు ఆదివారం అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు ర్యాలీగా తరలివెళ్తుంగా, మరొక వర్గానికి చెందిన వారు ద్విచక్ర వాహనంతో ఢీకొట్టడం జరిగింది. దీనిపై ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చెలరేగింది. పెద్దలు వారికి సర్దిచెప్పి గొడవను సద్దుమణిగేలా చేశారు. ఈ క్రమంలో ఓ వర్గానికి చెందిన యువకులు మరో వర్గానికి చెందిన హోటల్ వద్దకు వెళ్లి అక్కడ మహిళలతో అసభ్యంగా ప్రవర్తించడం జరిగింది. మరలా ఇరువర్గాలకు ఘర్షణ చోటు చేసుకోగా పోలీసులు తమ్మిశెట్టి నాగరాజు, బ్రహ్మయ్యలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. దీనిపై ఆగ్రహించిన ఆ వర్గ నేతలు స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ కె.నాగేశ్వరరావు వినుకొండ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. తప్పు చేసిన వారిని ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, సంఘటనపై సమగ్రంగా దర్యాప్తు చేసి నిందితులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రోడ్లపై ధర్నా నిర్వహించడం సరికాదన్నారు. ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

డీఎస్పీ వెంట సీఐ జి.శ్రీనివాసరావు, ఎస్ఐలు కె.శ్రీనివాసరావు, శివరామయ్య, పట్టాభి రామయ్య, ఎం.వి.చరణ్, వెంకటప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ శివాంజనేయులు ఉన్నారు.

విభేదాలు వీడి అభివృద్ధికి కలసి రావాలి

స్పీకర్ డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు

చీమలమర్రి (నకరికల్లు): విభేదాలు వీడి గ్రామాభివృద్ధికి అందరూ కలసి రావాలని సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు పిలుపు నిచ్చారు. సోమవారం రాత్రి మండలంలోని చీమలమర్రి గ్రామంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు, సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ 70 సంవత్సరాలలో జరగని అభివృద్ధి మూడేళ్ళ కాలంలో జరిగిన రూ 8.22 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. సాతులూరు నుంచి చీమలమర్రి మీదుగా అద్దంకి - నార్కెట్‌పల్లి ప్రధాన రహదారి కలిసే విధంగా రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. 127 మంది ఎస్సీలకు ఇంటి నివేశన స్థలాలు ఇవ్వటమే కాకుండా వారికి గృహాలను నిర్మించి ఇస్తామని, అంతర్గత రహదారులను నిర్మిస్తామని తెలిపారు. మల్లవరపు వెంకటేశ్వర్లు, కోళ్ళపూడి అనురాధలకు చెరో రూ.25వేలు చంద్రన్న బీమా చెక్కులను అందజేశారు. సభాపతి డాక్టర్ కోడెలకు టీడీపీ శ్రేణులు, మహిళలు ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవకుమారి, ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు, ఎంపీపీ కే లక్ష్మీబాయి, నల్లగట్ల శ్రీనివాసరావు, పెమ్మసాని వీరయ్య, కాళేశ్వరరావు, మాజీ ఎంపీపీ సాగి కోటేశ్వరరావు, సంగుల కొండలు, వివిధ శాఖల అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

రొంపిచర్లలో చెక్కుల పంపిణీ

రొంపిచర్ల: రాష్ట్ర ప్రభుత్వం, బ్యాంకులు రాయితీపై ఇస్తున్న రుణాలను వినియోగించు కోవాలని శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 180 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీలకు 2016 - 17 సంవత్సరానికి రూ 2.33 కోట్ల చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. చంద్రన్న బీమా మంజూరు పత్రాలను ముగ్గురికి స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అందచేశారు. దుల్హన్ పథకం కింద సంతగుడిపాడుకు చెందిన నసీమా సుల్తానాకు రూ.50 వేల చెక్కును పంపిణీ చేశారు.



రొంపిచర్లలో చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో స్పీకర్ డాక్టర్ కోడెల

అభివృద్ధి పనులు జరగకపోవటంపై స్పీకర్ ఆగ్రహం

మండలంలో అభివృద్ధి పనులను చేపట్టక పోవటంపై స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో రూ.22 కోట్లతో సిమెంట్ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టాల్సి ఉండగా రూ.11 కోట్లు నిధులకు నిర్మాణాలు ప్రారంభించలేదన్నారు. సత్తెనపల్లి నియోజక వర్గంలో ఇంకా 500 కట్టాల్సి ఉందన్నారు. శ్మశాన వాటికలు 69 పూర్తి చేయాల్సి ఉండగా ఒక్కటి కూడా పూర్తి కాలేదన్నారు.

మండలంలో రహదారుల నిర్మాణం ప్రారంభించకపోవటంపై గ్రామాల వారీగా అధికారులు, ప్రజా ప్రతినిధులతో స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు సమీక్ష నిర్వహించారు. మరో వారం పది రోజుల్లో నిర్మాణాలు ప్రారంభించకపోతే కాంట్రాక్టర్లతో పనులు చేయిస్తామన్నారు.

రొంపిచర్లకు చెందిన పల్లెల వెంకట రత్నారెడ్డి ఇటీవల ప్రమాదంలో గాయాల పాలయ్యాడు. కాగా సోమవారం స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆయనను పరామర్శించారు. సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మాతృ భాషా దినోత్సవం సందర్భంగా క్విజ్ పోటీ

నరసరావుపేట కల్చరల్: మాతృ భాషా దినోత్సవం సందర్భంగా కళాశాల స్థాయి విద్యార్థులకు క్విజ్ పోటీలను పాఠశాల స్థాయి విద్యార్థినీ విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించనున్నట్లు శ్రీనరసరావుపేట కళా వేదిక నిర్వహకులు తెలిపారు. సోమవారం ఆ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ చదలవాడ కృష్ణ మోహన్ పోటీ వివరాలను తెలిపారు. క్విజ్ పోటీలో తెలుగు బాషా సాహిత్యం, పత్రికలు, ఆంధ్రుల చరిత్రపై ప్రశ్నలు ఉంటాయని, జట్టుకు ఇద్దరు మాత్రమే పాల్గొనాలని తెలిపారు. ఈ పోటీలను అరండల్‌పేటలోని ఎస్ బ్యాంక్ పైన నరసరావుపేట కళా వేదిక కార్యాలయంలో ఈ నెల 27న ఉదయం 10 గంటలకు క్విజ్ పోటీలు, సాయంత్రం 4 గంటలకు వక్తృత్వ పోటీలు జరుగుతాయని తెలిపారు. పోటీలలో పాల్గొన దలచిన వారు ఈ నెల 26న సాయంత్రం 4 గంటల లోపు తమ పేర్లను కళావేదిక కార్యాలయం వద్ద నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు పొన్నపాటి ఈశ్వర రెడ్డి, సెల్: 9676433399, పీవీఎస్ఆర్ ప్రసాదరావు, సెల్: 9441215917లను సంప్రదించాలన్నారు.

గ్యాస్ గోడౌన్‌ను తొలగించాలని వినతి

నరసరావుపేట టౌన్: మండలంలోని లింగంగుంట్లలో ఎస్సీలకు ఇచ్చిన స్థలాన్ని ఆక్రమించి గ్యాస్ గోడౌన్ నిర్మిస్తున్నారని లింగంగుంట్ల షెడ్యూల్ కులాలు, అభివృద్ధి సంక్షేమ సంఘం సభ్యులు అన్నారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఎలాంటి అనుమతులు లేవని గతంలో తెలియజేశామన్నారు. రెండుసార్లు విచారణకు ఆర్ఐ, వీఆర్వోలను పంపారని, ఆ నివేదిక ఏమైందో తెలియదని చెప్పారు. అక్రమంగా నిర్మిస్తున్న హెచ్‌పీ గోడౌన్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. గోడౌన్‌ను తొలగించి పట్టాలను దళితులకు పంపిణీ చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండాల రవి కుమార్, బండి రమేష్ బాబు, బొంతా జయకర్ బెంజిమెన్, గుండాల విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

24న ఎంపీడీవో కార్యాలయంలో క్రెడిట్ క్యాంప్

పొన్నూరు టౌన్: వివిధ కార్పొరేషన్‌ల ద్వారా సబ్సిడీ రుణాలు నిరుద్యోగులకు అందించేందుకు ఈ నెల 24వ తేదీన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో క్రెడిట్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో టి.శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే క్రెడిట్ క్యాంప్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ, క్రిస్టియన్ కార్పొరేషన్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపికను చేయనున్నట్లు చెప్పారు. మండలానికి 310 యూనిట్లకు సంబంధించి ఎంపికను జరపనున్నట్లు తెలిపారు. క్రెడిట్ క్యాంప్ ఇంటర్వ్యూలకు లబ్ధిదారులు హాజరై సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు.

పట్టణ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్... హామీలకే పరిమితం

● పాత అర్బన్ పోలీస్ స్టేషన్‌కు పూర్వ వైభవం వచ్చేనా...!

పొన్నూరు: పట్టణంలో ఏళ్ళ తరబడి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు పోలీసు ఉన్నతాధికారుల హామీలకే పరిమితమైంది. వాహనాల రద్దీ రోజురోజుకీ పెరిగిపోతుండటంతో ఎప్పుడు ఎలాంటి సంఘటన చోటు చేసుకుంటుందోనని ప్రజలు హడలిపోతున్నారు. గతంలో పొన్నూరు అర్బన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీలు పట్టణంలో జనాభా సంఖ్య పెరిగిందని, వీటి నియంత్రణకు ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, కొంత మందిని ట్రాఫిక్ డ్రస్‌కోడ్‌తో ట్రాఫిక్ నియంత్రణకు ఏర్పాటు చేయాలని సూచించటం జరిగింది. ఇంకా జీబీసీ రోడ్డు విస్తరణ ప్రారంభం పనులు జరుగుతున్నాయి. 60 అడుగుల రోడ్డు వెడల్పు చేసేందుకు భవనాలు తొలగించే పనులు కూడా ప్రారంభం కాకపోవటంతో స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ఐలాండ్ సెంటర్ దాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వాహనాలు నడుపుతున్నారు. పట్టణంలో మలుపుల వద్ద రోడ్డు ప్రమాదాలు సంభవించి మృత్యువాత పడిన సంఘటనలు లేకపోలేదు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వాహనాల రద్దీ బాగా పెరిగిపోతుంది. పాదచారులు, వృద్ధులు, పిల్లలు రోడ్డు దాటాలంటే ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని పట్టణవాసులు భీతిల్లుతున్నారు. అర్బన్ పోలీస్ స్టేషన్‌లో పోలీస్ సిబ్బంది పూర్తిస్థాయిలో లేకపోవటం, ఉన్న సిబ్బందితో ఇతర స్టేషన్లకు డిప్యుటేషన్లు ఉండటం, హెచ్‌సీలకు పదోన్నతుల కోసం శిక్షణ తరగతులు వెళ్ళటంతో సిబ్బంది అర్బన్ స్టేషన్‌లో క్రమేపీ తగ్గుతూ వస్తుంది. దీంతో ఉన్న పోలీసు సిబ్బందితో ప్రత్యేకంగా ట్రాఫిక్ బాధ్యతలు నిర్వర్తించటం కష్టసాధ్యంగా మారింది. ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసును 58 నుంచి 60 సంవత్సరాలకు పెంచటంతో పదోన్నతులు నిలిచిపోయాయి. కొత్తగా పోలీస్ రిక్రూట్‌మెంట్ చేయకపోవటంతో కూడా పోలీసు సిబ్బంది కొరతకు కారణమైంది.



ప్రస్తుతం అర్బన్ పోలీసు స్టేషన్‌లో 43 మంది సిబ్బంది అవసరం. కాగా 32 మంది ఇక్కడ పనిచేస్తున్నారు. అందులో 8 మంది డిప్యూటేషన్‌లపై ఇతర స్టేషన్‌లలో పనిచేస్తున్నారు. ప్రస్తుతం 24 మంది పనిచేస్తున్నారు. ఇంకా 19 మంది సిబ్బందిని నియమించాల్సి ఉంది. ఇద్దరు హెడ్‌కానిస్టేబుల్స్ పదోన్నతుల కోసం శిక్షణ పొందటానికి వెళ్లారు. అర్బన్ పోలీస్‌స్టేషన్‌కు పూర్తిస్థాయిలో పోలీస్ సిబ్బందిని ఏర్పాటుచేసి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని నియమించి పట్టణ ట్రాఫిక్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బందిని ఏర్పాటు చేయాలి



పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక పోలీసు సిబ్బంది నియమించాలి. పాత పోలీస్‌స్టేషన్‌ను వాడకంలోకి తీసుకురావాలి. సిబ్బందికి పదోన్నతులు కల్పిస్తే పట్టణ ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించవచ్చు.

- కోదాటి కోటేశ్వరరావు, అర్బన్ సీఐ, పొన్నూరు

ఆర్య వైశ్యుల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

పొన్నూరు టౌన్: నంద్యాల ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే ఆర్య వైశ్యుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించటం హర్షణీయమని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ప్రకాష్ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ నెల క్రితమే ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుచేయనున్నదని ప్రకటించారన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ఉపకార వేతనాలతో పాటు చిన్న వ్యాపారస్తులకు సబ్సిడీ రుణాలు అందించాలని తమ నాయకులు ప్రభుత్వాన్ని కోరిన మీదట ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి కార్పొరేషన్ ఏర్పాటు ప్రకటన చేయటంపై ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలో 25 ఏళ్ళుగా ఆర్యవైశ్యుల సమస్యలపై ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞాపనలు అందించామన్నారు. తమ విజ్ఞాపనను మన్నించి ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఇటీవల మంజూరైన అందరికీ ఇళ్ళు పథకంలో 300 పైగా ఆర్యవైశ్య నిరుపేద కుటుంబాలకు ఇళ్ళు మంజూరు చేయించారని తెలిపారు. రాచపూడి విఘ్నేశ్వరరావు మాట్లాడుతూ ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి కుటుంబం పట్టణంలో ఆర్యవైశ్య సంక్షేమానికి చేయూత నందించిందన్నారు. సహస్రలింగేశ్వర స్వామి ఆలయ పాలకమండలి చైర్మన్ చీమకుర్తి నాగభూషణరావు మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పొరేషన్‌తో ఆర్యవైశ్యుల అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కోట హేమసుందర్‌గుప్తా, కోట రవి, యామా రాము, తలపాటి కాంతారావు, తాటికొండ సుధీర్, చీదెళ్ళ శ్రీను, గుర్రం రమేష్, అవ్వారు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అభ్యాసన ఫలితాలను పెంపొందించాలి

కాకుమాను: ఉపాధ్యాయులు తమ బోధనా సామర్థ్యాలను పెంపొందించుకొని విద్యార్థులకు అర్థవంతమైన, సులభమైన పద్ధతుల ద్వారా అభ్యాసన ఫలితాలు సాధించాలని ఎంఈవో కేఎఫ్ కెన్నడీ అన్నారు. మండల పరిధి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు సోమవారం విద్యా వనరుల కేంద్రంలో టెలీకాన్ఫరెన్స్ జరిగింది. ఎస్ఈఆర్‌టి ప్రొఫెసర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు పాఠ్య సామగ్రిని రూపొందించుకోవాలని, అన్ని అంశాల్లో పట్టు సాధించుకోవాలన్నారు. నవంబర్‌లో జరిగే ఎన్ఏఎస్-2017 పరీక్షకు విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయికృష్ణ, శ్రీనివాస్ భాస్కరరావు, మోహన్‌రావు, రమాదేవి, నానిబాబు, వీరాంజనేయులు, గ్రేస్, నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
పీవీఎస్	లై
శ్రీనివాస	జయ జానకీ నాయక
సుబ్బరాయ	నక్షత్రం

నర్రా సుబ్బరామయ్యకు ఘన నివాళులు

పెదనందిపాడు: ప్రముఖ పారిశ్రామికవేత్త పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు, లయన్స్ మాంటిస్సోరి హైస్కూల్ అధ్యక్షుడు, శ్రీనివాసా కాటన్ అండ్ ఆయిల్ మిల్స్ డైరెక్టర్, విశ్వతేజ స్పిన్నింగ్ మిల్ పార్టనర్ నర్రా సుబ్బరామయ్య అంతిమ యాత్ర సోమవారం జరిగింది. బంధుమిత్రులు, అభిమానుల కన్నీటి వీడ్కోలుతో శ్మశానంలో దహన సంస్కారాలు నిర్వహించారు.



భౌతికకాయం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు

ప్రముఖుల ఘన నివాళులు

పొన్నూరు, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, రావెల కిషోర్‌బాబు, జడ్పీ చైర్‌పర్సన్ జానీమూన్, పలువురు ప్రజాప్రతినిధులు, పారిశ్రామిక వ్యాపారవేత్తలు మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులు ఉప ఎంపీపీ నర్రా బాలకృష్ణ, ఎంపీపీ ముద్దన నగరాజకుమారిలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులు అర్పించినవారిలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాష్ట్ర హస్తకళ కార్పొరేషన్ చైర్మన్ వట్టికూటి హర్షవర్ధన్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ లాల్‌వజీర్, విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య, జిల్లా టీడీపీ నాయకులు కందుకూరి వీరయ్య, కొలసాని శ్రీనివాసరావు, విశ్రాంత అడిషనల్ ఎస్పి కాళహస్తి సత్యనారాయణ, జిల్లా నల్లమడ రైతు సంఘ నాయకులు కొల్లా రాజమోహన్‌రావు, జిల్లా బీజేపీ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్‌ఖుద్దూస్, ఎంపీపీలు నక్కల శైలజా అగస్టీన్, సిహెచ్ శ్రీనివాసరావు, జడ్పీటీసీ బత్తిని శారద, డక్కుమళ్ళ భాగ్యారావు, మండల పార్టీ అధ్యక్షులు విక్రయాల సుబ్బారావు, నువ్వుల సునీల్, గింజుపల్లి శివరామప్రసాద్, పారిశ్రామికవేత్తలు దాసరి శేషగిరిరా వు, అరవపల్లి కృష్ణమూర్తి, సర్పంచుల సంఘ అధ్యక్షుడు మాదినేని శౌరిబాబు, జిల్లా టీడీపీ కార్యనిర్వాహణ కార్యదర్శి కొలసాని శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు బత్తిని వేణు, మోపర్తి చెంచయ్య, షేక్ మాబూఅలీ, పలు మండలాల ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు ఉన్నారు.



సుబ్బరామయ్య అంతిమయాత్ర

పాఠశాలలకు సెలవు

విద్యావేత్త నర్రా సుబ్బరామయ్య మృతిచెందటంతో సోమవారం ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించారు. తొలుత ఆయా పాఠశాలల పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ లావు రత్తయ్య, పాలక వర్గ సభ్యులు కాళహస్తి సత్యనారాయణ, లావు ఆదిశేషయ్య, కొల్లా సుబ్బారావు, ప్రిన్సిపాల్ ఎం.సుబ్బారావు, లయన్స్ మాంటిస్సోరి కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ దాసరి శేషగిరిరావు, పాలకవర్గ సభ్యులు వంకాయల విద్యాసాగర్‌గుప్తా, ఎం.రాఘవయ్య, దాసరి ప్రసాద్, దాసరి సత్యనారాయణ, అశోక చీరాల, నారాయణ, శ్రీనివాస పాఠశాలల పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు.

విస్తృతంగా వరినాట్లు

కాకుమాను: మండల పరిధి కొల్లిమర్ల, పాండ్రపాడు, గరికపాడు, చినకాకుమాను, అప్పాపురం గ్రామాల మీదుగా కొమ్మమూరు కాలువ ప్రవహించటంతో ఆయా గ్రామాల్లోని రైతులు విస్తృతంగా వరి నాట్లు వేస్తున్నారు. వల్లూరు, లింగంగుంట్లవారిపాలెం గ్రామాల్లో రైతులు వెద పెట్టారు. కాలువ పరివాహక ప్రాంతాలలోని రైతులు ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లతో పొలాలను దమ్ము చేసి వరి నాట్లు వేస్తున్నారు. నీటి ఇంజన్ సహాయంతో ఎక్కువమంది రైతులు పొలాలను సాగు చేస్తున్నారు. గత సంవత్సరంలో పోలిస్తే వరినారు చౌకగా రైతులకు అందుబాటులో ఉంది. ఈ సంవత్సరం వరినారు సెంటు 500 నుంచి 600 మధ్య ఎక్కువ నారు పొలాల్లోకి చేరింది. ఆగస్టు నెలలో ఇప్పటికే మూడు వేల హెక్టార్లకు పైగా వరినాట్లు వేసినట్లు వ్యవసాయ అధికారులు చెప్తున్నారు.



వరినాట్లు వేస్తున్న కూలీలు

ప్రత్తిపాడు వార్తలు

వినాయకుని విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి : ఎస్‌ఐ

ప్రత్తిపాడు: మండలంలో వినాయకుని విగ్రహాల ఏర్పాటుకు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ప్రత్తిపాడు ఎస్‌ఐ శ్రీనివాసరావు తెలిపారు. ముందస్తుగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎక్కడ విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. ఎవరు చేస్తున్నారు, కమిటీ పేర్లు అందజేయాలన్నారు. అలాగే నిమజ్జనం చేసే తేదీని కూడా తెలియజేయాలన్నారు. మైక్ పర్మీషన్ తీసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో అశ్లీల నృత్యాలను కాని, డ్యాన్సులను కాని అనుమతించడం జరగదన్నారు. కేవలం పాట కచ్చేరిలు ఏర్పాటుకు మాత్రమే అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏ మాత్రం నిబంధనలను అతిక్రమించినా కఠిన చర్యలు తప్పవన్నారు. గొడవలు లేకుండా ప్రశాంతంగా సాగే విధంగా నిర్వాహకులు చూసుకోవాలన్నారు. గొడవలు జరిగితే అందుకు నిర్వాహకులే బాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. రాత్రి 11 గంటలకల్లా విగ్రహాల వద్ద పూజలు ముగించుకోవాలని ఆయన తెలిపారు.

వట్టిచెరుకూరులో...

వట్టిచెరుకూరు: వినాయకచవితి పందిళ్ళు ఏర్పాటు చేస్తున్న వారు పోలీస్, విద్యుత్ శాఖల అనుమతి తీసుకోవాలని సీఐ రవికుమార్ కోరారు. ఈ మేరకు వట్టిచెరుకూరు పోలీస్ స్టేషన్‌లో సోమవారం వినాయక మండప కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో నిబంధన పత్రాలు అందజేసి ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా రహదారుల మీద మండపాలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. నిమజ్జన సమయంలో కమిటీ సభ్యులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. పోలీస్ అనుమతి తీసుకునే సమయంలోనే కమిటీ వారు నిమజ్జన తేదీ, సమయం కూడా స్పష్టంగా తెలియజేయాలని కోరారు. కమిటీ సభ్యులకు అందజేసిన నిబంధన పత్రాలలో ఏ ఒక్కటి అతిక్రమించినా అందుకు కమిటీ సభ్యులే పూర్తి బాధ్యత వహించాలని సూచించారు.

మన టీవీతో ఉపాధ్యాయులకు శిక్షణ



మన టీవీ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు

ప్రత్తిపాడు: మన టీవీ కార్యక్రమం ద్వారా మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం సోమవారం జరిగింది. ఉపాధ్యాయుల్లో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు, సబ్జెక్టుల వారీగా ఈ విధంగా శిక్షణ ఇస్తుంటారు. నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలో భాగంగా లెర్నింగ్ ఔట్‌కమ్స్‌పై ఉపాధ్యాయులకు ఎస్‌సీఈఆర్‌టీ అకడమిక్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి, సబ్జెక్ట్ నిపుణులు రమేష్, జయశ్రీ లు ఈ శిక్షణ ఇచ్చారు. రెండు రోజులు పాటు జరిగే ఈ శిక్షణలో తొలిరోజు సగం మంది ఉపాధ్యాయులు, మిగిలిన వారికి మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఎంఈవో రమాదేవి తెలిపారు.



నిడుబ్రోలు 15వ వార్డులో చిట్టడివిని తలపిస్తున్న ముస్లింల శ్మశానవాటిక



రక్షణ లేని శ్మశాన వాటికలో ఏర్పడిన మురుగు గుంతలు

సౌకర్యాల లేమితో కునారిల్లుతోన్న ముస్లిం శ్మశాన వాటిక

పొన్నూరు: బ్రిటీష్ పాలకుల హయాంలో పొన్నూరు పురపాలక సంఘం పరిధిలోని 15వ వార్డులో ఏర్పాటు చేసిన ముస్లింల శ్మశాన వాటిక సౌకర్యాల లేమితో కునారిల్లుతోంది. శ్మశాన వాటికకు నిర్వహణ, రక్షణ కొరవడడంతో రూపురేఖలు కోల్పోయింది. ఆరు వార్డుల ప్రజలకు ఏర్పాటు చేసిన శ్మశాన వాటికలో వసతులు, సౌకర్యాలు లేక పిచ్చిమొక్కలు, ముళ్ళచెట్లతో చిట్టడవిని తలపిస్తుంది. పాలకులు, అధికారులకు పలు మార్లు శ్మశానవాటిక అభివృద్ధి, మరమ్మతులు చేపట్టాలని లేఖల ద్వారా ముస్లిం సోదరులు నివేదించినా వివక్షకు గురవుతుంది. పురపాలక సంఘం నిడుబ్రోలులోని 7, 8, 9, 10, 14, 15 వార్డుల్లో చనిపోయిన ముస్లింలకు అంత్యక్రియలు నిర్వహించేందుకు స్థానిక 15వ వార్డులో శ్మశాన వాటిక ఏర్పాటు చేశారు. ఇందుకు సుమారు వంద సంవత్సరాల క్రితం అర ఎకరం స్థలాన్ని కేటాయించారు.

అనేకసార్లు స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులను కలిసి శ్మశాన వాటికకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని కోరినప్పటికీ ప్రయోజనం కనిపించలేదు. ఎన్నికల్లో పాలకులు హామీలు గుప్పిస్తున్నారే గాని, ఆ తర్వాత దీనికి సౌకర్యాలు కల్పించాలన్న సంగతి వారికి గుర్తుకు రావడం లేదు. 12 ఏళ్ళ క్రితం రాజ్యసభ మాజీ సభ్యుడు యడ్లపాటి వెంకట్రావు తన నిధులు రూ.లక్ష విడుదల చేశారు. ఈ నిధులతో తాత్కాలికంగా పబ్లిక్ హెల్త్ అధికారులు శ్మశానవాటిక చుట్టూ ఫెన్సింగ్ వేశారు. ఆ తర్వాత కొంతకాలానికి ఫెన్సింగ్ తీగలు తుప్పు పట్టి చిన్నాభిన్నమయ్యాయి. దీంతో రూపురేఖలు లేని శ్మశాన వాటికకు రక్షణ లేకపోవడంతో పందులు, పశువులు తిరుగాడుతున్నాయి. కొంత మంది స్థానికులు శ్మశాన వాటికను బహిర్భూమిగా వినియోగిస్తూ ఇళ్ళల్లోని మురుగును శ్మశాన వాటికలోకి పంపిస్తున్నారు. దీంతో శ్మశాన వాటిక అపరిశుభ్రంగా తయారవుతుందని స్థానిక ముస్లింలు వాపోతున్నారు. మొలిచిన ముళ్ళ చెట్లు చిట్టడివిని తలపిస్తున్నాయి. శ్మశాన వాటిక పల్లంగా ఉండటంతో చినుకు పడితే చిత్తడిగా మారుతోంది. అంత్యక్రియలు నిర్వహించేందుకు ఇక్కడికి రావటానికి వర్షాకాలం తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్డు నిర్మాణం చేయకపోవడంతో శ్మశానవాటికకు రావాలంటే గగనతరమవుతోంది. ముస్లిం, క్రైస్తవుల శ్మశానాలకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

24న వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు

పొన్నూరు టౌన్: భగవాన్ శ్రీవెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలను ఈ నెల 24వ తేదీన లయన్స్ పాలీ సర్వీస్ సెంటర్‌లో నిర్వహిస్తున్నట్లు భక్తబృందం సభ్యులు కొల్లిపర సాంబశివరావు సోమవారం తెలిపారు. కార్యక్రమంలో స్వామివారి ఆరాధన భజనతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులు ఉదయం 10 గంటలకు లయన్స్ పాలీ సర్వీస్ సెంటర్‌లో జరిగే ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ



పాత గరికపాడులో బోనస్ పంపిణీ చిత్రం

కాకుమాను: మండల పరిధి గరికపాడు, కోతివానిపాలెంలో సోమవారం సంగం పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ కార్యక్రమం జరిగింది. గరికపాడులో 40 మంది పాడి రైతులకు లీటరుకు రూ.3.50 పైసలు చొప్పున రూ. 46 వేలు నువ్వుల సునీల్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కోతివానిపాలెంలో గ్రామసర్పంచి సుబ్బాయమ్మ ఆధ్వర్యంలో 19 మంది రైతులకు రూ.49,140 పంపిణీ చేశారు. సుధాకర్ ఆధ్వర్యంలో 38 మంది రైతులకు రూ.74,410 అందచేశారు. సంగం డెయిరీ డైరెక్టర్ బాపూజీ మాట్లాడుతూ సంగం డెయిరీ అధ్యక్షుడు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పదవి చేపట్టిన తర్వాత సంగం ఉత్పత్తులకు డిమాండ్ పెరగడమే కాకుండా బోనస్‌లను పాల రైతులకు సకాలంలో అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వెంకటసుబ్బయ్య, బీఎంసీ మేనేజర్ వెంకటరమణనాయుడు, రూటు సూపర్‌వైజర్ ఆంజనేయులు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూమి హక్కు పట్టా ఇప్పించాలని తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్‌కు అర్జీ అందజేస్తున్న బాణావత్ మారు

ప్రత్తిపాడు: తన భర్త పేరుతో ఎప్పుడో ఇచ్చిన భూమి హక్కు పట్టా కాలి పోయిందని, తిరిగిన తనకు ఆ పట్టా ఇప్పించాలంటూ మేఘావత్ మారు ప్రత్తిపాడు తహీసీల్దార్‌ను కోరింది. ప్రత్తిపాడు తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ పద్మావతికి పలువురు పలు సమస్యలపై అర్జీలు అందజేశారు. గొట్టిపాడుకు చెందిన మారు భర్తకు పూర్వం 30 సెంట్ల సాగు భూమిని అందించారు. అందుకు సంబంధించిన పాస్ పుస్తకాలు కూడా ఉన్నాయి. అయితే భర్త చనిపోవడం, ఆ తరువాత పూరి గుడిసె తగల బడి పోవడంతో అందులో పట్టా కూడా దగ్ధమైంది. దీంతో ఆన్‌లైన్ రికార్డుల్లో ఈ భూమి అనామత్‌లో ఉన్నది. ఈ భూమికి పట్టా ఇచ్చి తనకు న్యాయం చేయాలంటూ ఆమె తహసీల్దార్ కోరింది. అలాగే గొట్టిపాడు ఎంపీటీసీ మన్నవ మహీంద్ర పలు సమస్యలను ప్రజావాణి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

పొన్నూరులో...

పొన్నూరు టౌన్: సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి 24 అర్జీలు దాఖలైనట్లు తహసీల్దార్ ఆర్‌వీ రమణానాయక్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. రేషన్ కార్డుల మంజూరు కోసం పది దరఖాస్తులు, జాతీయ కుటుంబ ప్రయోజనాల పథకం కోసం నాలుగు, పెన్షన్ల కోసం రెండు, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకానికి మూడు, ఇతర సమస్యలపై ఐదు అర్జీలు దాఖలయ్యాయి. ప్రజావాణిలో వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.

కాకుమానులో...

కాకుమాను: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణికి ప్రజల నుంచి స్పందన కరువైంది. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఒక అర్జీ మాత్రమే వచ్చినట్లు తహసీల్దార్ జగన్మోహన్‌రావు తెలిపారు. సమస్యల పరిష్కారంలో పూర్తి జాప్యం జరుగుతుందని, అందువలనే ప్రజావాణికి అర్జీలు తగ్గుముఖం పట్టాయని ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా అధికార యంత్రాంగం స్పందించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎంపీడీవో బ్రహ్మయ్య, ఏవో ధనరాజ్, హౌసింగ్ ఏఈ విజేయుడు, పీఆర్ఏఈ ఆనందరావు, వీఆర్వోలు చారుశీల, వెంకటేశ్వరరావు, బాలయ్య, రమేష్‌బాబు, వెంకటేశ్వరసాయి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

ప్రత్తిపాడు: ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాల్సిందేనని చిలకలూరిపేట మోటార్ వాహికల్ ఇన్‌స్పెక్టర్ అమర్‌నాయక్ అన్నారు. ప్రత్తిపాడులో సోమవారం ఆయన వాహనాల తనిఖీ నిర్వహించారు. పలు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లకు సంబందించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ వాహనాలను నడపవలసిందేనన్నారు. లైసెన్సులు లేకుండా ఇష్టమొచ్చినట్లు వాహనాలు నడిపితే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడటం వలన ప్రాణాలను కాపాడుకుంటారన్నారు. ఇటీవల కాలంలో మితిమీరిన వేగంతో ఇష్టమొచ్చినట్టుగా వాహనాలు నడుపుతున్నారన్నారు. ఈ సందర్భంగా కొందరికి అపరాధ రుసుం విధించి, కొన్ని వాహనాలను సీజ్ చేశారు.

గ్రామ సభలో నాలుగు అర్జీలు అందజేత

అన్నవరం(పెదనందిపాడు): మండల పరిధిలోని అన్నవరం పంచాయతీ కార్యాలయం వద్ద రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభ సోమవారం నిర్వహించారు. ఈ గ్రామ సభలో నాలుగు అర్జీలు వచ్చినట్లు డిప్యూటీ తహసీల్దార్ జె.ప్రసాద్‌రావు తెలిపారు. ఎల్‌ఈసీ కార్డుకు ఒకటి, అడంగల్ కోసం ఒక దరఖాస్తు, ఈలైన్ కోసం రెండు దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. రైతుల భూ సమస్యలను సత్వరమే పరిష్కరించటానికి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఈ సభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నంగినేని శివశంకర్‌రావు, సర్వేయర్ పున్నమరాజు, వీఆర్వో జాన్‌డికెడ్ పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ స్వాధీనం

భట్టిప్రోలు: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ బాలనాగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ వాహనాల తనిఖీలలో భాగంగా మండలంలోని వెల్లటూరు నుంచి వస్తున్న ట్రాక్టర్‌ను పెదపులివర్రు వద్ద అదుపులోకి తీసుకున్నామన్నారు.

ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించి మోటార్ వెహికల్ అధికారులకు అప్పగించనున్నట్లు చెప్పారు. ఇసుక అక్రమంగా తరలిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

లక్షలు వెచ్చించి నిర్మించారు... నిరుపయోగంగా వదిలేశారు..!

పశువుల చావడిలా నిజాంపట్నం బస్టాండ్



నిజాంపట్నం: మండల కేంద్రం నిజాంపట్నంలో నూతనంగా నిర్మించిన బస్టాండ్ పశువులకు ఆవాసంగా, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మిగిలిపోయింది. 2011లో ఎంపీ నిధులు పది లక్షలు, ఎమ్మెల్యే నిధులు అయిదు లక్షల బడ్జెట్‌తో చేపట్టిన నూతన బస్టాండ్ నిర్మాణ పనులు 2013తో పూర్తయ్యాయి. 50 సెంట్ల విశాల ప్రాంగణంలో నిర్మించిన బస్టాండ్ ఆవరణలో చుట్టూ ఆక్రమణలు, నూతనంగా చేపట్టిన తుఫాన్ షెల్టర్ల నిర్మాణం, రామమందిరానికి పోగా, సుమారు 70 సెంట్ల ప్రాంగణంలో బస్టాండ్ భవనం నిర్మించారు.

తీరప్రాంతంలో ప్రధాన పట్టణంగా పేరొందిన నిజాంపట్నం సెంటర్‌కు నిత్యం గుంటూరు, చీరాల, కొత్తపాలెం, అడవులదీవి, రేపల్లె , చెరుకుపల్లి, తెనాలి పరిసర పట్టణాల నుండి అధికసంఖ్యలో సర్వీస్‌లు నడుపుతున్నప్పటికీ నూతనంగా నిర్మించిన బస్టాండ్ మాత్రం నిరుపయోగంగా ఉంది. మెయిన్ సెంటర్‌లో ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారింది. ప్రస్తుతం వర్షాకాలంలో ప్రయాణికులు తలదాచుకోవటానికి కూడా సరైన వసతి లేదు. కాని అక్కడే ట్రాఫిక్‌కు ఇబ్బందికరంగా బస్సులను నిలుపుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను గుర్తించి విశాలంగా ఉన్న నూతన బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకురావాలని తీర ప్రాంత వాసులు కోరుతున్నారు.

అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం

రేపల్లె: పట్టణంలోని 3వ వార్డుకు చెందిన రాయపూడి సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి పూరిల్లు ప్రమాదవశాత్తు కిరోసిన్ దీపం అంటుకుని దగ్ధమైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. అగ్ని ప్రమాదంలో 50 వేల మేర ఆస్తినష్టం జరిగిందని బాధితులు తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసి వివరాలు నమోదు చేసుకున్నారు.

31వరకు బాలికల గురుకుల ప్రవేశాలకు గడువు

నిజాంపట్నం: మండల కేంద్రం నిజాంపట్నంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల బాలికల గురుకుల పాఠశాల ప్రవేశాలు ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపల్ ఎం.సుబ్బయ్య తెలిపారు. 2017-18 సంవత్సరాల్లో 5, 6 తరగతులు ప్రవేశానికి విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఉపాధ్యాయులకు ప్రారంభమైన శిక్షణ

చెరుకుపల్లి: విద్యలో విద్యార్థుల సామర్థ్యం పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సర్వశిక్ష అభియాన్ ఏఎంవో కె.ప్రభాకర్ రావు అన్నారు. మండల విద్యావనరుల కేంద్రంలో సోమవారం లెర్నింగ్ అవుట్ కమ్స్ అనే అంశంపై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలంలో పనిచేస్తున్న 50 శాతం మంది ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు శిక్షణనివ్వటం జరిగింది. శిక్షణ కార్యక్రమంలో తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టలలో విద్యార్థుల సామర్థ్యాలను పెంచే అంశంపై శిక్షణ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అక్టోబర్ మాసంలో నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే ద్వారా 3, 5, 8 తరగతుల విద్యార్థుల స్థాయిపై పరీక్ష నిర్వహణ జరిగే విధానం గురించి తెలియజేశారు. మిగిలిన 50 శాతం మంది ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు మంగళవారం శిక్షణనివ్వనున్నట్లు ఎంఈవో ఆంజనేయులు తెలిపారు.


శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న ఎస్ఎస్ఏ ఏఎంవో ప్రభాకర్‌రావు

కార్యక్రమంలో టీవీఎస్ రమేష్, రాజ్యలక్ష్మి, జయశ్రీ, ఉపాధ్యాయులకు శిక్షణనిచ్చారు.

పూడివాడ శ్మశాన వాటిక అభివృద్ధికి శంకుస్థాపన

పూడివాడ (నగరం): ఆక్రమణల బెడదను తప్పించి శ్మశానాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎంపీపీ విచారపు వీరయ్య అన్నారు. పూడివాడ బడుగువారిపాలెంలో పది లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సోమవారం ఎంపీపీ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో మొత్తం ఆరు శ్మశాన వాటికల ఆధునికీకరణ పనులకు నిధులందించామన్నారు. గ్రామస్థులు తమవంతు సహకారం అందిస్తే నిర్మాణాలు సౌకర్యవంతంగాను, ప్రయోజనకరంగాను రూపొందుతాయని సూచించారు. గ్రామస్థులు ఎక్కువగా వినియోగించే అంతర్గత రోడ్లను సీసీ రోడ్లుగా మార్చామని, ఇప్పటి వరకు పూడివాడ అభివృద్ధికి అయిదు కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్నారు. సమస్యలను తమ దృష్టికి తెస్తే ప్రాధాన్యతా క్రమంలో చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసాని సిద్ధాంతమ్మ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.


శ్మశాన వాటిక పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ వీరయ్య



విద్యార్థులకు బ్యాగ్‌లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ తాడివాక శ్రీనివాసరావు

విద్యార్థులకు బ్యాగ్‌ల పంపిణీ

రేపల్లె: గుమ్మడి నాగయ్య ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక 15వ వార్డులోని ఎఫ్‌సీఐ గోడౌన్ సమీపంలో అనాథ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్‌ను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఛైర్మన్ తాడివాక శ్రీనివాసరావు విద్యార్థులకు బ్యాగ్‌లను అందించారు. ఆయన మాట్లాడుతూ సామాజిక స్పృహతో అనాథ విద్యార్థులకు సేవ చేయాలనే ఆలోచన ఆదర్శప్రాయమన్నారు. నియోజకవర్గంలోని ఉప్పూడి, కారుమూరు, పేటేరు, గూడవల్లి తదితర ప్రాంతాల్లోని అనాథ విద్యార్థులకు బ్యాగ్‌లు అందించారు.

కార్యక్రమంలో కరేటి రామ్మోహన్‌రావు, సంగీతరావు, పి.నాగాంజనేయులు, సొసైటీ అధ్యక్షుడు జి.కుమార్, సభ్యులు మునిశంకర్, జి.సత్యబాబు, నాగరాజు, మాణిక్యం, డి.విజయ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

యువకుని అదృశ్యంపై ఫిర్యాదు

నగరం: వైద్య చికిత్స కోసం వచ్చి అదృశ్యమైన యువకుని ఉదంతమిది. పూడివాడకు చెందిన పోతార్లంక పోలేరయ్య సోమవారం యువకుని అదృశ్యంపై ఫిర్యాదు చేశారు. అనాథ అయిన ఈశ్వరరావును చిన్నతనంలోనే తమ ఇంటికి తెచ్చి పెంచి పెద్ద చేశామని పోలేరయ్య తెలిపారు.


కుప్పా ఈశ్వరరావు

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఈశ్వరరావు మతి స్థిమితం కోల్పోయాడన్నారు. మెరుగైన వైద్యం నిమిత్తం తెనాలిలోని ప్రైవేటు ఆసుపత్రికి సోమవారం ఉదయం తీసుకెళ్ళి వైద్యపరీక్షల అనంతరం నగరం వస్తుండగా అదృశ్యమయ్యాడన్నారు. దీంతో పోలేరయ్య నగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ధార్మిక విజ్ఞాన పరీక్షల విజేతలకు రేపు బహుమతి ప్రదానం

నగరం: తిరుమల తిరుపతి దేవస్థానంలో నిర్వహించిన ధార్మిక విజ్ఞాన పరీక్షల్లో నగరానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఉత్తమ స్థానాలు పొందారని టీటీడీ ధర్మ ప్రచారమండలి జిల్లా కార్యదర్శి చింతల వెంకట శేషసాయి ప్రసాద్ అన్నారు. సోమవారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జడ్పీ హైస్కూల్‌కు చెందిన దుంపా వెంకట సాయికుమార్‌కు ధర్మ ప్రవేశిక పరీక్షలో ప్రథమ స్థానం పొందగా, ఎస్ఎంఆర్ఎం హైస్కూల్ నగరంకు చెందిన పి.అశ్విని ద్వితీయ బహుమతి పొందిందన్నారు. విజేతలకు ఈ నెల 23న గుంటూరులోని టీటీడీ కల్యాణ మండపంలో బహుమతి ప్రధానం జరుగుతుందన్నారు.

ప్రథమ బహుమతి కింద వెయ్యి రూపాయలు, ద్వితీయ బహుమతి 750 రూపాయలు నగదు అందచేస్తారన్నారు. బహుమతి విజేతలు తమ లేదా తల్లిదండ్రుల బ్యాంక్ పాస్ పుస్తకం తెచ్చుకోవాలన్నారు.

ప్రజావాణికి 14 అర్జీలు

రేపల్లె: ప్రజావాణి కార్యక్రమానికి 14 అర్జీలు అందినట్లు తహసీల్దార్ రమణకుమారి తెలిపారు. రేషన్‌కార్డులు ఇప్పించాలని పది మంది, కామరాజుగడ్డ గ్రామంలో సాయిబాబా ఆలయం వద్ద విద్యుత్ స్తంభం విరిగిపోయిందని, పెనుమూడి ఇసుక క్వారీలో విధులు నిర్వహించిన డ్వాక్రా మహిళలకు నాలుగు నెలల జీతం ఇవ్వాలని, పోటుమెరక గ్రామంలో రేపల్లె రామాంజనేయులు అనే వ్యక్తి 14 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నాడని గ్రామానికి చెందిన విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేశారు. ఆ భూమిని ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు కేటాయించాలని కోరారు. పట్టణానికి చెందిన కె.సుందరయ్య, సత్యం మరికొందరు పట్టణంలోని తాగు నీటి చెరువు ఉత్తరం పక్కన పూడిక తీత తీయాలని అర్జీ అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శోభారాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిజాంపట్నంలో నాలుగు..

నిజాంపట్నం: సమస్యల పరిష్కారానికై సోమవారం నిర్వహించిన ప్రజావాణికి నాలుగు అర్జీలు అందినట్లు తహసీల్దార్ అబ్దుల్ వహిద్ తెలిపారు. అడంగల్, సరిహద్దుల సమస్యలపై ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. గ్రామాల్లోని సమస్యలను ప్రజలు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలన్నారు. కార్యక్రమంలో సీడీపీవో అరుణ, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

పాముకాటుతో మహిళ మృతి

రేపల్లె: మండలంలోని ఉప్పూడి గ్రామానికి చెందిన యార్లగడ్డ కుమారి (60) వరి నాట్లు నిమిత్తం కూలీ పనులకు వెళ్ళి పాముకాటుకు గురై ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈమెకు భర్త, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

రేపు కార్పొరేషన్ రుణమేళా

రేపల్లె: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి ఈ నెల 23న రుణమేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శోభారాణి తెలిపారు. దరఖాస్తుదారులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఇంటర్వ్యూలకు మండల పరిషత్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలో హాజరు కావాలని సూచించారు.

ఆంధ్రజ్యోతి
సత్తెనపల్లి
4
గుంటూరు ● మంగళవారం 22 ఆగస్టు 2017
సత్తెనపల్లి । ముప్పాళ్ల । మేడికొండూరు

వృద్ధులను ప్రతి ఒక్కరూ ఆదరించాలి

సత్తెనపల్లి: స్పేస్ సొసైటీ అండ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం వెంగళరెడ్డినగర్‌లో సీనియర్ సిటిజన్స్ డే నిర్వహించారు. వృద్ధులను ప్రతిఒక్కరూ ఆదరించటం సామాజిక బాధ్యత అని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బి.కిషోర్‌బాబు తెలియజేశారు. సంస్థ ఆధ్వర్యంలో వృద్ధుల పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు గుజ్జర్లపూడి జాన్, బంకా ఆదాం, జోసఫ్, రాజారావు, వార్డు కౌన్సిలర్ గుజ్జర్లపూడి మీనాసతీష్, పాస్టర్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరిష్కారానికి నోచుకోని పెదమక్కెన సమస్యలు

● కూలేందుకు సిద్ధంగా వాటర్ ట్యాంక్ ● శిథిలావస్థకు చేరిన పశు వైద్యశాల భవనం


పెదమక్కెన గ్రామంలో శిథిలావస్థకు చేరిన ఓవర్‌హెడ్ ట్యాంక్

సత్తెనపల్లి: మండలంలోని పెదమక్కెనలో రక్షిత మంచినీటి పథకం ఓవర్‌హెడ్ ట్యాంక్ శిథిలావస్థకు చేరింది. ట్యాంక్‌కు చుట్టు పక్కల గృహాలు ఉన్నాయి. ఎప్పుడు కూలుతుందోనని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. రక్షిత మంచినీటి పథకం ట్యాంక్ నిర్మించి 30 సంవత్సరాలు దాటింది. సంబంధిత అధికారులు కూడా వాటర్‌ట్యాంక్ శిథిలావస్థకు చేరిందని, ఎప్పుడైనా కూలిపోయే అవకాశం ఉందని పంచాయతీ అధికారులకు తెలియజేశారు. అయినప్పటికీ ట్యాంకుకు నామమాత్రంగా నీటిని ఎక్కించి ప్రజలకు సరఫరా చేస్తున్నారు. అవి ఎవరికి సరిపోవటంలేదు. ఎస్సీ, ఎస్టీ, ముస్లిం కాలనీలకు మంచినీరు సక్రమంగా జరగటం లేదు. ట్యాంక్‌కు నీటిని ఎక్కించవద్దని అధికారులు పంచాయతీ సిబ్బందికి తెలిపినప్పటికీ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా వారు కొద్ది కొద్దిగా నీరు ఎక్కించి ప్రజలకు సరఫరా చేస్తున్నారు. ట్యాంక్ కూలితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు వాపోతున్నారు. వెంటనే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాల్సి ఉంది. అదే విధంగా పెదమక్కెన గ్రామంలో ఉన్న పశువైద్యశాల భవనం నిర్మించి 40 సంవత్సరాలు అవుతుంది. అది నేడు శిథిలావస్థకు చేరింది. అయినప్పటికీ అందులోనే పశువైద్యశాల డాక్టర్లు, సిబ్బంది కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 14 పంచాయతీల పశువులకు ఈ పశువైద్యశాల నుంచే వైద్యసేవలు అందుతూ ఉంటాయి. పశు వైద్యశాలకు ప్రహరీగోడ లేకపోవటం వల్ల వైద్యశాల మూసి వేసిన సమయంలో కొంతమంది అసాంఘిక కార్యకలాపాలకు కూడా పాల్పడుతున్నారు. ఎంతో ఉపయోగకరమైన ఈ పశు వైద్యశాలపై సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. సత్తెనపల్లి నుంచి అమరావతి వెళ్ళే మార్గంలో ఉన్న రోడ్డు నుంచి గ్రామంలోకి వెళ్ళే రహదారి మార్గం కూడా అధ్వానంగా ఉంది. పొలాలకు వెళ్ళేవారికి, గ్రామస్థులకు ఈ రహదారి మార్గం ఎంతో ఉపయోగపడుతుంది. సంబంధిత అధికారులు ఈ రహదారి మార్గాన్ని కూడా అభివృద్ధి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.


శిథిలావస్థకు చేరిన పశువైద్యశాల భవనం


అధ్వానంగా ఉన్న రహదారి

మొక్కలను పరిశీలించిన డ్వామా కోర్సు డైరెక్టర్ పద్మావతి


మొక్కలను పరిశీలిస్తున్న డ్వామా కోర్సు డైరెక్టర్ పద్మావతి

భీమవరం, ధూళిపాళ్ళ(సత్తెనపల్లిరూరల్): ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద మండలంలోని భీమవరం, ధూళిపాళ్ళ గ్రామాల్లో నాటిన మొక్కలను జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) కోర్సు డైరెక్టర్ కె.పద్మావతి సోమవారం పరిశీలించారు. పథకం కింద భీమవరంలో రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను, బలుసుపాటి రామస్వామి పొలంలో నాటిన నిమ్మతోటను ఆమె పరిశీలించారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటడం, వాటిని సంరక్షించటంపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. వీటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపిన గ్రామ టీడీపీ నేత కొల్లు మల్లేశ్వరరావును ఆమె అభినందించారు. అనంతరం ఆమె ధూళిపాళ్ళ గ్రామాన్ని సందర్శించి హైస్కూల్‌లో నాటిన మొక్కలను పరిశీలించారు. చెట్ల వల్ల కలిగే ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. మొక్కల పెంపకంపై సక్సెస్ స్టోరీలు తయారు చేస్తున్నట్లు ఆమె విలేకరులకు తెలిపారు. ఆమె వెంట ధూళిపాళ్ళ సర్పంచ్ చిలకా సత్యం, ఎన్‌ఆర్‌ఈజీఎస్ టీఏ రషీద్, పంచాయతీ కార్యదర్శులు అజీజుర్ రహమాన్ , సిహెచ్ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు ఉన్నారు.

అభివృద్ధి పనులకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలి


నాయకులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడుతున్న డాక్టర్ కోడెల శివరాం

సత్తెనపల్లి: పట్టణంలో నేటి వరకు జరిగిన అభివృద్ధి పనుల యాక్షన్ పనులను తయారు చేయాలని టీడీపీ యువనేత డాక్టర్ కోడెల శివరాం, మున్సిపల్ చైర్మన్ యెల్లినేడి రామస్వామికి, టీడీపీ నేతలకు సూచించారు. స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు కార్యాలయంలో సోమవారం వివిధ అభివృద్ధి అంశాలపై ఆయన నేతలతో, ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. సెప్టెంబర్ లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం జ రుగుతుందని, కార్యక్రమంలో వార్డుల వారీగా జరిగిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలని నాయకులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. ముప్పాళ్ళ, రాజుపాలెం మండ ల నేతలతో కూడా వివిధ అంశాలపై ఆయన మాట్లాడారు. రాజుపాలెం మండలం బీరవల్లిపాయ టీడీపీ నేతలు శివరాంను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యెల్లినేడి రామస్వామి, పట్టణ అధ్యక్షుడు చౌటా శ్రీనివాసరావు, కార్యదర్శి మస్తాన్‌వలి, కౌన్సిలర్లు బచ్చు మనోహర్, తోట అంబికా, గుజ్జర్లపూడి మీనాసతీష్, మార్కెట్ రాజు, అట్లూరి ధనలక్ష్మి కోటేశ్వరరావు, మార్కెట్ యార్డు కమిటీ మాజీ చైర్మన్ ఆళ్ళ సాంబయ్య, పార్టీ మండల అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు, ముప్పాళ్ళ మండల పార్టీ అధ్యక్షుడు నలబోతు పాపారావు, రాజుపాలెం పార్టీ మండల అధ్యక్షుడు అంచుల నరసింహారావు, మాజీ అధ్యక్షుడు పూజల వెంకటకోటయ్య, ఎన్ఎస్‌పీ ప్రాజెక్టు డైరెక్టర్ అంకాళ్ళ ప్రభుదాసు, సయ్యద్ పెదకరిముల్లా, టీడీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కందిమళ్ళ రజని, కోమటినేని శ్రీనివాసరావు, రాయపాటి కోటయ్య, వక్కంటి అజయ్, ఎల్.రవి, జి.శ్రీనివాసరావు, రామనాటి రామచంద్రరావు, దేవతి శివప్రసాద్ పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

టమాటా - 48, వంకాయ-20, 32, బెండకాయ - 17, బీరకాయ - 22, 26, కాకరకాయ - 24, 28, పచ్చిమిర్చి - 25, క్యారెట్ - 50, క్యాబేజి- 20, గోరుచిక్కుడు - 28, దోసకాయ - 17, పొట్లకాయ - 19, క్యాలీ ఫ్లవర్ - 30, బంగాళదుంప - 16, బీట్‌రూట్ - 27, కీరదోస - 22, క్యాప్సికం -42, బీన్స్ - 58, చిక్కుడుకాయ - 40, చామదుంప - 26, దొండకాయ - 15, 28, ఉల్లిగడ్డలు - 21, అరటికాయ - 5, 6, మునగకాయ - 6, 7, ఆకుకూరలు కట్ట - 5 రూపాయలు

సినిమా గైడ్

శ్రీలక్ష్మి టాకీస్	నేనే రాజు నేనే మంత్రి
ఈశ్వరసాయి	ఆనందో బ్రహ్మ
సాయికృష్ణ	జయ జానకి నాయక
నాజ్(పేరేచర్ల)	నేనే రాజు నేనే మంత్రి

డంపింగ్ యార్డు నిర్మాణం పూర్తి


ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్ఆర్ఈజీఎస్ ఈసీ రాజేశ్వరి

ముప్పాళ్ళ: మండలంలోని గోళ్ళపాడులో ఘనవ్యర్థాల నిర్వహణ కేంద్రం (డంపింగ్ యార్డు) నిర్మాణం పూర్తయింది. గ్రామాల్లో చెత్తను సేకరించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచటంతో పాటు ఆదాయాన్ని సమకూర్చేందుకు డంపింగ్ యార్డుల నిర్మాణానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. మండలంలోని అన్ని గ్రామాలకు నిధులు మంజూరైనప్పటికీ గోళ్ళపాడులో డంపింగ్ యార్డు నిర్మాణం పూర్తయింది. మరో నెల రోజుల్లో చెత్త సేకరణ పనులను చేపట్టే అవకాశం ఉంది. డంపింగ్‌యార్డును ఎన్ఆర్ఈజీఎస్ ఈసీ రాజేశ్వరి సోమవారం పరిశీలించారు. ఆమె వెంట డంపింగ్‌యార్డు కార్యనిర్వాహకులు గుర్రం నరేంద్ర ఉన్నారు.

26న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

సత్తెనపల్లిరూరల్: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 26వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో జరుగుతుందని ఎంపీడీవో పీఎస్ పద్మాకర్ సోమవారం తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కో ఆప్షన్ సభ్యులు, అన్నిశాఖల అధికారులు సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

సత్తెనపల్లి: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ఎన్జీవోస్ అసోసియేషన్ సత్తెనపల్లి శాఖ అధ్యక్షుడు పెండెం మణిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1వ తేదీన విజయవాడలో మిలీనియం మార్చ్ పేరుతో ర్యాలీ నిర్వహించటం జరుగుతుందన్నారు. సీపీఎస్ విధానం వల్ల తీవ్రంగా నష్టపోతామన్నారు. పాత విధానంలో 33 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసి రిటైర్డ్ అయిన తర్వాత ఆ సమయంలో పొందే జీతంలో సగం మొత్తం ప్రతి నెలా పెన్షన్‌గా అందిస్తారన్నారు. 2004 నుంచి అమల్లోకి వచ్చిన సీపీఎస్ విధానం వల్ల రిటైర్డ్ సమయంలో పెద్ద మొత్తంలో సొమ్ము వస్తుంది తప్ప ప్రతినెలా పెన్షన్ రాదన్నారు. ఒకటవ తేదీన జరిగే ర్యాలీలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఇతర ప్రభుత్వ సంస్థల ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

నేడు పలుదేవర్లపాడులో అభివృద్ధి పనులకు భూమిపూజ

ముప్పాళ్ళ: మండలంలోని పలుదేవర్లపాడులో మంగళవారం సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారని టీడీపీ మండల అధ్యక్షులు నలబోతు పాపారావు అన్నారు. సోమవారం పలుదేవర్లపాడులో పంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రం నిర్మించనున్న స్థలాలను నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.70 లక్షలకు పైగా వ్యయమైన పనులకు సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు భూమిపూజ చేస్తారని తెలిపారు. ఆయన వెంట నాయకులు అత్తోట ఈశ్వరరావు, మలిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పాతూరి అయోధ్య తదితరులు ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్యవైశ్య నేతలు

ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు ప్రకటనపై హర్షం

సత్తెనపల్లి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు అంగీకరించినందుకు ఆర్యవైశ్య నాయకులు ధన్యవాదాలు తెలిపారు. సోమవారం సాయంత్రం స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు టీడీపీ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు చౌటా శ్రీనివాసరావు, పోతుగంటి నరసింహారావు, రామనాటి రామచంద్రరావు, దేవతి శివప్రసాద్, జవ్వాజి రామ్మోహన్‌రావు, రెడ్డి శ్రీనివాస్, ఎన్ రమణ తదితరులు ఉన్నారు.

'మంత్రి దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదు'

సత్తెనపల్లి: దళితులను కించపరిచిన మంత్రి ఆదినారాయణరెడ్డి దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదని వివిధ దళిత సంఘాల నేతలు అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజా సంఘాలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఆదినారాయణరెడ్డి దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. సమావేశంలో చిలుకా చంద్రశేఖర్, దాసరి జ్ఞాన్‌రాజ్‌పాల్, ఎస్.మృత్యుంజయరావు, కోడిరెక్క దేవదాసు, చార్లెస్‌వెస్లీ, జె.పాల్‌రాజు, కుక్కమళ్ళ దేవానంద్, సందెపోగు గాంధీ, దావులూరి కోటేశ్వరరావు, దావల ఏసోబు, చుక్కా మోషే, గార్లపాటి ప్రభాకర్, వీరయ్య ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దళిత నేతలు

నేడు రెంటపాళ్ళ, పాకాలపాడులో గ్రామసభలు

సత్తెనపల్లిరూరల్: మండలంలోని రెంటపాళ్ళ, పాకాలపాడు గ్రామాల్లో ఈ నెల 22వ తేదీ మంగళవారం రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభలు జరుగుతాయని తహసీల్దార్ శంకరబాబు సోమవారం తెలిపారు. సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

క్రెడిట్ క్యాంప్‌నకు విశేష స్పందన

● **అధిక సంఖ్యలో తరలివచ్చిన దరఖాస్తుదారులు**

సత్తెనపల్లిరూరల్: 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ, బీసీ గ్రూపులకు సంబంధించి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన క్రెడిట్ క్యాంప్‌నకు విశేష స్పందన లభించింది. రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు క్రెడిట్ క్యాంప్‌నకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వివిధ కార్పొరేషన్ల ప్రతినిధులు, వివిధ బ్యాంక్‌ల మేనేజర్లు లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. 1300 మంది లబ్ధిదారులు రుణాల కోసం దరఖాస్తు చేసుకోగా 520 మంది క్రెడిట్ క్యాంప్‌నకు హాజరైనట్లు ఎంపీడీవో పీఎస్ పద్మాకర్ తెలిపారు. క్రెడిట్ క్యాంప్‌లో ఎంపీపీ బొర్రా కోటేశ్వరరావు, ఈవోపీఆర్డీ వెంగళరావు, ఎస్టీ కార్పొరేషన్ లోన్ ఇన్‌స్పెక్టర్ శివశంకరరావు, బీసీ కార్పొరేషన్ సీనియర్ అసిస్టెంట్ అనిల్‌కుమార్, విజయబ్యాంక్ మేనేజర్ విజయసారధి, సత్తెనపల్లి, నందిగామ చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్‌ల మేనేజర్లు ఎస్‌డీ వెంకటేశ్వరరావు, బి.రాజారావు, వివిధ బ్యాంక్‌ల మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు, మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

ముప్పాళ్ళలో...

ముప్పాళ్ళ: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల క్రెడిట్ క్యాంపునకు భారీగా నిరుద్యోగ యువత తరలివచ్చారు. క్రెడిట్ క్యాంపును ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించారు. క్రెడిట్ క్యాంపులో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, సత్తెనపల్లి ఆంధ్రాబ్యాంక్ మేనేజర్లు, సిబ్బంది పాల్గొని లబ్ధిదారులను ఇంటర్వ్యూ చేశారు. మహిళలు, యువకులు క్రెడిట్ క్యాంపునకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎస్సీలకు 63 యూనిట్లు ఉండగా 124 మంది, ఎస్టీలకు 10 యూనిట్లు ఉండగా 24 మంది, బీసీలకు 53 యూనిట్లు ఉండగా 106 మంది, ముస్లిం మైనార్టీలకు 29 యూనిట్లు ఉండగా 35 మంది, కాపులకు 73 యూనిట్లు ఉండగా 150 మంది క్రెడిట్ క్యాంపునకు వచ్చినట్లు ఎంపీడీవో ఉషారాణి తెలిపారు. క్రెడిట్ క్యాంపులో ఎంపీపీ సీహెచ్ ఉమాదేవి, ముప్పాళ్ళ సర్పంచ్ చెల్లి ముసలయ్య, పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



దరఖాస్తుదారునితో మాట్లాడుతున్న విజయ బ్యాంక్ మేనేజర్ విజయసారధి



క్రెడిట్‌క్యాంప్‌కు హాజరైన దరఖాస్తుదారులు

ఎన్టీఆర్ గృహ నిర్మాణాల పరిశీలన

ముప్పాళ్ళ: మండలంలోని నార్నెపాడు, లంకెలకూరపాడు గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఎన్టీఆర్ గృహాలను హౌసింగ్ ఏఈ రాజశేఖరరెడ్డి సోమవారం పరిశీలించారు. గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. సకాలంలో గృహాలు నిర్మించుకున్న వారికి బిల్లుల చెల్లింపులు జరుగుతాయన్నారు. రెండో విడత గృహ నిర్మాణాల ప్రక్రియ జరుగుతుందన్నారు.

రేపు విద్యుత్ అదాలత్

అమరావతి: స్థానిక శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్ ఆడిటోరియంలో ఈనెల 23వ తేదీ ఉదయం పది గంటలకు విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఏఇ నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

టీడీపీ జిల్లా ఉపాధ్యక్ష పదవి నుంచి మస్తాన్‌వలిని తొలగించాలి

మేడికొండూరు: తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మేడికొండూరు మండలంలోని పేరేచర్లకు చెందిన షేక్ మస్తాన్‌వలిని నియమించడంపై మండల పార్టీలో కలకలం రేకెత్తించింది. మస్తాన్‌వలిని వెంటనే ఆ పదవి నుంచి తొలగించాల్సిందేనని సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వెళ్లి పార్టీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులును కలసి వినతిపత్రం అందజేశారు. కార్యకర్తల మనోభావాలను గౌరవించాలని మేడికొండూరు తమ్ముళ్లు జీవీ ఆంజనేయులు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లు అధికారంలో ఉన్న అప్పటి ఎమ్మెల్యే అండతో తెలుగుదేశం కార్యకర్తలను ఏవిధంగా వేధించింది టీడీపీ కార్యకర్తలు మరచిపోలేరని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పార్టీని కష్టకాలంలో సైతం అంటిపెట్టుకొని ఉన్న వారిని కాదని, అవకాశం కోసం టీడీపీలోకి వచ్చిన వ్యక్తికి పదవికి ఎంపిక చేయడం మండల పార్టీలో తప్పుడు సంకేతాలు వెళుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే మస్తాన్‌వలిని తొలగించాలని వారు జీవీ ఆంజనేయులుకు స్పష్టం చేశారు. పార్టీ కార్యాలయానికి వెళ్లిన వారిలో మేడికొండూరు జడ్పీటీసీ గుంటుపల్లి సాంబశివరావు, మాజీ జడ్పీటీసీ పాములపాటి శివన్నారాయణ, పేరేచర్ల సర్పంచ్ దేవరకొండ వెంకటస్వామి, టీడీపీ మండల అధ్యక్షుడు మల్లిపెద్ది రమేష్, మాజీ అధ్యక్షుడు నార్నె శ్రీనివాసరావు, వరగాని ఎంపీటీసీ దండా సాంబిరెడ్డి, నాయకులు షేక్ దర్గాఅబ్దుల్లా, షేక్ అబ్దుల్ ఘని పాల్గొన్నారు.




టీడీపీ జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేస్తున్న మేడికొండూరు నాయకులు

ఆఫీసర్స్ వాయిస్

ప్రమాదాలు మైనర్లు, లైసెన్స్‌లేని వారి వలనే

ఎస్ఐ కె.భుజంగరావు



ముప్పాళ్ళ: ప్రమాదాలు 25 శాతం మైనర్లు, లైసెన్స్‌లేని వారి వల్లే జరుగుతున్నాయి. లైసెన్స్‌లు లేకుండా ద్విచక్రవాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు నడిపే వారిపై కేసులు నమోదుచేసి కోర్టులో ప్రవేశపెడతాం. లైసెన్స్ లేకుండా నడిపేవారి వాహనాలు ప్రమాదాలకు గురైతే ఇన్స్యూరెన్స్‌లు కూడా వచ్చే అవకాశం ఉండదు. బాలలకు వాహనాలను ఇవ్వవద్దు.

మంచినీటి చెరువు పరిశీలించిన ఏఈ రామారావు

ముప్పాళ్ళ: ముప్పాళ్ళ, దమ్మాలపాడులో మంచినీటి చెరువులను ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామారావు పరిశీలించారు. ముప్పాళ్ళలో నాలుగు రోజులుగా మంచినీటి సరఫరా జరగటంలేదు. దీంతో సర్పంచ్ ముసలయ్యతో కలిసి చెరువును పరిశీలించి పైపు విరిగిపోయినట్లు గుర్తించారు. వెంటనే మరమ్మతులు చేసి నీటిని విడుదల చేయాలని ఏఈ అన్నారు. రెండు రోజుల్లో నీటి సరఫరా జరిగేలా చూస్తామని ఏఈ తెలిపారు.



పట్టణంలోని రంగాకాలనీ రైలుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోఉపాధ్యాయుడు, దాత బెల్లంకొండ నాగసాయిప్రసాద్ అందించిన భోజనం ప్లేట్లను ఎంఈవో ఏ.శ్రీనివాసరావు సోమవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గుండ్లపల్లి కృష్ణ, అరవ సుధీర్‌పీటర్‌పాల్, అమీర్‌బాషా ఉన్నారు. **- సత్తెనపల్లి రూరల్.**



అనంతపురం జిల్లా హిందూపురంలో వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయాన్ని కూల్చివేసి విగ్రహం ఎత్తుకెళ్ళిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని ఆలయాన్ని పునఃనిర్మించాలని ఆర్యవైశ్య నాయకులు కాపుగంటి రత్తయ్య, పి.లక్ష్మీశివన్నారాయణ, డి.శ్రీనివాసరావు, మద్ది వెంకటేశ్వరరావు, కొత్త లక్ష్మయ్య, సు బ్బారావు, కోటేశ్వరరావు కోరారు. **- సత్తెనపల్లి.**



తుప్పు పట్టి పోతున్నాయ్..

- ట్రాక్టర్ ట్రక్కులు, ఇతర ఇనుప వస్తువులు
- పబ్లిక్ హెల్త్ గోడౌన్‌లో పడేసిన విద్యుత్ పరికరాలు


పబ్లిక్ హెల్త్ ప్రాంగణంలో పడేసిన పాత ట్రక్కులు


ప్రాంగణంలో పడి ఉన్న ట్యూబ్‌లైట్లు

తెనాలి రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ ఆదాకు, బిల్లులు తగ్గించుకునేందుకు ఎల్‌ఈడీ బల్బులు అమరుస్తున్నారు. ఈ ఆదేశాలతో పాత ట్యూబ్‌లైట్ సెట్‌లు తొలగించి వాటి స్థానే ఎల్‌ఈడీ బల్బులు అమర్చారు. తొలగించిన ట్యూబ్‌లైట్ ఫ్రేమ్‌లు, ట్యూబ్‌లైట్‌లను వీఎస్‌ఆర్ అండ్ ఎన్‌వీ ఆర్ సమీపంలో పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ గోడౌన్‌లో పడేశారు. నెలల తరబడి అవి అలాగే పడేయడంతో తుప్పుపట్టిపోతున్నాయి. దానికి తోడు ట్యూబ్ లైట్ బల్బులన్నీ ఆరుబయట వేయటంతో కొన్ని పగిలిపోయాయి. ఆ ప్రాంతం అపరిశుభ్రంగా మారిపోయింది. వీటితో పాటు మరికొన్ని పనికి రాని ట్రాక్టర్ ట్రక్కులు, ఇతర ఇనుప సామానులు కూడా ఆ ప్రాంగణంలో వేసి ఎవరూ పట్టించుకోకపోవడంతో తుప్పుపట్టి పోయి మట్టిపాలు అవుతున్నాయి. తొలగించి నెలలు, సంవత్సరాలు గడుస్తున్నా వాటిని వేలం వేసి విక్రయించకపోవడంపై పలు విమర్శలు వినవస్తున్నాయి. ఈ విషయంపై గతంలో లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శరత్‌శ్చంద్ర అధికారులను తీసుకువచ్చారు. ఆ ప్రాంగణంలో పాత వస్తువులను వేలం వేసేందుకు కౌన్సిల్ ఆమోదం కోసం ఉంచారు. కాని అప్పటి నుంచి ఇప్పటి వరకు కొలిక్కి రాలేదు. ఇక్కడ పురపాలక సంఘ వెహికల్స్ షెడ్‌లో కూడా మరికొన్ని పాత సామానులు పడేసి ఉన్నాయి. వీటన్నింటిని అలా మట్టిపాలు చేయకుండా వేలం వేస్తే పురపాలక సంఘానికి ఆదాయం సమకూరుతుంది. అంతే కాకుండా ప్రాంగణం కూడా శుభ్రపడుతుంది. అధికారులు నిరక్ష్యంగా వ్యవహరిం చడం వల్లే అవి మరుగున పడిపోతున్నాయని కొందరు విమర్శిస్తున్నారు. ఎల్‌ఈడీ బల్బులు ఏర్పాటు హర్షించదగ్గ విషయం అయినా పాత వాటిని వేలం వేస్తే పంచాయతీ వారు లేక ప్రైవేట్ సంస్థల వారు, ఆసక్తిగల వారు కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని, అలా వృథాగా పడేస్తే ఉపయోగం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాత వస్తువులు విక్రయించి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించాలని పలువురు కోరుతున్నారు.

పాఠశాలలో అభివృద్ధి పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న చైర్మన్ వెంకట్రావు, కమిషనర్ శకుంతల

తెనాలి రూరల్ : స్థానిక 23వ వార్డులోని పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాలలో అదనపు గదుల నిర్మాణ పనులకు సోమవారం మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, కమిషనర్ కె.శకుంతల ప్రారంభించారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంఖ్య, సౌకర్యాలపై కౌన్సిలర్ చెన్ను కళ్యాణి, ఉపాధ్యాయులతో చర్చించారు. చైర్మన్ వెంకట్రావు మాట్లాడుతూ రూ.10 లక్షలతో పాఠశాలలో మొదటి అంతస్తు అదనపు తరగతులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగి గదులు చాలకపోవడంతో మరిన్ని గదులు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. కమిషనర్ శకుంతల మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పురపాలక సంఘ పాఠశాలలను తీర్చిదిద్దనున్నట్లు వివరించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య పెరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనూ ఆంగ్ల మాధ్యమం, ఐటీఐకి శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంఈ సత్యనారాయణ, ఏఈ కిషోర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, చెన్ను నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ


యూనిఫాం పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం విక్టోరియా

కొల్లిపర : దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగించుకోవాలని హెచ్‌ఎం విక్టోరియా అన్నారు. సోమవారం మండలంలోని తూములూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో తెనాలికి చెందిన సృజన సేవా సమితి అందజేసిన యూనిఫాంను ఆమె విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావటం ముదావహం అన్నారు. ఎంఈవో ఆరిమండ బసవకుటుంబరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నేడు విజయవాడకు పారిశుధ్య కార్మికులు


తెనాలి రూరల్ : నూతన పారిశుధ్య విధాన జీవో 279కు నిరసనగా ఏర్పాటు చేసిన చలో విజయవాడకు మంగళవారం పారిశుధ్య కార్మికులు తరలి వెళుతున్నట్లు సీఐటీయూ డివిజన్ కార్యదర్శి షేక్ హుస్సేన్ తెలిపారు. 279 జీవో టెండర్లను వెంటనే నిలుపుదల చేయాలని, గత 13 రోజులుగా జిల్లాల వారీగా విజయవాడ అలంకార్ టాకీసు వద్ద పారిశుధ్య కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాలు రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు విజయవాడ తరలి వెళుతున్నట్లు వివరించారు. నిరసన కార్యక్రమం అనంతరం తదుపరి కార్యాచరణ ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు.

శివాలయాల్లో ప్రత్యేక పూజలు


కొల్లిపర శివాలయంలో అభిషేకం చేస్తున్న పండితులు

కొల్లిపర : సూర్యగ్రహణంతో పాటు అమావాస్య రావటంతో సోమవారం మండల గ్రామాల్లోని శివాలయాల్లో పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున శివసన్నిధిలో సుప్రభాతసేవ, వివిధ అభిషేకాలు చేశారు. వల్లభాపురం, తూములూరు, హనుమాన్‌పాలెం, అన్నవరం, దావులూరు, చివలూరు, సిరిపురం, అత్తోట, దంతలూరు శివాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కొల్లిపర శ్రీగంగా పార్వతీ సమేత శ్రీముక్తేశ్వర స్వామి ఆలయంలో విఘ్నేశ్వరపూజ, ఏకరుద్రాభిషేకం, నిత్యహోమం, బలిహరణ నిర్వహించారు. పండితులు కొల్లిపర కుటుంబరావు, కుమారస్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయాల ఈవోలు శివరామకృష్ణప్రసాద్, ఆర్.కృష్ణారావు, వీరారెడ్డి, కోటిరెడ్డిలు భక్తులకు తగిన ఏర్పాట్లు చేశారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో పూరిళ్లు దగ్ధం


పూర్తిగా దగ్ధమైన రెండు పూరిళ్లు

తెనాలి క్రైం : విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ మూడు కుటుంబాలను నిరాశ్రయులను చేసింది. తెనాలి అగ్నిమాపక శాఖ అధికారుల సమాచారం మేరకు మండలంలోని కఠెవరం గ్రామ శాంతినగర్‌లో సోమవారం మందపాటి పెద బాబురావు ఇంటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవిం చింది. ఆ ఇంటితో పాటు పక్కన ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. రెండిళ్లలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదు. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో ఇళ్లలోని వస్తువులను బయటకు తీసే పరిస్థితి కనిపించలేదు. స్థానికులు ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. వారు మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే సర్వం బూడిదయ్యింది. బాధితులు కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు. బాధితులు మందపాటి సుహాసినికి రూ.లక్ష, మందపాటి మేరిమ్మకు రూ.50 వేలు, మందపాటి బాబురావుకు రూ.1.50 లక్షల ఆస్తినష్టం వాటిల్లినట్లు తెలిపారు. మొత్తం రూ.మూడు లక్షల ఆస్తినష్టం సంభవించినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. బాధితులను సర్పంచ్ గంపల శివనాగేశ్వరరావు పరామర్శించారు.

తెనాలి — రైతు బజారులో కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమాటా-49, వంకాయ-28, బెండ-16, మిర్చి- 16 కాకర-24, బీర-18, క్యాబేజి- 24, క్యారెట్-48, దొండ-25, బంగాళదుంప-15, ఉల్లిపాయలు-21, గోరుచిక్కుడు-24, దోస-8, సొర-10, పొట్ల-5, అరటి(1)-5, చామ-28, పెద్దచిక్కుడు-36, ములక్కాయ-6, ఆకుకూర-కట్ట-4, బీట్ రూట్- 26, కీర-24, బీన్స్-58, క్యాప్సికం-50, నిమ్మకాయలు (డజను)-15



వైకుంఠపురంలో నేటి కార్యక్రమాలు

తెనాలి: వైకుంఠపురంలోని శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో మంగళవారం ఉదయం 5.30 గంటలకు స్వామి వారికి బిందె తీర్థం సమర్పించి 6 గంటలకు బాల భోగం, నివేదన చేస్తారు. ఉదయం 10 గంటలకు శాంతి కల్యాణం నిర్వహిస్తారు. 11.30 గంటలకు 50 మందికి అన్నదానం చేస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహా నివేదన అనంతరం ఒంటి గంటకు ద్వార బంధన చేస్తారు. తిరిగి 3.50 గంటలకు ఆలయం తలుపులు తెరిచి రాత్రి 7.30 గంటలకు బాల భోగం, 8 గంటలకు ద్వార బంధనం నిర్వహిస్తారు.

తెనాలి సినిమా గైడ్

పెమ్మసాని- అనబెల్, **స్వరాజ్**-నిన్నుకోరి, **వీనస్**-నక్షత్రం, **గెయిటీ** -దువ్వాడ జగన్నాథం, **ప్రియ**-ఫిదా, **శ్రీప్రియ** - లై, **అలంకార్** - పల్నాటి బ్రహ్మనాయుడు, **లక్ష్మి**- ఆనందోబ్రహ్మ, **శ్రీలక్ష్మి** - జయ జానకి నాయక, **సంగమేశ్వర**- నేనే రాజు నేనే మంత్రి, **మినీ సంగమేశ్వర**- గౌతమ్‌నంద

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్‌చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 08644-225900

బైకిస్టుకు గాయాలు

తెనాలి క్రైం : ఎదురుగా వస్తున్న వాహనం తప్పించబోయి బైకిస్టుకు గాయాలైన ఘటన సోమవారం పట్టణ ఓవర్ బ్రిడ్జిపై చోటుచేసుకుంది. త్రీ టౌన్ పోలీసుల వివరాల ప్రకారం.. చెంచుపేట నుంచి బైక్‌పై వస్తున్న ఓ యువకుడు బ్రిడ్జి దాటుతుండగా ఎదురుగా వస్తున్న వాహనం తప్పించబోయాడు. బైక్ అదుపు తప్పి కింద పడ్డాడు. చికిత్స నిమిత్తం తెనాలి ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.

రుణమేళా 24కు వాయిదా

తెనాలి టౌన్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, కాపు కార్పొరేషన్ల ద్వారా రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 22న ఇంటర్వ్యూలకు హాజరు కావాల్సిందిగా లోగడ తెలిపారు. కానీ ఇంటర్వ్యూ 24వ తేదీకి మార్చారని దరఖాస్తుదారులు కుల, ఆదాయ, రేషన్ కార్డు, ఆధార్, విద్యార్హత సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఎంపీడీవో దేవరపల్లి వీరయ్య సోమవారం తెలిపారు.

నేడు బ్యాంకు ఉద్యోగుల సమ్మె

తెనాలి అర్బన్ : యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు పట్టణం, డివిజన్‌లోని అన్ని వాణిజ్య బ్యాంకులు మంగళవారం సమ్మె దృష్ట్యా మూతపడనున్నాయి. ప్రైవేటీకరణను నిరసిస్తూ పలు డిమాండ్లను కేంద్రం ముందు ఉంచి సమ్మె చేస్తున్నట్లు యూనియన్ కార్యదర్శి కె.వెంకటేశ్వరరావు తెలిపారు. మొండి బకాయిల వసూలు, డైరెక్టర్ బోర్డులో ఉద్యోగులు, అధికారుల ప్రాతినిధ్యం కొనసాగింపు, డిమానిటైజేషన్ ఖర్చు రీయింబర్స్‌మెంట్, గ్రాట్యూటీ పెంపు, నియామకాలు కోరుతూ సమ్మె చేపట్టామన్నారు.

రేపు బ్యాంకర్ల కమిటీ సమావేశం

తెనాలి టౌన్ : మండల సంయుక్త బ్యాంకర్ల కమిటీ సమావేశం బుధవారం మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఆంధ్రా బ్యాంకు మేనేజర్ జె.శ్యామ్ తెలిపారు.

ఎస్‌బీఐ ఆర్‌ఎంగా అనూరాధ

తెనాలి అర్బన్ : ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్‌గా అనూరాధ నియమితులయ్యారు. గుంటూరు మెయిన్ బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఆమె ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు ఆర్‌ఎంగా పనిచేస్తున్న ఎంఎల్‌వీఎస్ ప్రకాష్‌ను విజయవాడ అర్బన్‌కు బదిలీ చేశారు.

రజక చెరువును కేటాయించాలి

తెనాలి అర్బన్ : తరాలుగా వస్తున్న రజక చెరువును రజక వృత్తిదారులకే కేటాయించాలని రజక వాలంటీర్ సర్వీస్ సొసైటీ ఉపాధ్యక్షుడు పి.వెంకటేశ్వరరావు కోరారు. పట్టణంలో 15 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువును రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు వంద ఏళ్ల క్రితం రజకులు కుల వృత్తి చేసుకునేందుకు ఈనాంగా ఇచ్చారని చెప్పారు. వెయ్యి కుటుంబాలు వృత్తి చేసుకుంటూ జీవనం సాగించేవని, కాలక్రమేణా రజకులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దకపోవడంతో వృథాగా పడి ఉందని తెలిపారు. దీనిని అభివృద్ధి చేసి ఆదాయ వనరుగా మార్చుకోవాలని చూడటం తగదని, రజకులకే చెందేలా చూడాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తెనాలి రూరల్ : స్థానిక చెంచుపేట ఉడా కాలనీలో విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ విశ్వేశ్వరప్రసాద్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ప్రజావాణికి 9 అర్జీలు

తెనాలి టౌన్ : ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ప్రజావాణికి 9 దరఖాస్తులు అందాయి. కృష్ణాయపాలెం భూములపై విచారణ సత్వరమే పూర్తి చేయాలని నిమ్మగడ్డ భాస్కరరావు అనే వ్యక్తి, కొల్లిపరలో బోరు మంజూరు ఒకరికి, విద్యుత్ కనెక్షన్‌ను మరొకరికి మంజూరు చేసిన దానిపై విచారణ జరిపించాలని పి.సుబ్బారెడ్డి కోరారు. నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలు, అడంగళ్ ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని చుండూరుకు చెందిన శ్రీనివాసరెడ్డి ఫిర్యాదు చేశారు. శేకూరు చౌకధరల దుకాణాన్ని తమ వర్గానికి రిజర్వేషన్ చేయాలని కోరగా ఆర్డీవో స్పందించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం.. కేటాయింపులు చేశామన్నారు. ఇంటి స్థలం, పక్కా ఇల్లు, భూమి నమోదు తదితర అంశాలపై ప్రజలు దరఖాస్తులు అందజేశారు. డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

గ్రామీణ పోస్టల్ ఉద్యోగుల అర్ధనగ్న ప్రదర్శన


అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న గ్రామీణ పోస్టల్ ఉద్యోగులు

తెనాలి టౌన్ : తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న గ్రామీణ పోస్టల్ ఉద్యోగులు సోమవారం అర్ధనగ్న ప్రదర్శన చేశారు. స్థానిక కొత్తపేటలోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న ఉద్యోగులు అర్ధనగ్న ప్రదర్శన ద్వారా నిరసన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా చూడాలని, కమలేష్ చంద్ర కమిటీ నివేదిక అమలు చేయాలని, పింఛన్ కల్పించాలని డిమాండ్ చేశారు. డివిజన్ కార్యదర్శి మేడా ఏసు మాట్లాడుతూ తపాలా విభాగంలో ఉద్యోగులతో పాటు సమానంగా పని చేస్తున్న తమకు పని భారం అధికమైనా వెనుకడుగు వేయడం లేదని, దీనిని దృష్టిలో ఉంచుకుని వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఆరు రోజులుగా చేస్తున్న సమ్మెను తమ కోర్కెలు పరిష్కారమయ్యే వరకు కొనసాగిస్తామన్నారు. సంఘ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు హామీపై హర్షం


విలేకర్లతో మాట్లాడుతున్న ఆర్యవైశ్య సంఘాల నాయకులు

తెనాలి అర్బన్ : రాష్ట్రంలో పేద ఆర్యవైశ్యుల అభివృద్ధికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం పట్ల ఆర్యవైశ్య సంఘాల నాయకులు హర్షం తెలిపారు. స్థానిక వైశ్య విద్యానిధి కమిటీ హాస్టల్‌లో సోమవారం రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి పెండేల వెంకట్రావు మాట్లాడారు. రాష్ట్రంలో ఎందరో పేద ఆర్యవైశ్యులు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కార్పొరేషన్‌తో వీరి అభ్యున్నతికి బాటలు వేసినట్లు అవుతుందని హర్షం వ్యక్తం చేశారు. వాస్తవానికి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలన్న ఆలోచన ముఖ్యమంత్రి మదిలో ఎప్పటి నుంచో ఉందని, పలు వెనకబడిన అగ్రకులాలతో కలిపి ప్రకటించాలని భావించారని చెప్పారు. సాధ్యమైనంత త్వరగా కార్పొరేషన్ విధివిధానాలను ప్రకటించాలని కోరారు. మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొల్లిపర శ్రీనివాసరావు, కౌన్సిలర్ పెండేల సుబ్బారావు, వాణిజ్య విభాగ అధ్యక్షుడు యక్కల శ్రీమన్నారాయణ, సత్యనారాయణ శెట్టి, యార్డు డైరెక్టర్ వెచ్చా ఉషారాణి, పలు సంఘాల నాయకులు రమాకాంత్, యుగంధర్, సుభాషిణి, కొత్తమాసు హేమశ్రీనివాసరావు పాల్గొన్నారు.

శ్రీవాసవీ ఆలయంలో ముగిసిన శ్రావణ మాస పూజలు


అమ్మవారికి శ్రావణ మాస పూజలు నిర్వహిస్తున్న భక్తులు

తెనాలి అర్బన్ : బోసురోడ్డులోని శ్రీ వాసవీ ఆలయంలో శ్రావణ మాస పూజలు సోమవారంతో ముగిశాయి. శ్రావణ సోమవారం పురస్కరించుకుని అమ్మవారికి దుర్గాదేవి అలంకారం గావించి ప్రత్యేక పూజలు చేశారు. 108 మంది ముత్తైదువులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు నుదురుపాటి రామకోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో కమిటీ అధ్యక్షుడు నూకల వేణుగోపాలరావు, కార్యదర్శి కొణిజేటి వెంకటేశ్వరరావు, వెచ్చా ఉషారాణి, పీవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బేస్‌బాల్ బ్యాట్‌తో దాడి

తెనాలి క్రైం : వృద్ధుడిపై యువకుడు బేస్‌బాల్ బ్యాట్‌తో దాడి చేశాడు. అతని తలకు గాయమైన సంఘటన త్రీ టౌన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ హజరత్తయ్య వివరాల ప్రకారం.. స్థానిక మారీసుపేట రావివారివీధిలోని బీవీఎం అపార్ట్‌మెంట్‌లో ఆదివారం రాత్రి ప్లాట్ హోల్డర్లు సమావేశం జరిగింది. కాగా బిల్డింగ్ నిర్మాణదారుడు అప్పల శ్రీకాంత్ అక్కడే ఓ ప్లాట్‌లో నివాసం ఉంటున్నాడు. బిల్డింగ్‌లో మొత్తం 10 ప్లాట్లు ఉన్నాయి. కొనుగోలు చేసేటప్పుడు చెప్పిన పనులు బిల్డర్ శ్రీకాంత్ అమలు చేయకపోవడంతో ఆ అపార్ట్‌మెంట్ పెద్దగా వ్యవహరించే గోళ్లమూడి ఉమామహేశ్వరరావు బిల్డర్ శ్రీకాంత్‌పై వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేశాడు. అప్పటి నుంచి వీరిద్దరి మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆదివారం జరిగిన సమావేశానికి అందరితో పాటు శ్రీకాంత్ వచ్చాడు. వస్తూనే వెంట బేస్‌బాల్ బ్యాట్ తెచ్చుకున్నాడు. ఉమామహేశ్వరరావు శ్రీకాంత్‌ను పలకరించాడు. కొంతకాలంగా అపార్ట్‌మెంట్ మెయింటెనెన్స్ సరిగా ఇవ్వడం లేదని ప్రశ్నించాడు. దీంతో ఆగ్రహించిన శ్రీకాంత్ వెంట తెచ్చుకున్న బ్యాట్‌తో వృద్ధుడి తలపై కొట్టాడు. అపార్ట్‌మెండ్‌లోని వారి సాయంతో బాధితుడు తెనాలి జిల్లా వైద్యశాలలో చేరాడు. తలపై బలంగా మోదడంతో వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డాడు. మెరుగైన చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేట్ వైద్యశాలలో చేరి చికిత్స పొందుతున్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వివరించారు.

స్వచ్ఛ భారత్‌తో సిబ్బందిలో స్ఫూర్తి



ట్రాక్ పరిసరాలను శుభ్రం చేస్తున్న ఏడీఎన్ ప్రకాష్

తెనాలి క్రైం : రైల్వే పరిసరాల పరిశుభ్రత నిర్వహణతో సిబ్బందిలో స్వచ్ఛభారత్, స్వచ్ఛ రైల్ స్ఫూర్తి వస్తుందని బాపట్ల ఏడీఏన్ ప్రకాష్ ప్రజాపత్ పేర్కొన్నారు. తెనాలి రైల్వే స్టేషన్‌లో కొనసాగుతున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో సోమవారం ఆయన పాల్గొన్నారు. రైల్వే ట్రాక్‌లు, అన్ని ప్లాట్‌ఫాంలు, ఆగి ఉన్న రైళ్లను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఏడీఎన్ ప్రయాణికులకు స్వచ్ఛ రైల్‌పై అవగాహన కల్పించారు. తినుబండారాల వ్యర్థాలను బోగీలలో వేయరాదని, ప్లాస్టిక్ బాటిళ్లను స్టేషన్‌లో ఏర్పాటు చేసిన డస్ట్‌బిన్‌లో మాత్రమే వేయాలని కోరారు. కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ షేక్ అబ్దుల్ హక్, ఎం.సత్యరాజు, ఎం.వివేకవర్ధిని, నరేష్‌మీనా, పలువురు సూపర్‌వైజర్లు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

నంద్యాలలో టీడీపీ గెలుపు తథ్యం

పార్టీ మండల అధ్యక్షుడు చంద్రమోహన్


చంద్రమోహన్

తెనాలి క్రైం : నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ గెలుపు తథ్యమని పార్టీ మండల అధ్యక్షుడు కావూరి చంద్రమోహన్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. నంద్యాల ప్రజలు టీడీపీ వైపు నిలబడి ధర్మాన్ని గెలిపిస్తారని చెప్పారు. రాజకీయాలలో కనీస విలువలు తెలియని వ్యక్తిని ప్రతిపక్ష నేతగా చూడటం బాధాకరమని తెలిపారు. ఆయన మాటలు, చేష్టలు ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని తెలిపారు. ఓటర్లను వైసీపీ నేతలు ఎంత ప్రలోభపెట్టినా ఓటు బ్యాంకు టీడీపీకే వస్తుందని వివరించారు. జగన్ వంటి దుష్టశక్తులు అధికారంలోకి రావడం కల్లగా ఆయన అభివర్ణించారు.

ఆంధ్రజ్యోతి
16
వేమూరు
గుంటూరు | మంగళవారం 22, ఆగస్టు 2017
వేమూరు | కొల్లూరు | దుగ్గిరాల | అమృతలూరు | చుండూరు

గురుకుల పాఠశాలలో అగ్ని ప్రమాదం

చుండూరు : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆదివారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. హాస్టల్ గది ప్రాంతంలో నిల్వ ఉంచిన కట్టె పుల్లల నుంచి ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు రావడంతో విద్యార్థులు భయంతో హాహాకారాలు చేశారు. పొన్నూరు అగ్నిమాపక వాహనం సకాలంలో వచ్చి మంటలు ఆర్పడంతో ఎలాంటి నష్టం, పెద్ద ప్రమాదం జరగకుండా నివారించారు. దీనిపై విచారణ చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తెలిపారు. కాగా హాస్టల్ విద్యార్థులకు వంటలు ఇంకా కట్టె పొయ్యిలపైనే చేయడం ఇక్కడి పరిస్థితులకు అద్దం పడుతోంది. గతంలో స్టీమ్‌పై వండే వంటలు ఏడాదిగా ఆ యంత్రం చెడిపోవడంతో కట్టెల పొయ్యి ఆధారం అయ్యింది.

తీరిన పొగ కష్టాలు..

మధ్యాహ్న భోజనం తయారీకి గ్యాస్ సిలెండర్లు సరఫరా
నియోజకవర్గంలో 212 పాఠశాలలకు ఆమోదం
హర్షం వ్యక్తం చేస్తున్న ఏజెన్సీల సభ్యులు

వేమూరు : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తయారికీ వంట గ్యాస్ కనెక్షన్లు లేవు. ఏజన్సీల సభ్యులు కట్టెల పొయ్యిపై వంట చేసేందుకు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. 2005-08 సంవత్సరాల్లో ప్రతి పాఠశాల ఏజన్సీకి గ్యాస్ కనెక్షన్ ఇస్తామంటూ జీవో జారీ చేసినాపూర్తిగా అమలు చేయలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఏజన్సీల వినతిమేరకు స్పందించారు. గ్యాస్ సరఫరా చేసేందుకు ఆదేశాలు జారీ చేశారు. తక్షణ అమలుకు జిల్లా కలెక్టర్‌లకు ఉత్తర్వులు అందాయి. కలెక్టర్ ఆదేశాలపై వేమూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో 212 ప్రభుత్వ పాఠశాలలకు వంట గ్యాస్ కనెక్షన్‌లు ఇచ్చేందుకు ఆమోదం లభించింది. అమృతలూరు మండలానికి 51, భట్టిప్రోలు 54, చుండూరు 39, వేమూరు 41, కొల్లూరు మండలానికి 27 పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు ఇవ్వనున్నారు. సోమవారం ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను హెచ్ఎంల ద్వారా వెంటనే పొందాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల బ్యాంకు ఖాతా వివరాలు, హెచ్ఎం ఆధార్ నెంబర్‌ను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని సూచించారు. సంబంధిత ఆదేశాలను తహసీల్దార్ ద్వారా ఎంఈవోలు పొంది వాటి వివరాలను హెచ్ఎంలకు తెలియజేస్తారు. ఇందుకు సివిల్ సప్లయిస్ కమిషన్ ఉత్వర్వులు కూడా జత చేశారు. ప్రతిపాదనలను డీఎస్‌వోకు పంపాలని పేర్కొన్నారు. కమర్షియల్ కనెక్షన్‌కు చెందిన సిలెండర్లను సరఫరా చేయనున్నారు. ఇందుకు గాను తొలిగా పాఠశాల విద్యాభివృద్ధి నిధుల నుంచి ఒక్కొక్క సిలెండర్‌కు రూ.1450 చొప్పున రెండు సిలెండర్లకు కలిపి రూ.2900, రెగ్యులేటర్‌కు రూ.150, గ్యాస్‌కు రూ.590 చెల్లించాల్సి ఉంది. ఈ సొమ్మును ప్రభుత్వం తిరిగి పాఠశాల ఖాతాకు జమ చేయనుంది. తదుపరి నెల నుంచి


వేమూరులో కట్టెల పొయ్యిపై వంట చేస్తున్న ఏజెన్సీ సభ్యురాలు

ఏజన్సీ సభ్యులకే నేరుగా గ్యాస్ ఖర్చును వారి ఖాతాలకు ప్రభుత్వం జమ చేస్తుందని ఆదేశాల్లో పేర్కొన్నట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఏజన్సీల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.

విందాం.. నేర్చుకుందాం ప్రారంభం

వేమూరు : ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం నుంచి మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో రేడియో పాఠాలు ఎంఈవో కె.సురేష్‌బాబు ప్రారంభించారు. రేడియోతో పరిచయం లేని నేటి విద్యార్థులకు పాఠశాలల ద్వారా పరిచయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. విందాం.. నేర్చుకుందాం.. నినాదంతో వారంలో ఐదు రోజుల పాటు వీటిని నిర్వహిస్తారు. 1 నుంచి 5 తరగతుల విద్యార్థులకు తప్పనిసరిగా ఒక రేడియో క్లాసును నిర్వహిస్తారన్నారు. నెల రోజుల షెడ్యూల్‌లో భాగంగా సోమవారం వినాయక చవితి విశిష్టతను రేడియో పాఠం ద్వారా విద్యార్థులకు తెలియపరచడం జరిగిందన్నారు. తెలుగు, ఇంగ్లీష్, పరిసరాల విజ్ఞానంతో పాటుగా పిల్లలకు మానసిక ఉత్సాహం కలిగించే పాఠాలు, సాధారణ విజ్ఞానాన్ని పెంచే విషయాలు, కథలు వివరించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు తొలి రోజు వినాయకుని కథను ఎంతో ఆసక్తిగా విన్నారని పేర్కొన్నారు. ఈ విధానాన్ని ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా అమలు పరచాలని ఆదేశాలు జారీ చేశామన్నారు.

ప్రజావాణికి పలు అర్జీలు

వేమూరు : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి నాలుగు అర్జీలు అందినట్లు తహసీల్దార్ ఎ.కోటిరెడ్డి తెలిపారు. పెనుమర్రుకి చెందిన కె.బాబూప్రసాద్ అర్జీలు దాఖలు చేశారు. పెనుమర్రు-రావికంపాడు మార్గంలో నిర్మించిన రోడ్డు మార్జిన్‌లు బలోపేతం చేయనందున దెబ్బతింటోందని, వేమూరుకు చెందిన గుంటూరు జాకబ్‌పాల్ తన ఇంటిపై పక్క స్థలంలో చెట్టు విరిగి పడిందని దానిని తొలగించాలని కోరాడు. కాకర్లమూడికి చెందిన చందు వెంకాయమ్మ వితంతు పింఛన్ ఇప్పించాలని, వేమూరుకు చెందిన వెలివల పార్వతమ్మ ఇంటి పన్ను విధింపులో యజమాని పేరు మార్చాలని కోరుతూ అర్జీలు దాఖలు చేశారు.

దుగ్గిరాల: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ప్రజావాణికి మూడు అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ ఎం.స్వర్ణలత తెలిపారు. దుగ్గిరాల దళితవాడలో రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు లేవని, ఈమనిలో ఆక్రమణలను తొలగించాలంటూ ఒక అర్జీ, మంచికలపూడిలో పొలం సర్వేకి ఒక అర్జీ అందినట్లు వివరించారు.

కొల్లూరు : ప్రజావాణికి రెండు అర్జీలు అందినట్లు తహసీల్దార్ ఎ.శేషగిరిరావు తెలిపారు. స్థానిక రెవన్యూ కార్యాలయంలో ప్రజావాణిలో అధికారులు అర్జీలు స్వీకరించారు. తిప్పటకట్ట జడ్పీ రోడ్డును అభివృద్ధి చేయాలని, దోనేపూడి నుంచి ఆరోగ్యశ్రీ కార్డు ఇప్పించాలని కోరుతూ అర్జీలు అందినట్లు తహసీల్దార్ తెలిపారు. ప్రజావాణిలో ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

కొల్లూరు: రహదారికి ఇరువైపుల ఆక్రమణలను ఈవోపీఆర్డీ బి.మల్లికార్జున ఎక్స్‌కవేటర్ సాయంతో తొలగించారు. స్థానిక జూనియర్ కళాశాల రహదారిలో ఆక్రమణలతో ప్రజలు నడవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా సాయంత్రం 6 నుంచి 9 గంటల వరకు ఆ ప్రాంతం మొత్తం విపరీతమైన రద్దీ, రోడ్డు పక్కన చిరు వ్యాపారులు తోపుడు బండ్లతో మహిళలు వెళ్లే పరిస్థితి లేదు. ఈ విషయంపై స్థానికులు పలుమార్లు పంచాయతీ అధికారులకు విన్నవించారు. ఎట్టకేలకు స్పందించిన అధికారులు ఆక్రమణలను తొలగించారు. ఆ స్థానంలో మళ్లీ ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని వ్యాపారులను హెచ్చరించారు.

రుణమేళాకు విశేష స్పందన

అమృతలూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వివిధ కార్పొరేషన్ల రుణమేళాకు విశేష స్పందన లభించింది. ఆయా గ్రామాల నుంచి 1007 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. వీరిలో ఎస్సీ 253, ఎస్టీ 16, బీసీ 59, కాపు 17, మైనారిటీ 9, బీసీ ఫెడరేషన్ 11, మొత్తం 371 మంది అమృతలూరు, కూచిపూడి, గోవాడ, ఇంటూరు, మూల్పూరు ఆయా గ్రామాల్లోని బ్యాంకుల మేనేజర్లు, మండల కమిటీ సభ్యులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి, బీసీ వెల్ఫేర్ ఇన్‌చార్జి డీడీ కల్పన, ఎంపీడీవో శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు శరణు గిరి, కోగంటి తరుణ్‌కుమార్, ఎంపీటీసీ పి.పెంచలమ్మ, మామిళ్లపల్లి కృష్ణకుమారి పర్యవేక్షించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు ఫణీంద్రచౌదరి, రజిని, రాజేష్, ఏలియ్య తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

కొల్లూరు : వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ అశోక్‌కుమార్ సోమవారం పేర్కొన్నారు. పోలీసు, విద్యుత్, అగ్నిమాపక, పంచాయతీ అధికారుల నుంచి అనుమతి పత్రాలు పొందాలని తెలిపారు. అనుమతులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేస్తే సంబంధిత నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

పర్సన్ ఇన్‌చార్జి నియామకం ఎప్పుడో?

దుగ్గిరాల : స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం గడువు 10వ తేదీన ముగిసింది. కొత్త పాలక వర్గంపైగానీ, పర్సన్ ఇన్‌చార్జి నియామకంపై గానీ ఎలాంటి ప్రకటన వెలువడలేదు. ఆరు నెలల కాలంలో చైర్మన్‌కు సంతకం చేసే అధికారం లేదు. సిబ్బందికి జీతాలు చెల్లించలేని పరిస్థితి నెలకుంది. ఇతర కమిటీల నుంచి అప్పు తీసుకుని జీతాలు చెల్లిస్తూ వచ్చారు. రూ.300 కోట్ల వ్యాపారం జరిగే యార్డులో సిబ్బందికి జీతాలు సకాలంలో అందకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాలకవర్గం మాట ఎలా ఉన్నా కనీసం పర్సన్ ఇన్‌చార్జిని నియమించాలని కోరుతున్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ హామీపై హర్షం

దుగ్గిరాల: రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి హామీకి వాసవీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు చుండూరు ఉమామహేశ్వరరావు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. మూడేళ్లుగా ముఖ్యమంత్రికి పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చామని తెలిపారు. ఈ వినతులను దృష్టిలో ఉంచుకుని దారిద్ర్యరేఖకు దిగువనున్న ఆర్యవైశ్యులకు మేలు చేకూరేలా సీఎం హామీ ఇచ్చేందుకు సహకరించిన రాష్ట్ర అటవీ శాఖ మంత్రి సిద్ధా రాఘవరావు, రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్, టీడీపీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

స్కూల్ కాంప్లెక్స్‌లో టెలి కాన్ఫరెన్స్

దుగ్గిరాల : వచ్చే నవంబర్‌లో జరగనున్న జాతీయ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని ఎస్‌సీఈఆర్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి పేర్కొన్నట్లు ఈమని పాఠశాల సముదాయం హెచ్ఎం ఏడుకొండలు తెలిపారు. పాఠశాల సముదాయం సమావేశం సోమవారం జరిగింది. టెలి కాన్ఫరెన్స్‌లో ఉపాధ్యాయులకు కాన్ఫరెన్స్‌లో తెలియజేసిన అంశాలను విద్యార్థులకు బోధించాలని ఏడుకొండలు కోరారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు వంట పాత్రలు

చుండూరు : పెనుగుదురుపాడులోని మూడు అంగన్‌వాడీ కేంద్రాలకు సోమవారం సర్పంచ్ వాగోలు రమేష్ అందజేశారు. చిన్నారులకు పోషకాహారం అందించడంతో పాటు చురుకైన వారిగా తీర్చిదిద్దటంతో శిక్షణ ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి కిషోర్‌కుమార్, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

సీఎంకు ఆర్యవైశ్యుల కృతజ్ఞతలు

అమృతలూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు హామీ ఇవ్వడం పట్ల ఆర్యవైశ్య మహాజన సభ్యుడు కొత్తమాసు సాంబశివరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. త్వరలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు చంద్రబాబు నాయుడు ప్రత్యేక చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. కార్పొరేషన్ ఏర్పాట్లుకు కృషి చేస్తున్న సీఎం నారా చంద్రబాబునాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రమణకుమార్, తాండవ మురళి, హరి నారాయణ, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

జాతీయ సమగ్ర సర్వేపై హెచ్‌ఎంలకు సదస్సు

వేమూరు : కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక, ఉన్నత స్థాయి పాఠశాలల్లో ప్రణాళికాబద్ధంగా, నూతన విద్యావిధానాన్ని ప్రారంభించేందుకు నవంబర్ 13న దేశ వ్యాప్తంగా ఒకరోజు సమగ్ర సర్వే నిర్వహించనుంది. ఇందుకు సోమవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని రూపొందించింది. వేమూరు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల హెచ్‌ఎంలకు రెండు రోజుల పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన తరగతులు ప్రారంభించింది. బుధవారం ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలకు సదస్సు జరుపనుంది. కార్యక్రమంలో సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ జి.శ్రీనివాస్ ఉపాధ్యాయులకు సర్వే నిర్వహణపై పలు సూచనలిచ్చారు. జాతీయ స్థాయిలో విద్యార్థుల సాధనపై ఒక రోజు సమగ్ర సర్వే జరపడంపై ప్రధాన ఉద్దేశ్యాలను వివరించారు. ఎస్‌సీఆర్టీ డైరెక్టర్ ఎంవీ రాజ్యలక్ష్మి, సబ్జెక్టుల నిపుణులు ప్రొఫెసర్ కె.పాండురంగస్వామి, డాక్టర్ టీవీఎస్ రమేష్, డాక్టర్ ఏఎం జయశ్రీ, శ్రీనివాసరావు ప్రసంగించారు. ఎంఈవో సురేష్‌బాబు పర్యవేక్షణలో తరగతులకు 40 మంది హెచ్‌ఎంలు హాజరయ్యారు.

ప్రసాద్ మృతి తీరనిలోటు

భట్టిప్రోలు: హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ చైర్మన్‌గా సమాజానికి ఎనలేని సేవలు చేసిన పీవీఆర్‌కే ప్రసాద్ మృతి తీరనిలోటని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక కొత్తపేట పద్మశాలీయ కల్యాణ మండపంలో సోమవారం ప్రసాద్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. సమరసత సేవా ఫౌండేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో సంతాపసభ నిర్వహించారు. టీటీడీ కార్యనిర్వహణాధికారిగా, మాజీ పీఎం పీవి నరసింహారావు వ్యక్తిగత సలహాదారుగా ఆయన సేవలు మరువలేనివన్నారు. సమరసత సేవా ఫౌండేషన్ వంటి పరిషత్‌లు, ట్రస్టులను స్థాపించిన ప్రసాద్ హిందూ సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోతారని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ మండల కన్వీనర్ వేల్పూరి శ్రీనివాసరావు, పి.వెంకటేశ్వరరావు, ధర్మ ప్రచారక్ జె.హేమశంకరరావు, బి.శ్రీనివాసరావు, కె.భాస్కరరావు, వి.చలమయ్య, వై.కరుణ శ్రీనివాసరావు, ఈ.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల హర్షం

భట్టిప్రోలు: ఆర్యవైశ్యుల అభ్యున్నతికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని టీడీపీ జిల్లా కోశాధికారి, రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘాల మాజీ అధ్యక్షుడు తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతిని కాంక్షించే దిశగా సీఎం చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని వివరించారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తున్న టీడీపీకి మద్దతు తెలపాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తమ్మన రమేష్. ఎ.ఉపేంద్ర, ఎం.మురళీకృష్ణ, ఎం.నారాయణ, కె.గుప్త పాల్గొన్నారు.

స్థలాల పరిశీలన

భట్టిప్రోలు: అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ ఎస్ఈ ఎస్.జగత్‌కుమార్ ఆదేశించారు. మండలంలోని అద్దేపల్లి, గొరిగపూడి గ్రామాల్లో స్థలాలను, గుత్తావారిపాలెంలో నిర్మాణాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో భట్టిప్రోలు మండలంలో అత్యధికంగా 28 అంగన్‌వాడీ కేంద్రాలు మంజూరయ్యాయన్నారు. ఆరు కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లోనూ, మిగిలిన కేంద్రాలకు మార్కింగ్ ఇచ్చారని తెలిపారు. మూడు కేంద్రాలకు స్థలాలు లోతట్టుగా ఉండటంతో వాటిని పరిశీలించామన్నారు. గొరిగపూడి, అద్దేపల్లి, మారం స్కూల్‌కు సంబంధించి స్థలాలు లోతట్టుగా ఉన్నందున నిర్మాణాలు చేపట్టలేమని వివరించారు. నిర్మాణాలకు ఆయా గ్రామాల సర్పంచులు సహకరించాలని, భవనాలను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఆయన వెంట ఈఈ ఏవీ సుబ్రహ్మణ్యం, డీఎం కృష్ణారెడ్డి, ఏఈలు రామ్మోహన్‌రావు, వెంకటరావు, సిబ్బంది ఉన్నారు.

రేపు మున్సిపల్ కార్యాలయంలో రుణమేళా

వినుకొండ: పురపాలక సంఘం పరిధిలో నిరుద్యోగులకు రుణాల మంజూరు కోసం ఈ నెల 23న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర సోమవారం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు రుణమేళాకు హాజరుకావాలని అన్నారు. ఎస్సీ - 131, ఎస్టీ - 13, బీసీ -75, ముస్లిం మైనార్టీ 30, క్రిస్టియన్ మైనార్టీ -6, కాపు 120 యూనిట్లు మంజూరు చేయడానికి బ్యాంక్ అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని అన్నారు. ఉదయం 10గంటలకు లబ్ధిదారులు ఒర్జినల్ సర్టిఫికెట్లతో మున్సిపల్ కార్యాలయంలో హాజరు కావాలని ఆయన కోరారు.

అడుగంటిన సింగర చెరువు..

వినుకొండ: వేసవిలోనే కాకుండా వర్షాకాలం కూడా పట్టణ ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుంది. తీవ్ర వర్షాభావం, సాగర్‌జలాల సరఫరా లేక సింగరచెరువులో నీటి మట్టం అడుగంటి పట్టణానికి తాగునీటి ముప్పు ఏర్పడింది. మూడు నెలల క్రితం చెరువుకు సాగర్‌జలాలు సరఫరా చేశారు. సింగర చెరువు పూర్తి సామర్థ్యం 640మిలియన్ లీటర్లు. రోజుకు 5 మిలియన్ లీటర్లు అవసరం. ఇది కూడా మూడు రోజులకో సారి వదులుతారు. 80వేల మందికి పైగా ఉన్న పట్టణ జనాభాకు తాగునీరు అందించే సామర్థ్యం సింగర చెరువుకు లేకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడింది. మూడు నెలలకోసారి నింపితేనే పట్టణానికి తాగునీరు అందే పరిస్థితి. ప్రస్తుతం నీటిమట్టం అడుగంటింది. మరో 20 రోజులు మాత్రమే నీరు పట్టణానికి అందించగలమని అధికారులు చెబుతున్నారు. ఇప్పట్లో సాగర్‌జలాలు విడుదలయ్యే పరిస్థితి లేకపోవడంతో అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా గతంలో తాగునీటి ఎద్దడి ఏర్పడినప్పుడు తీసిన బోరుబావులను మరలా తెరిచి మోటార్ల ద్వారా నీటిని ట్యాంకర్లకు నింపి పట్టణానికి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. అలాగే సింగర చెరువును ఆనుకొని ఉన్న దొండపాడు చెరువులో కూడా నీరు సమృద్ధిగా ఉండటంతో ఆ చెరువు నుంచి నీటిని సింగరచెరువుకు మరలించాలని కోరుతూ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ నుంచి వచ్చే ఆదేశాల మేరకు దొండపాడు చెరువు నుంచి సింగర చెరువుకు నీటిని మళ్లించడమా లేక ట్యాంకర్లను ఏర్పాటు చేసి సరఫరా చేయడమా అనే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు.

80 వేల మందికిపైగా ఉన్న పట్టణ జనాభాకు సింగర చెరువు ఒకటే దిక్కు. ఇంతమందికి తాగునీటిని అందించే సామర్థ్యం దీనికి లేదు. శాశ్వత పరిష్కారాన్ని కూడా అధికారులు చూపడం లేదు. సింగరచెరువును మూడు నెలకొకసారి నింపితేనే పట్టణానికి తాగునీరు అందే పరిస్థితి.



అడుగంటిన సింగరచెరువు

వినుకొండ పట్టణానికి పొంచి ఉన్న తాగునీటి ముప్పు

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు..



సింగరచెరువులో నీరు మరో 20 రోజుల పాటే అందుబాటులో ఉంటుంది. దొండపాడు చెరువు నుంచి సింగర చెరువుకు నీటిని తరలించేలా అనుమతి ఇవ్వాలని కలెక్టర్‌ను కోరాం. దొండపాడు చెరువు నుంచి సింగరచెరువుకు నీరు వచ్చినట్లయితే ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు తాగునీరు సరఫరా చేస్తాం. అంతేకాకుండా వార్డుకు ఒక ట్యాంకర్‌ను పెట్టి బోరు ద్వారా అన్ని వార్డుల ప్రజలకు నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

- మున్సిపల్ కమిషనర్ రవీంద్ర



తగ్గిన నీటిమట్టం

అడవి పంది దాడి

బొల్లాపల్లి: మండలంలోని నాయుడుపాలెం గ్రామానికి చెందిన బత్తిని హనుమంతరావు పొలంలో అరక దున్నుతుండగా అడవిపంది దాడి చేసి గాయపరిచింది. చుట్టుపక్కలవారు పందిని తరిమి హనుమంతరావును ఆసుపత్రికి తరలించారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా వేయించాలి

● వైద్యాధికారి సునీల్‌నాయక్

వినుకొండరూరల్: ఎంఆర్ వ్యాక్సిన్‌ను ప్రతిఒక్క విద్యార్థి తప్పనిసరిగా వేయించుకోవాలని వైద్యాధికారి సునీల్‌నాయక్ అన్నారు. మండలంలోని విఠంరాజుపల్లి, బ్రాహ్మణపల్లి, నాగిరెడ్డిపల్లి, వెంకుపాలెం, నరగాయపాలెం, జాలలపాలెం, ఉప్పరపాలెం గ్రామాల్లోని పాఠశాలల్లో 930మంది విద్యార్థులకు గాను 876 మందికి సోమవారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్‌ను సెప్టెంబరు 8 వరకు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో వేస్తున్నామని, ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ వ్యాక్సిన్ వేయించుకోవడం ద్వారా పిల్లలకు న్యూమోనియా, దద్దుర్లు, జ్వరం, మెదడుకు సంబంధించిన వ్యాధులు రావని, 9 నెలలు నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ పున్నయ్య, సీహెచ్‌వో బేబీప్రమీల, ఏఎన్ఎంలు విమల, రమాదేవి, రమణ, వజ్రం, రాణి, ప్రతాప్‌రెడ్డి, ఆరోగ్య, ఆశ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ

శావల్యాపురం: మండలంలోని కారుమంచి, మతుకుమల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ చిన్నారులకు సోమవారం వైద్యాధికారి జయప్రకాశ్‌రెడ్డి, ఆరోగ్య సిబ్బంది మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో ఆంజనేయులు, హెల్త్‌సూపర్‌వైజర్ చలపతిరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



మతుకుమల్లిలో అంగన్‌వాడీ విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్యాధికారి జయప్రకాశ్‌రెడ్డి, వైద్యసిబ్బంది

బోరుబావులను పూడ్చి చిన్నారులను కాపాడండి

● ఎస్ఐ శివరామయ్య

వినుకొండ: బోరు బావులను పూడ్చి చిన్నపిల్లలను కాపాడాలని ఎస్ఐ శివరామయ్య అన్నారు. మనగ్రోమోర్ ఆధ్వర్యంలో పోలీస్, రెవెన్యూ, అటవి, వ్యవసాయ శాఖల సౌజన్యంతో బోరుబావులు పూడ్చమంటూ పట్టణంలో సామాజిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడైనా బోరుబావుల ఆచూకీ తెలిపిన వారికి రూ.10 వేలు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రోమోర్ సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

చంద్రన్నబీమా అందజేత

కొత్తలూరు(శావల్యాపురం): మండలంలోని కొత్తలూరు గ్రామంలో గోపు వెంకటేశ్వర్లు గుండెపోటుతో మృతి చెందడంతో, ఇతని భార్య సుబ్బాయమ్మకు రూ.5వేలు చంద్రన్న బీమా నగదును సర్పంచ్ గుంటూరు సాంబశివరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రమేష్, టీడీపీ నాయకులు యరమాసు అనంతమ్మకోటేశ్వరరావు, బోడెపూడి ప్రసాద్, దివ్యకోలు వెంకటయ్య, దొడ్డా ఏడుకొండలు, గడిపూడి విశ్వనాధం, పారా హైమారావు, గోరంట్ల హనుమంతరావు, గద్దె వీరమస్తాన్‌రావు, మాజీ సర్పంచ్ గోపు స్వాములు పరామర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీసీ రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి అమర్ ఉన్నారు.

వివాదాస్పద భూమిలో మొక్కలు నరికివేత

ఈపూరు : మండలంలోని కొచ్చర్ల తండా సమీపంలో కొండ్రముట్ల రెవెన్యూ పరిధిలోని సర్వేనెం.915/2లోని భూమికి పత్రాలు అక్రమంగా పుట్టించారంటూ కొచ్చర్ల తండా గిరిజనులు ఆరోపించారు. ఆ భూముల్లో సాగవుతున్న మొక్కలను నరికివేశారు. ప్రభుత్వభూములను ఆక్రమించుకుంటే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ అందజేత

ఈపూరు: మండలంలోని సంగం డెయిరీ పాల ఉత్పత్తిదారులకు సోమవారం రూ.15లక్షల బోనస్ పంపిణీ చేశారు. కొండ్రముట్ల సంగం డెయిరీలో 144మందికి రూ.7.26లక్షలు, కొచ్చర్ల సంగండెయిరీ 122మందికి రూ.6,02,059, కొత్తనెల్లూరు రూ.1,98,685ను 24మంది పాల ఉత్పత్తిదారులకు పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి రూ.3.50 బోనస్‌ను అందజేసినట్లు మేనేజర్ యోగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగం డెయిరీ డైరెక్టర్ గంగినేని హనుమంతరావు, కొచ్చర్ల పాల కేంద్రం ప్రెసిడెంట్ తూమాటి కోటయ్య, సాగునీటి సంఘం అధ్యక్షులు ఐనాల కోటేశ్వరరావు, నెల్లూరి శాంతారావు, సీహెచ్. సుబ్బయ్య, పాల కేంద్రం కార్యదర్శి గోవిందరాజులు, శ్రీనివాసరావు, సీహెచ్. శేషగిరి, సూపర్‌వైజర్ నాగరాజు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.



పాల ఉత్పత్తిదారులకు బోనస్ అందజేస్తున్న డెయిరీ మేనేజర్ యోగేశ్వరరావు

కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీడీవో రాధాకృష్ణ

వినుకొండరూరల్: కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాలని ఎంపీడీవో రాధాకృష్ణ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం రుణ మేళా జరిగింది. మం డలంలో ఎస్సీ-102, ఎస్టీ -6, బీసీ-90, మైనార్టీ-6, కాపు -123 చొప్పున మొత్తం 327మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాధాకృష్ణ మాట్లాడుతూ జీవనోపాధి కల్పించి ఆర్థికస్వాలంబన కల్పించేందుకు ప్రభుత్వం కార్పొరేషన్ల ద్వారా రాయితీపై రుణాలు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ లిల్లీపుష్పం, పశువైద్యాధికారి ప్రభాకర్‌రెడ్డి, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రుణమేళాకు అనూహ్య స్పందన

ఈపూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన రుణ మేళాకు అనూహ్య స్పందన లభించింది. మండలంలోని మూడు బ్యాంక్‌ల పరిధిలో 419 మంది రుణమేళాకు హాజరయ్యారు. ఎస్సీలకు 70 యూనిట్లకు గాను 110మంది, ఎస్టీలకు 10 యూనిట్లకు గాను 60మంది, బీసీలకు 53 యూనిట్లకు గాను 125, కాపులకు 73 యూనిట్లకు గాను 109మంది, ముస్లిం మైనార్టీ 15మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎంపీడీవో బూసిరెడ్డి తెలిపారు. క్యాంప్‌కు హాజరైన వారిని ఎంపీపీ, బ్యాంక్ మేనేజర్లు, జన్మబూమి కమిటీ సభ్యులు ఇంటర్వ్యూలు జరిపారు. రుణమేళాలో ఎంపీపీ రావపర్ల రామాంజమ్మ, ఈవోపీఆర్‌డీ నిర్మలాలక్ష్మీకుమారి, జన్మభూమి కమిటీ సభ్యులు జగ్గారావు, ముండ్రు రామకృష్ణ, కోటేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.

వినాయక మండపాలకు అనుమతి అవసరం: ఐనవోలు ఎస్ఐ

నూజెండ్ల: అనుమతులు లేకుండా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించవద్దని ఐనవోలు ఎస్ఐ కె.వెంకటప్రసాద్ సోమవారం హెచ్చరించారు. వినాయక విగ్రహాలు, మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పని అనుమతులు తీసుకోవాలని అన్నారు. మండపాల వద్ద పార్టీ జెండాలు పెట్టడం నిషేధమన్నారు. సౌండ్‌బాక్స్‌లు వినియోగించాలన్నారు. గులాం చల్లుకునే సందర్భాల్లో ఘర్షణలు తలెత్తితే కమిటీ సభ్యులదే బాధ్యత అని పేర్కొన్నారు.

సీఐటీయూ డివిజన్ కార్యదర్శి గుంజరి ఏసుకు సతీవియోగం

వినుకొండ: సీపీఎం డివిజన్ కమిటీ సభ్యుడు, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి గుంజరి ఏసు భార్య కోటమ్మ(52) ఆదివారం రాత్రి మరణించారు. పట్టణంలోని ఇందిరానగర్‌లో ఏసు స్వగృహంలో మృతదేహాన్ని సీపీఎం, డీవైఎఫ్ఐ, సీఐటీయూ, కేవీపీఎస్ నాయకులు సోమవారం సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం డివిజన్ కార్యదర్శి కె.హనుమంతరెడ్డి మాట్లాడుతూ కోటమ్మ ఆదివారం రాత్రి 9గంటలకు అస్వస్థతకు గురికాగా ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు అందుబాటులో లేక నరసరావుపేట సిఫార్సు చేయడం జరిగిందన్నారు. నరసరావుపేట వెళ్తుండగా సంతమాగులూరు వద్ద మరణించిందని, 108 సిబ్బంది రోడ్డుపక్కనే దించి వెళ్లడం బాధాకరమన్నారు. దీనిపై 108 సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సంతమాగులూరు పోలీస్‌స్టేషన్‌లో గుంజరి ఏసు ఫిర్యాదు చేశారన్నారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో బి.కొండయ్య, ఎం.చిదంబరం, పి.వెంకటప్పయ్య, షేక్ మదార్, కరుణ, కేవీఆర్ మోహన్‌చంద్, ఎం.తిరుమలలక్ష్మి, షేక్ నాసర్‌బీ తదితరులు ఉన్నారు.

సినిమా గైడ్

అరుణ	ఆనందో బ్రహ్మ
వెంకటేశ్వర	జయ జానకి నాయక
సురేష్	నేనే రాజు నేనే మంత్రి
కీర్తి	లై

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసనసభ్యుడు	984950111
వ్యవసాయ శాఖాధికారి	8886614124
మున్సిపల్ కమీషనర్	9849905835
సర్కిల్ ఇన్‌స్పెక్టర్	9440796248
వినుకొండ తహసీల్దార్	9849904030
వినుకొండ ఎంపీడీవో	9849903368
వినుకొండ ఎంఈవో	9704440568
ఆర్టీసీ డీఎం	9959225431
మున్సిపల్ చైర్మన్	9440449361
పౌరసరఫరాల అధికారి	8897509585
ఆర్ అండ్‌బీ డీఈ	9440818328
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ	9100121416

వినుకొండ కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.40, వంకాయలు:రూ.30, బెండ: రూ.30, దొండ:రూ30, క్యారెట్ :రూ.60, క్యాబేజీ: రూ.30, దోస: రూ.20, పచ్చిమిర్చి:రూ.60,బంగాళదుంప: రూ.30, గోరు చిక్కుళ్లు:రూ.30, బీర :రూ.30, కాకర: రూ.30, బీట్‌రూట్: 60, పొట్లకాయ: రూ.30, పెద్ద చిక్కుళ్లు: రూ.60, మునక్కాయ (1): రూ.5, ఆకుకూర కట్ట: రూ.5

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411238




పోలీస్‌స్టేషన్ ఎదుట రాస్తారోకో నిర్వహిస్తున్న ఆందోళనకారులతో మాట్లాడుతున్న డీఎస్పీ నాగేశ్వరరావు

ఇరువర్గాల మధ్య ఘర్షణ

- పోలీసుల అదుపులో ఇద్దరు యువకులు
- విడుదల చేయాలంటూ ఓ వర్గం స్టేషన్ ఎదుట బైఠాయింపు
- తప్పు చేసినవారిని ఉపేక్షించం : డీఎస్పీ నాగేశ్వరరావు

వినుకొండ: ఇరువర్గాల మధ్య చెలరేగిన ఘర్షణ చినికి చినికి గాలివానలా మారిన సంఘటన స్థానిక ఇందిరానగర్‌లో సోమవారం సాయంత్రం జరిగింది. కాలనీకి చెందిన ఒక వర్గం వారు ఆదివారం అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు ర్యాలీగా తరలివెళ్తుంగా, మరొక వర్గానికి చెందిన వారు ద్విచక్ర వాహనంతో ఢీకొట్టడం జరిగింది. దీనిపై ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చెలరేగింది. పెద్దలు వారికి సర్దిచెప్పి గొడవను సద్దుమణిగేలా చేశారు. ఈ క్రమంలో ఓ వర్గానికి చెందిన యువకులు మరో వర్గానికి చెందిన హోటల్ వద్దకు వెళ్లి అక్కడ మహిళలతో అసభ్యంగా ప్రవర్తించడం జరిగింది. మరలా ఇరువర్గాలకు ఘర్షణ చోటు చేసుకోగా పోలీసులు తమ్మిశెట్టి నాగరాజు, బ్రహ్మయ్యలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. దీనిపై ఆగ్రహించిన ఆ వర్గ నేతలు స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ కె.నాగేశ్వరరావు వినుకొండ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. తప్పు చేసిన వారిని ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, సంఘటనపై సమగ్రంగా దర్యాప్తు చేసి నిందితులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రోడ్డుపై ధర్నా నిర్వహించడం సరికాదన్నారు. ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు. డీఎస్పీ వెంట సీఐ జి.శ్రీనివాసరావు, ఎస్ఐలు కె.శ్రీనివాసరావు, శివరామయ్య, పట్టాభిరామయ్య, ఎం.వి.చరణ్, వెంకటప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ శివాంజనేయులు ఉన్నారు.

జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక

నూజెండ్ల: మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాల విద్యార్థులకు రన్నింగ్, షూటింగ్, మారథన్ కలిపి నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొంది జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. 9వ తరగతి విద్యార్థి చల్లా గోపి మొదటి స్థానం, యర్రంగుంట్ల అనిల్ ద్వితీయస్థానం సాధించారు. 20వ తేదిన తిరుపతిలో జరిగి రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొంది పాఠశాలకు పేరుప్రఖ్యాతలు తీసుకొచ్చి జాతీయ స్థాయిలో ఆడటం అభినందనీయమని హెచ్ఎం ఎస్.అన్నపూర్ణమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ జి.వీరయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.రాధిక తదితరులు అభినందనలు తెలిపారు.

నేడు దివ్యకారుణ్య మందిరం వార్షికోత్సవం

రెంటచింతల: పల్నాట క్రైస్తవ మణిహారంలో కొస్తు భమణిగా ఖ్యాతి గాంచిన ఏసు దివ్యకారుణ్యమందిరం మూడో వార్షికోత్సవం మంగళవారం నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల ముఖ ద్వారం వద్ద ఈ మందిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఫాదర్ పి సుందరరాజు, ప్రధానోపాధ్యాయుడు ఏపీవీ నాగారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మాచర్లకు చెందిన పిట్ల మరియదాసు ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. పూర్వ విద్యార్థి తిరుమలరెడ్డి లూర్దు మర్రెడ్డి 400మంది విద్యార్థులకు సమ దుస్తులు, నోటు పుస్తకాలు పంపిణీ చేస్తారని వివరించారు.

కారుమంచి కొండభూమి పరిశీలన



భూమి రికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్ కోటేశ్వరరావు, భూగర్భశాఖ సర్వేయర్ దయాన, డీటీ పుల్లారావు

కారుమంచి(శావల్యాపురం): మండలంలోని కారుమంచి గ్రామంలోని సర్వేనెం.148లోని 12 ఎకరాల 35 సెంట్ల కొండభూమిని గుంటూరుకు చెందిన గాయత్రి ఎంటర్‌ప్రైజెస్ వారు గ్రానైట్ కోసం భూమి లీజుకు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. దీనిలో భాగంగా భూమిని సోమవారం తహసీల్దార్ కోటేశ్వరరావు, డీటీ పుల్లారావు, భూగర్భశాఖ సర్వేయర్ దయాన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శంకరరావు, వీఆర్వో వాసుదేవరెడ్డి ఉన్నారు.

బాధితులకు న్యాయం చేయండి

కాన్ఫరెన్స్‌లో కలెక్టర్

వినుకొండరూరల్: ప్రజావాణిలో దరఖాస్తులను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులకు ప్రజావాణిలో అధికారుల పనితీరుపై వీడియోకాన్ఫరెన్స్‌ను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని, పెండింగ్‌లో ఫిర్యాదులను ఉంచరాదని సూచించారు. కోర్టు కేసుల్లో వివాదంలో ఉన్న భూముల్లో రెవెన్యూ అధికారులు వివాద జాబితాలో పొందుపరచాలన్నారు. ఆ భూములకు రెవెన్యూ రికార్డులు అందజేయరాదన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలను పేదలకు అందజేయాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. మండలంలో వనం-మనం కార్యక్రమంలో భాగంగా ఎక్కువ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివనారెడ్డి, ఎంపీడీవో ఎ.రాధాకృష్ణ, ఎంఈవో సయ్యద్ జుల్ఫా, ఏవో జి.వరలక్ష్మి, అంగన్‌వాడి అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

సర్వే పనులు వేగవంతంగా పూర్తిచేయాలి: ఎంపీడీవో

నూజెండ్ల: సర్వే పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీవో టి.రవికుమార్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవికుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో డిజిటల్ సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రతిఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించేవిధంగా ప్రజలను చైతన్యపరచాలన్నారు.

23న రుణమేళా

బొల్లాపల్లి: మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ రుణాలకు ఈ నెల 23న ఇంటర్వ్యూలు జరగనున్నట్లు ఎంపీడీవో ఎం.అశోక్‌బాబు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు.

రైతు సమస్యలను పరిష్కరించేందుకే గ్రామసభలు

వినుకొండరూరల్: రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని విఠంరాజుపల్లి, బ్రాహ్మణపల్లి పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీ కమతం నరసింహారావు మాట్లాడుతూ రైతుల భూసమస్యలను సత్వరమే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గ్రామసభల్లో 5 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ సీహెచ్. మురళీధరరావు, సర్వేయర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో దరఖాస్తులను స్వీకరిస్తున్న డీటీ నరసింహారావు

ఆఫీసర్స్ వాయిస్

పావుగుంటలో పట్టాదారు పాసుపుస్తకం

- తహసీల్దార్ నాగేశ్వరరావు



ఈపూరు: పట్టాదారు పాస్‌పుస్తకాల కోసం రైతులు ఇబ్బందులకు గురవకుండా ప్రభుత్వం మంచి అవకాశం కల్పించింది. దరఖాస్తు చేసుకున్న 15 నిమిషాల్లోనే పట్టాదారు పాస్ పుస్తకం, భూ యజమాని హక్కు పుస్తకం అందజేయడం జరుగుతుంది. మీసేవలో దరఖాస్తు చేసుకున్న తరువాత ఆధార్, బయోమెట్రిక్ జత చేసి రైతుకు సంబంధించిన 1బీ, అడంగల్ వస్తాయి. వెంటనే పుస్తకం అందజేయవచ్చు.